




మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 211: సోమవారం 30 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## ఇరాన్‌కు భారీ షాక్

ఖర్గ్ ద్వీపం అమెరికా వశం!

4

## సౌదీ యువరాజు నన్ను ప్రసన్నం చేసుకుంటున్నారు

డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు!



4

## ట్రంప్‌కు వ్యతిరేకంగా ‘నో కింగ్స్’ నిరసన

4



# కార్యకర్తలే సుప్రీం

- పట్టించుకోని నేతలు నాకు అక్కర్లేదు
- సీఎం చంద్రబాబు హెచ్చరిక!
- టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో సరికొత్త ఒరవడి.. వేదికపై కార్యకర్తలు, కింద నేతలు
- కష్టపడే వారికే పదవులు.. గుర్తించే బాధ్యత లోకేష్‌దే
- 2028 ఆగస్టుకల్లా అమరావతి పూర్తి.. ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం

**మంగళగిరి, మార్చి 29 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అత్యంత వైభవంగా, సరికొత్త ‘లుక్’తో జరిగాయి. “కార్యకర్తే అధినేత” అనే నినాదానికి అద్దం పడుతూ.. సామాన్య కార్యకర్తలను వేదికపై కూర్చోబెట్టి, సీనియర్ నేతలు కింద కూర్చునేలా చేసిన ఈ సభ పార్టీ చరిత్రలో ఒక సంచలనంగా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే వారికే భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని, కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తాను దూరం పెడతానని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

మిగతా 2 లో




## కార్యకర్తే అధినేత

మంగళగిరిలో మిన్నంటిన పసుపు జోష్

ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు!

2



## రికార్డులు సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా టీడీపీతోనే సాధ్యం

దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనది

2

‘క్రెడిట్ చోరీ డిజార్డర్’ వ్యాధితో జగన్ బాధపడుతున్నారు.. పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి నారా లోకేశ్





ఎమోషనల్ డైలాగులతో

## అమరావతి రైతులకు న్యాయం జరగదు

విజయసాయిరెడ్డి ధ్వజం

రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు కేవలం మాటలతో కాకుండా, చేతల్లో న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, అసెంబ్లీలో సభ్యులు చెప్పే ఎమోషనల్ డైలాగుల వల్ల రైతులకు ఒరిగేదేమీ లేదని విమర్శించారు.

వివరాలు 3వ పేజీలో

## వైద్య నియామకాల్లో కొత్త శకం

34 గంటల్లోనే 638 మంది డాక్టర్లకు పోస్టింగ్ ఉత్తర్వులు!



ఆన్‌లైన్‌ద్వారా ఆప్షన్ల స్వీకరణ-పోస్టింగ్

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి, మార్చి 29 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రజారోగ్య శాఖ (డీహెచ్) పరిధిలోని మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీని తొలిసారిగా అత్యంత పారదర్శకమైన ఆన్లైన్ కౌన్సెలింగ్ విధానం ద్వారా చేపట్టబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ అర్హతతో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఎటువంటి

మిగతా 3 లో

## పేదల ‘సొంతింటి’ కల సాకారం

నేడు రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల గృహ ప్రవేశాలు!

సూళ్లూరుపేటలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు

21 నెలల కాలంలోనే 5.50 లక్షల మంది పేదలకు ఇళ్ల అందజేత

తిరుపతిలో పీ4 వార్షికోత్సవ సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

3



3

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కార్యకర్తల చెమట చుక్కల ఫలితమే ఈ పసుపు జెండా

**"కార్యకర్తే అధినేత" నినాదంతో సామాన్యులకు అగ్రతాంబూలం**

**44 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను దాటి నిలబడ్డాం**

**లోకేశ్ గారి నాయకత్వంలో పార్టీ భవిష్యత్తుకు భరోసా ఉంది**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**మంగళగిరి, మార్చి 29 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొని పార్టీ నిలబడటానికి కార్యకర్తలే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. "ఈరోజు పసుపు జెండా రెపరెపలాడుతుందంటే అది కార్యకర్తల చెమట చుక్కల ఫలితం. తెలుగుదేశం కార్యకర్తల గుండె చప్పుడు లేకపోతే ఈ ఉద్యమమే లేదు" అంటూ పార్టీ శ్రేణులకు ఆయన పాదాభివందనం చేశారు. 1982 కి ముందు రాజకీయం అంటే కేవలం ఒక వర్గానికే పరిమితమని, సామాన్యులు రాజకీయాల్లోకి రావాలంటే ఎగతాళి చేసే పరిస్థితి ఉండేదని పల్లా గుర్తుచేశారు. అణగారిన వర్గాల ఆవేదన నుంచి పుట్టిన నందమూరి తారకరామారావు గారు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటడమే కాకుండా, సామాన్యులకు రాజకీయ అధికారాన్ని కల్పించారని కొనియాడారు. నాడు ఎన్టీఆర్ స్థాపించిన సిద్ధాంతాలను నేడు చంద్రబాబు నాయుడు గారు అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నారని, సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా చేసుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. తన వ్యక్తిగత ఎదుగుదలను ప్రస్తావిస్తూ పల్లా శ్రీనివాసరావు భావోద్వేగానికి లోనయ్యారు. "మాకు ఎటువంటి పెద్ద రాజకీయ నేపథ్యం లేదు. ఒక సాధారణ కార్మిక నాయకుడిగా ఉన్న మా నాన్నగారికి గుర్తింపునిచ్చి, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించింది ఎన్టీఆర్ గారు మరియు చంద్రబాబు గారు. నీతి, నిజాయితీగా పని చేస్తే సామాన్య కార్యకర్త కూడా ముఖ్యమంత్రి పక్కన నిలబడే స్థాయికి ఎదుగుతారని చెప్పడానికి నేనే ఒక నిదర్శనం" అని పేర్కొన్నారు. పార్టీ భవిష్యత్తు గురించి మాట్లాడుతూ, యువనేత నారా లోకేశ్ గారి నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. 'యువగళం' పాదయాత్ర ద్వారా తన సత్తాను చాటిచెప్పిన లోకేశ్ గారి నాయకత్వమే పార్టీకి శ్రీరామరక్ష అని, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ అరాచక పాలనపై పల్లా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి పునాదుల మీద పార్టీని నిర్మించారని, కక్ష సాధింపు రాజకీయాలతో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారని విమర్శించారు. అటువంటి అరాచక పాలనను అంతం చేసిన ఘనత టీడీపీ కార్యకర్తలదేనని గుర్తుచేశారు. ముగింపుగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని స్ఫూర్తిగా తీసుకుని 'స్వర్ణాంధ్ర' నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలని, 2029 ఎన్నికల్లో మళ్లీ జయకేతనం ఎగురవేసేలా ప్రతి కార్యకర్త ఇప్పటి నుండే సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కార్యకర్తలకు చంద్రబాబు ఆత్మీయ శుభాకాంక్షలు!



**మంగళగిరి, మార్చి 29 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకుంటూ, టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి కార్యకర్త తన సొంత ఇంటి పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. "తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. ఇది నిఖార్సైన కార్యకర్తల పార్టీ. ఈ పండుగ సందర్భంగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. యుగపురుషుడు నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ పార్టీ, తరతరాల తెలుగు వారి ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచిందని ఆయన కొనియాడారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే ఎన్టీఆర్ ఆశయాలను, సిద్ధాంతాలను తమ పార్టీ నిరంతరం పాటిస్తోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. పార్టీ జెండాను భుజాన మోస్తూ, కష్టకాలంలోనూ వెన్నంటి నిలిచిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని ఆయన అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో మరియు తెలుగు జాతి గౌరవాన్ని చాటడంలో టీడీపీ పోషించిన పాత్రను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు పసుపు జెండాలు ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



# కార్యకర్తలే పార్టీకి సుప్రీం..

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో కార్యకర్తల ఆర్థిక, రాజకీయ సాధికారతకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. "వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన వల్ల 50 శాతం సీట్లు పెరగనున్నాయి, అలాగే 33 శాతం మహిళా రిజర్వేషన్లు రాబోతున్నాయి. క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలకు ఇదొక గొప్ప అవకాశం. కష్టపడే వారిని గుర్తించే బాధ్యతను లోకేష్‌కు అప్పగించాను" అని వెల్లడించారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు టీడీపీ తీసుకున్న ప్రతి నిర్ణయం ప్రజాక్షేమం కోసమేనని, రూ. 2 కే కిలో బియ్యం నుంచి నేటి 33 శాతం మహిళా రిజర్వేషన్ల వరకు అన్నీ టీడీపీ వేసిన పునాదులేనని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధిపై చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. "అమరావతి దేవతల రాజధాని.. అందుకే కొందరు రాక్షసులకు ఇది ఇష్టం లేదు. మూడు ముక్కలాటలు ఇక లేవు.. ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని, అది అమరావతి మాత్రమే. 2028 ఆగస్టు నాటికి అమరావతిలో పనులు పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర పాలనలో తాను ఎదుర్కొన్న జైలు



శిక్షను, కార్యకర్తలు పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ.. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు అని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల అమలుపై స్పందిస్తూ.. ఇప్పటికే 6.28 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించామని, విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచలేదని, భవిష్యత్తులోనూ పెంచబోమని హామీ ఇచ్చారు. "సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో ప్రజలకు అండగా ఉన్నాం" అని పేర్కొన్నారు. ప్రసంగం ముగింపులో కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతం కోసం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. మంత్రి నారా లోకేష్, పల్లా శ్రీనివాసరావు సహా ఇతర నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అండమాన్ నికోబార్ దీవుల్లోనూ టీడీపీ వేడుకలు ఘనంగా జరగడం విశేషం.

## కార్యకర్తే అధినేత..

**మంగళగిరిలో మిన్నంటిన పసుపు జోష్**

**ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు!**

మంగళగిరి, మార్చి 29: తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో మరో కీలక మైలురాయి ఆవిష్కృతమైంది. పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈసారి పార్టీ అధిష్టానం ఎంతో వినూత్నంగా, "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని నిజం చేస్తూ సామాన్య కార్యకర్తలకు అగ్రతాంబూలం ఇవ్వడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు జాతి గర్వించదగ్గ నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళగిరి పరిసర ప్రాంతాలన్నీ



పసుపుమయమై, పండుగ వాతావరణాన్ని తలపించాయి. సభా నిర్వహణలో పార్టీ సరికొత్త పంథాను అనుసరించింది. వేదికపై వివిపిల కంటే పార్టీ కోసం రక్తం చెమటోడ్చిన 19 మంది సామాన్య కార్యకర్తలను కూర్చోబెట్టి వారిని గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వంటి అగ్రనేతలు వేదికపై కాకుండా సాధారణ సభికుల మధ్యలో ఆశీనులవ్వడం చర్చనీయాంశమైంది. గత ప్రభుత్వ హయాంలో అనేక వేధింపులు ఎదుర్కొన్నప్పటికీ, జెండాను వీడకుండా పోరాడిన కార్యకర్తలకు ఈ వేదికపై అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. యువ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ఈ సభా నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగా, సీనియర్ కార్యకర్తలు పార్టీతో తమకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తమ లాంటి సాధారణ వ్యక్తులను గుర్తించి గౌరవించే సంస్కృతి ఒక్క టీడీపీలోనే ఉందని వారు కొనియాడారు. పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో, కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని నాయకులు ఉద్ఘాటించారు. అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ పార్టీ జెండా ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. కృష్ణా నదిలో మత్స్యకారులు పడవలతో ర్యాలీ నిర్వహించి వినూత్నంగా శుభాకాంక్షలు తెలపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఆవిర్భావ వేడుకలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కాకుండా, పార్టీ సిద్ధాంతాలను పునరుద్ఘాటించే వేదికగా మారి క్యాడర్‌లో సరికొత్త జోష్ నింపాయి.

## రికార్డులు సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా టీడీపీతోనే సాధ్యం

- దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక ప్రాంతీయ పార్టీ మనది
- క్లేమోర్ మైన్లకే భయపడని రక్తం మాది..
- అక్రమ కేసులకు భయపడతామా?
- 'క్రెడిట్ చోరీ డిజార్డర్' వ్యాధితో జగన్ బాధపడుతున్నారు..
- మంత్రి నారా లోకేశ్

**మంగళగిరి, మార్చి 29):** దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం అని, రికార్డులు సృష్టించాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. జెండా మోసే కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలని, వారిని కాపాడుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, అధినేత చంద్రబాబు దేశానికి చేసిన సేవలను లోకేశ్ గుర్తుచేశారు. "ఎన్టీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే రోజంతా పడుతుంది. చంద్రబాబు గారికి 75 ఏళ్లు వచ్చినా, ఆయన పనితీరు 25 ఏళ్ల యువకుడి వేగంతో (స్పీడ్ 25) ఉంటుంది" అని కొనియాడారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయడంలో, దళితుడిని లోక్‌సభ స్పీకర్‌గా నిలబెట్టడంలో చంద్రబాబు దార్శనికత గొప్పదని పేర్కొన్నారు.



గత ప్రభుత్వంపై లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "క్లేమోర్ మైన్లకే భయపడని రక్తం మాది. అలాంటిది అక్రమ కేసులకు భయపడతామా? టీడీపీ అడ్రస్ లేకుండా చేస్తామన్న వాళ్లే ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ.150 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గ్రామ స్థాయి నుంచి పొలిట్‌బ్యూరో స్థాయికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు అహంకారం వీడి ప్రజలతో మమేకం కావాలని, లేదంటే గత పాలకుల గతే పడుతుందని హితవు పలికారు. మాజీ సీఎం జగన్‌పై లోకేశ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "జగన్‌కు 'క్రెడిట్ చోరీ డిజార్డర్' అనే వింత వ్యాధి వచ్చింది. అందుకే ఇతరుల కష్టాన్ని తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఆయన ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలి" అని ఎద్దేవా చేశారు. 2024లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతోందని లోకేశ్ తెలిపారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# వైద్య నియామకాల్లో కొత్త శకం

**34 గంటల్లోనే 638 మంది డాక్టర్లకు పోస్టింగ్ ఉత్తర్వులు!**

**ఆన్‌లైన్‌ద్వారా ఆప్షన్ల స్వీకరణ-పోస్టింగ్**

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**అమరావతి, మార్చి 29 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రజారోగ్య శాఖ (డీహెచ్) పరిధిలోని మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీని తొలిసారిగా అత్యంత పారదర్శకమైన ఆన్లైన్ కౌన్సెలింగ్ విధానం ద్వారా చేపట్టబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ అర్హతతో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్) పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఎటువంటి పైరవీలకు తావులేకుండా, వారు కోరుకున్న ఆప్షన్ల ఆధారంగానే పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ ఆన్లైన్ సహకారంతో సోమవారం ఉదయం ప్రారంభమయ్యే ఈ ప్రక్రియ కేవలం 34 గంటల్లోనే ముగిసి, అభ్యర్థుల మెయిళ్లకు ఆటోమేటిక్‌గా నియామక పత్రాలు వెళ్తాయని మంత్రి వివరించారు. గతంలో అనుసరించిన జూమ్ కాన్ఫరెన్స్ లేదా ప్రత్యక్ష కౌన్సెలింగ్ విధానాల్లో అభ్యర్థులు కౌన్సెలింగ్ కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని, దీనివల్ల సమయం వృధా కావడమే కాకుండా నిర్వహణ భారంగా ఉండేదని మంత్రి గుర్తుచేశారు. ఈ ఇబ్బందులను తొలగిస్తూ, అభ్యర్థులు తమ ఇంటి వద్ద నుంచే ప్రాధాన్య క్రమంలో ఆసుపత్రుల వారీగా ఎన్ని ఆప్షన్లయినా ఇచ్చుకునే వెసులుబాటు కల్పించారు. మొత్తం 638 పోస్టులలో 124 ట్యూటర్ పోస్టులు ఉండగా, స్పోర్ట్స్ కోటా మినహా మిగిలిన 611 పోస్టులకు సోమవారం ఉదయం 11 గంటల నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు ఆప్షన్ల స్వీకరణ జరుగుతుంది. ఆప్షన్ల ప్రక్రియ ముగిసిన రెండు, 3 గంటల్లోనే అభ్యర్థుల మెయిళ్లకు పోస్టింగ్ ఆర్డర్లు అందుతాయి. నియామక ఉత్తర్వులు పొందిన వైద్యులు 15 రోజుల్లోగా సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల కార్యాలయాల్లో లేదా బోధనాసుపత్రుల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పద్మావతి తెలిపారు. అక్కడే వారి ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుంది. అభ్యర్థుల సౌకర్యార్థం సీహెచ్ఎఫ్‌డబ్ల్యూ, డీఎంఈ మరియు రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్లలో పూర్తి సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. ప్రభుత్వ నిబంధనలు మరియు రిజర్వేషన్ల ప్రకారం జరిగే ఈ నియామక ప్రక్రియ రాష్ట్ర వైద్య రంగంలో పారదర్శకతకు నిదర్శనంగా నిలుస్తుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది.

## ఎమోషనల్ డైలాగులతో
# రైతులకు న్యాయం జరగదు

**విజయసాయిరెడ్డి ధ్వజం**

**అమరావతి, మార్చి 29 (మనసులో మాట):** రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు కేవలం మాటలతో కాకుండా, చేతల్లో న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, అసెంబ్లీలో సభ్యులు చెప్పే ఎమోషనల్ డైలాగుల వల్ల రైతులకు ఒరిగేదేమీ లేదని విమర్శించారు. ఒక రైతుగా తన అమరావతి రైతు సోదరుల పక్షాన అడుగుతున్నానని పేర్కొన్న ఆయన, 2015లో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన రైతుల్లో ఇప్పటివరకు ఏ ఒక్కరైనా తమ ప్లాట్లలో ఇల్లు కట్టుకోగలిగారా లేదా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించగలిగారా అని ప్రశ్నించారు. ఈ 11 ఏళ్ల కాలంలో ఏడాదికి ఇచ్చే నామమాత్రపు కౌలుతో రైతులకు కలిగిన ప్రయోజనం ఏంటని నిలదీశారు. రైతుల త్యాగాలు వెలకట్టలేనివని చెబుతున్న ప్రభుత్వం, వారికి గతంలో హామీ ఇచ్చిన నివాస, వాణిజ్య ప్లాట్లతో పాటు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అదనంగా నష్టపరిహారం కూడా చెల్లించాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యంగా అసైన్డ్ భూముల విషయంలో అసలైన హక్కుదారులకే నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. ఒకవైపు లక్షల కోట్లతో రాజధాని కడతామని చెబుతున్న పాలకులు, ఆ భూములిచ్చిన రైతులను సంతృప్తి పరచకపోతే ఆ భారీ భవనాల పునాదులకు అర్థం ఉండదని హితవు పలికారు. రైతులకు న్యాయం చేయకుండా నిర్మించే రాజధాని వల్ల కేవలం ధనికులకు, బూర్జువా వర్గాలకే లాభం కలుగుతుందని ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. నిరుపేదల ఇళ్ల పట్టాల అంశంపై కూడా విజయసాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. గత ప్రభుత్వం పేదలకు కేటాయించిన 50 వేల ఇళ్ల పట్టాలను ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఆ ప్లాట్లను నిరుపేదలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సంతోషాన్ని, నిరుపేదల అవసరాలను పక్కన పెట్టి నిర్మించే రాజధాని వల్ల ప్రయోజనం లేదని, ప్రభుత్వం తక్షణమే రైతులకు ఫెయిర్ కాంపెన్సేషన్ చెల్లించే దిశగా అడుగులు వేయాలని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# డాక్టర్ కుటుంబం సామూహిక ఆత్మహత్యాయత్నం..

**భార్య, చిన్నారి మృతి!**

**నరసరావుపేట:** పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఒక డాక్టర్ కుటుంబం సామూహిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన డాక్టర్ గోపి కుటుంబం తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇద్దరి ప్రాణాలను బలితీసుకోగా, మరొకరు మృత్యువుతో పోరాడుతున్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ఎయిమ్స్ (ఎ××మీా) ఆసుపత్రిలో గోపి డాక్టర్‌గా, ఆయన భార్య శంకర కుమారి నర్సుగా పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల కుమార్తె మౌనిక ఉంది. శనివారం రాత్రి భోపాల్ నుంచి నరసరావుపేటకు చేరుకున్న ఈ కుటుంబం, స్థానిక దినేశ్ గ్రాండ్ లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. లాడ్జిలో దిగిన కొద్దిసేపటికే వారు ముగ్గురూ బలవన్మరణానికి యత్నించారు. ఆదివారం ఉదయం గమనించిన లాడ్జి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గదిని పరిశీలించగా, అప్పటికే శంకర కుమారి మరియు చిన్నారి మౌనిక మృతి చెంది ఉండటం స్థానికులను కన్నీటిపర్యంతం చేసింది. కొన ఊపిరితో ఉన్న డాక్టర్ గోపిని పోలీసులు హుటాహుటిన నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రాథమిక విచారణలో వారు మత్తు ఇంజెక్షన్లు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వృత్తిరీత్యా వైద్య రంగంలో స్థిరపడి, ఉన్నత స్థితిలో ఉన్న ఈ కుటుంబం ఇంతటి తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలపై స్పష్టత రాలేదు. ఆర్థిక ఇబ్బందులా లేక కుటుంబ కలహాలా అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్ పరిశీలించింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. భోపాల్‌లో స్థిరపడిన వారు స్వగ్రామానికి సమీపంలోని పట్టణానికి వచ్చి ఇలా ప్రాణాలు తీసుకోవడం వెనుక ఉన్న మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# పేదల 'సొంతింటి' కల సాకారం

- నేడు రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల గృహ ప్రవేశాలు!
- సూళ్లూరుపేటలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- 21 నెలల కాలంలోనే 5.50 లక్షల మంది పేదలకు ఇళ్ల అందజేత
- తిరుపతిలో పీ4 వార్షికోత్సవ సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి




**అమరావతి, మార్చి 29 (మనసులో మాట):** ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న ఏపీ ప్రభుత్వం మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రెండో విడత సామూహిక గృహ ప్రవేశాల కింద రేపు (సోమవారం) రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 2.5 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించనుంది. తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పుదూరులో జరిగే ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని, లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 21 నెలల కాలంలోనే మొత్తం 5.50 లక్షల ఇళ్లను పేదలకు అందించడం విశేషం. గతేడాది నవంబర్‌లో రాయచోటి వేదికగా తొలి విడతలో 3 లక్షల ఇళ్లను పంపిణీ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు రెండో విడతలో భాగంగా 1 లక్ష టిడ్కో ఇళ్లతో పాటు మరో 1.50 లక్షల గృహాలను సిద్ధం చేసింది. పుదూరులో గృహ ప్రవేశాల అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో ముచ్చటించి, వారి అనుభవాలను తెలుసుకుంటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం సూళ్లూరుపేట నియోజకవర్గ స్థాయి నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి పార్టీ కార్యకలాపాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా సాయంత్రం తిరుపతిలో మరో కీలక కార్యక్రమం జరగనుంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పేదరిక నిర్మూలన కార్యక్రమం 'పీ4' (పీ4) ప్రారంభమై ఏడాది పూర్తవుతున్న సందర్భంగా, శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించే వార్షికోత్సవ సభలో సీఎం పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి, రోజంతా పలు కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి 8:50 గంటలకు తిరిగి రాజధానికి చేరుకుంటారు. పేదల సొంతింటి కల నెరవేరుతున్న వేళ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.

## జువ్వలదిన్నె బోట్ల మాయంతో
# నాకు సంబంధం లేదు..

**నిరూపిస్తే రాజకీయ సన్యాసం ● ఎంపీ బీద మస్తాన్ రావు సవాల్!**



**నెల్లూరు, మార్చి 29 (మనసులో మాట):** నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె బోట్ల అదృశ్యం వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. ఈ ఘటనలో తన ప్రమేయం ఉందంటూ వస్తున్న ఆరోపణలపై రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తీవ్రంగా స్పందించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కుంభకోణంలో తన ప్రమేయం ఉందని ఒక్క శాతం ఆధారాలతో నిరూపించినా, తన పదవికి రాజీనామా చేయడంతో పాటు రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలుగుతానని సంచలన ప్రకటన చేశారు. కొంతమంది కావాలనే రాజకీయ కుట్రతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత 40 ఏళ్లుగా మత్స్యకార గ్రామాల ప్రజలతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, వారి ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎన్నడూ ప్రవర్తించలేదని ఎంపీ స్పష్టం చేశారు. ఈ కేసులో ప్రచారంలో ఉన్న 'తోటయ్య' అనే వ్యక్తితో తాను మాట్లాడి ఆరు నెలలు దాటిపోయిందని ఆయన వివరించారు. సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలను తాను కూడా చూశానని, ఎవరో గట్టిగా అడగటంతో భయపడో లేదా ఒత్తిడితోనో తన పేరు చెప్పి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, తన వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల నుంచి గానీ, తన సన్నిహితుల ఖాతాల నుంచి గానీ ఎవరికైనా అనుమానాస్పదంగా డబ్బు బదిలీ అయినట్లు నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. తన బ్యాంక్ ట్రాన్సాక్షన్ల వివరాలను తనిఖీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. జువ్వలదిన్నె బోట్ల మాయం ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఎంపీ బీద మస్తాన్ రావు డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను బయటపెట్టాలని, తద్వారా తనపై వస్తున్న అసత్య ఆరోపణలకు తెరదించాలని కోరారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే శిక్షించబడాలని, కానీ రాజకీయ లబ్ధి కోసం బురద చల్లడం తగదని ఆయన హితవు పలికారు. ఈ ప్రకటనతో నెల్లూరు రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది.

# పారిశ్రామిక దిగ్గజం విజయ్‌పత్ అస్తమయం



**ముంబై:** ప్రముఖ వస్త్ర బ్రాండ్ రేమండ్ గ్రూప్ మాజీ చైర్మన్, పద్మభూషణ్ పురస్కార గ్రహీత విజయ్‌పత్ సింఘానియా (87) కన్నుమూశారు. శనివారం సాయంత్రం ముంబైలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, రేమండ్ గ్రూప్ ప్రస్తుత చైర్మన్ గౌతమ్ సింఘానియా సోషల్ మీడియా వేదికగా ధ్రువీకరిస్తూ, తన తండ్రిని ఒక దార్శనిక నాయకుడిగా, స్ఫూర్తిదాయక వ్యక్తిత్వంగా అభివర్ణించారు. విజయ్‌పత్ సింఘానియా మృతితో భారత పారిశ్రామిక రంగంలో ఒక శకం ముగిసినట్లయింది. విజయ్‌పత్ సింఘానియా కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా, సాహసవంతుడైన ఏవియేటర్‌గానూ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందారు. 1988లో మైక్రోలైట్ విమానంలో లండన్ నుంచి న్యూఢిల్లీకి ఒంటరిగా ప్రయాణించి రికార్డు సృష్టించడమే కాకుండా, 2005లో 67 ఏళ్ల వయసులో హాట్ ఎయిర్ బెలూన్‌లో దాదాపు 69 వేల అడుగుల ఎత్తుకు వెళ్లి మరో ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఆయన విశేష సేవలకు గానూ భారత ప్రభుత్వం 2006లో దేశంలోని మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌తో సత్కరించింది. 1980 నుంచి 2000 వరకు ఆయన రేమండ్ గ్రూప్‌కు చైర్మన్‌గా వ్యవహరించి, ఆ సంస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ముంబైలోని షెరీఫ్‌గా కూడా సేవలు అందించిన సింఘానియా జీవితం ఎన్నో ఎత్తుపల్లాల కలయిక. కొన్నేళ్ల క్రితం కంపెనీ యాజమాన్య హక్కులను తన కుమారుడికి బదిలీ చేసిన తర్వాత తండ్రీకొడుకుల మధ్య తలెత్తిన ఆస్తి వివాదాలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే, కాలక్రమేణా వారు ఆ సమస్యలను పరిష్కరించుకున్నట్లు సమాచారం. కాగా, ఆయన అంత్యక్రియలను ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ముంబైలోని చందన్‌వాడి శ్మశానవాటికలో నిర్వహించనున్నారు. సింఘానియా ఒక దార్శనిక నాయకుడని, ఆయన వదిలివెళ్లిన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని పారిశ్రామిక ప్రముఖులు నివాళులర్పించారు.

# కర్నూలులో రౌడీషీటర్లపై ఉక్కుపాదం

**జిల్లా బహిష్కరణల సంఖ్య 9కి చేరిక!**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్ట్ తప్పదు: ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక**

**బుధవారపేటకు చెందిన పోలిశెట్టి అశోక్‌పై బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ సిరి**



**కర్నూలు, మార్చి 29 (మనసులో మాట):** జిల్లాలో అరాచక శక్తులు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కర్నూలు జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. వరుస నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీషీటర్లపై జిల్లా బహిష్కరణ (ఎక్స్‌టర్న్‌మెంట్) చర్యలు వేగవంతం చేశారు. తాజాగా కర్నూలు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధవారపేటకు చెందిన రౌడీషీటర్ పోలిశెట్టి అశోక్ పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి జారీ చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ పంపిన ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలిశెట్టి అశోక్ పై గతంలో హత్యలు, తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయని, రౌడీషీట్ నంబర్ 340 కలిగిన ఇతడు పలుమార్లు రిమాండ్‌కు వెళ్లినా ప్రవర్తనలో మార్పు రాలేదని పోలీసులు గుర్తించారు. నిరంతరం నేరప్రవృత్తితో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న నేపథ్యంలో, చట్టపరమైన నిబంధనల ప్రకారం ఇతడిని జిల్లా నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో జిల్లాలో ఇప్పటివరకు బహిష్కరణకు గురైన వారి సంఖ్య తొమ్మిదికి చేరింది. జిల్లా బహిష్కరణకు గురైన వారిలో వడ్డే రామాంజనేయులు, పటాన్ ఇమ్రాన్ ఖాన్, వడ్డే తులసి కుమార్, వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివ కుమార్, మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు అలియాస్‌పుండుకూర మధు, మిట్టగేరి కుర్వ మధుసూధన్ అలియాస్‌మధు, పోలిశెట్టి అశోక్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంతతకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. అరాచక శక్తులుగా మారి ప్రజలను ఇబ్బంది పెడితే జిల్లా బహిష్కరణతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే మరికొంత మంది చెడు నడత కలిగిన వ్యక్తుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి ప్రశాంతంగా జీవించాలని ఆయన కోరారు.



# విలువైన కృతజ్ఞత

## డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన 'దలపతి' విజయ్!

**చెన్నై, మార్చి 29 (మనసులో మాట):** కోలీవుడ్ స్టార్ హీరో, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత తలపతి విజయ్ రాజకీయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలపబోయే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తూ, తన వ్యక్తిగత కారు డ్రైవర్ కుమారుడికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించి అందరినీ ఆశ్చర్యపరిచారు. గత 30 ఏళ్లుగా తన వద్ద డ్రైవర్‌గా, ప్రస్తుతం వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న రాజేంద్రన్ పట్ల తనకున్న కృతజ్ఞతను చాటుకుంటూ, ఆయన కుమారుడు శబరినాథన్‌ను విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా విజయ్ ఖరారు చేశారు. వారసత్వ రాజకీయాలకు, ధనబలానికి తావులేకుండా, సామాన్య కార్యకర్తలకు మరియు చదువుకున్న యువతకు ప్రాధాన్యత ఇస్తానన్న తన మాటను విజయ్ ఈ నిర్ణయంతో నిలబెట్టుకున్నారు. చెన్నైలో జరిగిన అభ్యర్థుల పరిచయ వేదికపై శబరినాథన్ పేరును విజయ్ ప్రకటిస్తున్న సమయంలో అత్యంత భావోద్వేగ వాతావరణం నెలకొంది. తన తండ్రి మూడు దశాబ్దాలుగా సేవ చేస్తున్న యజమానే నేడు తనను ఒక నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడంతో శబరినాథన్ కన్నీటి పర్యంతమయ్యారు. స్టేజిపైనే విజయ్ పాదాలకు నమస్కరించి భావోద్వేగానికి లోనైన శబరినాథన్‌ను విజయ్ దగ్గరకు తీసుకుని ఓదార్చారు. రాజేంద్రన్ కూడా తన కుమారుడికి దక్కిన ఈ అరుదైన గౌరవానికి ఆనందబాష్పాలు రాల్చారు. శబరినాథన్ గత కొంతకాలంగా విరుగంపాక్కం టీవీకే జిల్లా కార్యదర్శిగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. విజయ్ తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయంపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. సాధారణ నేపథ్యం ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపడం ద్వారా నిజమైన ప్రజాస్వామ్యాన్ని విజయ్ అమలు చేస్తున్నారని అభిమానులు మరియు రాజకీయ విశ్లేషకులు కొనియాడారు. ఇదే వేదికపై విజయ్ తాను పెరంబూర్ మరియు తిరుచిరాపల్లి ఈస్ట్ నియోజకవర్గాల నుండి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు ఎన్నికల్లో టీవీకే తన 'విజిల్' గుర్తుతో బరిలోకి దిగుతోంది. ఒక డ్రైవర్ కుమారుడిని నాయకుడిగా నిలబెట్టిన విజయ్ తీరుపై తమిళనాడు రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'

## ఇది కేంద్ర వైఫల్యమే • జైరాం రమేశ్ తీవ్ర విమర్శలు!

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అంతర్జాతీయ రాజకీయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించింది. ఒకప్పుడు ప్రపంచ దేశాల ముందు ఏకాకిగా నిలిచిన పాకిస్థాన్‌కు, ఇప్పుడు అమెరికా నుంచి 'గౌరవనీయ మధ్యవర్తి' హోదా లభించడం ప్రధాని నరేంద్ర మోదీ విదేశాంగ విధాన వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేత, పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, గతంలో క్లింటన్, బుష్, ఒబామా, బైడెన్ వంటి అమెరికా అధ్యక్షులు పాకిస్థాన్‌తో కఠినంగా వ్యవహరించిన విషయాన్ని గుర్తుచేశారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత అంతర్జాతీయంగా ఏకాకిగా మారిన పాక్‌కు, ప్రస్తుత ట్రంప్ హయాంలో అనూహ్యంగా ఆదరణ లభించడం ఆందోళనకరమని జైరాం రమేశ్ పేర్కొన్నారు. "భారత్ సైనికపరంగా 'ఆపరేషన్ సిందూర్'లో అద్భుత విజయం సాధించినా, ఆ విజయాన్ని దౌత్యపరంగా సద్వినియోగం చేసుకోవడంలో మోదీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. విదేశాంగ మంత్రి జైశంకర్ మాటల్లోనే చెప్పాలంటే పాకిస్థాన్ ఇప్పుడు ఒక గౌరవనీయ మధ్యవర్తిగా అవతరించింది. ఇది మన విదేశాంగ విధానంలో అతిపెద్ద లోపం" అని ఆయన విమర్శించారు. దౌత్యపరంగా భారత్ తన పట్టును కోల్పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేసిన ఈ ఆరోపణలను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అంతే ధాటుగా తిప్పికొట్టింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ, ప్రధాని మోదీ దేశ ఆత్మగౌరవాన్ని ప్రపంచ వేదికలపై కాపాడుతూ తన కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని, కానీ కాంగ్రెస్ మాత్రం నిరంతరం దేశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను 'దళారీ' అని పిలిచినందుకు విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మార్చి 25న జరిగిన అఖిలపక్ష సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ "భారత్ ఎప్పటికీ దళారీ దేశంగా ఉండబోదు" అని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా పెద్ద దుమారం రేపుతున్నాయి. ఈ 'దళారీ' పదం చుట్టూ ఇప్పుడు దేశవ్యాప్తంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది.



# ఇరాన్‌కు భారీ షాక్

## ఖర్గ్ ద్వీపం అమెరికా వశం!



**టెహ్రాన్, మార్చి 29 (మనసులో మాట):** పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు భీకర స్థాయికి చేరుకున్నాయి. ఇరాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీసేలా అమెరికా అత్యంత సాహసోపేతమైన, సంచలన చర్యకు దిగింది. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ ప్రధాన చమురు కేంద్రం 'ఖర్గ్ ఐలాండ్'ను అమెరికా దళాలు తమ పూర్తి ఆధీనంలోకి తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో దాదాపు 90 శాతం ఈ దీవి నుంచే జరుగుతుండటంతో, ఈ మెరుపుదాడి ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బగా పరిణమించింది. అమెరికా వైమానిక మరియు నౌకాదళాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ విజయవంతమైనట్లు తెలుస్తోంది. దీనిపై అగ్రరాజ్యం నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామం అక్కడితో ఆగకుండా, ఇరాన్ భూభాగంలోకి నేరుగా సైన్యాన్ని పంపేందుకు (గ్రౌండ్ ఆపరేషన్స్) ట్రంప్ యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకోసం ఇప్పటికే పశ్చిమాసియాకు భారీ ఎత్తున అదనపు బలగాలను, అత్యాధునిక యుద్ధ సామాగ్రిని అమెరికా తరలిస్తోంది. అగ్రరాజ్యం నేరుగా ఇరాన్ గడ్డపైకి సైన్యాన్ని పంపాలని నిర్ణయించడం అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు మరియు చమురు క్షేత్రాలపై ఇరాన్ అనుకూల వర్గాలు గత కొంతకాలంగా చేస్తున్న దాడులకు ప్రతిగా అమెరికా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, తమ మనుగడకే ముప్పు వాటిల్లితే హర్మ్యూజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో, ఆ వ్యూహాత్మక మార్గాన్ని తమ నియంత్రణలో ఉంచుకునేందుకు అమెరికా దళాలు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఉద్రిక్తతలను తగ్గించి శాంతి చర్చలు జరిపేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం పూర్తిస్థాయి ప్రపంచ యుద్ధానికి దారితీసేలా కనిపిస్తున్నాయి. ఒకవేళ యుద్ధం ముదిరి హర్మ్యూజ్ జలసంధి ద్వారా చమురు సరఫరా నిలిచిపోతే, ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం ఏర్పడి పెట్రోల్ ధరలు ఊహకందని రీతిలో పెరిగే ప్రమాదం ఉందని ఆర్థిక విశ్లేషకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో ప్రపంచ దేశాలు పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలను అత్యంత ఉత్కంఠతో గమనిస్తున్నాయి.

# సౌదీ యువరాజు నన్ను ప్రసన్నం చేసుకుంటున్నారు

## డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు!



**వాషింగ్ టన్, మార్చి 29 (మనసులో మాట):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో అంతర్జాతీయ రాజకీయాలను కుదిపేసే సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో నెల రోజులుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో, సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ తనను ప్రసన్నం చేసుకుంటున్నారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలో జరిగిన ఒక పెట్టుబడిదారుల సదస్సులో ప్రసంగిస్తూ, తన అధ్యక్షతన అమెరికా ఇంత శక్తివంతంగా ఎదుగుతుందని సౌదీ యువరాజు బహుశా ఊహించలేదని ఎద్దేవా చేశారు. "ఏడాది క్రితం అమెరికా చచ్చిన దేశమని, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత హాటెస్ట్ కంట్రీ అని ఆయన (సల్మాన్) నాతో స్వయంగా చెప్పారు" అని ట్రంప్ పేర్కొన్నారు. తాను కూడా గత పాలకుల తరహాలోనే ఒక బలహీనమైన అధ్యక్షుడిగా ఉంటానని సౌదీ యువరాజు అనుకున్నారని, కానీ ఇప్పుడు అగ్రరాజ్యానికి తగిన మర్యాద ఇవ్వాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, వెంటనే తన స్వరం మార్చిన ట్రంప్, సౌదీ యువరాజును ఒక "అద్భుతమైన వ్యక్తి" మరియు "యోధుడు" అని కొనియాడారు. ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధంలో సౌదీ అరేబియాతో పాటు ఇతర గల్ఫ్ దేశాలు అమెరికాకు అండగా నిలిచాయని ప్రశంసించారు. "సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్ మరియు కువైట్ మనతో కలిసి భుజం భుజం కలిపి పోరాడాయి" అని ఆయన గుర్తుచేశారు. అమెరికా–ఇరాన్ యుద్ధం ప్రారంభమై నెల రోజులు పూర్తయిన ఈ కీలక సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. భవిష్యత్తులో ఇరాన్‌తో కుదుర్చుకునే ఏ ఒప్పందమైనా, ఆ దేశ క్షిపణి మరియు డ్రోన్ సామర్థ్యాలను శాశ్వతంగా నిరోధించాలని గల్ఫ్ దేశాలు అమెరికాపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. అలాగే, ఇంధన సరఫరాలను ఇరాన్ ఆయుధంగా వాడుకోకుండా చూడాలని కూడా కోరుతున్నాయి. గత ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధం డజనుకు పైగా దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు మొత్తం 4,500 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, అందులో ఇరాన్‌లోనే సుమారు 1,900 మంది మరణించారని ఒక అంతర్జాతీయ నివేదిక వెల్లడించింది.

# తిరుమలలో భక్తుల రద్దీ..



**తిరుమల, మార్చి 29 (మనసులో మాట):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమలకు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే ఏకంగా 82,040 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రస్తుతం తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనం లభించడానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వేసవి కాలం ప్రారంభం కావడం, సెలవు దినాలు తోడవడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, భక్తులకు అవసరమైన తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీలో ఎటువంటి లోటు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ పేర్కొంది.

# ట్రంప్‌కు వ్యతిరేకంగా 'నో కింగ్స్' నిరసనలు

## దద్దరిల్లిన అమెరికా, యూరప్!

## ఇరాన్‌తో యుద్ధం, అధ్యక్షుడి విధానాలపై వెల్లువెత్తిన ఆగ్రహం

## 50 రాష్ట్రాల్లో 3,100 కార్యక్రమాలు.. వీధుల్లోకి వచ్చిన 90 లక్షల మంది

## అమెరికా జెండాలను తలకిందులుగా పట్టుకుని నిరసన.. ప్రముఖుల సంఘీభావం



**వాషింగ్ టన్, మార్చి 29 (మనసులో మాట):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకు, ముఖ్యంగా ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా శనివారం అమెరికా మరియు ఐరోపా ఖండాలు నిరసన జ్వాలలతో దద్దరిల్లాయి. "నో కింగ్స్" (మాకు రాజులు వద్దు) అనే నినాదంతో నిర్వహించిన ఈ భారీ ర్యాలీల్లో లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మిన్నెసోటా రాష్ట్రం ఈ నిరసనలకు ప్రధాన కేంద్రంగా నిలవగా, సెయింట్ పాల్‌లోని క్యాపిటల్ లాన్ వద్ద వేలాది మంది గుమిగూడి శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. దేశంలో నెలకొన్న సంక్షోభాన్ని సూచిస్తూ పలువురు ఆందోళనకారులు అమెరికా జెండాలను తలకిందులుగా పట్టుకోవడం అక్కడి ఉద్రిక్తతకు అద్దం పట్టింది. మిన్నెసోటాలో జరిగిన ఈ భారీ బహిరంగ సభలో ప్రముఖ గాయకుడు బ్రూస్ స్ప్రింగ్‌స్టీన్ పాల్గొని నిరసనకారుల్లో ఉత్సాహం నింపారు. ట్రంప్ వలస విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారికి సంఘీభావంగా ఆయన తన ప్రసిద్ధ "స్ట్రీట్స్ ఆఫ్ మిన్నియాపాలిస్" పాటను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ "ప్రతిగామి పీడకల"ను ఇక ఎంతమాత్రం కొనసాగనివ్వబోమని, ప్రజల పోరాటమే దేశానికి అసలైన ఆశ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాయని జోన్ బేజ్, నటి జేన్ ఫోండా మరియు సెనేటర్ బెర్నీ సాండర్స్ వంటి ప్రముఖులు పాల్గొని ట్రంప్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. అమెరికాలోని మొత్తం 50 రాష్ట్రాల్లో సుమారు 3,100కు పైగా నిరసన కార్యక్రమాలు జరగ్గా, వీటిలో దాదాపు 90 లక్షల మంది పాల్గొన్నట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. న్యూయార్క్ వంటి డెమోక్రాటిక్ ప్రాబల్యం ఉన్న నగరాల నుంచే కాకుండా, ట్రంప్‌కు గట్టి మద్దతు ఉన్న ఇడాహో వంటి ప్రాంతాల్లోని చిన్న పట్టణాల్లో కూడా ఈ ర్యాలీలు జరగడం విశేషం. వాషింగ్టన్ డీసీలో వందలాది మంది లింకన్ మెమోరియల్ నుండి నేషనల్ మాల్ వరకు కవాతు నిర్వహించి యుద్ధ వ్యతిరేక నినాదాలు చేశారు. కేవలం అమెరికాలోనే కాకుండా లండన్, పారిస్, రోమ్ వంటి ఐరోపా నగరాల్లోనూ వేలాది మంది వీధుల్లోకి వచ్చి ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తారు. అయితే, ఈ నిరసనలను వైట్‌హౌస్ తీవ్రంగా కొట్టిపారేసింది. ఇవి కేవలం "లెఫ్టిస్ట్ ఫండింగ్ నెట్‌వర్క్" సృష్టించిన కృత్రిమ నిరసనలని, వీటికి సామాన్య ప్రజల మద్దతు లేదని వైట్‌హౌస్ ప్రతినిధి అబిగైల్ జాక్సన్ విమర్శించారు. నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెస్ కమిటీ సైతం వీటిని "అమెరికా ద్వేషపూరిత ర్యాలీలు"గా అభివర్ణించింది. అధికార పక్షం విమర్శలు ఎలా ఉన్నా, అంతర్జాతీయంగా నెలకొన్న ఈ నిరసన జ్వాలలు ట్రంప్ యంత్రాంగంపై ఒత్తిడిని పెంచుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
# అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
సోమవారం 30 మార్చి 2026



# సామాన్యుడుకి.. గ్యాస్ బండ భారం..!!











- వంటింటిపై వార్ దెబ్బ
- డొమెస్టిక్ టూ కమర్షియల్ లోకి ఫిల్లింగ్
- కృత్రిమ కొరతతో డొమెస్టిక్‌కు సిలండర్లు సైతం ఇబ్బందులు
- వినియోగదారుల దెబ్బకు తలలు పట్టుకుంటోన్న గ్యాస్ ఏజెన్సీలు
- కొందరు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారంటూ వదంతులు
- సిలండర్ గ్యాస్ ధర బ్లాక్ మార్కెట్లో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు
- ముందు జాగ్రత్తలు అంటూ ప్రకటనలకే పరిమితం
- బ్లాక్ మార్కెట్లో దృష్టి పెట్టాలని అధికారులను కోరుతున్న ప్రజలు

**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ ఇబ్బందులు రోజురోజుకు ముదురుతున్నాయి. దాన్ని ఆసరా చేసుకుని కొందరు అక్రమార్కులు చేస్తున్న చర్యల కారణంగా వంటింటిపై తీవ్ర ప్రభావం చూపుతోంది.పరిస్థితి ఎలా మారుతోందంటే గ్యాస్ ఇబ్బందులతో చిన్న చిన్న హోటళ్లు మూతబడ్డాయి. ఫలితంగా వారు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారు.వాస్తవంగా యుద్ధం కారణంగా గ్యాస్ రవాణా మందగించటంతో స్టాక్ కొరత ఏర్పడింది.దీంతో రాష్ట్రంలోని గ్యాస్ కేంద్రాలలో రీ ఫిల్లింగ్ సమయం పెరిగింది.అయితే అధికారుల అంతా బాగుందని చెపుతున్నా గ్రామీణ ప్రాంతాలలో ఇబ్బందులు తలెత్తుతూనే ఉన్నాయి. దీంతో కొరత కారణంగా ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తోన్న నేపధ్యంలో ప్రతి ఒక్కరు గ్యాస్ కోసం పరుగులు పెడుతున్నారు. ఒక సిలండర్ కోసం కాకుండా నిల్వ చేసుకోవాలన్న ఆదుర్దాతో గ్యాస్ ఏజెన్సీల వెంబడి పడుతున్నారు. ముఖ్యంగా రాజకీయ నాయుకులు తమ పలుకుబడితో గ్యాస్ ఏజెన్సీలను తమకు తప్పనిగా పంపించాలని హుకుం జారీ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. గతంలో ఫోన్‌లో బుక్ చేయగానే రెండు మూడు రోజుల్లో వచ్చే సిలండర్ ఇప్పుడు నెలరోజులు పడుతోంది. బుకింగ్ సమయం కూడా పెంచడంతో విచ్చల విడిగా వాడే వినియోదారులు ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో వాణిజ్య సిండర్లు తీసుకోకుండా డొమిస్టిక్ సిలండర్లను వాడే చిన్నచిన్న హోటల్స్ వారికి వాణిజ్య సిలండర్లు కూడా దొరకడంలేదు. దీంతో హోటల్లుమూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది.

**రీఫిల్లింగ్‌తో గ్యాస్ మ్యాఫియా:**
ఏసమస్య వచ్చిన వాటికి సంబంధిన మ్యాఫియా మాత్రం వెంటనే తయారవుతోంది. వ్యాపారాలకు వాణిజ్య సిలండర్లు కావాల్సి ఉన్న నేపధ్యంలో డొమెస్టిక్ సిలండరల్లఓ ఉన్న గ్యాస్‌ను వాణిజ్య సిలండరల్లఓకి రీఫిల్లింగ్ చేసి ఒక్కొక్క వాణిజ్య సిలండర్‌ను రూ.6 నుంచి 8 వేలకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందుతోంది.అ దే విధంగా డొమెస్టిక్ సిలండర్‌ను రూ.3 నుంచి రూ.4 వేలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఈ దందా కొనసాగుతోంది. ఇదిఇలావుండగా, గృహ వినియోగావారులకు వెళ్ళాల్సిన గ్యాస్ బండలు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని చిన్నచిన్న పరిశ్రమదారులకు, ఫాస్టు ఫుడ్ సెంటర్లకు మళ్ళిస్తున్నారు. సిలండరల&వినియోదారలలో వీరితో మనకు ఇబ్బంది ఉంటుందని భావిస్తే వారి సిలండర్లను మాత్రం ఇంటికి పంపిస్తున్నారు. గ్రామీణులకు చేరాల్సిన గృహ బండలు పక్కదారి పడుతున్నట్లుగా సమాచారం అందుతోంది. అధికారులు వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మేము అన్నీ చర్యలు తీసుకున్నాం గ్యాస్ వినియోగదారులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని మంత్రులు ఎన్ని సుద్దులు చెప్పినా అక్రమాలు మాత్రం ఆగడం లేదు. మంత్రుల మాటలు కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితమయ్యాయన్న భానవ వ్యక్తమవుతోంది. కేంద్రం అన్నీ చర్యలు తీసుకుంటుందని బాజాపా అధ్యక్షుడు మాధవ్ చెప్పినా కేంద్రం ఏ చర్యలు తీసుకుంటుందో అర్థం కాకుండా ఉంది. గ్యాస్ కొరత కారణంగా సామాన్యుని నడ్డి విరుస్తున్న గ్యాస్ మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత కేంద్రం, రాష్ట్రం అధికారుపై ఉంది. ఈవిషయంలో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**గ్యాస్ కేవైసిపై తీవ్ర గందరగోళం:**
ఆది నుంచి గ్యాస్ వినియోదారుల కేవైసి పై తీవ్రగందరగోళం నెలకొంటోంది. కేవైసి జరిగితేనే కేంద్ర ఇచ్చుఏ సబ్సిడీ వస్తుంది. వీటన్నింటిని గ్యాస్ ఏజెన్సీలు ప్రచారం చేసి వినియోగదారుల నుంచి కేవైసి చేయాల్సి ఉంది. గతంలో ఒక సారి చేసి తప్పుకున్నారు. ఇవేమి గమనించని గ్రామ వినియోగదారులు కేవైసి లేక ప్రభుత్వ సబ్సీడీని కూడా తీసుకోలేకపోతున్నారు. గ్యాస్ ఇబ్బందుల సమయంలో ఇప్పుడు కేవైసి సమస్యల తలెత్తుతోంది. మీకు కేవైసిపి ప్రక్రియను ముగించలేదు. మీకు గ్యాస్ ఇవ్వలేమంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, సబ్సిలడీలను కొనసాగించాలని తెచ్చిన ఈ నిబంధనతో వ్యవసాయ కూళీలు, కార్మికులు, రోజువారి కూళీలు పనులు మానుకొని గంటలతరబడి గ్యాస్ కేంఆద్ర వద్ద పడిగాపులు పడుతున్నారు.

**గ్యాస్ సరపరాపై కంట్రోల్ రూములు:**
గ్యాస్ వినియోగదారులకు సక్రమంగా గాఓయస్ అందుతుందా ..? లేదా అనే అంశం పై ప్రభుత్వం కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ వినియోగదాల సందేహాలను కూడా నివృత్తి చేస్తారు.గ్యాస్ విషయాలపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 24 గంటలు ఈ కేంద్రాలు పనిచేస్తాయని ప్రభుత్వం వ్లెడించింది. అయితే ప్రాక్టికల్‌గా ప్రభుత్వ నిబందనలు ఏవి వర్తిండం లేదు. డొమోస్టిక్ సిలండర్ రూ.1000 ఉండగా మార్కెట్లో అవి రూ.3 నుంచి 4 వేలే పలుకుతోంది. అప్పటి వరకు లేవిని చెబుతోన్న అక్రమార్కులు రూ సిలండర్‌కు మూడు ఇస్తామంటే ప్రత్యక్షమవుతున్నాయి. ఈవిషయంపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మొత్తం మీద గ్యాస్ బండ సామాన్యుని గుదిబండగా మారిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.



## పేద ప్రజలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ
### - కొమ్మాలపాటి శ్రీధర్

**పల్నాడు, మార్చి 29,( మనసులో మాట):** పేద ప్రజలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీనేనని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.హైదరాబాదు ఎన్టీఆర్ భవన్ లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కొమ్మాలపాటి శ్రీధర్,కొమ్మాలపాటి సాయి సుధాకర్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, యుగపురుషుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.శ్రీధర్ మాట్లాడుతూ "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు.తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీగా టిడిపి ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా తెలుగువారిని నెం.1గా నిలబెట్టాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ సందర్భంగా అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ



**పల్నాడు, మార్చి 29,( మనసులో మాట)..** దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు అన్నారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను టిడిపి నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినదించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచిందని టిడిపి ఆవిర్భావం తర్వాతే సమాజంలో అణగారిన బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు వచ్చిందని ప్రపంచంలో తెలుగువారిని నెంబర్ వన్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు పార్టీకి వెన్నుదన్నుల కార్యకర్తలే అండగా ఉన్నారని నందమూరి తారక రామారావు ఆశయాలు సిద్ధాంతాల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుండి అలుపెరగని కృషితో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నంది రాజుపాలెం సొసైటీ ఛైర్మన్ ఓర్చు ఆనంద్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు, లక్ష్మయ్య ఏసు పాదం, మణికంఠ, నితీష్,వెంకట గిరి, బ్రహ్మయ్య,ఉప్పు శ్రీను, సుబ్బారావు , చెరుకుపల్లి శ్రీను,బసవయ్య,జగన్నాథం,ఏసుభాల తదితరులు పాల్గొన్నారు.




## 44 ఏళ్ల పసుపు ప్రస్థానం.. 'తెలుగుదేశం'పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం.

**అమరావతి , మార్చి 29, (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పార్టీ విజయంలో వారి పాత్రను కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా పేదల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు ఒక భావోద్వేగ సందేశాన్ని పంపారు. ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ వేడుక కాదు, ప్రతి తెలుగువాడి ఆత్మగౌరవ పండుగ అని ఆయన అభివర్ణించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఏ ఆశయంతో అయితే ఈ పార్టీని స్థాపించారో, ఆ సిద్ధాంతాలే నేటికీ పార్టీకి దిక్సూచిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అందించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రస్థానంలో, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేస్తున్నారని కొనియాడారు. ఈ 44 ఏళ్ల ప్రయాణంలో ఎదురైన ఒడిదుడుకులను తట్టుకుని, పార్టీని ఇక్కడి వరకు తీసుకువచ్చిన ఘనత కార్యకర్తలదేనని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సందేశంలో ఒక కీలకమైన విషయాన్ని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అంటే అది కేవలం నాయకులది కాదు, అది నిఖార్సైన 'కార్యకర్తల పార్టీ' అని ప్రకటించారు. ఆవిర్భావ దినోత్సవం అనేది మనందరి ఇంటి పండుగ అని, ప్రతి ఇంటి గడపపై పసుపు జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపంగా నిలిచిన ఈ పార్టీ, తెలుగు వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక శక్తి తెలుగుదేశం అని సగర్వంగా ప్రకటించారు. ఈ 44వ ఆవిర్భావ దినోత్సవం పార్టీ చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆయన ఆకాంక్షించారు.



# కేతవరం లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములు

## మార్చి 31 నుండి ఏప్రిల్ 2 వ తారీకు వరకు

**పల్నాడు, మార్చి 29, (మనసులో మాట):** పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలంలోని కేతవరం లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఒక ప్రాచీన స్వయంభూ క్షేత్రం క్రీ శ. 11వ శతాబ్దంలో కేత వర్మ అనే రాజు ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తుండగా ఆయనకు స్వామివారి ఆవిర్భావం గురించి తెలియ వచ్చింది. ఆయన కొండపై అన్వేషణ చేసి స్వామి వారిని దర్శించుకొని అక్కడ ఆలయాన్ని నిర్మించారు. ఆలయ నిర్మాణం కోసం తవ్వకాలు జరుపుతుండగా ఒక రాయి నుండి రక్తం రావడం గమనించారు. ఆ రాయిని పరిశీలిస్తే అది వజ్రపురాయి గా గుర్తించారు. అలా ఇక్కడ స్వామివారికి వజ్ర నరసింహస్వామి అనే పేరు వచ్చింది. కృష్ణానది పరివాహ ప్రాంతంలోని ఐదు ప్రసిద్ధ నరసింహ క్షేత్రాలలో వేలాద్రి మంగళగిరి వాడపల్లి మట్టపల్లి కేతవరం ఒకటి కృష్ణానది ఒడ్డున దట్టమైన అటవీ ప్రాంతంలో కొండపై ఉంటుంది. ఇక్కడ లక్ష్మీనరసింహస్వామి స్వయంభువుగా వెలసి చెంచులక్ష్మి అమ్మ వారితో కొలువై ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్షేత్రం ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతి సౌందర్యం మధ్య భక్తులకు నరసింహ స్వామి రూపంలో దర్శనమిస్తుంటారు. ప్రతి సంవత్సరం ఇక్కడ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

**కేతవరం లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములకు సర్వం సిద్ధం**

కేతవరం లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి సనిమెళ్ళ కోటిరెడ్డి తెలిపారు. బెల్లంకొండ మండలంలోని కేతవరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు మార్చి 31 నుండి ఏప్రిల్ 2 తేదీ వరకు బ్రహ్మోత్సవములు నిర్వహించబడును. 31వ తేదీన మంగళవారం అంకురార్పణ ధ్వజారోహణం పెండ్లి కుమారుడును చేయటం జరుగుతుందని, 1 వ తారీకు బుధవారం అర్చకులు దీవి చెన్నకేశవచార్యులు సహాయకులు ప్రసన్న కుమార్ ఆచార్యులు యాజ్ఞికులు వేదాంతం కోదండ రామాచార్యులు (రాంబాబు ) సారధ్యంలో శ్రీ స్వామి వారి కళ్యాణం ఎదుర్కోలోత్సవం నిర్వహించబడుతుందని, కళ్యాణంలో పాల్గొను స్త్రీ పురుషులు సాంప్రదాయ దుస్తులు ధరించి కళ్యాణంలో పాల్గొనవలయునన్నారు. 2 వ తారీకు గురువారం స్వామివారి దివ్య రథోత్సవం జరుగుతుందన్నారు. మంగళవారం రాత్రి నుండి గురువారం రాత్రి వరకు దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నా రు. భక్తులు స్వామివారి మహోత్సవంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### టీడీపీ ఆవిర్భావం.. రాజకీయాల్లో పెనుమార్పులు..

# విప్లవాత్మక సంస్కరణలకు బీజం వేసింది

- పార్టీని, శ్రేణుల్ని కంటికి రెప్పలా కాపాడే చంద్రబాబు నాయకత్వమే మన రక్షణ కవచం.
- లోకేశ్ యువనాయకత్వంలో పార్టీ జాతీయస్థాయిలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుంది. పత్తిపాటి



**పల్నాడు, మార్చి 29, (మనసులో మాట):** తెలుగుదేశం ఆవిర్భావమే రాజకీయాల్లో పెనుమార్పులు, విప్లవాత్మక సంస్కరణకు బీజం వేసిందని, తన మాటే శాసనంగా స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుప్రజల హృదయాల్లో పార్టీకి శాశ్వత స్థానం కల్పించారని, ప్రజాసంక్షేమం.. అభివృద్ధే ప్రమాణాలుగా చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత స్థానిక ఎన్ఆర్ టీ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి, పార్టీశ్రేణులతో ర్యాలీగా బయలుదేరి పార్టీ కార్యాలయానికి వెళ్లి, టీడీపీ శ్రేణులతో సమావేశమయ్యారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన పలువురు నాయకులు, కార్యకర్తలను సన్మానించిన అనంతరం ప్రత్తిపాటి వారితో కలిసి భోజనం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన వర్చువల్ సమావేశంలో పాల్గొన్న అనంతరం, ప్రత్తిపాటి పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీని, శ్రేణుల్ని కంటికి రెప్పలా కాపాడే నాయకుడు చంద్రబాబు అని,

మార్చి 29 1982న పురుడు పోసుకున్న తెలుగుదేశం.. నాటి నుంచి నేటి వరకు ఎన్నోఆటుపోట్లు, సంక్షోభాలు, గెలుపోటములను తట్టుకొని ప్రజాక్షేత్రంలో అజేయంగా నిలిచిందని చెప్పారు. అధికారంతో పనిలేకుండా ఎలాంటి అండదండలు లేకున్నా ఇది మా పార్టీ అనే నమ్మకం, విశ్వాసంతో పనిచేసే వారిని పార్టీ అధినాయకత్వం ఉత్తమ కార్యకర్తలుగా గుర్తించి ప్రోత్సహిస్తోందన్నారు. పార్టీ శ్రేణులపై ఈగవాలకుండా, కంటికి రెప్పలా కాపాడుకునే చంద్రబాబు నాయకత్వమే మనందరికీ గొప్ప రక్షణ కవచమని, ఆ కవచాన్ని యువనాయకుడు, మంత్రి లోకేశ్ మరింత బలోపేతం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లోకేశ్ సమర్థ నాయకత్వంలో పార్టీ భవిష్యత్ లో జాతీయస్థాయిలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతల నిర్వహణలో సమర్థత చాటుకున్నాను. చంద్రబాబు గతంలో తనపై నమ్మకంతో అప్పగించిన పార్టీ బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించానని ఆయన చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీని బలోపేతం చేయడంలో. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో సమర్థతను చాటుకున్నామన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహించిన యువగర్జన సభ నభూతో అన్నవిధంగా పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ప్రధాని మోదీ సభను కూడా అదే స్థాయిలో విజయవంతం చేశామన్నారు. తర్వాత లోకేశ్ చేపట్టిన యువగళం యాత్ర సక్సెస్ లో ముఖ్యభూమిక పోషించామన్నారు. గుంటూరు నుంచి విశాఖపట్నం వరకు లోకేశ్ తో యాత్రలో పాల్గొనడం ఎప్పటికీ మర్చిపోలేని గొప్ప అనుభవమన్నారు.

2019లో అవినీతిపరుల్ని గెలిపిస్తే నియోజకవర్గం అన్నిరంగాలలో మళ్లీ వెనక్కు వెళ్లిందన్నారు.

టీడీపీ శ్రేణులు దురాలోచనలకు అతీతంగా పార్టీకోసం పనిచేయాలి. తమతో ఉండే వారు ఎదుగుతున్నారని, తమకు గుర్తింపు రావడంలేదనే దురాలోచనలు మానేసి..మన పార్టీ ఎదుగుతోందనే సద్భావనతో పార్టీ శ్రేణులు ఓర్పు, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. రాత్రికి రాత్రే ఎవరికీ లబ్ధి చేకూరదని, పార్టీ సిద్ధాంతాలు, ఆలోచనలకు కట్టుబడి, నిజాయితీగా పనిచేసే వారికి తప్పకుండా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, జిల్లా నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, క్లస్టర్ ఇంచార్జ్‌లు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, గంజి శ్రీనివాసరావు, వివిధ హోదాలలో ఉన్న టీడీపీ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తిభావంతో తాడిమళ్ల కళ్యాణ మహోత్సవాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి వారు మరియు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వార్లకు పట్టువస్త్రాల సమర్పణ
- ప్రతి ఒక్కరి జీవితంలో ఆధ్యాత్మికత అవసరమని మంత్రి దుర్గేష్ స్పష్టీకరణ



**నిడదవోలు, మార్చి 29, (మనసులో మాట) :** నిడదవోలు నియోజకవర్గం తాడిమళ్ల గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి వారు మరియు శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కి ఆలయ అధికారులు, అర్చకులు మరియు గ్రామస్థులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు, క్రమశిక్షణతో కూడిన జీవనానికి ప్రతి ఒక్కరి జీవితంలో ఆధ్యాత్మికత చింతన ఉండాలని సూచించారు. స్వామివార్ల కళ్యాణం లోక కళ్యాణార్థం జరుగుతుందని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తాను ప్రార్థించినట్లు తెలిపారు. మన దేవాలయాలు మన సంస్కృతికి నిలయాలని, ఇటువంటి ఉత్సవాల ద్వారా భావి తరాలకు మన సంప్రదాయాలను అందించవచ్చని పేర్కొన్నారు.

అనంతరం, ఉత్సవానికి విచ్చేసిన భక్తులతో మంత్రి దుర్గేష్ ఆత్మీయంగా ముచ్చటించారు. భక్తులు ఉత్సాహంగా మంత్రి దుర్గేష్తో ఫోటోలు దిగగా, ఆయన ఆద్యంతం మహోత్సవ కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**గురజాల,మార్చి 29 (మనసులో మాట)..** గురజాల పట్టణంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్ట్ చైర్మన్ పులుకూరి కాంతారావు మాట్లాడుతూ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల అహంకారపు చెరలో తెలుగువారి ఆత్మగౌరవం అవమానాలు ఎదుర్కొంటున్న పరిస్థితులు కు చలించి 1982 మార్చి 29న ఎన్టీఆర్ ఈ పార్టీని స్థాపించారు. సినీ జీవితంలోనే కాదు, రాజకీయ జీవితంలో కూడా తనకు తానే సాటి అని నిరూపించిన మహానాయకుడు స్వర్గీయ ఎన్.టి. రామారావు అని అన్నారు "సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అని నమ్మి, పేద ప్రజలను దేవుళ్లుగా తలచి సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడానికి ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించారు అని అన్నారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి, సామాజిక న్యాయం మరియు నూతన సంస్కరణలకు నాంది పలికారు. యుగానికి ఒక్కరు చరిత్రను సృష్టించేవారు ఉంటారు. అలాంటి వ్యక్తి మన అన్న ఎన్.టి. రామారావు అని కొనియాడారు. "తెలుగు భాషలో మాట్లాడటం నా హక్కు, ఇది నా సంస్కృతి" అని చెప్పి ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరచిపోలేము అని అన్నారు. ప్రజా సంక్షేమ పాలనకు బాటలు వేసి, భారత రాజకీయ చరిత్రలో సంక్షేమ అధ్యాయాన్ని రాసిన పార్టీ తెలుగుదేశంఅని, రూ.2 లకే కిలో బియ్యం, ఆడబిడ్డలకు ఆస్తి హక్కు, పక్కా ఇళ్లు, పింఛన్లు, భూమిలేనివారికి భూవసతి, ఇలా ఎన్నో వినూత్న పథకాలకు దేశంలోనే తొలిసారి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో తేదేపా నాయకులు మండల అధ్యక్షులు జమ్మిగుంపుల లక్ష్మి నారాయణ, ఆకుల పిచ్చయ్య గుప్తా, అడపా శ్రీనివాసరావు, గనిపల్లి శ్యామ్, దావీదు, నజీమున్, పోటు నాగేశ్వరావు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'హీల్'ను సందర్శించిన పౌర సంస్థల ప్రతినిధులు

**గుంటూరు మార్చి 29, ( మనసులో మాట):** గత మూడు దశాబ్దాలుగా 16,000 మంది అనాథ, పేద బాల బాలికలను చేరదీసి వాళ్లను పేదరికపు కోరల నుండి రక్షించి వాళ్ళ బంగారు భవిష్యత్తుకై బాటలు వేసిన హీల్ స్వచ్ఛంద సంస్థను పౌర సంస్థల ప్రతినిధులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈనెల 29వ తేదీన జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, చేయూత ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు టి. ధనుంజయ రెడ్డి, కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లమాకస్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, వి ఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిగినం అయ్యప్ప, కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యులు పఠాన్ అల్లాబక్షు, అభినందన ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె. నిర్మల్ కుమార్, కెబిఆర్ ఫౌండేషన్ ఫౌండర్ కె. బాలరాజు, విశ్రాంత అడిషనల్ ఎస్పీ కె.వి చలపతిరావు, సేవా తత్పరులు దంటు సాంబిరెడ్డి లతో కూడిన ప్రతినిధుల బృందం ఆగిరిపల్లి సమీపంలో తోటపల్లి నందు గల హీల్ పేరడైజ్ విలేజ్ ను సందర్శించారు. అదేవిధంగా అక్కడున్న హీల్ హెల్త్ సెంటర్, హీల్ స్పోర్ట్స్ సెంటర్, హీల్ ఆర్టిఫిషియల్ లింబ్ సెంటర్, అలేఖ్య హీల్ ఏఐ సెంటర్ లను ప్రత్యక్షంగా వీక్షించి, వాటి ద్వారా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకుని హీల్ బృంద సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హీల్ పేరడైజ్ విలేజ్ నందుగల వెయ్యి మంది బాలబాలికల భోజనానికై చేయూత ఫౌండేషన్ నుండి 35 వేల రూపాయల ఆర్థిక విరాళాన్ని వ్యవస్థాపకులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. హాజరైన పౌర సంస్థల ప్రతినిధులకు హీల్ సంస్థ నిర్వాహకులు కోనేరు లక్ష్మి, యార్లగడ్డ అంకమ్మ చౌదరి సంస్థ చేపడుతున్న కార్యక్రమాల గురించి, భవిష్యత్తు కార్యచరణ గురించి వివరిస్తూ డాక్టర్ కోనేరు సత్య ప్రసాద్ వైద్య విద్యను అభ్యసిస్తుండగానే పదిమందితో ప్రారంభించిన సంస్థ నేడు వెయ్యి మందికి విద్యను, వైద్యాన్ని అందిస్తుందని, త్వరలో హీల్ యూనివర్సిటీ గా పురోగతి సాధించి రెండు లక్షల మంది అనాథ, పేద విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు.

డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ 1967లో వైద్య విద్యను గుంటూరులో అభ్యసిస్తుండగానే ప్రజా సేవా సమితిని స్థాపించి అతి పేదలుగా ఉన్న అనాథ బాల బాలికలకు విద్యనందించడానికి కృషి చేశారన్నారు. ఇంగ్లాండ్ లో డాక్టర్ గా స్థిరపడిన తర్వాత హీల్ సంస్థను ప్రారంభించినారని వివరించారు. నేడు అమెరికా, ఆస్ట్రేలియా, స్పెయిన్, కెనడా దేశాల నుండి దాతలు విరాళాలు అందిస్తున్నారని తెలిపారు.

# టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద బందోబస్తు విధులను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు, మార్చి 29, ( మనసులో మాట):** టీడీపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చే ప్రజలకు, వీఐపీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మరియు పార్కింగ్ ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే నిలిపి, ట్రాఫిక్ క్లియర్ చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రతీ వ్యక్తిని పూర్తిగా తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా సిబ్బందికి సూచించారు. కార్యక్రమం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే ఉంటూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రమణమూర్తి (అడ్మిన్), రవి కుమార్, ఎస్బీ డీఎస్పీ గొట్టిపాటి. శ్రీనివాసులు , ఎస్బి సీఐ శ్రీహరి , మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, సహా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు...

## పార్టీ అధినేత చంద్రబాబు కృషివల్లే

# మనం ఈ స్థాయిలో ఉన్నాం

- సీనియర్లను గౌరవిస్తాం, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం
- పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి
- ఉండవల్లి నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు ఆత్మీయ విందు
- సీఎం చంద్రబాబు గారితో కలిసి పాల్గొన్న మంత్రి నారా లోకేష్





ఉండవల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి కృషివల్లే నేడు మనం ఈ స్థాయిలో ఉన్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండవల్లి నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలతో ఆత్మీయ విందు సమావేశంలో సీఎం చంద్రబాబు గారితో కలిసి పాల్గొన్నారు. సీనియర్ కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. పార్టీలో సీనియర్లను గౌరవిస్తాం, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం. 'మై టీడీపీ' యాప్ ద్వారా నేతల పనితీరును బేరీజు వేస్తాం. పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత తూచ తప్పకుండా పాటించాలి. బహిరంగ వేదికలపై కాకుండా 'మై టీడీపీ' యాప్ ద్వారా నేతలు తమ అభిప్రాయాలను తెలియజేయాలి. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి. నేతలు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

**తాత గారి నుంచి మనవడి వరకు కలిసి భోజనం చేశాం..** ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్తలు స్పందిస్తూ.. తాము పార్టీలో కష్టపడి పనిచేసేందుకు మీరే స్ఫూర్తి అని అన్నారు. మమ్మల్నందరినీ ఇంటికి పిలిచి గౌరవించడం, తాత గారి దగ్గర నుంచి మనవడి వరకు కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఆత్మీయ విందును జీవితంలో మర్చిపోలేమని, మీ రుణం తీర్చుకోలేదని భావోద్వేగంతో చెప్పారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం


# శక్తివంతమైన భారతీయుడు..కింజరాపు రామ్మోహన్ నాయుడు

- భారత దేశంలోని శక్తివంతమైన వ్యక్తుల జాబితాలో చేరిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- ప్రకటించిన ది ఇండియన్ ఎక్స్ ప్రెస్ ప్రత్యేక సంచిక
- ఎదిగిన తీరు, మంత్రిగా పనితీరును కీర్తించిన ప్రముఖ పత్రిక
- మోదీ, అమిత్ షా, జై శంకర్, రాహుల్ గాంధీల సరసన రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం , మార్చి 29 (మనసులో మాట) :** భారతదేశంలోని అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుల్లో ఒకరిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిలిచారు. ప్రముఖ పత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లో మార్చి ప్రత్యేక సంచిక ప్రచురితమైన 'భారతదేశంలోని అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు' జాబితాలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కేంద్ర పౌర విమానయాన మంత్రి కిన్జరాపు రామ్ మోహన్ నాయుడు చేరారు. సమాజంపై చూపిన ప్రభావం, ప్రజలను ఆకర్షించిన తీరు, క్లిష్ట సమయాల్లో తీసుకున్న గొప్ప నిర్ణయాలు, ఇలా పలు కీలక అంశాలను ప్రామాణికంగా తీసుకుని రామ్మోహన్ నాయుడు ను ఈ జాబితాలో చేర్చినట్టు పత్రికా యాజమాన్యం పేర్కొంది. కాగా ఇదివరకే మోదీ, అమిత్ షా, జై శంకర్, రాహుల్ గాంధీ, నిర్మలా సీతారామన్, యోగి ఆదిత్యనాథ్.. ఇలా పలువురు నేతలు ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పుడు వారి సరసన రామ్మోహన్ నాయుడు చేరారు. భారతదేశంలో అతి పిన్న వయస్సు కలిగిన కేబినెట్ మంత్రుల్లో ఒకరైన రామ్మోహన్ నాయుడు, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశ విమానయాన రంగాన్ని నడుపుతున్నారు. ఈ స్థాయి ఎదుగుదలకు దారి తీసిన అంశాలు, కేంద్ర మంత్రిగా ఆయన పనితీరును సంచికలో ప్రత్యేక వ్యాసంగా పొందు పరిచారు.



### ఎందుకు ప్రభావవంతమైనవారు?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేబినెంట్‌లో కీలకమైన పౌర విమానయాన శాఖను నడుపుతున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు, భారతదేశంలోని అత్యంత ప్రభావవంతమైన యువ రాజకీయ నాయకుల్లో ముందున్నారు. గతేడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ఫ్లైట్ AI 171 కూలిపోయిన సంఘటన, డిసెంబర్‌లో ఇండిగో విమానయాన సంస్థలో విస్తృత అంతరాయాలు వంటి సంక్షోభాలను వినియోగదారుల కేంద్రీకృత విధానంతో, జవాబుదారీతనాన్ని నిర్ధారించడంలో స్పష్టమైన సందేశాలు ఇచ్చి నిర్వహించారనీ ఈ వ్యాసంలో వివరణాత్మకంగా విశ్లేషించారు. పార్లమెంటులో బలమైన ప్రాంతీయ పార్టీ తరపున నిలిచి, సున్నితమైన సామాజిక అంశాలకు మద్దతు ఇచ్చి వస్తున్నారనీ పేర్కొన్నారు.

### విమానయాన మంత్రిగా ముందు, ఆ తరువాత..

రామ్మోహన్ నాయుడు మంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందు శాఖ పరిస్థితులు, ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో నిలచిన తీరు ప్రస్తావించారు. దేశీయ ఏరోస్పేస్ తయారీలో పెట్టుబడులు, విమానాల రక్షణ-మరమ్మత్తు-ఓవర్‌హాల్ సామర్థ్యాలను పెంపొందించడం, ప్రాంతీయ వైమానిక కనెక్టివిటీని మెరుగుపరచడం వంటి కార్యక్రమాలను విస్తృత పరిచారని కితాబిచ్చారు.

విమానయాన సేవలను సరసమైనవి, సులభమైనవి, వినియోగదారులకు స్నేహపూర్వకమైనవిగా మార్చాలనే లక్ష్యంతో, దేశ విమానయాన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారని రామ్మోహన్ నాయుడు పనితీరును గొప్పగా విశదీకరించారు.

### ఆసక్తికర విషయల ప్రస్తావన

రాజకీయాల్లోకి ప్రవేశించకముందు రామ్మోహన్ నాయుడు సమాజంలో వ్యవహరించిన తీరు కూడా ప్రామాణికంగా తీసుకున్నారు. తనను తాను మలుచుకుంటూ.. గొప్ప వ్యక్తుల నుండి మంచి అంశాలను ప్రేరణగా తీసుకుంటూ.. రేపటి భవితకు స్ఫూర్తిగా రామ్మోహన్ నాయుడు నిలిచారని ఈ ప్రత్యేక సంచిక వ్యాసంలో తెలియాపరిచారు. రామ్మోహన్ నాయుడు అభిరుచులు, ఇష్టాలను సైతం పేర్కొన్నారు.

### మాస్ లీడర్ కి ప్రశంసల వెల్లువ

ప్రజా సంక్షేమం పరమావధి గా ముందుకు వెళ్తున్న రామ్మోహన్ నాయుడు పనితీరుకు ఇప్పటికే విశేష ప్రశంశలు దక్కగా..దావోస్ లాంటి వేదికల నుండి గ్లోబల్ లీడర్ సతాక్రాన్ని సైతం అందుకున్నారు. తాజాగా ఆ కీర్తి కిరీటంలో ది ఇండియన్ ఎక్స్ ప్రెస్ మోస్ట్ పవర్ఫుల్ ఇండియన్ గా కూడా రామ్మోహన్ నాయుడు చేరడం పట్ల జిల్లా వాసుల, ఆయన అభిమానులు, కూటమి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# నాణ్యత లేని, కల్తీ ఆహార పదార్థాల విక్రయంపై కఠిన చర్యలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 29 :** జిల్లాలో నాణ్యత లేని మరియు కల్తీ ఆహార పదార్థాల విక్రయంపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. సేథు మాధవన్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ కోర్టులో నిర్వహించిన విచారణలో, జిల్లా ఆహార భద్రతాధికారి నాగల్ మీరా నమోదు చేసిన 10 ఫిర్యాదులపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన ఆహార వ్యాపారులపై సుమారు రూ. 2,83,500/- అపరాధ రుసుం విధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఆహార పదార్థాలలో కల్తీ చేయడం, నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, అపరిశుభ్రమైన వాతావరణంలో విక్రయం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మన్నారు. ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఆహార భద్రత చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణ దృష్ట్యా ఆహార వ్యాపారులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద ఆహార పదార్థాలపై అధికారులకు సమాచారం అందించాలని కోరారు. PDS బియ్యం అక్రమ వ్యాపారంపైనా కఠిన చర్యలు..జిల్లాలోని వివిధ మండలాల్లోగాణా బియ్యం అక్రమ నిల్వలు చేసి పట్టుబడి కేసులు నమోదు కాబడిన 15 మంది ప్రతివాదులపై విచారణ జరిపిన జెసి వారికి తగు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, PDS బియ్యం అక్రమ వ్యాపారం చేసినచో సంబంధిత వ్యక్తులపై భారీ జరిమానాలతో పాటు FIR నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. అదే విధంగా సంబంధిత వ్యక్తుల రేషన్ కార్డులు రద్దు చేయబడతాయని, అక్రమ రవాణాలో పట్టుబడిన వాహన డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా, అటువంటి వాహనాల రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు. PDS బియ్యం అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 29 :** పార్వతీపురంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పార్టీ జెండాను ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తదనంతరం ఎమ్మెల్యే తన సతీమణి అనూషతో కలిసి కేక్ కట్ చేసి, ఒకరికొకరు ఆప్యాయంగా తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఘనంగా సత్కరించి, వారు పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. అలాగే విందు భోజనాలు ఏర్పాటు చేసి, అందరికీ ఆప్యాయంగా వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగుజాతికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువతకు ప్రాధాన్యతనిస్తూ పార్టీని తిరుగులేని శక్తిగా మలుస్తున్నారని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేసి, ప్రమాద సమయాల్లో ఆయా కుటుంబాలకు అండగా పార్టీ నిలుస్తోందని తెలియజేశారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్ పథకం, ఉచిత బస్సు పథకం, రైతు భరోసా పథకం, విద్యార్థులకు ఆర్థిక చేయూత వంటి పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎదిగిన అనేక మంది నాయకులు జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో చిన్నచిన్న అభిప్రాయ భేదాలు ఉండటం సహజమేనని, వాటిని పెద్దవి చేసుకుని పార్టీకి నష్టం కలిగించరాదని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు గాని, పార్టీ పెద్దలకు గాని తెలియ జేయా లని కోరారు. పార్వతీపురం నియోజకవర్గానికి త్వరలో మరిన్ని నామినేటెడ్ పదవులు రానున్నాయని వెల్లడించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి, రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, పెంకి వేణుగోపాల్ నాయుడు, రౌతు వేణుగోపాల్ నాయుడు, కోలా మధు, బార్నాల సీతారాం, కోరాడ నారాయణరావు, హనుమంతు శంకర్రావు, మజ్జి వెంకటేష్, గౌరజాన చంద్రమౌళి, జొన్నాడ తేరజమ్మ, గుండ్రెడ్డి పార్వతి, లక్ష్మణరావు మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



11వ పేజీలో

## పాయకరావుపేట నియోజకవర్గంలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం
- ఎన్టీ రామారావు యుగపురుషుడు
- ఎన్టీఆర్ రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు
- గత ప్రభుత్వంలో కార్యకర్తలు పోరాటం చేశారు
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది
- నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారు..హోం మంత్రి అనిత

# నర్సీపట్నంలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నర్సీపట్నం , మార్చి 29 (మనసులో మాట) :** నర్సీపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా, తొలుత స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా పార్టీ ప్రధాన కార్యాలయంతో అనుసంధానమై, అక్కడి విశేషాలను భారీ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలకు ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభలో విజయ్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఇప్పుడు 'టీడీపీ 3.0' వెర్షన్‌లోకి అడుగుపెట్టిందని, మొదటి వెర్షన్ ఎన్టీఆర్ , రెండో వెర్షన్ చంద్రబాబు అయితే, మూడో వెర్షన్ లోకేష్ నాయకత్వంలో యువతకు, సాంకేతికతకు పెద్దపీట వేస్తోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతిని చట్టబద్ధమైన రాజధానిగా అసెంబ్లీలో తీర్మానం చేసిన చారిత్రాత్మక సమయంలో, నర్సీపట్నం బిడ్డ అయ్యన్న





పాత్రుడు స్పీకర్ స్థానంలో ఉండటం ఈ ప్రాంతానికే గర్వ కారణమని కొనియాడారు. 44 ఏళ్లుగా పార్టీ జెండాను నమ్ముకుని, ఎక్కడా అవినీతికి తావులేకుండా నిఖార్సైన రాజకీయాలు చేయడం అయ్యన్న పాత్రుడు కి మాత్రమే సాధ్యమైందని, ఆయన కృషి వల్లే ఈ 21 నెలల్లోనే నియోజకవర్గానికి రూ. 426 కోట్ల అభివృద్ధి నిధులు వచ్చాయని వివరించారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణమ ని, కష్టపడే ప్రతి కార్యకర్తను చంద్రబాబు నాయుడు నేరుగా డాష్‌బోర్డ్ ద్వారా గమనిస్తున్నారని, భవిష్యత్తులో వారికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నియోజ కవర్గంలో పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు విజయ శాలువాతో సత్కరించారు. పార్టీని నమ్ముకున్న వారికి ఎప్పుడు తోడుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, జడ్పిటిసి సుకల రమణమ్మ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మరియు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**అనకాపల్లి టౌన్ , మార్చి 29 (మనసులో మాట) :** పట్టణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా మున్సిపల్ హై స్కూల్ దగ్గర లో ఎన్టీఆర్ విగ్రహం వద్దనున్న పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే, ఏపీ యూఎఫ్ఐ డిసి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగువాడి ఖ్యాతి ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావు ది అన్నారు. అనంతరం సీనియర్ నాయకులను సత్కరించారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సబ్బ వరపు గణేష్ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం ,రైల్వేస్టేషన్ భీమునిగుమ్మం వద్ద ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. పతాకావిష్కరణ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర , పట్టణ టీడీపీ అధ్యక్షులు కేకే వి ఏ నారాయణ రావు, 83వ వార్డు టీడీపీ ఇంచార్జి బొద్దపు ప్రసాద్ ,84వ వార్డు టీడీపీ ఇంచార్జి నీలబాబు ,80వ వార్డు టీడీపీ ఇంచార్జి బిఎస్ ఎం.కె జోగి నాయుడు ,82వ వార్డు టీడీపీ ఇంచార్జి పోలారపు త్రినాధ్ ఎన్టీఆర్ సేవలు కొనియాడారు. దివంగత ఎన్టీ ఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా రు. ముఖ్య మంత్రి చంద్ర బాబు, రాజకీ య విజ్ఞతతో, యువ నాయకుడు లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింతగా వెలుగుతుం దన్నారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి కృషిచేసిన టీడీపీ సీనియర్ నాయకులను, ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 29 :** 29మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్ (సి.ఎస్.ఆర్) స్కాలర్ షిప్స్ ను ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,విజయనగరం పట్టణంలోని మలబార్ గోల్డ్ డైమండ్స్ యాజమాన్యం కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివే విధముగా ప్రోత్సహించేందుకు స్కాలర్ షిప్స్ ప్రదానం చేసే కార్యక్రమంను మార్చి 29న ఫోర్ట్ సిటీ సెంటర్ మాల్ నందు చేపట్టింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ముఖ్య అతిథిగా హాజరై, 29మంది పేద విద్యార్థులకు రూ.2.32 లక్షల స్కాలర్ షిప్స్ ను ప్రధానం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపీఎస్ మాట్లాడుతూ - మలబార్ గోల్డ్ & డైమండ్స్ యాజమాన్యం ప్రతీ ఏడాది తమ సంస్థకు వచ్చిన లాభాల్లో కొంత మొత్తాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పేద విద్యార్థుల ఉన్నతికి ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 29మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, వారికి రూ.2.32 లక్షలను స్కాలర్ షిప్స్‌గా అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుకొనే వయస్సులో సోషల్ మీడియాకు అలవాటు పడవద్దని, ఏకాగ్రతతో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. మీ అభ్యున్నతికి నిరంతరం తపించే తల్లిదండ్రులు, మార్గనిర్దేశం చేసే ఉపాధ్యాయుల మాటలను వినాలని, వారి సూచనలను పాటిస్తూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. భవిష్యత్తులో మిమ్ములను




ఉన్నతంగా నిలిపేది విద్య ఒకటేనని, కావున, చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థినులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఉన్నత చదువులను చదివితే అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంలో తప్పనిసరిగా మంచి అవకాశాలు, ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఇంటర్నెట్ ను విద్యను అభ్యసించడానికి, తెలియని విషయాలు తెలుసుకోవడానికి వినియోగించుకోవాలన్నారు. అలా కాకుండా, సోషల్ మీడియా మోజులోపడి చదువును నిర్లక్ష్యం చేస్తే లక్ష్యంకు దూరం అవుతామన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు చదువు చెప్పడంతోపాటు మానవత విలువలు, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విషయాలు, ప్రణాళికలు గురించి ఉద్భోదించాలన్నారు. విద్యార్థులు లక్ష్యం చేరుకొనే విధంగా వారిని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, సోషల్ మీడియాకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ స్టోర్ హెడ్ జుమ్రాత్ రెహమాన్ మాట్లాడుతూ - మలబార్ గోల్డ్ యాజమాన్యం తమ సంస్థకు వచ్చిన లాభాల్లో రూ.200 కోట్లను ప్రపంచ వ్యాప్తంగా ?పూ= కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు చేస్తున్నదన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 2800 విద్యార్థులకు రూ.2.52 కోట్లను స్కాలర్ షిప్స్ గా అందజేస్తున్నారన్నారు.మలబార్ గోల్డ్ యాజమాన్యం ప్రపంచ వ్యాప్తంగా చేపడుతున్న ?పూ= కార్యక్రమాల వివరాలతో కూడిన ాా.ఎ.ని ఈ సందర్భంగా ప్రదర్శించారు.మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ యాజమాన్యం చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పి ఎ.ఆర్.దామోదర్ గార్ని స్టోర్ హెడ్ మరియు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి, కృతజ్ఞతలు తెలిపి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం స్టోర్ హెడ్ జుమ్రాత్ రెహమాన్, స్టోర్ మేనేజర్ శివరామ రాజు, వన్ టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎసఐ సంభాన రవి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, మెరిట్ స్కాలర్ షిప్స్ పొందిన విద్యార్థినులు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## దశాబ్దాలు దాటిన రాజకీయ యుద్ధయానం..కార్యకర్తల్లో మళ్లీ హై వోల్టేజ్ ఉత్సాహం



**రోలుగుంట , మార్చి 29 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కుశర్లపూడిలో సబ్బవరపు పెద్ది నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రమంతా తీవ్ర వేడి రాజకీయ సందేశాలతో జరిగింది. ఉద్యమ పార్టీగా జన్మించిన టిడిపి, నాలుగు దశాబ్దాల తర్వాత కూడా రాజకీయ రంగంలో తన పోరాట సత్తా తగ్గలేదని ఈ కార్యక్రమాలు మరోసారి స్పష్టంగా చూపించాయి. నాయకులు, కార్యకర్తలు ఉదయం నుంచి కార్యాలయాల వద్ద చేరి జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ సిద్ధాంతాలనూ, పార్టీ పోరాట చరిత్రనూ ఘాటుగా ప్రజల్లో వినిపించారు. ముఖ్యంగా, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ తిరిగి ప్రజల్లో గట్టి స్థానం సంపాదించాల్సిన అవసరాన్ని నేతలు బహిరంగంగా స్పష్టం చేశారు.చట్ట సభల్లో అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సమస్యలపై టిడిపి స్టైల్లో మళ్లీ దాడి ప్రారంభించాల్సిన సమయం వచ్చిందని నేతలు వ్యాఖ్యానించారు. గ్రామ స్థాయిలో పార్టీని రీ-కాన్ఫిగర్ చేయడం, యువతను ఆకర్షించడం, సభ్యత్వాన్ని దూకుడుగా విస్తరించడం వంటి అంశాలపై స్పష్టమైన దిశానిరేశాలు జారీ అయ్యాయి.44 ఏళ్ల పార్టీ, ఇంకా రాజకీయ రంగం నుండి తప్పుకోలేదని ఇప్పటికీ తానే గేమ్ చెంజర్ అని ఈ వేడుకల్లో పార్టీ కార్యకర్తలు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్బవరపు పెద్ది నాయుడుతో పాటు. కిల్లాడ అప్పల సీతయ్య నాయుడు, గొల్లు రమణ, గొల్లు రాజబాబు, గొల్లు నారాయణరావు తెదేపా శ్రేణులు పెద్దలు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాటిపర్తి లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**వి మాడుగుల , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాల పూర్తి చేసుకుని 45 లో అడుగు పెట్టిన సందర్భంగా మాడుగుల మండలంలోని తాడిపర్తి గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకుడు చందా ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశంతెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు 'టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ' శుభాకాంక్షలు. యుగపురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తరతరాల తెలుగు వారి ఆకాంక్షలకు ప్రతిరూపం. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నాం. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ.ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ. ఈ పండుగ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరుపేరు నా శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని పేర్కొన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారంపైనా కఠిన చర్యలు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 29 :** జిల్లాలోని వివిధ మండలాల్లో బియ్యం అక్రమ నిల్వలు చేసి పట్టుబడి 6A కేసులు నమోదు కాబడిన 15 మంది ప్రతివాదులపై విచారణ జరిపిన జెసి వారికి తగు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, PDS బియ్యం అక్రమ వ్యాపారం చేసినచో సంబంధిత వ్యక్తులపై భారీ జరిమానాలతో పాటు FIR నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. అదే విధంగా సంబంధిత వ్యక్తుల రేషన్ కార్డులు రద్దు చేయబడతాయని, అక్రమ రవాణాలో పట్టుబడిన వాహన డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా, అటువంటి వాహనాల రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు. PDS బియ్యం అక్రమ వ్యాపారంపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన హెచ్చరించారు.

## మోడీజీ పరిపాలనలో మెరుగైన ఉపాధి అవకాశాలు

**- అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు**




**అనకాపల్లి రూరల్ , మార్చి 29 (మనసులో మాట) :** ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగ య్యాయని అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తెలిపారు. శనివారం విబిజి రాంజీ పథక జిల్లా కో కన్వీనర్ మారిశెట్టి భాస్కరరావు ఆధ్వర్యంలో గోలగాం గ్రామంలో ఉపాధి కూలీలకు పథకంలో చేకూరే ప్రయోజనాలు పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ నేతృత్వంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుపేర్కొన్నారు. విబిజి రాంజీ జిల్లా కొకన్వీనర్ మారిశెట్టి భాస్కరరావు కృషితో జరగడంతో ఆయనను అభినందించారు. భారతదేశ పార్లమెంట్ లో చేసిన విబిజి రాంజీ చట్టం పై కార్మికులు, రైతులకు అవగాహన కార్యక్రమం జరిగినది. చట్టంపై ఉపాధి పథకం పై కూలీలకు ఉన్న సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేశారు. ఈ పథకంతో ఎటువంటి మేలు జరుగుతుందోవివరించారు. కొందరు ఈ పథకాన్ని తీసేస్తారని కుట్రలు చేస్తున్నారని, అపోహాలు సృష్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం తీసేది కాదని మెరుగైన ఉపాధి అవకాశాలతో ముందుకు వస్తుందని, తప్పుడుగా ప్రచారం చేసే వ్యక్తులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వి బి జి రాంజీ జి పథక కో కన్వీనర్ మారిశెట్టి భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారని, రైతులు కోరిక మేరకు పెద్ద మొత్తంలో పథకాన్ని విస్తరించారని,సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి కూటమి నేతలు కాశీనాయుడు, చీకటి రాంబాబు, గొర్లి ప్రసాద్, నరసింగరావు, భారతీయ జనతా పార్టీ రూరల్ అధ్యక్షులు కపిరి తాతారావు, పట్టణ అధ్యక్షులు కొమనపల్లి సన్యాసిరావు, పరదేశి నాయుడు, రాపేటిసంతోష్, బల్లినర్సింగరావు, మెట్లు, ఉపాధి హామీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## గురజాడ జన్మస్థలంలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన అయ్యప్ప ఆలయం

**- రూ.1.5 కోట్లు వ్యయంతో ఆలయ నిర్మాణం**
**- భక్తుల అర్థిక సహాయంతో ఆలయ నిర్మాణం**



**ఎస్. రాయవరం , మార్చి 29 (మనసులో మాట) :** మహాకవి గురజాడ అప్పారావు జన్మస్థల మైన ఎస్. రాయవరంలో సుమారు రూ. 1.50 కోట్లు వ్యయంతో గ్రామస్తులు, ప్రజలు సహకారంతో నిర్మించిన శ్రీఅయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభోత్సవంకు సిద్ధమైంది. వచ్చే నెల చివరలో ఆలయం ప్రారంభించేందుకు నిర్వాహకులు ముమ్మరంగా ఏర్పాట్లుచేస్తున్నారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఇప్పటికే గ్రామానికిచెందిన 50 మందికిపై గా భక్తులు స్వామి మాలదీక్షను స్వీకరించారు. సుమారు 16 సెంట్లు విస్తీర్ణం లో నిర్మిస్తున్న ఈఆలయానికి 12 సెంట్లుభూమిని గ్రామానికిచెందిన పినపాత్రుని దోరయ్య, కొండ, నూకరాజు, తాతీలు ఉచితంగా ఇచ్చారు. మరో 4సెంట్లు స్థలాన్ని 11లక్షల రూపాయులుకు కొనుగోలుచేసారు. 2024 ఏప్రిల్ 19వ తేదీన ఆలయ నిర్మాణంకు శంఖుస్థాపన జరగగా కశింకోటకుచెందిన రేజేటిరామాచార్యుల వారి అనుగ్రహాఆదేశాలుతో ఆలయ నిర్మాణం జరుగుతుందని కమిటీసభ్యులు తెలిపారు. ఆలయంలో 18 మెట్లు ఏకశిలను చిలకలూరిపేట నుండి తెప్పించారు. రాజమండ్రికి చెందిన శిల్పి హాయగ్రీవాచారి చే ఈ మెట్లును అత్యంత సుందరం గా,కళాత్మాకంగా తీర్చిదిద్దారు. సోమాతి చెట్టుతో ధ్వజ స్థంభం రూపుదిద్దుకుటుందిది. వద్దాదిగ్రామానికి చెందిన రాజుఅనేశశిల్పి ఆలయ నిర్మాణం చేపట్టినట్లు నిర్వా హకులు తెలిపారు. గ్రామ పురోహితులు స్వామివారి పంచ లోహ విగ్రహంను ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.



## 65 వ వార్డులో తెదేపా 44 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**- పార్టీకి సేవ చేస్తున్న వారిని సత్కరించిన**
**వార్డు మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు**



**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీవీఎంసీ 65 వ వార్డు,బీసీ రోడ్డు కాకతీయ కూడలిలో ఘనంగా నిర్వహించారు.వార్డు తెదేపా అధ్యక్షుడు రట్టి వాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొన్నారు.తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి,ఆ తర్వాత మహానేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పేదలకు వస్త్రాలు,పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీకి విశేష కృషి చేస్తున్న పలువురుని ఘనంగా సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ నాడు తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.ఆయన ఆశయాలను పాటిస్తూ చంద్రబాబు, లోకేష్ లు పార్టీని ప్రగతి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్,మహిళా అధ్యక్ష,కార్యదర్శులు కోరుకొండ మంగ,కోట్ని శ్రీలక్ష్మి, విశాఖ జిల్లా నాయకులు రట్టి జయమ్మ. వార్డ్ ఎల్లమ సంఘం అధ్యక్షులు నక్క భాస్కర్ రావు. వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రేఖ రోషన్. సీనియర్ నాయకురాలు సుగుణ, వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు ముద్రి కోటి,చిన్నా, కనకాల త్రినాథ్. బాబులు.పెమ్మి పద్మ. గోకిన జయ. సంధ్య. రాధా. కార్యకర్తలు, అభిమానులు,వార్డ్ వివిధ అనుబంధ సంస్థలు తదితరులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కొయ్యూరు వారాంతపు సంతలో పోలీసుల అవగాహన కార్యక్రమం



**కొయ్యూరు , మార్చి 29 (మనసులో మాట) :** కొయ్యూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన వారాంతపు సంతలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు,మంప ఎస్ఐ శ్రీనివాస్, ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి సంతను సందర్శిం చి ప్రజలతో నేరుగా మమేక మయ్యారు .ఈ సందర్భంగా బూదరాళ్ల పంచాయతీకి చెందిన చీడిపల్లి, చల్దిగడ్డ, బాలరేవుల ,కునుకూరు, పోకలపాలెం తదితర గ్రామాలతో పాటు మంప, రేవళ్ళ పంచాయతీల మారుమూల ప్రాంతాల గిరిజనులతో మాట్లాడారు. ప్రజలకు సైబర్ క్రైమ్లపై అవగాహన కల్పిస్తూ, మోసపూరిత కాల్స్, ఆన్లైన్ మోసాల నుంచి జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అలాగే గంజాయి సాగు లేదా రవాణాకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని హెచ్చరించారు. గంజాయి స్థానంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఇక నాటు సారా వలన కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాల గురించి వివరించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, అధిక వేగం మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపడం ప్రమాదాలకు

## మమ్ములను మనుషులుగా గురించి మంచి నీళ్ళు సౌకర్యం కల్పించండి !



**వి మాడుగుల , మార్చి 29 (మనసులో మాట) :** మాడుగుల నియోజకవర్గంలోదేవరాపల్లి,చింతల పూడి పంచాయతీ చివారు మదన గరువు గ్రామంలో త్రాగు నీటి కోసం ఆదివాసీ గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ మమ్ములను మనుషులుగా గురించి మంచి నీళ్ళు ఇవ్వండి! అంటు రెండు చేతులు జోడించి ఆదివారం వేడుకున్నారు నివాస గ్రామానికి కిలోమీటర్ల దూరంలో గెడ్డ ప్రక్కన ఊట నీరు తెచ్చు కుంటు పవన్ కల్యాణ్ బాబు చంద్రబాబు,బాబు జిల్లా కలెక్టర్ కు చేతులు జోడించి దండం పెడుతూ నిర్సన తెలిపారు అనంతరం వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి దొర పల్గోని మద్దతు పలికి మట్లాడారు ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందన్నారు కాని గిరిజనులను అడవిలో జంతువులు కన్న అద్వాన్నంగా కూటమి ప్రభుత్వ చూస్తుందని పేర్కొన్నారు, గిరిజన ఉద్దరణ కోసం అడవి బాట పట్టిన ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కు గిరిజనులు కష్టాలు పట్టవా అని వారు ప్రశ్నించారు! మమ్ములను మనుషుగా గురించి మంచి నీళ్ళు ఇవ్వండి అంటు కేకలు వేస్తున్న పసి పిల్లలు గోంతు కూటమి ప్రభుత్వానికి విని పించక పోవడం దుర్మార్గ మన్నారు,జల్ జీవన్ మీషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇస్తున్నామని గోప్పలు చేప్పుకుంటున్న పాలక వర్గాలు గిరిజనులకు మాత్రం మంచి నీళ్ళు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు దేవరాపల్లి మండల కేంద్రానికి 12 కీలో మీర్లు దూరంలో ఉన్న చిన్న పాటి ఆది వాసీ గిరిజనులకు త్రాగు నీరు ఇవ్వలేని నిస్సహాయిత స్థితిలో అదికారులు ఉన్నారని వారు అగ్రహం వ్యక్తం చేసారు గెడ్డ నీళ్ళు త్రాగుతూ టై పైయిడు డెంగ్యూ విషజ్వరాలు వంటివి తరుచుగా వస్తున్నాయని తెలిపారు వేసవి కాలం రావంతో గెడ్డలు ఎండి పొతాయని ఊట నీళ్ల కూడా దోరక వని అన్నారు యుద్ధ ప్రాతి పదికన మదన గరువు గ్రామానికి మంచీనీళ్ళు సౌకర్యం కల్పించాలని లెదంటే ఏప్రిల్ 2 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేశారు ఈకార్యక్రమంలో పాంగి కన్నయ్య పాంగి రామాన్న మామిడి చిన్నయ్య పాంగి పెదభీమన్న పాంగి చిన భీరాజు పాంగి సన్యాసమ్మ పి దేముడమ్మ సూకూరి లక్ష్మీ మామిడి సీతమ్మ తో పాటు గిరిజనులు మహిళలు పల్గోన్నారు,



## పారిశ్రామికవాడలో ఘనంగా మట్టల ఆదివారం



**మల్కాపురం , మార్చి 29 (మనసులో మాట) :** గుడ్ ఫ్రైడే కు ముందు క్రైస్తవులు భక్తి శ్రద్దలతో జరుపుకునే మట్టల ఆదివారం పండుగను పారిశ్రామిక ప్రాంతంలో క్రైస్తవులు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక సింధియా (షిప్ యార్డ్) బాప్తిస్టు చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో చిన్నారులు,యువత, మహిళలు, వృద్దులు పెద్దఎత్తున అలంకరించిన ఈత మట్టలు చేతపట్టుకొని దావీదు కుమారునికి, రాజుల రాజుకు, ప్రభువుల ప్రభువుకు జయము జయము అంటూ నినాదాలు చేసారు. సింధియాకాలనీలోని చర్చి వద్ద ప్రారంభమైన ఈ శాంతి ర్యాలీ సింధియా కాలనీ మీదుగా సమీపంలోని ఎకెసికాలనీకి చేరుకొని తిరిగి ప్రధాన రహదారి ద్వారా చర్చి వద్దకు చేరుకుంది. ఈ ర్యాలీ ఆద్యంతం క్రైస్తవ భక్తిగీతాల ఆలాపనతో సాగగా ర్యాలీ అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో సింధియా చర్చి పాస్టర్ రెవరెన్ సుధీర్ కుమార్ బైబిల్ వాక్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాలి పాపక్షమాపణ నిమిత్తం సిలువ మరణం పొందటానికి మానవ రూపంలో ఈ లోకానికి వచ్చిన యేసుప్రభువు తాను సిలువ మరణం పొందటానికి వారం రోజుల ముందు యెరూషలేము ప్రాంతానికి వచ్చిన సందర్భంలో అప్పటి ప్రజలు ఆయనను ఘనంగా స్వాగతించిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఈ మట్టల ఆదివారం పండుగను నేటికీ జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ రెవరన్ దానియేలు గాంధీ, సింధియా బాప్టిస్టు చర్చి కార్యవర్గసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రావాడ అప్పలనాయుడు ఏకగ్రీవ ఎన్నిక



**జియ్యమ్మవలన , మార్చి 29 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రావాడ అప్పలనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాడు స్థానిక పెన్షనర్స్ భవనంలో మహేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి నల్లా బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న నల్లా బాలకృష్ణ ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడంతో, ఆ స్థానంలో అప్పల నాయుడును నియమిం చారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి ధవళ సరస్వతి పరిశీలకురాలుగా వ్యవహరించారు. అప్పలనాయుడు ఎన్నిక పట్ల బాలకృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉపాధ్యాయ మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సంఘంతో పాటు అన్ని మండల శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని స్పష్టం చేశారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి



**కోటవురట్ల , మార్చి 29 (మనసులో మాట) :** కోటవురట్ల మండలం గొట్టివాడ శివారు అణుకు గిరిజన గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా నేత ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ నేతలతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. గిరిజనులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం రూ. 2.50 కోట్లతో మంజూరు చేసిన తారు రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అటు ఇటు కలిపి పది కిలోమీటర్లు నడిచి కోటవురట్ల నిత్యవసర పనులపై రావడానికి ఎన్నో అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గ్రామానికి ప్రత్యామ్నాయ పాఠశాల మంజూరు చేసి ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. ప్రతి కుటుంబానికి పక్కాగృహం మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. జల్ జీవన్ మిషన్ పనులు పూర్తిచేసి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. గ్రామంలో 30 గిరిజన కుటుంబాలకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలన్నారు. అన్ని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. బిఎస్ఎన్ఎల్ టవర్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మనబాల రాజేష్, డేవిడ్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## జియ్యమ్మవలసలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జియ్యమ్మవలస , మార్చి 29 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, జియమ్మవలస మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగు దేశం జెండా ఆవిష్కరణ ను కు ముందు కేక్ ను కట్ చేసి అనంతరం అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు పార్టీ జెండాను ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ గణ చరిత్ర , వ్యస్థాపకులు నందమూరి రామారావు ఆశయాలైన కూడు,గూడు, గుడ్డ కిలో 2 రూపాయల పథకం ఇతర సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు.ఆయన ఆశయాలు కొనసాగిస్తూ నేటి ముఖ్య మంత్రి నార చంద్రబాబు నాయుడు మరన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జాతచేసి ప్రజలు మెచ్చే పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ జోగి భుజంగం, అరకు పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ దాసరి రామారావు , ఎంపీపీ బొంగు సురేష్ , గ్రామ అధ్యక్షులు సోములు ,రెడ్డి బాలరామస్వామి , సీనియర్ టీడీపీ నాయకులు లంక గోపాలం మరియు క్లస్టరు కన్వీనర్లు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మండల రమాశంకర్ ,ప్రెసిడెంట్ మరడాన దాలి నాయుడు,రాగాల అప్పలకొండ , ఎంపీటీసీ లు తెలుదేశం పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమం లో అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## అమరావతే శాశ్వత రాజధాని..జనసేన నేత గురాన అయ్యలు

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 29 :** ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని అమరావతే అనే తీర్మానానికి చట్టబద్ధత కల్పించడం అభినందనీయమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి రాజధాని విషయంలో కొనసాగుతున్న అస్పష్టతను శాశ్వతంగా తొలగించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమన్నారు. రాజధాని బిల్లుపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర క్యాబినెట్ ఈ బిల్లుకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని, అనంతరం ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వివరించారు. ఇకపై రాజధాని అమరావతికి ఇబ్బందులు ఉండవ న్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారని ధ్వజ మెత్తారు. ఎన్నికలకు ముందు అమరావతికి సహకరి స్తామని చెప్పిన జగన్..మాట మార్చారని ఆరోపించారు. ఇప్పటికైనా అమరావతిపై వైసీపీ వైఖరి మార్చు కోవాల్సిన అవసరం వుందన్నారు. రాజధాని అమ రావతిని శాశ్వతంగా గుర్తించడానికి పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు కూడా బిల్లు కి మద్దతు ఇవ్వాలని కోరారు.

## పాయకరావుపేటలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పాయకరావుపేట , మార్చి 29 (మనసులో మాట) :** పాయకరావుపేటలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.

పార్టీ కార్యాలయం ఆవరణంలో నాయకులు టిడిపి జెండా ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా టిడిపి సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,గొర్రెల రాజబాబు,పెదిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణ రావు ,గూటూరు శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్,కంకిపాటి వెంకటేశ్వరరావు,మల్లపురెడ్డి రమా కుమారి, చింతకాయల రాంబాబు,మలిపెద్ది వెంకటరమణ ,మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,నారపురెడ్డి పద్మ,పెదిరెడ్డి పండు,మల్లిపెద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాప కోట గరువులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**హుకుంపేట , మార్చి 29 (మనసులో మాట) :** మండలంలోని రాప పంచాయితీ పరిధిలోని కోట గరువు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హుకుంపేట మండల ఎంపీపీ కూడ రాజు బాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, రాప ఎంపీటీసీ కోరాబు నాగలక్ష్మి, సూపర్ ఎంపీటీసీ కోరాబు వెంకట్, సూపర్ సర్పంచ్ కొప్పుల లక్ష్మయ్యలు హాజరై శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కోరాబు నాగలక్ష్మి మాట్లాడుతూ, మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం లక్ష్యమని చెప్పారు. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు ఈ రోడ్డు ద్వారా తగ్గుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ రాంబాబు దొర, మండల నాయకులు ముత్యంగి విశ్వేశ్వరరావు, వార్డు సభ్యుడు కూతంగి సింహాద్రి బాబు, మజ్జి చిట్టిబాబు, భద్రి, శోభ రాజయ్య దొర, గోమంగి కర్రినాయుడు, రామ్‌నాయుడు, కోరాబు అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శృంగవరపు కోటలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**శృంగవరపుకోట , మార్చి 29 (మనసులో మాట) :** స్థానిక శృంగ వరపుకోటలోని నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 44వ వార్షికోత్సవం వేడుకలు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి... ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ 1982 మార్చి 29 తేదీన అన్న నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవం ఢిల్లీకి వినిపించేలా ఆనాడు ఐదు గురు సభ్యులతో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పార్టీకి శంకుస్థాపన చేశారని ఆ ఐదుగురు సభ్యుల్లో ఆమె తాత కోళ్ల అప్పలనాయుడు కూడా ఒకరని చెప్పారు.. అన్న ఎన్టీఆర్ తమ పార్టీ జెండాలో పసుపు రంగు కార్మిక కర్షకులను కలుపుకొని పేదవాడి వాహనమైన సైకిల్ను పార్టీ గుర్తుగా పెట్టారని.. అంతేకాకుండా కిలో2రూపాయల బియ్యం వృద్ధులకు పెన్షన్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇవన్నీ కూడా





అన్న ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే అని తెలియజేశారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని సీఎం చంద్రబాబు కూడా స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించార ని తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టి విద్యార్థుల చదువుకు భరోసా కల్పించారని తెలియజేశారు.. అంతే కాకుండా తమ కుటుంబం వారి తాత కోళ్ల అప్పలనాయుడు దగ్గర్నుండి గత 44 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ లోనే ఉందని ఆ పార్టీ కోసమే కృషి చేశామని టిడిపి పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని తెలిపారు..ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తో పాటు దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ నాని గిరి రమణజి వార్డు మెంబర్లు చెల్లయ్య,సాయిరాం మరియు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- ఆయన ఆశయ సాధనలో కార్యకర్తలు నడవాలి : సిహెచ్ రామ్మోహన్ నాయుడు హితవు**

**- పారిశ్రామిక ప్రాంతంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**మల్కాపురం , మార్చి 29 (మనసులో మాట) :** విశాఖ పట్నం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం లో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, గణబాబు సూచనలతో పారిశ్రామిక ప్రాంతం 58, 59 వ వార్డు హనుమాన్ నగర్ లో ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి శంకర్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జెండాను ఎగురవేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్మోహన్ నాయుడు పాల్గొని ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29న నందమూరి తారక రమారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 ఏళ్లు పూర్తి చేసుకుని 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం, పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు అనేక సేవలు అందించారని, ఆయన ఆశయ సాధనలోనే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉంటూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులతో పాటు మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభివృదే టిడిపి లక్ష్యం

**ఎస్.రాయవరం , మార్చి 29 (మనసులో మాట) :** బడుగు, బలహీనవర్గాల అభివృద్దే లక్ష్యం గా అన్న ఎన్టీఅర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని మండల పరిషత్ ఉపాధ్యాక్షుడు బోలిశెట్టి గోవిందరావు అన్నారు. తెలుగుదేశంపార్టీ 44వ అవిర్భావదినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని అడ్డురోడ్డు జంక్షన్ లోని ఎన్టీఅర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశంపార్టీ జెండాను అవిష్కరించారు .ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ఎన్టీఅర్ స్థాపించిన పార్టీ తెలుగువారికి స్వర్ణ యుగపు వైభవానిచ్చిందని, ప్రజల్లోరాజకీయ చైతన్యం తెచ్చిందన్నారు. బడుగులుకు అధికారం, మహిళలకు సాధికారిత, జనసంక్షేమ పథకాలుకు శ్రీకారంచుట్టింది తెలుగుదేశంపార్టీ అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయుకులూ సోమిరెడ్డి రాజు, కొణతాల శ్రీనివాసరావు, వెలగాశ్రీను, హరి తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా మండలంలోని పలుగ్రామాల్లో టిడిపి 44వ



అవిర్భా వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెట్టుగోళ్ళపల్లి, తిమ్మాపురం, పెద్ద ఉప్పలం, ఎస్. రాయవరం, ఉప్పరాపల్లి, గోకులపాడు,కోరుప్రోలు,కొత్తపోలవరం గ్రామాల్లో టిడిపిజెండాలను అవిష్కరించి, స్వీట్లు పంపిణీచేసారు.

## పెళ్లి పీటలెక్కనున్న జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్..ఘనంగా పసుపు దంచే కార్యక్రమం

**- గిరిజన సాంప్రదాయంగా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాడేరు టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి**



**పాడేరు రూరల్ , మార్చి 29 (మనసులో మాట) :** రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వివాహ వేడుకలు ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రం పాడేరు లోని ఆయన నివాసంలో సంప్రదాయ పసుపు దంచే కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు సంప్రదాయంగా పసుపు దంచి పెళ్లికొడుకుగా శ్రావణ్ కుమార్‌ను అలంకరించారు. ఈ వేడుకకు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. కిడారి కుటుంబంలో పెళ్లి వేడుకలు ప్రారంభం కావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వివాహం 2026 మే 13న



పాడేరు కేంద్రంలో జరగనుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అందరూ విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, సర్పంచులు బాకూరు వెంకటరమణ, రాజు పాండురంగ స్వామి, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండీభ సర్పంచ్ సత్యనారాయణ, మట్టం సర్పంచ్ శాంతికుమారి, బుక్క రాజేంద్ర, అల్లూరు జిల్లా విలేకరుల సేవా సంఘం ప్రతినిధులు టి. సునీల్ కుమార్, టి. మహేశ్వరరావు, జిల్లా విలేకరుల సేవా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ ఆశయాలే మా దిశ,దశ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు (టౌన్ ) , మార్చి 29 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి టీడీపీ ఆవిర్భవ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన పార్టీగా నిలిచిందన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ పార్టీ సామాన్యులను చట్టసభలకు పంపించి ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూర్చిందని పేర్కొన్నారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టి అతడు గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ పనిచేశారని, అదే స్ఫూర్తితో పార్టీ ఇప్పటికీ ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచిన తెలుగుదేశం పార్టీ మహిళలకు స్థానిక సంస్థల్లో ముందుగానే రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయానికి పునాది



వేసిందని తెలిపారు. అమరావతి రాజధాని విషయంపై మాట్లాడుతూ, మూడు రాజధానుల భావనకు ఇక ముగింపు పలుకుతూ ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరావతి దేశంలోనే అగ్రగామి నగరంగా అవతరించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అమరావతి వ్యతిరేక శక్తులను అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిదని అన్నారు.బీసీలు, ఎస్సీలు, ఎస్టీల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి వారి జీవితాల్లో మార్పులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. పార్టీ విజయాలతో పాటు సంక్షోభాలు, సవాళ్లను కూడా ఎదుర్కొన్నదని, ఎన్నో త్యాగాలు చేసిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని అన్నారు.హత్యలు, అరెస్టులు, అణచివేతలు వంటి ఇబ్బందులు వచ్చినప్పటికీ తెలుగుదేశం పార్టీని ఎవ్వరూ దెబ్బతీయలేరని ధీమా వ్యక్తం చేశారు. సమర్థంగా పనిచేసే కార్యకర్తలకే గుర్తింపు లభిస్తుందని, కార్యకర్తల శిక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీగా తెలుగుదేశం ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. చివరగా, ఒకప్పుడు రైతు బిడ్డగా ఎదిగిన ఎన్టీఆర్ నేడు చరిత్రగా నిలిచారని, ఆయన ఆశయాలను సాకారం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తంగిరాల సౌమ్య గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, టీడీపీ నాయకులు త్రినాథ్ మురళి స్వామి, రాంబాబు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో టిడిపి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహణ



**మాకవరపాలెం , మార్చి 29 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బూరుగుపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి, పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకున్నారు. నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాష్ట్రానికి మంచి పాలన అందించి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ప్రజల సంక్షేమం, స్వాభిమానాన్ని కాపాడటంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి ప్రజాసేవకే అంకితమై పనిచేస్తోందని, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేసిందని



నాయకులు తెలిపారు. బూరుగుపాలెం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా నిలిచాయని అన్నారు. ఈ సందర్భంగా పేదలకు ఆహార పంపిణీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే తామరం గ్రామంలో కూడా టిడిపి ఆవిర్భావ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ నాయకుడు కోసూరు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. మొత్తం మీద మండల వ్యాప్తంగా ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## నేడు పిజిఆరఎస్ రద్దు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**విజయనగరం , మార్చి 29 (మనసులో మాట) :** జిల్లాలో కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము రేపు 30వ తేదీన రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ప్రకటించారు. అదే రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జ్ మరియు హోమ్ మినిస్టర్ శ్రీమతి వంగలపూడి అనిత గారి అధ్యక్షతన నిర్వహించబడే బడ్జెట్ అవుట్‌రీచ్ 2026-2027 సమీక్ష , డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ సమావేశం, పీ4 కార్యక్రమం జరుగనున్నందున, మరియు జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జె. హుస్సేన్ పర్యటనల నేపథ్యంలో పీజీఆరఎస్‌ను రద్దు చేసినట్లు కలెక్టర్ వివరించారు.ఈ నేపథ్యంలో ఫిర్యాదుదారులు వ్యయ ప్రయాసలు పడి రేపటి పీజీఆరఎస్‌కు హాజరు కావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అయితే, తదుపరి వారం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**చీడికాడ , మార్చి 29 (మనసులో మాట) :** నియోజవర్గంలో కస్పా జగన్నాథపురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలో బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు మండల మండల క్లస్టర్ కన్వీనర్ బీశెట్టి విజయలక్ష్మి సారధ్యం లో గ్రామ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జండా ఎగరవేయడం జరిగింది తదుపరి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి పార్టీ ఆవిర్భావ (1983) నుండి పార్టీలో సీనియర్ నాయకురాలు శ్రీనాథ్ లక్ష్మి ని సాలువ తో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాపేటి జోగినాయుడు, చిన్నం దాలినాయుడు, మండల కమిటీ పాలకుర్తి శ్రీనివాస్,స్కూల్ కమిటీ చైర్మన్ కర్రీ సంతోష్, నీటి సంఘం ప్రెసిడెంట్ కోయిలాడ సన్యాసిరావు,ఆడారి బాబ్జి, మల్ల జగ్గారావు,కోపరేటివ్ అధ్యక్షులు శరగడం ఆదిబాబు, గ్రామ వార్డ్ నెంబర్ బీశెట్టి కోటప్పరావు , యూనిట్ ఇంచార్జ్ మద్దాల ప్రసాద్, కో యూనిట్ ఆడారి రమేష్, సీనియర్ నాయకులు ఎల్లపు పెంటయ్య, కాళ్ల రాజు, ఎల్లపు రాము, సూరిశెట్టి వెంకట అప్పారావు, ఆడారి జగదీష్, కొట్యాడ రఘు, బొడ్డేటి వెంకట్రావు, కాళ్ల వెంకట్రావు బీశెట్టి దేవుళ్ళు, బిశెట్టి రాజు, ఆడారి మురళి, కాళ్ళ మురళి, అతికంశెట్టి రవణ, ఆడారి నారాయణరావు గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కారణజన్ముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు

- టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేతలు



**మునగపాక , మార్చి 29 (మనసులో మాట) :** మండల కేంద్రం మునగపాక లో తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కు పూలమాలవేసి విజయ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పోరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఒక కారణజన్ముడని ఆయన స్థాపించిన పార్టీ నేటికీ నలభై నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో మరి ఏ పార్టీకి లేనంత ఆదరణ కొనసాగుతుందని, పేదవాడి చెమట బిందువు నుండి ఉద్భవించిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని, అప్పటి కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలలోనే అధికారాన్ని చేపట్టి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. నేటి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో తెలుగు దేశం పార్టీ భారతదేశంలోనే బలమైన క్యాడర్ తో నిలబడిందని, అది కేవలం కార్యకర్తల బలంతోనే సాధ్యమని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగ పాక పీఏసీఎస్ అధ్యక్షులు విల్లూరి నూకనరసింగ రావు,టిడిపి నేతలు దాడిశివ, పెంటకోట శ్రీ రామ్మూర్తి, దాడి బీము నాయుడు, బీసెట్టి గోవిందా, వేగి ప్రకాష్, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, బొడ్డేడ జగ్గారావు, వెలగ మురళి, కాంద్రేగుల రమణబాబు పలువురు పాల్గొన్నారు.

## హోలీ క్రాస్ చర్చ్ లో రక్తదాన శిబిరం



**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** ఓల్డ్ గాజువాక 70 వ వార్డు లో మ్రాని కొమ్మల ఆదివారం (మట్టల పండగ) సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్త దానం ద్వారా క్రీస్తు రక్షణ కార్యం లో పాలుపంచుకునే విధంగా రోమన్ క్యాథలిక్ చర్చ్ ఫాదర్ ఆర్జీ ప్రకాష్ చర్చ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లా డుతూ, ఏసుక్రీస్తు తన రక్తం మనకోసం చిందించడానికి జెరూసలేం లోనికి ప్రవేశించే ఈ రోజు రక్తం దానం మిస్తూ పవిత్ర వారంలోకి ప్రవేశించడం అని అన్నారు. అమ్మ బ్లడ్ సెంటర్, గాజువాక, మేఘ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ షీల్డ్ అందచేసారు.

## ముంపు బాధితుల సమస్యలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కారం

**రంపచోడవరం , మార్చి 29 (మనసులో మాట) :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పోలవరం ప్రాజెక్ట ముంపు బాధితుల సమస్యలు ప్రభుత్వ నిబంధన ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఏటపాక మండలం పిచ్చుకలపాడు గ్రామ సచివాలయ ప్రాంగణంలో పోలవరం ప్రాజెక్ట ముంపు బాధితుల సమస్యలు పరిష్కారం కొరకు, ఈ పంచాయతీలోని గ్రామాలలో మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కొరకు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రభుత్వం నిబంధన ప్రకారం అర్హులైన వారికి మంజూరు చేసే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. నూతన జిల్లా కలెక్టర్గా నాకు రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసే భాగ్యం నాకు వచ్చినందుకు మీ అందరికీ నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.పిచ్చుకలపాడు పంచాయతీ లోని 648 కుటుంబాలకు త్రాగునీరు అందించే విధంగా జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించాలని, మా గ్రామ పంచాయతీలోని గిరిజనులకు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు మంజూరు చేయాలని, హెల్త్ క్లినిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని, జల జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, గిరిజన రైతులకు వ్యవ



సాయ బోర్లు కరెంటుతో ఏర్పాటు చేయాలని, మా పంచాయతీలోని స్కూల్ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మా గ్రామంలోని విరిగిపోయిన కరెంటు స్తంభాలు తొలగించి కొత్త కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు ఏర్పాటు, 160 మంది గిరిజనులకు గృహాలు మంజూరు చేయాలని గొర్రె గుట్ట చెరువు మరమ్మత్తులు చేయించాలని, 410 మందికి సాగు చేసుకుంటున్న భూములకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని, కొత్త పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని, పాలిటెక్నిక్ కాలేజీ నుండి తూతికచెరువు వరకు మూడు కిలోమీటర్ల దూరంలో సింగల్ రోడ్డు సమస్య పరిష్కరించాలని, మా గ్రామంలోని భూములకు సర్వేలు చేయించాలని, హెల్త్ క్లినిక్ పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని, లంబాడ గిరిజనులకు లోకల్ ఏరియా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని సర్పంచ్ రాంబాబు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే జిల్లా కలెక్టర్ వారు స్పందించి ఇంటింటికి త్రాగునీరు అందించే విధంగా 37 లక్షల రూపాయలు మంజూరు కాబడినని టెండర్లు పిలిచిన వెంటనే ఇంటింటికి త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు.104 ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు మందుల అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ పంచాయతీ పరిధిలో హెచ్ పి వి వ్యాక్సిన్ ఎంతమందికి వేసింది ఆరా తీశారు.అదేవిధంగా 300 ఎకరాలకు సాగునీరు అందించే తూతిగచెరువు మరమ్మతులు చేయించమని గ్రామస్తులు కోరగా జిల్లా కలెక్టర్ వారు, జాయింట్ కలెక్టర్ వారు సుమారు మూడు కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి పరిశీలించడం జరిగిందని అన్నారు.అనంతరం చింతూరు మండలం ఏజీ కోడేరు గ్రామంలో పోలవరం ప్రాజెక్టు ముంపుకు గురవుతున్నందున ఆ గ్రామ గిరిజనులతో జిల్లా కలెక్టర్ వారు, జాయింట్ కలెక్టర్ వారు ముంపు బాధితులతో ముఖాముఖిగా మాట్లాడడం జరిగిందని తెలిపారు. మా గ్రామ ప్రజలకు ల్యాండ్ టు ల్యాండ్ చతీష్ గడ్ , ఒరిస్సా రాష్ట్రాలకు సంబంధించిన దగ్గర్లో ఉన్న సోడేరుపాడు, సున్నం మటక, బూర్గువాడ ప్రక్కన భూములు ఏర్పాటు చేయాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు, పింఛన్లు లేనివారికి పింఛన్లు మంజూరు చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వారికి తెలియజేయగా వెంటనే జిల్లా కలెక్టర్ వారు స్పందించి పింఛన్లు ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధన ప్రకారం తగు చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను జిల్లా కలెక్టర్ వారు ఆదేశించారు. ఈ గ్రామంలోని ప్రజలు ఏ పనులు చేయుచున్నది, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు తీసుకుంటున్నది లేనిది, ఉపాధి పనులకు వెళుతున్నది లేనిది ఆయన ఆరా తీశారు. ఉచిత గ్యాస్ పై ఈ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

## అప్పలరాజు పురం లో పసుపు సంబరాలు..టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చీడికాడ , మార్చి 29 (మనసులో మాట) :** మండలంలో అప్పలరాజు పురం గ్రామంలో చీడికాడ పిఎసిఎస్ అధ్యక్షులు గవిరెడ్డి జగన్నాథం టిడిపి సీనియర్ నాయకులు గవిరెడ్డి శ్రీనివాసరావు నేతృత్వంలో ఘనంగా జెండా వందనం తెలుగుదేశం పార్టీ ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పార్టీ కార్యకర్తలు, నేతలుతో కలిసి పులమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గవిరెడ్డి జగన్నాథం శ్రీనివాసరావు పార్టీ నాయకులతో కలిసి టిడిపి జెండాను ఆవిష్కరించి, అనంతరం ఏర్పాటు చేసిన కేక్ను కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్టిఆర్ స్థాపించిన టిడిపి పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే



తునివలస గ్రామంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కోనాం రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కోట్యాడ చిన్నం నాయుడు టిడిపి వ్యవస్థాపద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవెసి నివాళులర్పించారు అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురచా ముత్యాల నాయుడు స్వామి దేముడు నాయుడు విసారపు నాగేశ్వరరావు పాల్గొన్నారు

## వరదలను ఎదుర్కొనే దిశగా చర్యలు : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**రంపచోడవరం / చింతూరు , మార్చి 29 (మనసులో మాట) :** ఈ సంవత్సరం వరదలు ఎదుర్కొనే విధంగా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలు లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో, తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో, వివిధ శాఖలకు సంబం ధించిన ఇంజనీర్లతో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ఈ సంవత్సరం వరదలు ఎదుర్కొనే విధంగా ముందస్తు చర్యలు సంబంధించిన సమావేశం పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లా డుతూ ఈ సంవత్సరం వరదలు ఏప్పుడు వచ్చిన ఎదుర్కొనే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సిబ్బందిని సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. వరదలు ఎప్పుడు వచ్చినా మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం ముందుగానే సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. వరదలకు ముందు లాంచీలు, కంట్రీ బోట్లు, ఆయిల్ తదితరవి సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో వరదలలో పనిచేసిన అధికారులను ఏవిధంగా వరదలకు ఎదుర్కొనే ముందస్తు ఏర్పాట్లు



చేసింది కొన్ని శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. భద్రాచలంలో వరద హెచ్చరిక వార్నింగులు వచ్చిన వెంటనే వరద ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది, అదేవిధంగా వరదలకు సంబంధించిన పునరావాస కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేసింది ఆరా తీశారు. అదేవిధంగా వచ్చే సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులందరికీ ప్రభుత్వ నిబంధన ప్రకారం వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల సహాయ సహకారాలతో సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలో ప్రజలందరికీ మంచి పరిపాలన అందించే విధంగా మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఓ జనరల్ రామ తులసి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆంజ నేయులు, వై వెంకటేశ్వర్లు, బాలకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, పి హెచ్ ఓ ముత్తయ్య, సిడిపివో జయలక్ష్మి, ఏవో కే సుబ్బారావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మురళి, రత్నరాజు,డి ఈ లు సూర్య ప్రకాష్, ఆశ్రిత, తదితరులు పాల్గొన్నారు.

## కస్పా జగన్నాథపురం లో 44వ అవిర్భాగా దినోత్సవం వేడుకలు

**వి.మాడుగుల , మార్చి 29 (మనసులో మాట) :** మాడుగుల మండలం మేజర్ పంచాయతీ కస్పా జగన్నాథపురం గ్రామంలో నాలుగు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలో బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు మండల మండల క్లస్టర్ కన్వీనర్ బీశెట్టి విజయలక్ష్మి సారధ్యం లో గ్రామ నాయకులతో కలిసి మొదటిగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జండా ఎగరవేయడం జరిగింది తదుపరి అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి పార్టీ ఆవిర్భావ (1983) నుండి పార్టీలో సీనియర్ నాయకురాలు శ్రీనాథ్ లక్ష్మిని సాలువ తో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో రాపేటి జోగినాయుడు, చిన్నం దాలినాయుడు, మండల కమిటీ పాలకుర్తి శ్రీనివాస్,స్కూల్ కమిటీ చైర్మన్ కర్రీ సంతోష్, నీటి సంఘం ప్రెసిడెంట్ కోయిలాడ సన్యాసిరావు,ఆడారి బాబ్జి, మల్ల



జగ్గారావు,కోపరేటివ్ అధ్యక్షులు సరగడం ఆదిబాబు, గ్రామ వార్డ్ నెంబర్ బీశెట్టి కోటప్పరావు , యూనిట్ ఇంచార్జ్ మద్దాల ప్రసాద్, కో యూనిట్ ఆడారి రమేష్, సీనియర్ నాయకులు ఎల్లపు పెంటయ్య, కాళ్ల రాజు, ఎల్లపు రాము, సూరిశెట్టి వెంకట అప్పారావు, ఆడారి జగదీష్, కొట్టాడా రఘు, బొడ్డేటి వెంకట్రావు, కాళ్ల వెంకట్రావు బీశెట్టి దేవుళ్ళు, బిశెట్టి రాజు, ఆడారి మురళి, కాళ్ళ మురళి, అతికంశెట్టి రవణ, గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ లో ఉండడం మనకు గర్వంగా ఉంది

- ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర
- అనకాపల్లిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**అనకాపల్లి , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుజాతి ఆత్మగౌరవం కాపాడే తెలుగుదేశం పార్టీలో ఉండడం గర్వంగా ఉందని కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర అన్నారు. ఆదివారం అనకాపల్లి పట్టణం 81 వ డివిజన్ పలు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 81 టీడీపీ ఇంచార్జ్, ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర పార్టీ నాయకులు సమక్షం లో జెండాలు ఆవిష్కరించి, ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ శ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించి నేటికీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని 44 లో కి అడుగు పెట్టిందని, ఒక్క ప్రాంతీయ పార్టీగా పెట్టిన టీడీపీ పార్టీ నేడు టీడీపీ జాతీయ పార్టీగా మారింది అన్నారు. పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జాతీయ స్థాయిలో అనగా ప్రపంచంలో అనేక దేశాలు లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ



దినోత్సవం వేడుకులు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరం ప్రజలకు సేవ చేసే తెలుగుదేశం పార్టీలో ఉండడం మనందరికీ గర్వంగా ఉందని తెలుపుతూ పార్టీ నాయకులు కు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె కె వీ ఏ నారాయణ రావు,కాంద్రేగుల సత్యనారాయణ, మారిశెట్టి శంకరరావు, వేగి కృష్ణ, దాడి వాసు,కాంద్రేగుల చిన్న, పీలా శ్రీనివాసరావు, యల్లపు జగన్నాథరావు, మళ్ళారామకృష్ణ,పెత్కంశెట్టి కుమార్, పీలా రమణారావు, మళ్ళా సూరిబాబు,కాంద్రేగుల నాయుడు,కొణతాల కారుబాబు,జగ్గారావు,కొణతాల బాల,ఎండకుర్తి అప్పలరాజు,సాలాపు నాయుడు,వానపల్లి కోటేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంబసింగి - డౌనూరు కొండ రహదారిలో ప్రమాదానికి గురైన ద్విచక్ర వాహనం..వ్యక్తికి గాయాలు

**అతివేగం ప్రమాదాలకు కారణం. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి : మాజీ మంత్రి బాలరాజు, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు**

**చింతపల్లి , మార్చి 29 (మనసులో మాట) :** అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు వేగ నియంత్రణ పాటించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి పసుపులేటి బాలరాజు, పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. చింతపల్లి నుంచి నర్సీపట్నం వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు లంబసింగి-డౌనూరు కొండ రహదారిలో (ఘాట్లో) పరిమితికి మించిన వేగంతో వెళుతూ అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి ప్రమాదానికి గురి కావడంతో అటుగా వస్తున్న మాజీ మంత్రి బాలరాజు, పాడేరు శాసన సభ్యుడు విశ్వేశ్వర రాజులు ప్రమాదాన్ని గుర్తించి ప్రమాదంలో



గాయపడిన క్షతగాత్రున్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో అటుగా వెళుతున్న ఆటోలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ రావడంతో క్షతగాత్రున్ని అంబులెన్స్ లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద తీవ్రతను ముందుగా ఆ మార్గంలో వస్తున్న జనసేన నాయకుడు సుర్ల వీరేంద్ర కుమార్, చింతపల్లి గ్రామానికి చెందిన దాసరి సాయి లు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గుర్తించి లోతట్టు ప్రాంతంలో పడిన ఆ వ్యక్తిని రహదారిపైకి తీసుకువచ్చేందుకు కృషి చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలరాజు, పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వరరావు రాజు క్షతగాత్రున్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేశారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు : ప్రసాదుల శ్రీనివాస్



**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలుజరిగాయి. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలపడానికి అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కార్యాలయంలో పార్టీ జెండాని ఆవిష్కరించి అనంతరం అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.అన్న నందమూరి తారక రామారావు స్థాపించన తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రయాణం మొదలైందని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్టీ రామారావు ఆశయాలతో చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం ముందుకు వెళుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పార్టీకి సేవలు అందించిన పార్టీ సీనియర్ నాయకులును,కార్యకర్తలను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,బొడ్డు నరసింహ పాత్రుడు,గంధం శ్రీనివాస్, లేళ్ల కోటేశ్వరరావు, రాజాన రామారావు,బొండా జగన్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు నూకరాజు, ముల్లి పెంటిరాజు, రాంబాయి, వివిధ వార్డుల అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణ, కర్రీ దశయేంద్ర,బైపెల్లి గాంధీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## నాగులపల్లి లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- స్వర్గీయ ఎన్టీఆర్కు పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దొడ్డి శ్రీనివాసరావు



**మునగపాక , మార్చి 29 (మనసులో మాట) :** ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి దొడ్డి శ్రీనివాసరావు పూలమాల వేసిన అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశయాల తో ఆశలతో ఏర్పాటు చేస్తే తెలుగుదేశం పార్టీ నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగు వానికి గుర్తింపు వచ్చేలా ఎన్టీఆర్ చేసిన కృషి మరువరానిదని శ్రీనివాసరావు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు పి నాగు, మల్ల అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు

- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో గంటా శ్రీనివాసరావు

**కంచరపాలెం , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగువారి ఆత్మగౌరవం కోసం దివంగత ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం బీచ్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి జిల్లా కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలను టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి స్థాపించిన తొలినాళ్లలోనే వందేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ ను కుకటివేళ్ళతో పెకిలించిందన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు పండగ వాతావరణంలో జరుపుకుంటున్నారన్నారు. సమాజ మే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీఆర్ ముందుకు వెళ్లారని తెలిపారు. ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు అనేక సంస్కరణలు తీసుకొచ్చి, మహిళలకు ఆస్తి హక్కును కల్పించారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాలలో అగ్రగామిగా చేశారన్నారు. అలాగే యువ నాయకులు లోకేష్ నేతృత్వంలో కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, కార్యకర్తలకు మేమున్నామంటూ భరోసా కల్పించారని తెలిపారు. లేదు టిడిపిలో కోటి మందికి పైగా సభ్యులు ఉన్నారని, జాతీయ రాజకీయాలలో పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి చైర్మన్ ప్రణవ్ గోపాల్, దువరపు రామారావు, కైలా ముత్యాల నాయుడు, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

## మొండిగడ్డ లో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడెం / సీలేరు , మార్చి 29 (మనసులో మాట) :** గూడెం కొత్తవీధి మండలం, మొండిగెడ్డ పంచాయతీలో 44 తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు పంచాయతీ అధ్యక్షులు మాతే కామరాజ్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి లింగమూర్తి. వి లక్ష్మయ్య, కె రాజుబాబు, కె. లక్ష్మణరావు, బి రామారావు, కె పండుపడల్, కె రాంబాబు, ఎస్.భాస్కర్ రావు (పీసా ఉపాధ్యక్షులు),బూత్ ఇంచార్జి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

7వ పేజీ తరువాయి

**నక్కపల్లి , మార్చి 29 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం బోదుగల్లం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత టీడీపీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి అనిత కార్యకర్తల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించడంతో పాటు, వారితో ప్రతిజ్ఞ చేయించారు. టీడీపీ సీనియర్ కార్యకర్తలను సత్కరించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, బోదుగల్లం గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ బలం కార్యకర్తలే అని, కార్యకర్తలు బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్నారు. 44 సంవత్సరాలుగా టీడీపీ విజయవంతంగా కొనసాగుతుండటానికి కార్యకర్తలే కారణం అని పేర్కొన్నారు. అలాగే, ఎన్టీ రామారావును యుగ



పురుషుడిగా అభివర్ణిస్తూ, ఆయన రాజకీయాల్లోకి రావడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. మహిళలకు సమాన హక్కులు, రాజకీయ ప్రాధాన్యత కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళ విద్య, ఆరోగ్యంపై ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేశారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలనలో కూడా టీడీపీ కార్యకర్తలు భయపడకుండా పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి అనిత కార్యకర్తలతో కలిసి భోజనం చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్లు కోప్పిశెట్టి బుజ్జి, వెలగ శీను, పెద్దిరెడ్డి శీను, చిక్కాల శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, బోదిగల్లం సర్పంచ్ మున్నిషా బేగం, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి జెండాని ఎగరేసిన పార్టీ నాయకులు

**నాతవరం, మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాతవరం మండలం నాతవరం గ్రామంలో టీడీపీ జెండా ఎగరవేసిన నాతవరం గ్రామ సీనియర్ కార్యకర్తలు మువ్వల దేముడు, అంకిరెడ్డి కొండబాబు,పైల రాము నాయుడు నాతవరం పిఏసియస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్, తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు, మాజీ పిఏసియస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, మండల రైతు అధ్యక్షులు జీవిరెడ్డి రాజుబాబు,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మండల యస్.సి సెల్ అధ్యక్షుడు లంక కోటయ్య, యర్రా కాశీ, ఇటంశెట్టి సీతారాం,మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లోవ,పినిరెడ్డి పండు, గొల్లు లోవరాజు, అంకిరెడ్డి శివ,అంకిరెడ్డి బాబు,బంగారు సూరిబాబు,





చింతకాయల శ్రీను,పినిరెడ్డి శ్రీను,శెట్టి నానాజీ,మువ్వల స్వామి, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పైల సూరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాతవరం గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వరకు చాటిచెప్పిన ఘణత తెలుగుదేశం పార్టీ దే అని అటువంటి పార్టీ లో మనం అందరం ఉండడం ఎంతో ఆనందాయకంగా ఉందని పార్టీ ప్రతిష్టకు, పార్టీ శ్రేయస్సు కు నిరంతరం పని చేయాలని అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సీనియర్ కార్యకర్తలు అంకిరెడ్డి వరహాల దోర, మార్తి అచ్చియ్య, పైల పాముతల్లి కి చాలువతో 22మంది కార్యకర్తలకు సత్కరించి పండ్లు పంచారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం



**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ రోడ్డులో గల అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పి ఎ సి ) సభ్యులు తిప్పల నాగిరెడ్డి , గాజువాక నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు,రాజమండ్రి పరీక్షలకు తిప్పల గురుమూర్తి రెడ్డి , ఎస్ఈసీ సభ్యులు ఉరుకూటి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పసుపులేటి బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక వనరైన విశాఖ స్టీల్ ప్లాంట్ ను వదిలేసి, ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి మాట్లాడుతూ 32 మంది అమరవీరుల త్యాగంతో నిర్మించిన విశాఖ శాఖ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం నీరుగార్చిందని,అసెంబ్లీలో అమరావతి రాజధానిగా తీర్మానం చేసిన చంద్రబాబు నాయుడు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని తిప్పల దేవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొందేసి మహేశ్వర రెడ్డి, మార్దుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి, ఉరుకూటి చందు, గుడివాడ అనూష లతీఫ్, మహమ్మద్ ఇమ్రాన్, రాజాన వెంకటరావు, ఎస్.ఎం.డీ గౌస్, నక్క రమణబాబు, ధర్మాల శ్రీను, పెదిరెడ్ల ఈశ్వరరావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, బోగాది సన్యాసిరావు, భూపతిరాజు శ్రీనివాసరాజు, షౌకత్ ఆలీ, గొందేసి శ్రీనివాస రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, పూర్ణానంద శర్మ, చేగొండి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, నక్క వెంకటరమణ, చిక్కా సత్యనారాయణ, జీలకర్ర నాగేంద్ర, కటికల కల్పన, అండిబోయిన అప్పారావు, శ్రీనివాస్ పట్నాయక్, కొయ్య భారతి, గొందేసి వెంకటరమణ రెడ్డి, దామోదర్, మంగరాజు, ప్రగడ శ్రీను, గంగులూరి రోజారాణి, ఫాల్గాట్ క్రిష్ణ, చిత్రాడ వెంకటరమణ, రామచంద్ర రాజు, ఎన్నెటి రమణ, పిట్టా రెడ్డి, పేరం రామకృష్ణ రెడ్డి, లోకనాథం, ప్రగడ వేణుబాబు, నేలపాటి సత్యవతి, దుర్గమ్మ, గౌరుసు రామలక్ష్మి, బేగం, ఒమ్మి ఈశ్వరి, జుత్తు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31న తూర్పు కాపుల ఆత్మీయ మహాసభ జయప్రదం చేయండి : పిసిని చంద్రమోహన్ న్ పిలుపు



**శ్రీకాకుళం , మార్చి 29 (మనసులో మాట) :** ఈనెల 31న శ్రీకాకుళం పట్టణంలో జరుగు తూర్పు కాపుల ఆత్మీయ మహాసభకు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పెద్దల అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిలభారత తూర్పుకాపు సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ విజ్ఞప్తి చేశారు. పాలకొండలో ఉన్న శాసనమండలి సభ్యుడు పాలవలస విక్రాంత్ బాబును, తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గండి రామనాయుడు తోపాటు పట్టణంలో ఉన్న ప్రముఖులను కలసి జరిగే మహాసభకు ఆహ్వానించడం జరిగింది. ఆయన ఈరోజు పాలకొండ పట్నంలో ఉన్న ప్రముఖులను,ముక్షులను కలసి మరి కొంతమంది పెద్దలకు ఫోన్ చేసి శ్రీకాకుళంలో జరిగే మహాసభకు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పొందికలో ఉత్తరాంధ్రలో తూర్పు కాపులు 30 లక్షల మంది ఉండగా రాజకీయ ప్రయోజనాలు కల్పించడంలో పాలకుపక్షాలు మీన మేషాలు లెక్కిస్తున్నాయని జిల్లాలో తూర్పు కాపులను అనగా తొక్కుతున్నప్పటికీ ఓర్పుతోనే రాజకీయ,ఆర్థిక ఉద్యోగ,ఉపాధి తదితర రంగాల్లో పనిచేస్తున్నప్పటికీ వారి సేవలను ఉపయోగించుకోవడంలో తోక్కవేయబడుతున్నారని జాతిని అవమాన పరుస్తున్న నేపథ్యంలో ఈ మహా సభ ప్రాధాన్యతతో కూడుకున్నదని ఆయన తెలియజేశారు.

# అభివృద్ధి పనుల్లో రాకెట్ వేగంతో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం

- ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్

**మునగపాక , మార్చి 29 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు,రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మునగపాక మండలంఒంపోలు గ్రామంలో మరిడిమాంబ గుడి నుండి ఉల్లింగల వారి కల్లం వరకు సి.సి. రోడ్డు నిర్మాణం.7.00 లక్షల అంచనా విలువతోనూ,వాటర్ ట్యాంక్ నుండి విలేజ్ హెల్త్ క్లినిక్ వరకు అంచనా విలువ : 3.00 లక్షలు జిపిజిఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైను నిర్మానాణానికి శంకుస్థాపన . ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే . మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీ ఇచ్చిన పనులన్నీ కూడా పూర్తవుతున్నవుతున్నాయన్నారు. గడిచిన రెండు





సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిలో 10% కూడా గత వైసిపి ప్రభుత్వం చేయలేకపోయిందని విమర్శించారు. ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో జీవీఎంసీ పరిధిలో 400 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో చేసి చూపించామన్నారు.. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు, ఉలింగల వరసత్య, గ్రామ సర్పంచ్ గని రెడ్డి సూరప్పారావ్, నాగులపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు ఎల్లపు వెంకట భాస్కరరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మళ్ల కాళేశ్వరరావు,ఉలింగల సంతోష్, కాంగ్రేగులను నూక అప్పారావు,జనసేన యువనేత అధికారులు గ్రామ ప్రజలు యువకులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## బిజేపి ప్రశిక్షణ ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణం సాధ్యం : జిల్లా అధ్యక్షులు పరశురామరాజు

**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** గాజువాక బిజేపి కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు అధ్యక్షతన మండల కమిటీ ప్రశిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి సిద్ధాంతాలను , సంస్థాగత విధానాలను, పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి లో తీసుకోవలసిన చర్యలను ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. మండల కమిటీ సభ్యులు చేయవలసిన ముఖ్యమైన కార్యక్రమాలను వివరించారు . కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిలాని మునలయ్య,అనిత, సియ్యాద్రి అప్పలరాజు, వరలక్ష్మి,జిలకర్ర రమణ, భువనేశ్వరి, కొల్లి. మనోహర్,పేర్ల అప్పారావు,పేర్ల సత్యారావు ,రంజిత్,కోసూరు తాతారావు, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# షుగర్ ఫ్యాక్టరీ బకాయిలకై కలెక్టరేట్ ఎదుట ఆందోళన జయప్రదం చేయండి

**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 29 (మనసులో మాట) :** జిల్లా లోని చోడవరం ప్రాంతంలో గల గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల బకాయి లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2 న జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ఆందోళన కార్యక్రమం లో రైతులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు వి.వి శ్రీనివాసరావు, ఎస్.వి నాయుడు పిలుపు నిచ్చారు. ఆదివారం చోడవరం మండలంలోని లక్కవరం, జుత్తాడ, గజపతి నగరం, నరసాపురం గ్రామాల్లో రైతులు, ప్రజలతో సమావేశాలు నిర్వహిం చారు. చోడవరం ప్రాంతంలో రైతులందరికీ కల్పతరువుగా ఉన్న గోవాడ షుగర్ ఫ్యాక్ట రీ ఈ ఏడాది మూత పడడంతో పాటు గత రెండేళ్లుగా చెరుకు తోలిన రైతులకు బకాయిలు ఇవ్వక పోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని వా రన్నారు. రైతులు బకాయిలు చెల్లించటానికి కానీ, షుగర్



ఫ్యాక్టరీని ఆధుని కరించడం కోసం కానీ కనీస చర్యలు ప్రభుత్వం తీసుకోకపోవడం దుర్మార్గ మన్నారు. ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు సైతం నెలలు తరబడి జీతాలు ఇవ్వకుండా పస్తులుతో ఉంచుతోందన్నారు. ఈ ప్రాంతంలో చోడవరం, మాడుగుల నియోజవర్గాల పరిధిలో మండలాలన్నీ ప్రధానంగా చెరుకు ఆధారంగానే జీవనం సాగిస్తున్నారని, అటువంటి చెరుకు పంటకు షుగర్ ఫ్యాక్టరీ ఎంతో ప్రాముఖ్యత కలిగిందిగా ఉన్నా ఈ ఫ్యాక్టరీని పట్టించుకోకుం డా, ఎన్నికల సమయంలో కల్లబొళ్ళు హామీలు ఇచ్చిన తెలుగుదేశం కూటమి నాయకులు నేడు ఎటువంటి చర్యలు తీసుకోకుండా గాలికి వదిలేసారన్నారు. ఇటీవల రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించిన నేపద్యంలో ఎమ్మెల్యేలు హామీ నిచ్చినా కార్యరూపం దాల్చక పోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు, కార్మికుల బకాయిలు చెల్లించుట కోసం చర్యలు తీసుకోకపోతే ప్రజలందరినీ కలుపు కొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిక చేశారు. దీంట్లో భాగంగానే ఏప్రిల్ 2 న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నా మన్నారు. ఈ ఆందోళనలో రైతులు, కార్మికు లు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీలా వెంకటరమణ, బి దేముళ్ళు, కొణతాల గంగ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం : దాడి రత్నాకర్

**మునగపాక , మార్చి 29 (మనసులో మాట) :** యువతకు క్రీడలతోనే మానసిక ఉల్లాసం శరీర దారీద్యం లభిస్తుందని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తనయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. వెంకటాపురం సమీపంలో గల గోపి రిసార్ట్లో క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఈ రిసార్ట్స్ లో క్రికెట్ గ్రౌండ్ కూడా ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని రిసార్ట్స్ యజమాని గోపికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో





వెంకటాపురం సర్పంచ్ సుందరపు నీలకంఠ స్వామి, మాజీ సర్పంచ్ సుందరపు వెంకట కనకప్పారావు, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయు డు, బొమ్మిడాపల్లి వజ్రం పలువురు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తోట దొరబాబుకు సన్మానం



**చింతవల్లి , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని పార్టీ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం అల్లూరి జిల్లా, పాడేరు నియోజ కవర్గం ఇం చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, పార్టీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కార్యకర్తలను ఈ సందర్భంగా అభినందించారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలను డోర్ టు డోర్ నిర్వహిస్తూ ముందుండి నడుస్తున్న మండల ప్రధాన కార్యదర్శి తోట వీర సత్యనారాయణ (దొరబాబు)ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమం పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడుతున్న తనను గుర్తించి సన్మానించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ కు, అలాగే జిల్లా ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## టిడిపి జెండా దిమ్మను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**ఎస్. రాయవరం , మార్చి 29 (మనసులో మాట) :** మండల కేంద్రంమైన ఎస్.రాయవరం గ్రామం లో తెలుగుదేశంపార్టీ అవిర్భావదినోత్సవం సందర్భంగా నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మను గ్రామసర్పంచ్ భూపతి అప్పారావు ప్రారంభించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకన్నపేట వీధిలో సర్పంచ్ అప్పారావు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసారు .ఈ కార్యక్రమం లో వైస్ ఎం.పి.పి బొలిశెట్టి గోవింద రావు, సోమిరెడ్డి రాజు, మాజీ ఉప ఎం.పి.పి కొణ తాల శ్రీనివాసరావు, బత్తుల వాసు, బత్తుల సూరన్న తదితర నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ కి నివాళు లర్పించారు. జరిగింది. తిమ్మాపురం గ్రామంలో స్థానిక మార్కెట్ నూతనంగా ఏర్పాటుచేసిన టిడిపి పతాకాన్ని స్థానికనాయుకులు అవిష్కరించారు.

## జడుమూరులో టీడీపీ 44వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**గూడెం/ సీలేరు , మార్చి 29 (మనసులో మాట) :** గూడెం కొత్తవీధి మండలం సంకడ పంచాయతీ జడుమూరు గ్రామంలో టీడీపీ 44 వ ఆవిర్భవ వేడుకల ఘనంగా జరిపించిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవింద రావు. ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పార్టీ స్థాపన 1982 మార్చి 29న హైదరా బాద్‌లో తెలుగు దేశం పార్టీ ని స్థాపించారని , "చైతన్య రథం" అనే వాహనంపై రాష్ట్రమంతటా పర్యటించి, కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారని ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మొత్తం మూడు సార్లు (1983-84, 1984-89, 1994-95) ముఖ్యమంత్రిగా పనిచేశారు. పేదల కోసం రూ/ కిలో బియ్యం పథకం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు వంటి విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టారని. ఢిల్లీ పాలకుల పెత్తనాన్ని ఎదిరించి, "తెలుగువారి ఆత్మగౌరవం" నినాదంతో జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారనీ స్మరించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, బూత్ ఇంచార్జి సద్ద బొజ్జిపడల్, గ్రామస్తులు పాల్గున్నారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

### - స్ట్రాంగ్ వుమెన్ డెడ్ లిఫ్ట్ టైటిల్ కైవసం చేసుకున్న లిఖిత



**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** గాజువాక బిసి రోడ్డు ఆర్జిఐ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిసాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజేపి గాజువాక ఇంచార్జ్ మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ ప్రతి రోజు ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి శరీర సామర్థ్యం ఆరోగ్యం లబిస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీనివాసరావు, బాస్కరరావులను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న రెండు వందల యాభై మంది క్రీడాకారుల్లో మొదటి రెండవ మూడవ స్థానంలో గెలుపొందిన విజేతలకు బంగారు , రజిత, కాంస్య పతకాలను సర్టిఫికేట్లను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్ష కార్యదర్శులు అండిబోయిన అప్పారావు, బాస్కరావు,ఉపాధ్యక్షులు పేర్ల సత్యారావు,ఏఎస్ఐ అనురాధ, రాంబాబు, రంజిత్, అనురాగ్ సింగ్,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల పాత్ర ఆద్వితీయం : అంబటి నాగయ్య




**కంచరపాలెం , మార్చి 29 (మనసులో మాట) :** భారత స్వాతంత్ర ఉద్యమంలో విప్లవ వీరులు భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ల పాత్ర ఆద్వితీయం అని తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య తెలిపారు. అల్లిపురంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం నాస్తిక సమాజం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల వర్ధంతి సభ ఘనంగా జరిగింది. సభలో"స్వాతంత్ర ఉద్యమం భగతసింగ్ చేసిన నిర్మాణాత్మక కృషి - నేటి ఆవశ్యకత " అనే అంశంపై అంబటి నాగయ్య మాట్లాడుతూ ఆనాడు భగత్సింగ్, రాజగురు, సుఖదేవ్ నినదించిన విప్లవం వర్ధిల్లాలి, సామ్రాజ్యవాదం నశించాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి వంటి నినాదాలు ఇప్పటి పాలకులకు వ్యతిరేకంగా ఉన్నాయని, అందుచేతనే ప్రశ్నించే వారందరిని విప్లవకారుల పేరుతో చంపుతున్నారన్నారు. సామ్రాజ్యవాదులకు దేశ సంపదను అప్పగిస్తూ, కార్మిక చట్టాలను వారికి అనుకూలంగా మార్చి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ భగత్ సింగ్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ మహాద్ చెరువు పోరాటం, మనుస్మృతి దహనం వంటివి భగత్సింగ్ పై ప్రభావం చూపించాయని, అందుచేతనే అంటరానితనం లేని సమాజం రావాలని కోరుతూ ఉరికి ముందు దళిత మహిళ వండిన ఆహారం భోజనం చేసి భగతసింగ్ ఉరి కంభం ఎక్కారని తెలిపారు. సామ్రాజ వాదానికి వ్యతిరేకంగా హిందూ వతోన్మాదంపై జరుగు పోరాటంలో భాగస్వామ్యం కావడమే భగత్సింగ్ సుఖదేవ్, రాజగురులకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. రెండవ సెషన్ లో సామ్రాజ్యవాదం - యుద్ధం అనే అంశంపై రిటైర్డ్ ఎయిమ్స్ ప్రొఫెషర్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం అంటే ఆధిపత్యం అని, అందు కోసమే ఇజ్రాయల్ అమెరికా కలిసి ఇరాన్ పై దాడి చేస్తూ చిన్నపిల్లలని చూడకుండా హత్యలు చేస్తున్నారని తెలిపారు. ప్రశ్నించే వారిని లేకుండా మార్చి 31 కల్లా దేశంలో విప్లకారులను చంపి శాంతి నెలకొల్పు తామని అమిత్ షా చెప్పుతున్నారన్నారు. దేశంలో నెల కొని ఉన్న ఆకలి, నిరుద్యోగం, అందరికి ఆరోగ్యం, విద్య వంటి సమస్యలు పరిష్కరించడంతోనే శాంతి నెలకొల్పడం జరుగుతుందని స్పష్టం చేశారు. నాస్తిక సమాజం జిల్లా నేత ఎంఎస్ బుద్ధ అధ్యక్షతన జరిగిన సభలో భౌతిక వాది రాంప్రభు, భారత నాస్తిక సమాజం అధ్యక్షులు జీడి సారయ్య, చారువాక ఆశ్రమం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి



**కంచరపాలెం , మార్చి 29 (మనసులో మాట) :** పెదవాల్తేరులోని శ్రీ కరక చెట్టు పూలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆలయ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న శ్రీ అమ్మవారి తొలేళ్ళ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని 31న అనుపు ఉత్సవం ఏప్రిల్ 7న మారు వారం పండుగ, 11 మాహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. సోమవారం రాత్రి పెదవాల్తైర్ గ్రామంలో మద్ది వారి పెద్దింట వద్ద మరియు శ్రీ అమ్మవారి చదును పట్టు వద్ద తోలేళ్ళ ఉత్సవం జరుగుతుందని మంగళవారం అనుపు ఉత్సవం జాలర్ల సేవతో సాయంత్రం 6 గంటల నుండి మద్ది వారి పెద్దింటి నుండి చదునుపట్టు మీదుగా 14 గ్రాముల పెద్దల సమక్షంలో అమ్మవారు దేవాలయమునకు వేంచేస్తారని పేర్కొన్నారు. సోమవారం తొలి పూజ రాత్రి పది గంటల నుండి మొదలవుతుందని 2000 రూపాయలు చెల్లించిన భక్తులు ఇద్దరికి మాత్రమే అనుమతి ఇస్తామని పూజలో పాల్గొన్న భక్తులు విధిగా టికెట్లు తీసుకోవాలని పేర్కొన్నారు. శ్రీ అమ్మవారు ఉత్సవాలకు సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేశామని సుమారు 70000 మందికిపైగా భక్తులు ఉత్సవంలో పాల్గొంటారని వెల్లడించారు. గత ఏడాది అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా 30 లక్షల రూపాయలు ఖర్చు జరగ్గా 46లక్షలు రూపాయలు ఆదాయం సమకూరిందని ఏడాది 50 లక్షల రూపాయలు వరకు ఆదాయం రాగలరని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 500 రూపాయల క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీ అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది శ్రీనివాస్ రెడ్డి, ధర్మకర్తలు చిన్ని పిల్లి ఆనంద్ రెడ్డి,వాడమొదల శ్రీనివాస్, పల్లా శాంతి, కంబాల వరలక్ష్మి, గుడివాడ పద్మ,సత్య కౌశల్య రాణి, పెడింట్ల అనిల్ కుమార్,పసగడుగుల వాసు ఏనుగుతల మంగరాజు, ఎక్స ఆఫీఆఫీషియో సభ్యులు, అర్చకులు సత్య శ్రీమివాస్, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరావల్లి , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దేవరాపల్లిలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వ ర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుక ల్లో భాగంగా పార్టీ జెండాను ఆవిష్క రించి, సీనియర్ కార్యకర్తలు అల్లు అబద్దం, కొల్లి బాలకృష్ణలను ఘనంగా సత్కరించారు. ఎం అలమండ గ్రామంలో రై వాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రు నాయుడు ఆధ్వర్యం లో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని గ్రామంలో కోలాటాలు, చిడతలతో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించి భారీ కేకును మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, పార్టీ మండల అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లె గోవింద కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని ఎన్టీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ పండుగ వాతావరణంలో మండలంలోని రైవాడ, గరిసింగి, వాకపల్లి, నాగయ్య పేట, కాశీపురం, తిమిరాం,. కలిగొట్ల, తారువ తదితర గ్రామాలలో కార్యకర్తలు ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండల అగ్రహారం బాలుర వసతి గృహంలో అగ్ని ప్రమాదం





**మాకవరపాలెం , మార్చి 29 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం కొండల అగ్రహారం గ్రామంలో ఉన్న ఇమ్మాన్యుయెల్ యాజమాన్యానికి చెందిన బాలుర వసతి గృహంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు భావిస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో హాస్టల్‌లో విద్యార్థులు లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అయితే గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఒక గది తీవ్రంగా దెబ్బతింది. ఆ గదిలో ఉన్న విద్యార్థుల పుస్తకాలు, బట్టలు, ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మండల విద్యా శాఖ అధికారి 2 పి ఎస్ ఎన్ మూర్తి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా, ప్రస్తుతం హాస్టల్‌లో నివసిస్తున్న ఆరో తరగతి నుండి ఏడో తరగతి వరకు విద్యార్థులను తామరం గ్రామంలో ఉన్న మరో వసతి గృహానికి తరలించవలసిందిగా సూచించారు. అధికారులు ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తూ, తదుపరి చర్యలు చేపడుతున్నారు

## అరకులోయ రూప రిసార్ట్ లో యువకుడి హత్య
## నిందితులను ఛేదించిన అరకులోయ పోలీసులు : డి.ఎస్.పి అభిషేక్



**అరకులోయ , మార్చి 29 (మనసులో మాట) :** ఈ నెల 24న రాత్రిఅరకులోయమండలం చిన్నలబుడు పంచాయితీ హట్టగూడ గ్రామ సమీపంలోని రూపా రిసార్ట్స్ వద్ద జరిగిన దారుణ హత్య కేసులో ముగ్గురు మైనర్ నిందితులను మూడు రోజుల్లోనే ఛేదించి అదుపులోకి తీసుకున్నామని పాడేరు డి.ఎస్.పి అభిషేక్ తెలిపారు. డి.ఎస్.పి విలేకరులతో మాట్లాడుతూవిజయనగరం జిల్లా తెర్లాం మండలం జన్నివలస గ్రామానికి చెందిన నాగెళ్ల సురేష్ (25) యువకుడు ఈ హత్యకు గురయ్యాడని ఇతను గతంలో అరకులోయ పద్మాపురం లో గల ఉషోదయ రిసార్ట్స్‌లో అకౌంటెంట్‌గా పని చేశాడని పద్మాపురం గ్రామానికి చెందిన ఒక మహిళ స్వీపర్‌గా పని చేస్తూ ఉండగా వారిద్దరికీ పరిచయం ఏర్పడిందని తర్వాత సురేష్ ఉద్యోగం వదిలి స్వగ్రామం వెళ్లి వివాహం చేసుకున్నడన్నారు. అతడు హైదరాబాద్‌లోని లలితా జ్యువెలరీలో పని చేస్తూ ఉన్నాదన్నారు. ఈ నెల 24న సురేష్ తనపాత పరిచయుస్తురాలైన మహిళతో కలిసి అరకులోయ సమీపంలోని చిన్నలబుడుహట్ట గూడ ప్రాంతంలో ఉన్న రూపా రిసార్ట్స్‌లో ఒక గది తీసుకుని ఉన్నాడన్నారు.ఆ రిసార్ట్‌లో రూమ్ బాయ్స్‌గా పని చేస్తున్న ముగ్గురు మైనర్ యువకులు ఆ మహిళను చూసి ఆమెతో శారీరక వాంఛలు తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు.అదే రోజు రాత్రి8:30గంటలసమయంలో ముగ్గురు మైనర్ యువకులు సురేష్ గదికి వెళ్లి ఆమెను వదలమనితమ కోరిక తీర్చాలని డిమాండ్ చేశారని అయితే సురేష్, ఆ మహిళ మరియు రూమ్ బాయ్స్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందన్నారు. ఆ తర్వాత ముగ్గురు మైనర్లు కిచెన్‌లో ఉన్న మూడు కత్తులు తీసుకుని గదిలోకి వెళ్లి మహిళను కోరిక తీర్చమని అడుగుదామని మహిళ ఒప్పుకోక పోతే వారిని చంపేదామని పథకం రచించి తిరిగి సురేష్ గదికి వెళ్లి ఆ మహిళతో తమ కోరికలు తీర్చాలని అడిగారన్నారు. అందుకుసురేష్ ఆ మహిళతో పాటు రూమ్ ఖాళీ చేసి వెళ్తుండగారిసార్ట్ మెయిన్ గేట్ వద్ద ముగ్గురు మైనర్లు అడ్డుకుని సురేష్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారన్నారు.ఆ తర్వాత ఆ మహిళను బలవంతంగా తీసుకెళ్తుండగాకొందరు వ్యక్తులు వచ్చినందున ఆమెను వదిలి పారిపో యారన్నారు.ఈసంఘటన తెలుసుకున్న అరకులోయ పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి . మూడు రోజుల్లోనే ముగ్గురు మైనర్ నిందితులను అరెస్టు చేశా మన్నారు. ఈ ముగ్గురు మైనర్లను రూమ్ బాయ్స్‌గా నియమించిన రూపా రిసార్ట్స్ యాజమాన్యంపై కూడా కేసు నమోదుచేయడం జరిగిందన్నారు. మైనర్లను లాడ్జిల్లు పనిచేస్తే క్రిమినల్ కేసు: అరకులోయ మండల కేంద్రంతో పాటు మండల పరిసర ప్రాంతాల్లో గల లాడ్జీలు, రిసార్ట్స్, గెస్ట్ హౌస్‌లలో 18 సంవత్సరాలు లోపు మైనర్లను పనులకు పెట్టుకుంటే ఆ యాజమాన్యం (ఓనర్లు)పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకెప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టనున్నట్లు సిఐ హిమగిరి తెలిపారు. చేయబడతాయని పోలీసులు స్పష్టం చేశారు. దారుణ హత్య కేసులోదర్యాప్తుకొనసాగుతోందని బాధితులను న్యాయంచేయడానికి పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

### ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జీ గండి బాబ్జి ఆధ్వర్యంలో
## మిన్నంటిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సబ్బవరం , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం ఇరు జి ఎస్ కన్వర్షన్ హాలులో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు. ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి ఆధ్వర్యంలో మరియు పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి, సబ్బవరం ఎన్ టి ఆర్ విగ్రహనాకు పూల మాలలు వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన యుగపురుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకుని నిరంతర ప్రజా సేవలో అప్రతిహతంగా కొనసాగుతోందని కొనియాడారు. ఢిల్లీ వేదికగా తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్న తరుణంలో, ఆ గౌరవాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా పుట్టిన ఈ పార్టీ, నేడు రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిందని అన్నారు. పార్టీ సాధించిన మైలురాళ్లను గుర్తు చేస్తూ బాబ్జి పలు కీలక అంశాలను ప్రస్తావించారు: దేశంలోనే తొలిసారిగా ?2 కే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిన ఘనత ఎన్టీఆర్ గారిదే. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసిన చరిత్ర మన పార్టీది. 1984లో జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిన ఏకైక ప్రాంతీయ పార్టీగా టీడీపీ చరిత్ర సృష్టించింది.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని గండి బాబ్జి పేర్కొన్నారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి ఐటీ మరియు పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ (ఎ ఎం/ఎన్ ఎస్) వంటి దిగ్గజ సంస్థల రాకతో వేలమంది యువతకు ఉపాధి లభిస్తోంది. పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ మరియు మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాం.నారా లోకేష్ పాదయాత్ర స్ఫూర్తితో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం, అని వ్యాఖ్యానించారు. ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబ్జి మరియు పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు కోరాడ రాజబాబు లు పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ ప్రస్థానంపై రూపొందించిన ప్రత్యేక ఆడియో-వీడియో (ఎ వి) ప్రదర్శనను అందరూ ఆసక్తిగా వీక్షించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తామని నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడుతున్న సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే గారు దుశ్శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గండి వంశీ దీప్ ,మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు, అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బరినికాన సాయినాథ్ రావు, పెందుర్తి ఎంపీపీ హాలో గంద్రెడ్డి మాలతి నగేష్, మార్కెట్ చైర్మన్ కోరుపోలు జ్యోతి అప్పలనాయుడు, రెడ్డి నారాయణరావు వరలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు బల్ల శ్రీనివాస్, మొల్లి ముత్యాల నాయుడు, రౌతు శ్రీనివాస్ , రాపర్తి త్రివేణి వరప్రసాద్ ,గండి దేముడు, పరవాడ పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నారావు, పెందుర్తి పార్టీ అధ్యక్షులు, కుడగంటి కనక రాజు, వేగి పరమేశ్వర రావు మాసవరపు అప్పలనాయుడు, మిడతాడా మహాలక్ష్మి నాయుడు, కోరాడ శ్రీనివాసరావు, దాసరి వెంకటరమణ, పెద్దాడ రమణమ్మ, బోకం సత్యనారాయణ, రేసుపూడి రమణ, అంగటి లక్ష్మీ నానాజీ, ఈపు అప్పలరాజు, బలిరెడ్డి అప్పారావు,పల్ల తాతారావు, బొబ్బరి కన్నారావు,పోతల కనక రాజు, సబ్బవరపు నాగేంద్ర కుమార్నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీ లు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# అభివృద్ధిని చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్న వైకాపా నాయకులు

- దొంగ పత్రికలు, దొంగ ఛానళ్ల ద్వారా అసత్య ప్రచారాలు చేస్తున్నారు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- వైకాపా పార్టీ పుట్టుకే పచ్చి అబద్ధాల పార్టీ
- మూలపేట పోర్టుపై మాట్లాడే నైతిక అర్హత వైకాపా నాయకులకు లేదు మంత్రి
- మూలపేట పోర్టుకు కొబ్బరికాయ కొట్టి ఐదేళ్లలో కేవలం 22 శాతం పనులు మాత్రమే చేపట్టారని విమర్శ
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లో 76 శాతం పనులు పూర్తి చేశాం
- జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని హితవు
- 18, నెలల్లో మూలపేట పోర్టు నిర్మాణం పై ప్రత్యేక వీడియో విడుదల చేసిన మంత్రి




**శ్రీకాకుళం , మార్చి 29 (మనసులో మాట) :** జిల్లా అభివృద్ధిని చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని వైకాపా నాయకులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ వద్ద జరిగిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దొంగ పత్రికలు, దొంగ ఛానళ్లతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని అన్నారు. జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడమే చోటా నాయకుల పని అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో భావనపాడులో మంజూరు చేసిన పోర్టును మూలపేటకు మార్చి ఏమి సాధించారో ప్రశ్నించారు. గత ఐదేళ్లలో 22 శాతం పనులు మాత్రమే చేశారని అన్నారు. లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి, 18 నెలలు జైలులో ఉండి 'ఒక్క అవకాశం' అంటూ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లో 75 శాతం పైగా పోర్టు పనులు పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కృషి ఫలితంగా రహదారి సౌకర్యం కోసం 384 ఎకరాల ఉప్పు భూములను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 99 సంవత్సరాల లీజుకు ఇచ్చిందని అన్నారు. 2014 -2019 మధ్యకాలంలో వంశధార ప్రాజెక్టుకు రూ.600 కోట్లు మంజూరు చేసి, నిర్వాసితులకు పరిహారం అందించి 96 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన 4 శాతం పనులు గత ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శిం చారు. జూన్ నాటికి వంశధార ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడమే చోటా నాయకుల పని అని విమర్శిస్తూ, జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.

**దిక్కుమాలిన పార్టీ వైకాపా అంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డ మంత్రి**

భావనపాడు నుంచి మూలపేటకు మార్చిన గత పాలకులు కనీసం ఐదేళ్లలో రహదారి సౌకర్యం కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి కోసం ఉప్పు భూముల విషయంలో కనీసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ కూడా రాయకపోయిన అసమర్థ నాయకులని విమర్శించారు. జిల్లాను ఉద్ధరించామని చెప్పే సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం వంటి వారు వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. అప్పట్లో భావనపాడులో పోర్టు నిర్మాణాన్ని అడ్డుకున్న నాయకులు, ఇప్పుడు మూలపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులపై వాస్తవాలు చెప్పాలని అన్నారు. పరిశ్రమలు వస్తే వద్దు, పోర్టు కడదాం అంటే వద్దు అనే విధంగా వ్యవహరించిన నాయకులు జిల్లాకు మేలు చేయలేదని విమర్శించారు. జిల్లా అభివృద్ధే మా అజెండా అని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఆర్ అండ్ ఆర్ కాలనీలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తెలిపారు.

**ప్రత్యేక వీడియో విడుదల చేసిన మంత్రి**

గత ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో మూలపేట పోర్టు నిర్మాణ పనులు ఎంత మేరకు జరిగాయో ప్రజలకు వివరించే విధంగా ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆ వీడియోను తిలకించారు. వేలాదిగా హాజరైన నాయకులు, కార్యకర్తలు కూడా వీడియోను వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశా రు. గత ప్రభుత్వం కేవలం 22 శాతం పనులు మాత్రమే పూర్తి చేసినట్లు వీడియోలో వెల్లడించారు. ఈ విషయాలు ప్రజలకు తెలియడంతో ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లో సాధించిన అభివృద్ధిని కూడా వీడియో ద్వారా వివరించారు. మరికొద్ది నెలల్లో పోర్టు ప్రారంభం కానుందని తెలియడంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే మూలపేటకు 13 కంపెనీలు రావడానికి సుముఖంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పోర్టు ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. నక్కపల్లిలో దేశంలోనే అతిపెద్ద కంపెనీ స్థాపించబడిందని తెలిపారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు,

## నేడు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పి4 వార్షికోత్సవం : కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం , మార్చి 29 (మనసులో మాట) :** జీరో పోవర్టీ - పి 4 పార్వతీపురం జిల్లా నియోజకవర్గ స్థాయి వార్షికోత్సవ కార్యక్రమం ఈ నెల 30 వ తేది మధ్యాహ్నం 2.00 గంటలకు స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. కార్యక్రమం పురోగతి, విజయాలు మరియు భవిష్యత్ కార్యాచరణలపై వివరాలు చర్చించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పార్వతీపురం శాసనసభ్యులు బి. విజయచంద్రా పాల్గొంటారని, ప్రజలందరూ పాల్గొని స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## చింతలవలసలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ జెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళు లర్పించిన కంది చంద్రశేఖర రావు, రమేష్ నాయుడు



**నెల్లిమర్ల , మార్చి 29 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చింతలవలస గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ రావు మరియు డెంకాడ మండల టిడిపి ఆర్గనైజర్ సెక్రెటరీ మరియు చింతలవలస టిడిపి పార్టీ యూనిట్ ఇంచార్జ్ పిన్నింటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర రావు మాట్లాడుతూ నాడు అన్న నందమూరి తారక రామారావు గారు నాటిన మొక్క నేడు మహావృక్షమై తెలుగు గడ్డపై పసుపు వెలుగులు విరాజిమ్ముతోందని అన్నారు. అదేవిధంగా పిన్నింటి రమేష్ నాయుడు మాట్లాడుతూ నేడు తెలుగుదేశం పార్టీ అడుగడుగున అభివృద్ధి ప్రజాక్షేమమే లక్ష్యంగా సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలవలస టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు మోపాడ వెంకటరమణ,పిన్నింటి శేఖర్ రావు ,మల్లేష్,పిన్నింటి సూర్య రావు,రెడ్డి సోమ నాయుడు,మోపాడ చిన్నకృష్ణ, టిడిపి ముఖ్య నాయకులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి చొక్కాకుల వెంకటరావు 50వేల రూపాయలు ఆర్థిక సాయం



**సబ్బవరం , మార్చి 29 (మనసులో మాట) :** బిజెపి నాయకులు చొక్కాకుల వెంకటరావు పైడివాడ గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ తల్లి గుడి నిర్మాణ కార్యక్రమానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని 50వేల రూపాయలు అందించడం జరిగిందిన్నారు. శ్రీ నూకాలమ్మ గుడి నిర్మాణానికి తన వంతు సాయం చేసిన బిజెపి నాయకులు చొక్కాకుల వెంకటరావు కు పైడివాడ అగ్రహారం ఎంపీటీసీ సీరం అప్పలరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, ఆ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, మానవత్వంతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, మరెన్నో పదవులు పొందాలని వాళ్ళ గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ వైస్ ఎంపీపీ చొక్కాకుల గోవింద్ , మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు, గొంప నర్సింగ్ రావు, అనకాపల్లి మార్కెటింగ్ చైర్మన్, రెడ్డి రాముడు నాయుడు,ఎస్ ,సి మార్చ జిల్లా అధ్యక్షులు గోట్టి వాడసామ్రాట్ కుమార్, గొప్ప ముత్యాల నాయుడు, (హైటెక్) సబ్బవరపు శ్రీనివాసరావు, (దొర ) గొప్ప దేముడు బాబు, (సోక్) పైడివాడ గ్రామ నాయకులు రాపర్తి కనకరాజు,బల్లిరెడ్డి అప్పలరాజు,బలిరెడ్డి తాత బాబు, తాడి శంకర్రావు, బల్లిరెడ్డి రాజు, రమణ, మరియు పెందుర్తి బిజెపినాయకులు పాల్గొన్నారు.

## హెచ్పీవీ వ్యాక్సిన్ తోనే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ



**కంచరపాలెం ,మార్చి 29 (మనసులో మాట) :** హ్యూమన్ పాపిలోమా వైరస్(హెచ్పీవీ) వ్యాక్సిన్తోనే మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నియంత్రించగలమని చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ చారిటబుల్ ట్రస్ట్, చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ఏవీఎన్ కళాశాల ఎదురుగా ఉన్న చైతన్య స్రవంతి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీవీఎంసీ వర్కర్ల చెందిన తొమ్మిది నుండి 14 ఏళ్ల లోపు 50మందికి పైగా బాలికలకు ఉచిత వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 నాటికి అన్ని దేశాల్లోనూ బాలికలకు క్యాన్సర్ వ్యాక్సిన్ వేయాలని నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలోనే తమ సంస్థ 2024 నుండి ఇంతవరకు 3000 మందికి పైగా బాలికలకు క్యాన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ వేశామని తెలిపారు. ఆరు నెలల వ్యవధిలో రెండు డోసుల వ్యాక్సిన్ వేస్తున్నామని, సీరం ఇనిస్టిట్యూట్ వ్యాక్సిన్ ను సరఫరా చేస్తోందని చెప్పారు. బ్రెస్ట్ క్యాన్సర్ తో పాటు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. హెచ్పీవీ టీకాలు వేయించుకోవడం వల్ల మహిళలు క్యాన్సర్ వ్యాధికి దూరంగా ఉండవచ్చు అన్నారు. కేజీహెచ్ క్యాన్సర్ స్పెషలిస్ట్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం. పాండురంగకుమారి మాట్లాడుతూ క్యాన్సర్ను ముందుగానే గుర్తిస్తే రోగి వ్యాధి నుండి బయటపడగలరని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్ తో పాటు గర్భాశయం ముఖద్వార క్యాన్సర్ తో మహిళలు బాధపడుతున్న నేపథ్యంలో హెచ్పిపి వ్యాక్సిన్ ఆరు నెలల వ్యవధిలో రెండు డోసులు వేస్తున్నామని, ఈ అవకాశాన్ని బాలికలు వినియోగించుకోవాలని కోరారు. శిబిరంలో సీరం ఇన్స్టిట్యూట్ ప్రాంతీయ మేనేజర్ రతన్ చైతన్య స్రవంతి, ప్రతినిధులు విజయ, రుకియా భాను, లక్ష్మి, శారద, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పార్టీ జెండాను ఆవిష్కరిస్తూ, నాయకులు, పార్టీ కార్యకర్తలుతో వేడుకలను ఘనంగా నిర్వహించిన కర్రోతు బంగార్రాజు






**నెల్లిమర్ల , మార్చి 29 (మనసులో మాట) :** నెల్లిమర్ల నగరపంచాయితీ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ ఌ నెల్లిమర్ల టిడిపి ఇన్చార్జ కర్రోతు బంగార్రాజు పార్టీ జెండాను ఆవిష్కరిస్తూ, వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఎన్టీఆర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కార్యకర్తల కు పిలుపునిచ్చారు. అనంతరం ఎల్.ఈ.డి స్క్రీన్ నందు పార్టీ నాయకులు మాట్లాడినటువంటి ప్రసంగాలను తిలకించారు. తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వీడియోలు కార్యకర్తలతో కలిసి వీక్షించడం జరిగింది. పార్టీకి చెందిన వివిధ కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించిన నాయకులకు సన్మానం చేసి,కార్యకర్తలు నాయకులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. నెల్లిమర్ల టిడిపి నాయకులు మొయిద సీతం నాయుడు ఇటీవలే మృతి చెందడం పట్ల నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్,డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్,మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద కుమార్,మహంతి శంకర్రావు,పల్లె భాస్కర్ రావు, ఏఎంసి ఛైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు ,రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మునాయుడు, టౌన్ పార్టీ అధ్యక్షులు లెంక అప్పలనాయుడు,క్లస్టర్ ఇంచార్జి అట్టాడ శ్రీధర్,పార్లమెంట్ అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ,రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు,రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం,ప్రధాన కార్యదర్శి లు అవనాపు సత్యనారాయణ,గురాన చక్రధర్, కొంతాడ కళావతి,రాష్ట్ర డైరెక్టర్ కాళ్ళ సత్యవతి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమ్మవార్ల పండుగలను జయప్రదం చేయండి



**గాజువాక , మార్చి 29 (మనసులో మాట) :** ఏప్రిల్ 6,7 తేదీల్లో జరగనున్న శ్రీ పెంటమ్మ తల్లి, కుంచమ్మ తల్లి అమ్మవార్ల పండగలను జయప్రదం చేయాలని నెల్లిముక్కు గ్రామపంచాయతీ పెద్దలు శ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి ఆలయ ఆవరణలో జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ పెంటమాంబ అమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు తరలివస్తారని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా చలువ పందిళ్ళు వేసి మజ్జిగ మంచినీరు తో పాటు నెల్లిముక్కు యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ పది రోజులు అమ్మవార్ల ఘటాల ఊరేగింపు తో పాటు నెల్లి ముక్కు పెంటమాంబ కళావేదిక వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టా మన్నారు. ఆరవ తేదీ తెల్లవారు ఒంటిగంట నుండి శ్రీ పెంటమాంబ అమ్మవారి దర్శనాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గొండేసి మహేశ్వర రెడ్డి, పులి వెంకట రమణరెడ్డి, గొండేశీ అప్పలరెడ్డి, గొండేశీ సత్య రావు,యేల్లేటి శ్రీనివాస రావు, మొల్లి రమణ, గంట్యాడ పైడిరాజు,కెవెన్ రెడ్డి, పిట్ట కుంచరావు, పాల అప్పారావు, ముద్దుర్తి శ్రీరామ మూర్తి లతో పాటు ఆలయ అర్చకులు సుబ్రమణ్య శర్మ, అమ్మవారి పూజర్లు,పాల అప్పల రెడ్డి, నీలాపుజశీర్శ్రీ,ఎ,దొడ్డి పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పండగ పోస్టర్ ను విడుదల చేసారు.

# సాహితీ ప్రియులను అలరించిన కళింగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్

- ఏడు పుస్తకాలు ఆవిష్కరణ
- కళింగాంధ్ర చరిత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉంది
- జయపూర్ సంస్థానాధీశుడు, విశ్వేశ్వర్ చంద్ర చూడ్ దేవ్




**కంచరపాలెం , మార్చి 29 (మనసులో మాట) :** ఆదివాసీల భాష లను పరిరక్షించా లని, వారి మాటను బతికించాలని, వారి స్థితిగతులు,సాహిత్యంపై పరిశోధనలు అవసరం అని జయపూర్ సంస్థానాధీశుడు, రాజా విక్రమదేవ్ మనవడు విశ్వేశ్వర్ చంద్ర చూడ్ దేవ్ అన్నారు. కళింగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .పౌరగ్రంధాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ చంద్ర చూడ్ దేవ్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, కళింగాంధ్ర చరిత్రను, సాహిత్యాన్ని మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు .ఇలాంటి లిటరేచర్ ఫెస్టివల్ లో పాల్గోవడం సంతోషంగా ఉందని, విక్రందేవ్ వర్మ కూడా సాహితీ సేవకులేనని అన్నారు. తమ పూర్వీకులకు కళింగాంధ్రతో ఎంతో అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్య కెయస్. చలం మాట్లాడుతూ తెలుగు పదం ,సాహిత్యం నుంచే పుట్టిందని అన్నారు. కళింగ సీమ చరిత్ర పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, చరిత్రలో లేని అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతం గురించి మరిన్ని రచన లు ,కథలు రావాలని ఆకాంక్షించారు. కళిం గాంధ్ర గురించి మాట్లాడే వాడే తక్కువైపో తున్నారు. ఈ ప్రాంతం అస్తిత్వం కాపాడుకో వాల్సిన అవసరం ఉందన్నారు. పకృతి వనరులు దోచుకునేందుకే ఇక్కడికి వస్తున్నారని, తూర్పు కనుమలు కూడా ఉంటాయా మాయమై పోతాయా అనే ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలు ఈ ప్రాంతం మీద దృష్టి సారిస్తున్నారని, వారు లాభాపేట్ చూసుకుంటాడు తప్ప ఈ ప్రాంతం మీద, ప్రజల మీద అభిమానం ప్రేమ ఉండదన్నారు. కొత్త వ్యవస్థలు ఏర్పడినప్పుడు కొత్త సాహిత్య వస్తుందని అన్నారు. రైటర్స్ అకాడమీ అధ్యక్షులు వివి రమణమూర్తి మాట్లాడుతూ ఈ ప్రాంతం సమస్యల మీద కలం ఝులిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హక్కుల కోసం పోరాటం చేయాల్సి వచ్చినప్పుడు నేను అనుకూలంగా రచనలు రావాలన్నారు. అక్షరంతో కూడా పోరాటం చేయొచ్చని తెలిపారు. సామాన్యులు రైతులను రోడ్డుమీదికి లాగుతున్న కార్పొరేట్ల వ్యాపార దృక్పథం పై రచనలు రావాలన్నారు . రైటర్ అకాడమీ, సమతా సాహితి, సిక్కోలు బుక్స్, ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక, సాహితీ స్రవంతి, విశాఖ సంస్కృతి సంస్థల నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ప్రసాద్ మూర్తి రచించిన యుద్ధమే శాంతి, బొబ్బిలి శ్రీధర్ గురజాడ అన్నారష, దుప్పల రవికుమార్ మన కళింగాంధ్ర , పిల్లా తిరుపతిరావు పచ్చడం,బాల సుధాకర్ జయంత్ పర్మార్ కవిత్వం, హరి వెంకటరమణ చిక్కని పులి, నగర రాజం రాజాం ధార రంగనాథం రచించిన పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమం సమన్వయకర్తలుగా డాక్టర్ మాటూరి శ్రీనివాస్ బండి సత్యనారాయణ, గంటేడ గౌడ్ నాయుడు, అట్టాడ అప్పలనాయుడు , పలువురు ప్రముఖ రచయితలు, కవులు పాల్గొన్నారు. ఐదు సెషన్ లుగా జరిగిన కళింగాంధ్ర లిటరేచర్ ఫెస్టివల్ లో అనేక అంశాలపై విస్తృతమైన చర్చ జరిగింది. ముగింపు ఉత్సవంలో, ,ఆచార్య అప్పారావు కరుణ కుమార్ డాక్టర్ సతీష్ కుమార్ ఆచార్య వెలమల సిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



# వెదురుపల్లిలో అంగరంగ వైభవంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**నాతవరం , మార్చి 29 (మనసులో మాట) :** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామం లో తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరించిన గ్రామపార్టీ ప్రెసిడెంట్ పారుపల్లి దివానం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పారుపల్లి వెంకటరమణ, పారుపల్లి చినబాబు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పార్టీలో ఉండడం మాకు ఎంతో గర్వకారణం అని పార్టీ ఆవిర్భావం దగ్గర్నుంచి టిడిపిలోనే ఉన్నాము స్పీకర్ అయ్యన్న వెంట ఎప్పుడూ ఉంటాను టిడిపి పార్టీ అంటే మాకు అమ్మలాంటిదని చెప్పారు. ఈ పార్టీ వల్ల మా గ్రామానికి ఎంతో అభివృద్ధి జరుగుతుందని టిడిపి అంటేనే అభివృద్ధి అని తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## పెదబయలు లో 31 న వారపు సంత వేలంపాట

**పెదబయలు , మార్చి 29 (మనసులో మాట)** : సీత గుంట పంచాయతీ పెదబయలు వారపు సంత అభివృద్ధి కి ప్రతిఏటా నిర్వహిస్తున్న వారపు సంత వేలంపాట ఈనెల 31 న నిర్వహిం చనున్నామని పంచాయతీ సర్పంచ్ పి. మాధవరావు, ఈఓపిఆర్డి. సత్య ప్రసాద్, కార్యదర్శి. లక్ష్మణ్ లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే అభ్యర్థులు దరఖాస్తు ఫీజు రూ. 50,వేలు డిపాజిట్ చేసి పాల్గొన వచ్చ న్నారు. వేలంపాట నిర్వహించనున్నా మన్నారు. ఉ దయం పది గంటలకు సంత వేలంపాట నిర్వహి స్తున్నా మని వారు పేర్కొన్నారు వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయంతో వారపు నంత అభివృద్ధికి చర్యలు చేపట్టేందుకు ప్రతిఏటా చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు.

## ఇంటింటికి బీసీవై పార్టీ..రాష్ట్ర బీసీవై పార్టీ పిఎసి సభ్యుడు డాక్టర్ నమ్మి అప్పలరాజు యాదవ్



**కే కోటపాడు , మార్చి 29 (మనసులో మాట)** : భారత చైతన్య యోజన పార్టీ ఇంటింటికి చేరే విధంగా గత రెండురోజులుగా కరపత్రాలు పంపిణీలో విస్తృతంగా డాక్టర్ నమ్మి అప్పలరాజు యాదవ్ ప్రచారం చేస్తున్నారు. బీసీ వై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తలపెట్టిన ప్రజా ఉద్యమానికి ప్రజలందరూ మద్దతు తెలియజేయాలని నమ్మి అప్పలరాజు కోరారు. ఇంటింటికి బీసీ చైతన్య కార్య క్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లాలో పలు ప్రాంతా ల్లో విస్తృత ప్రచారం గావించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర మహిళా కో కన్వీనర్ అనుపమ యాద వ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లు రమణారావు విశాఖ జిల్లా నాయకులు పల్ల వెంకట అప్పారావు సిరా నాయుడు తదితరులు పాల్గొని కరపత్ర పంపిణీ కార్యక్రమం ద్వారా మద్దతు తెలియజేయవలసిందిగా కోరారు.

## రావికవితంలో భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణ తరగతులు



**అనకాపల్లి రూరల్ , మార్చి 29 (మనసులో మాట)** : క్రమశిక్షణ, సిద్ధాంతాలకు పెద్దపేట వేసే బిజెపి పార్టీ దేశంలో ఉన్న ఇతర రాజకీయ పార్టీలకు ఆదర్శంగా ఉ ందన్నారు. ఆదివారం రావిక జీవితంలో దీన్ దయాల్ ఉ పాధ్యాయ ప్రశిక్షణ తరగతులు నిర్వహించారు. బిజెపి పార్టీ అంతర్గత సమావేశంలో వక్తులు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొలమరశెట్టి నాగేశ్వరావు ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో ప్రశిక్షణా తరగతులు జరుగుతున్నాయన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆకాంక్షల మేరకు అప్పటి దేశ పరిస్థితుల దృష్ట్యా జనసంఘును పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ, హెడ్గేవార్, వాజ్ పేయి తదితర పెద్దలు స్థాపించా రన్నారు. పార్టీ పెద్దలు చూపిన మార్గదర్శకత్వంలో పైనించాలన్నారు. ఈ శిక్షణ తరగతులు ద్వారా రానున్న కాలంలో బిజెపి సిద్ధాంత పరంగా, ఇతరత్రా అనుసరించాల్సిన వ్యూహాలు, విధివిధానాలను గురించి ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వ్యాన్ ఢీకొని రైతు మృతి



**సబ్బవరం , మార్చి 29 (మనసులో మాట)** : అనకాపల్లి ఆనందపురం జాతీయ రహదారి చిన్న య్యపాలెం వద్ద సర్వీసు రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రైతు మృతి చెందాడు పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపి వివరాలు మండలంలోని గోటివాడ గ్రామానికి చెందిన రైతు గల్ల సూరిబాబు, చిన్నయ్యపాలెం వద్ద జాతీయ రహదారికి అనుకొని ఉన్న సంతకు బైక్ పై కూరగాయలు తీసుకుని వెళ్తున్నాడని అదే సమయంలో చిన్నయ్యపాలెం ఆంజనేయ స్వామి ఆలయం ఆలయం వద్ద హైసర్ వ్యాన్ బలంగా ఢీకొట్టింది దీంతో సూరిబాబు రోడ్డుపై పడిపోవడంతో రెండు కాళ్లకు తలకు తీవ్ర గాయాలయ్యాయి అదే సూరిబాబున విశాఖ కేజీహెచ్ తరలించారు పరిస్థితి విషమించిడంతో రెండు గంటలు అనంతరం సూరిబాబు మృతి చెందాడు పోస్టుమార్టం అనంతరం అని పోలీసులు కుటుంబ సభ్యులకి అప్పగించారు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు తీసుకొని విచారిస్తున్నామని సీఐ తెలిపారు మృతులు సూరిబాబు సీనియర్ టిడిపి కార్యకర్త అతని మృతికి పెందుర్తి టిడిపి ఇన్చార్జి ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబ్జి మాజీ పిఏసీఎస్ బొండా సత్యారావు మాజీ ఎంపీపీ బొండా కళ్యాణ్ వాడిసిల సూరిబాబు, నీటి సంఘం అధ్యక్షుడు సాలాపు సూరిబాబు సంతాపం వ్యక్తం చేశారు

## వైసిపి అధికారంలోకి రాగానే ఫుడ్ కోర్ట్ తెరిపిస్తాం : మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**కంచరపాలెం , మార్చి 29 (మనసులో మాట)** : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫుడ్ కోర్ట్ షాపులు తొలగించకుండా లీగల్ హక్కులు కల్పిస్తామని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఫుడ్ కోర్టు చిరు వ్యాపారులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష ఆదివారానికి ఐదో రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన వారికి మద్దతిస్తూ కార్యక్రమంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో సెంటర్ పార్క్, ఉ మెన్స్ కాలేజ్ ఎదురుగా నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. జీవీఎంసీ కమిషనర్ ఆరు నెలల ముందు ఆపరేషన్ లంగ్స్ పేరుతో సెంట్రల్ పార్క్ నైట్ ఫుడ్ కోర్ట్ లో 156 షాపులను తొలగించడం జరిగిందని, దీంతో సుమారు 600 మంది రోడ్డున పడ్డాయి అన్నారు. చిరు వ్యాపారులతో పాటు, తోపుడుబండ్లు పెట్టుకుని వ్యాపారం చేసుకుని జీవనము సాగించే వారికి ఆర్గనైజ్డ్ వెండర్స్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడికి వెళ్లి చూసినా హాకర్స్ ని ముట్టుకున్న దాఖలాలు లేవని తెలిపారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ హైకోర్టు తోపుడుబండ్లతో వ్యాపారం చేసుకునే వారికి తీసేయడానికి వీలులేదని, దేశానికి వారు వెన్నుముక లాంటి వారిని తీర్పును ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. చిరు వ్యాపారస్తులు కూడా ప్రభుత్వాలకు ట్యాక్స్ లు చెల్లిస్తు న్నారన్నారు. అధికారం ఉందని షాపులు తొలగించడం అన్యాయం అంటూ ఐఏఎస్ పొగరు అలా పనిచేస్తుందని దుయ్య బట్టారు. సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారం నోటీసులు ఇచ్చి, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నగర వ్యాప్తంగా పేదవాడి ఉపాధి పోగొట్టిన ఆపరేషన్ లంగ్స్, ఆపరేషన్ స్టమక్ పేరుతోపేదవారి కడుపు కొట్టిందని మండి పడ్డారు. సిఐఐ సమ్మిట్, ఐఎఫ్ఆర్ నిర్వహణ పేరుతో పేద ప్రజ ల కడుపు కొట్టడం అన్యాయం అన్నారు. కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ర్యాంకుల కోసం పేదవాడి కడుపు కొట్టడం సరికాదని తెలిపారు. 57 ఎకరాల ప్రభుత్వ భూమి గీతం భరత్ కి కట్టబెట్టారని, గీతం విద్యాలయాన్ని నిర్మించిన ఎం.వీ.వీ.ఎస్. మూర్తి చనిపోతే 6 అడుగుల గొయ్యి భరత్ తీయనివ్వలేదని ఎద్దేవా చేశారు. సెంట్రల్ పార్క్ వద్ద తొలగించిన ఫుడ్ కోర్టు షాపులు యధా స్థానంలో పెట్టి చిరు వ్యాపారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీక్షలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## దేశంలో తెలుగు నాడి వినిపించిన మహోన్నత వ్యక్తి : ఎన్టీఆర్



**కె. కోటపాడు , మార్చి 29 (మనసులో మాట)** : దేశంలో తెలుగు ఖ్యాతిని చాటి చెప్పే మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భ ంగా మండల కేంద్రం కోటపాడు లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్, మాజీ సర్పంచ్ దోకల లక్ష్మీనరసింహమూర్తి ఆధ్వర్యంలో మూడు రోడ్ల కోడలిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పివిజి కుమారు, ఆర్. మహేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీలో కష్టించి పనిచేసే ప్రతి వ్యక్తికి సముచిత స్థానం దక్కిందని, క్రమశిక్షణ కలిగిన ఈ పార్టీలో ఉంటూ చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు అనేక పదవులు నాయకులకు కార్యకర్తలకు దక్కాయని అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ దిశా నిర్దేశం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజలు, నాయకులు కార్యకర్తలు రుణపడి ఉండాలని అన్నారు. అనంతరం 44 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రమేష్, ఎంపీటీసీలు సర్పంచులు తెదేపా శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ సంపద సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

**- సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త , బిజెపి నాయకులు ముత్యాల**



**అనకావల్లి రూరల్ , మార్చి 29 (మనసులో మాట)** : ప్రపంచంలో అతి ప్రాచీనమైన భారత సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామి కవేత్త ,బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు ఎం.వి.ఆర్ పిలుపు నిచ్చారు. ఆదివారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ముఖ్యంగా వతంలో పేరుందినశ్రీ బద్రావతి సమేత శ్రీ భావ నారాయణ స్వామి వార్ల కళ్యాణ మహోత్స వంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక గాంధీ హోల్ సేల్ మార్కెట్ సమీపంలో ఉన్న దేవుడి గుమ్మం కళ్యాణ మండపంలో జరుగు తు న్న శ్రీ బద్రావతి సమేత శ్రీ భావ నారా యణ స్వామివారి కళ్యాణ మహోత్స వానికి శ్రీ పద్మశాలి సంఘం ఆహ్వానం మేరకు హాజ రయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, పద్మశాలి సంఘం సభ్యులు మేళతాళాలతో సంప్రదా యబద్ధంగా ఎంవిఆర్ ని ఆహ్వానించి పూలమాల, దుస్సాలువతో సత్కరించారు. అనంతరం ఎంవిఆర్ మాట్లాడుతూ ఇటువంటి మహోన్నత కార్యక్రమానికి ఆహ్వానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే పద్మశాలి సంఘానికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బద్రావతి సమేత భావనా ఋషి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పప్పు రాజారావు, జిల్లా అధ్యక్షుడు అముజూరి డాక్టర్ దివ్య తేజ, బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, తెడ్ల వెంకటరావు, పంపాన సత్యనారాయణ, దొడ్డి సూర్యనారాయణ, కొత్తల రామ్ కుమార్, వానపల్లి రామ మోహన్ రావు, అమజూరి రామకృష్ణ, మాడెం సూరి అప్పారావు, ఋషి బాబు, కమిటీ సభ్యులు, స్థానికులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**- ముఖ్యఅతిథిగా విపక్ష నేత మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ**



**కశింకోట , మార్చి 29 (మనసులో మాట)** : మండలం లోని తెగాడ గ్రామం ఎస్ ఆర్ గార్డెన్స్ లో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి , విపక్ష నేత బొత్సా సత్యనారాయణ విచ్చేశారు. వైసీపీ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ కురసాల కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్,మహిళా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ వరద కళ్యాణి,వైసిపి నేతలు కరణం ధర్మశ్రీ,గొల్ల బాబురావు, ఎంపీ డాక్టర్ సత్యవతి , మలసాల భరత్ కుమార్ తదితరులు పాల్గొనగా బొత్సా సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరిం చిన బొడ్డేడ ప్రసాద్ కు అభినందనలు.అ న్నారు మీటింగ్ తీర్మాన ప్రకారం నియోజక వర్గ సమావేశాల ఏర్పాటు చేయాలని తెలిపారు.. శాసన సభ్యుల దోపిడి తీరు తెలుపుతూ ప్రజల్లోకి వెళ్ళాలి అన్నారు. ప్రజల వాగ్దానాలు ఎంతవరకు నెరవేర్చారు అని ప్రశ్నించాలి అని చెప్పారు. పేదవాడికి కొత్త పెన్షన్ ఎక్కడ పబ్లిసిటీ తప్ప ఆచరణ ఏది అని నిలబెట్టాలి అన్నారు. లక్షా పదహారు వేలకోట్ల బడ్జెట్ ఎక్కడ. నువ్వు ఇప్పటికీ ఖర్చుపెట్టిన 6 వేల కోట్లు ఎక్కడ ఖర్చు పెట్టారు తెలపవలసిన బాధ్యత ఉందన్నారు. రెండు సంవత్సరాలలో 3000 కోట్లు అప్పుతెచ్చారు.. ఎక్కడ ఖర్చుపెట్టారు చూపెట్టండి అని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు కోసం ప్రశ్నించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, యువజన అధ్యక్షులు జాజుల రమేష్, వైసిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు,అన ఎంపీపీ గొర్లి సూరిబాబు,కొణతాల మురళీ,బొడ్డేడ శివ,నీటిపల్లి దివాకర్,నీలకంఠ లక్ష్మీ,నీటిపల్లి లక్ష్మీ,శోభ, వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పోలీసులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- పోలీసులకు రివార్డు మంజూరు ఆర్డర్లు అందజేసిన సీపీ బాగ్చీ**



**కంచరపాలెం , మార్చి 29 (మనసులో మాట)** : విధి నిర్వహణ లో ప్రతిభ చూపిన 435 మంది పోలీసు సిబ్బందికి నగర పోలీసు కమీషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి రివార్డులు అందజేశారు. ప్రతీ నెలా నిర్వహించే క్రైమ్ రివ్యూ మీటింగ్ లో భాగంగా మార్చి నెలకు గానూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ 435 పోలీసులకు రివార్డ్ మంజూరు ఆర్డరును అందజేశారు. నగర పోలీసు శాఖ నందు హోంగార్డు నుండి సిఐ స్థాయి అధికారుల వరకూ వారు నిర్వహిస్తున్న విధులకు తగ్గ గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డు లు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సి.పి. చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం మీదుగా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో చోరీ కాబడిన సొత్తు, ఇతర వస్తువులను రికవరీ చేసి నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 424 మంది, హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేసి సిబ్బంది అందరూ ప్రేరణ చెంది మరింత మెరుగ్గా విధులు నిర్వర్తించేలా శనివారం క్రైమ్ మీటింగ్ కు నందు నగర పోలీసు ఉ న్నతాధికారుల సమక్షంలో రివార్డు మంజూరు ఆర్డరును ఇచ్చారు. నగర పోలీసు కమీషనర్ తమ ప్రతిభను గుర్తించి, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ రివార్డులు అందజేయడం పట్ల సిబ్బంది అందరూ విధులు మరింత సమర్ధవంతముగా నిర్వహించడానికి ఇది ఎంతో ప్రేరణగా ఉందని తెలుపుతూ సిపికి పోలీసులు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు, ఏసీపీలు, పోలీసు ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

## నునపర్తి లో వ్యవస్థాపక దినోత్సవం లో పాల్గొన్న ప్రగడ



**అచ్యుతాపురం , మార్చి 29 (మనసులో మాట)** : ఎలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామంలో క్లస్టర్ కో కన్వీనర్ రెడ్డి వరాహ నగేష్ ఆధ్వర్యంలో 44వ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు పతాక ఆవిష్కరణ చేశారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు ఆలోచనలు మరియు ఆశయాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు మన యువ నాయకులు నారా లోకేష్ ముందుకు తీసుకు వెళు తున్నారని, తెలుగువారి గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, అన్న నందమూరి తారక రామారావు ప్రేరణతో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఒక క్రమశిక్షణతో , రావా దృక్పథంతో ముందుకు వెళ్తున్నారని, 44 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా పేరుపేరునా ప్రతి కార్యకర్తకు, నాయకులకు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఎలమంచిలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేద్దామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, స్థానిక సంస్థల్లో గెలిపి ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లి వెంకటరావు, గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి శ్రీను, యూనిట్ ఇంచార్జ్ గొంపా నరసింహ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 2న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి : సీపీఎం



**అచ్చుతాపురం , మార్చి 29 (మనసులో మాట)** : ఏప్రిల్ 2న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని తిమ్మరాజుపేట గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్చుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు మాట్లాడుతూ, పింఛన్లు, ఇల్లు మంజూరు చేయాలని , దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములను జిరాయితీ భూములుగా మార్చి, లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని, ఎస్ ఈ జెడ్ పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని , రోడ్డు నిర్వాసితులకు రోడ్డు విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించి, చిరు వ్యాపారులకి న్యాయం చేయాలని , సమస్యల పరిష్కార సాధన కోసం ఏప్రిల్ 2న జరిగే కలెక్టరేట్ ముట్టడికి బాధితులు, సామాన్య ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఎం కోరుతోంది. ఈ కార్యక్రమంలో ,కె సోమనాయుడు, బొందల భరత్, కడియాల చిరంజీవి, కాకి రాము, దుర్గి నాయుడు, వేములపూడి కనుక, సియాద్రి చిన్న తల్లి ,నాగల వెంకట అప్పారావు ,బత్తిన అబి తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధం విరమించాలి




**నెల్లిమర్ల , మార్చి 29 (మనసులో మాట)** : ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధం ఆపాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ జగన్మోహన్ రావు మాట్లాడుతూ అమెరికా తమ ఆయుధ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం, ఇతర దేశాల్లో వనరులను కొల్లగొట్టడం కోసం ఆ దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తమ సార్వభౌమత్వం కోసం నిలబడుతున్న దేశాలపై యుద్ధం చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్రాయిల్ అమెరికా కలిసి ఇరాన్ పై యుద్ధం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ యుద్ధంలో వందల మంది పసిపిల్లలు చనిపోతున్నారని, వేల మంది నిరాశ్రయులయ్యారు . వేల కోట్లు ఆస్తి నష్టం జరుగుతుందని తెలిపారు. అమెరికా యుద్ధకాంక్ష వల్ల ప్రపంచ దేశాలన్నీ చమురు, గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయని, సామాన్యులపై పెను భారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇండియాలో గ్యాస్ లేక వేలమంది ప్రజానీకం గ్యాస్ ఆఫీసుల వద్ద గంటలకు కొద్ది బార్లు తీయాల్సి వస్తుందని చెప్పారు. అయినా భారత పాలక వర్గం యుద్ధం పై స్పందించడం లేదనన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా చేస్తున్న యుద్ధాన్ని ఖండించి, ఇరాన్ కు మద్దతుగా నిలవాలన్నారు. అమెరికాలోనే ట్రంప్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలు ఉద్యమిస్తున్నారని, ఈ సమయంలో భారత్ తన అలీన విదేశాంగ విధానానికి కట్టుబడి ఉండాలని, ప్రజలంతా యుద్ధాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాము, వెంకట్రావు, లక్ష్మి మరియు నగర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
సోమవారం 30 మార్చి 2026




# ఫూల్..ఫూల్!

## ముందే.. ఏప్రిల్ ఫూల్!!

## టీడీపీ వర్సెస్ వైసీపీ

- ఎవరు ఎవర్ని ఫూల్ చేసుకుంటున్నారో..
- ఆడియో లీకుల ప్రకంపనలలో 'ఫూల్స్' గోల
- రాజకీయాలు కాదు కానీ..తలలు పీక్కుంటున్న పోలీసు యంత్రాంగం
- తెలిసినా..తెలియనట్లు నటించాల్సిన దుస్థితి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** "నువ్వు ఫూల్ అంటే..నువ్వే ఫూలయ్యావు".. అన్న రీతిలో రాజమహేంద్రవరం నియోజకవర్గం పరిధిలోని నేతలు అనుకుని సంబరపడిపోతున్నారు. టీడీపీ నేతలు మాటలను వైసీపీ నేతలు...వైసీపీ నేతల మాటలు టీడీపీ వారు.. తమ కోవర్టుల చేతో మరొకరి చేతో రికార్డు చేయించో మరొకటో చేయించి..సామాజిక మాధ్యమాలలో వదడం..ఇక ఆ తరువాత వచ్చే కామెంట్స్ చదివి పడీపడీ నవ్వుకోవడం..ఇదీ కాలానుగుణంగా మారుతున్న రాజకీయ కొత్త ఒరవడిలా మారిపోయింది. ఇక చూసుకోవాలి..ఆ ఆడియోలో మాట్లాడింది నేను కాదంటే..నేను కాదని స్టేట్మెంట్స్. ఇందులో ఎవరు ఎవర్ని ఫూల్ చేశారో, ఎవరు ఫూల్ అయ్యారో..చెప్పడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. కానీ..ఇద్దరికిద్దరూ ఫూల్స్ మాత్రం అవుతున్నారు. ఈ విషయం ఫూల్స్ అయిన వారి కంటే..ప్రజలకే స్పష్టంగా తెలిసిపోతోంది. నాయకులు మాత్రం.. నాకేం తెలియదు..నాకేమీ తెలియదు అని మొండి వాదనతో... బుకాయింపు తప్పిస్తే..విలువలు కోల్పోతున్నామని మాత్రం గ్రహించలేకపోతున్నారు.

గతంలో 'ఏప్రిల్' నెల వస్తోందంటే..అదో సరదా సరదాగా ఉండేది. ఏప్రిల్ ఫస్ట్ న ఎవరు ఎక్కువ మందిని, ఎన్ని విధాల 'ఫూల్స్' చేస్తే..వాడు మహా తెలివైన వాడిగా ఫీలయ్యేవాడు. "నీ తలపై చూడు బల్లి".. అని చెప్పగానే అవతలివాడు భయంతో ఎంతగట్టిగా అరిస్తే..అంత క్రెడిట్. ఆనందంతో చప్పట్లు కొడుతూ.. ఏప్రిల్ ఫూల్..ఫూల్..అని అరిచే వారు. జస్ట్ సరదాకు. నిజంగా ఫూల్ అవ్వాలని కాదు. ఫూల్ అయ్యాడని ఫీలైతే..అది అవతలి వాడి ఖర్మ. ఫన్నీ ఆటల్లో ఒక ఫన్నీ. సరదాగానే మిత్రులు తీసుకునేవారు. వంటినిండా రంగులు జల్లినా, సిరా పోసినా, తెల్ల రంగు నీళ్ళను బాటిళ్ళల్లో నింపితెచ్చి పాలని చెప్పి ఇచ్చినా అంతా..అప్పటికే..ఆ సమయానికే.

ప్రస్తుతం ఆ సరదాలు అటకెక్కాయి. ఇప్పుడు ఎవర్ని ఎవరు ఏమన్నా..కోపతాపాలు మామూలుగా ఉండటం లేదు. ఈ ఉపోద్ఘాతం అంతా దేనికనేగా మీ సందేహం. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం రాజకీయాలు చూస్తుంటే.. నిప్పు ఉప్పును తలపిస్తున్నాయి. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ.. దొందుకు దొందే. ఏదీ తక్కువా కాదు..అలాగని ఎక్కువా కాదు. ఎత్తుకు పై ఎత్తు రాజకీయ వ్యూహాలతో పావులు కదుపుతున్నాయి. తమ మేథస్సును బహిర్గతం చేయటానికి విశ్వ ప్రయత్నాలు సందర్భం వచ్చినప్పుడల్లా చేస్తూనే ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి కంటే..అవతలి రాజకీయ వర్గాన్ని ఎంతలా గిల్లాలో అంతలా గిల్లి..మల్లిక్ కార్టూన్ లో మాదిరిగా "వ్వావ్" అంటూ బిగ్గరగా గావు కేక పెట్టేలా చేసి..ఏమీ తెలియని వట్టి అమాయకుడిలా కూర్చోవడం. టీడీపీ, వైసీపీ రెండు పార్టీలకూ అలవాటైపోయింది. ఎవడు గిల్లాడో కనిపెట్టాల్సిన బాధ్యత పోలీసులది. ఎలా కనిపెట్టేది?. ఈడే గిల్లాడని ఒకడు..వాడికి వాడు గిల్లుకుని..నా పై నిందలు వేస్తున్నాడని మరొకడు. వార్నీ..మీ తెలివితేటలు తగలెయ్యా..ఎవరు గిల్లారో చెప్పండ్రా అని మాష్టారులా పోలీసులు కళ్ళింత చేసి చూడటం..భలే తమాషాగా ఉంటోంది.

**ఆడియో లీకులు..తలపోటు..**

తూర్పు గోదావరి జిల్లా పోలీసులకు ఉన్నన్ని కష్టాలు బహూశా మరే జిల్లాలో ఎక్కడా ఉండి ఉండకపోవచ్చు. ఆడియోల గోలతో ఒకటే పరీక్ష. విడవమంటే పాముకు కోపం. కరవమంటే కప్పకు కోపం. ఏంటో..విచిత్రంగా ఎక్కడా లేనట్టు..ఒక్క రాజమహేంద్రవరంలోనే ఈ ఆడియోల లీకు గోల. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత..లిక్కర్ సిండికేట్తో టీడీపీ నాయకులు మాట్లాడినట్టు ఒక ఆడియో లీకైంది. ఆ తరువాత మరొకటి లీకైంది. ఎన్నికల ముందు వార్డు వాలంటీర్ తో మాజీ ఎమ్మెల్సీ మాట్లాడిన ఆడియో రాజకీయంగా పెద్ద ప్రకంపనలే పుట్టించింది. అది సద్దుమణిగింది. లిక్కర్ సిండికేట్ తో టీడీపీ నేతలు మాట్లాడిన ఆడియో లీకులు నగరంలో టీడీపీని పట్టి కుదిపేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు..ఈ ఆడియో లీకుల వ్యవహారం పై పూర్తి దర్యాప్తు చేయాలని పోలీసులను ఆశ్రయించారు. ఈ లోగా..ఇదంతా వైసీపీ నేతల 'సామాజిక మాధ్యమాల లీలలు'..అని..ఏఐ తో లేనిపోని గోల సృష్టించి నానా రభసా సృష్టిస్తున్నారని..సమగ్ర దర్యాప్తు జరపాలని టీడీపీ లీగల్ సెల్, టీడీపీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. ఇరువర్గాల ఫిర్యాదులు స్వీకరించిన పోలీసు అధికారులు 'చూస్తాం..దర్యాప్తు జరిపిస్తాం' అని భరోసా ఇచ్చేశారు. భరోసా అయితే ఇచ్చేశారు కానీ..దర్యాప్తు ఎలా?..కొద్ది రోజులకు ఆ వివాదం కాలగర్భంలో కలిసిపోయింది.

మళ్ళా..ఇప్పుడు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు.. స్వరంతో రెండు ఆడియోలు లీకయ్యాయి. ఆ రెండు ఆడియోలూ విన్న ఎవరైనా సరే..అరరే..అంత పెద్దాయన..ఎంతలేసి మాటలు అన్నారు. వయసుకు తగ్గట్టు, హోదాకు తగ్గట్టు.. కాస్త వెనుకా ముందూ ఆలోచించి మాట్లాడితే బాగుండేది కదా అనిపించకమానదు. అందులోనూ.. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)..పార్టీ గత వైభవాన్ని మరింత ఇనుమడింప చేయటానికి శాయశక్తులా ఇటుకా ఇటుకా పేరుస్తున్నారు. చాలా కష్టపడుతున్నారు. అటువంటిది మాజీ ఎమ్మెల్సీ.. సాక్షాత్తూ వాసు తండ్రి ఆదిరెడ్డి అప్పారావు ఇలా ఎవరితో పడితే వారితో..మాట్లాడి తనయుడి కష్టార్జితాన్ని బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా చేసేస్తే ఎలా బాధపడుతున్నారట తెలుగు తమ్ముళ్ళు. అబ్బే..అసలు ఆ ఆడియోలలో ఉన్న స్వరం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుదే కాదట. ఇదేమీ బిగ్గు ట్విస్ట్ కాదులే..ఇలా అంటారని ముందే ఊహించాం అంటున్నారు వైసీపీ నేతలు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడేసి..తీరా పట్టుబడితే.."అది మా స్వరం కాదు. కావాలని ప్రతిపక్ష వైసీపీ వాళ్ళు జిమ్మిక్కులు..ఎలాగైనా బురద జల్లడానికి ఇదో రకం డ్రామా" అనడం టీడీపీకి పరిపాటిగా మారిందని వ్యాఖ్యానిస్తున్నారట. అవును మరి గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు..ఆడియోలు లీకైనప్పుడు..ఆ నెపం టీడీపీ పై నెట్టేయలేదా. ఇప్పుడు టీడీపీ వంతు. తూచ్..అంటే తూచ్ అనుకోవడం తప్పిస్తే..వాగ్బాణాల ఆడియోలు అప్పుడప్పుడు ఇలా లీకవుతుంటాయి. వైసీపీ, టీడీపీ రోడ్డుమీదకు వచ్చి ప్రకంపనలు పుట్టిస్తుంటాయి. పట్టించుకుంటే..మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తే..ఆ మంటలు ఆరవు. ఆజ్యం పోసినట్టు ఎక్కువవుతుంది. అందులోనూ.. వచ్చేది ఏప్రిల్ నెల. ఫూల్ కావడం ఖాయం. మండే ఎండలతో పాటు.. ఆసక్తిగా మారుతున్న రాజకీయాలను పరికిద్దామంటే..ఫూల్స్ కావడం ముమ్మాటికీ నిజం.

అవునూ..ఈ ఆడియో లీకుల కలకలం వెనుక..లీకుల వీరుడు ఎవరో తెలిస్తే సరి. టీడీపీ తన స్వరం కాదంటుంది. వైసీపీ మాకు తెలియదు..నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిందే అంటుంది. ఇరు పార్టీలూ పోలీసులను ఆశ్రయించారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. తప్పెవరిదో తేల్చాల్సింది పోలీసులు. ఏ ఆధారాలున్నాయని ఆరా తీస్తారు?. నిజానికి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి..సమగ్ర దర్యాప్తు జరిపితే..అన్నీ బయటకు వస్తాయి. కానీ అంత అవసరం ఉందా. రాజకీయ కోణంలో చూసే పోలీసులు ఇటువంటి వివాదాలను "పెద్ద రాద్ధాంతం" చేయకుండా క్లోజ్ చేసేస్తారు. లేదంటే పెద్ద తలపోటు. కూపీ లాగి అంతు చూసే వరకూ లాగితే...మొదటికే మోసం. ఈ విషయం అటు రాజకీయ పార్టీ నాయకులకు తెలుసు. ఇటు అధికారులకూ తెలుసు. ఇంకో విషయం.. ప్రజలకూ తెలుసు. ఏప్రిల్ నెల ముందే అందరూ ఫూల్సే. కానీ ఎవరికి వారు..ఫూల్స్ కానట్టు నటిస్తున్నారు అంతే.



## చింతూరు ఏజెన్సీలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఏడుగురాళ్లపల్లి-బొడ్డు గూడెం మధ్య వంతెనను ఢీకొట్టిన బొలెరో వాహనం
- ఒకరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలింపు
- పొట్టకూటికి వచ్చి అనంత లోకాని చేరే

**ఎటపాక( మనసులో మాట) మార్చి 29:** పోలవరం జిల్లా చింతూరు ఏజెన్సీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలు చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుకుమార్ జిల్లా నుండి మిరప కాయలు కోయడానికి ఎటపాక మండలంలోని మురుమూరు గ్రామానికి నెలరోజులు క్రితం కూలి పనులకు వచ్చారు. వారు వచ్చిన పని ముగించుకొని తమ రాష్ట్రం తిరిగి వెళ్లే క్రమంలో ఏడుగురాళ్లపల్లి- బొడ్డుగూడెం మధ్య గల వంతెనను ఢీ కొట్టిన జ+ 18ఙ1666 నెంబర్ గల బొలెరో వాహనం లోయలో పడింది. అందులో ఉన్న చతిస్గడ్ రాష్ట్రం సుక్మ జిల్లా కటేకల్ గ్రామానికి చెందిన మడకం పైకే అక్కడకక్కడే మృతి చెందింది. వాహనంలో ఉన్న మరో పదకొండు మందికి తీవ్ర గాయాలు కావడంతో ముందుగా సమీపంలోని ఏడుగు రాళ్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రతి సంవత్సరం చత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో కూలి పనులకు ఆంధ్ర వస్తుంటారు. అలా పొట్ట చేత పట్టుకుని మిరప కూలికి కుటుంబ సభ్యులను చిన్నపిల్లలను సైతం విడిసి వచ్చి ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేసే తిరిగి మరల కుటుంబాన్ని చూడాలని ఎంతో తపనకు తిరుగు ప్రయాణం జరిగే సమయంలో ఇలా ప్రమాదం జరగడంతో వారితో వచ్చిన వారిలో ఒకరు మృతిచెందిన సంఘటనము చూసి మిగతా వారు బోరుణ వినిపించారు. ఎంతో సంతోషంగా వచ్చి తిరిగి విషాదంతో ఇంటికి వెళ్లాల్సి వస్తుందని కన్నీరు మున్నీరయ్యారు. ఈ ప్రమాద ఘటనను చింతూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అలాగే మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనను తెలుసుకున్న సూక్మ జిల్లాలోని కటేకల్ గ్రామంలో విశదా ఛాయలు అలుముకున్నాయి.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

- పిఠాపురం పోలీసుల 'నో డ్రగ్స్ బ్రో' అవగాహన



**పిఠాపురం (మనసులో మాట ), మార్చి 29:** యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ థియేటర్ సెంటర్ మరియు రాజారాం పార్క్ వద్ద "నో డ్రగ్స్ బ్రో " కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను, కుటుంబాలపై పడే దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్ రవాణా, విక్రయం లేదా నిల్వ ఉంచడం చట్టరీత్యా నేరమని, అటువంటి కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. మీ పరిసరాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ మణికుమార్ పోలీస్ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వాడపల్లి వేంకన్న రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట మనసులో మాట మార్చి 29...** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆలయానికి ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రాముఖ్యమైన అమరవీర స్తూపానికి నివాళు లర్పించి. తదుపరి స్వామి రథోత్సవంలో పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాలకమండలి సభ్యులు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. స్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. వాడపల్లి వీధులన్నీ గోవింద నామస్మరణతో మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

## నాయకులకు, కార్యకర్తలకు, వీరాభిమానులకు పాదాభివందనాలు

- తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ స్థాపించిన పసుపు జెండా నాలుగున్నర శతాబ్దాల ప్రస్థానంలో రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తోంది - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





**ఏలూరు/నూజివీడు, మార్చి 29(మనసులో మాట)..** నూజివీడు పట్టణంలో పోతిరెడ్డిపాడు టర్నింగులో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా బయలుదేరి పోతిరెడ్డిపాడు గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.గ్రామ టిడిపి కార్యాలయంను ప్రారంభించి, జ్యోతిప్రజ్వలన చేసి బహిరంగ సభను మంత్రి ప్రారంభించారు. ఏ తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యక్రమాన్ని లైవ్ ద్వారా మంత్రి కొలుసు పార్థసారథితో పాటు బహిరంగ సభకు హాజరు అయిన వారందరూ తిలకించారు.

ఏ పార్టీకోసం కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు మంత్రి ఘనంగా సన్మానించారు. సభకు హాజరైన వారందరీ చేత ప్రతిజ్ఞను మంత్రి చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ 1982 మార్చి 29 తేదీన తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, 35 వేలకిలోమీటర్లు నందమూరి హరికృష్ణ చైతన్య రథం సారధిగా రాష్ట్ర మంతా ప్రజలు కష్టసుఖాలను తెలుసుకుంటూ పర్యటిస్తూ, కనీసం ఇంట్లో తన కుమారుడు వివాహానికి కూడా హాజరు కాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారంతోనే తిరిగి ఇంటికి వెళ్తానని ప్రతిజ్ఞ చేసి, కేవలం తొమ్మిది నెలల్లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తిరిగి ఇంటికి వెళ్ళి సంచలనాలు సృష్టించారని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, పసుపుజెండాను గుండెల్లో పెట్టుకున్న నాయకులకు, కార్యకర్తలకు, వీరాభిమానులకు హృదయ పూర్వక వందనాలు, అభి అభినందనలు తెలియ జేస్తున్నామని అన్నారు. 2019-24 లో గత ప్రభుత్వ పాలనలో అన్ని అన్ని వ్యవస్థలు విధ్వంసాలు, అరాచక పాలన సాగిందని అన్నారు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని కోర్టుకు ఈడ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే చెల్లిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అరాచక పాలనతో రాష్ట్రాన్ని మరో 20 సంవత్సరాలు వెనక్కి నెట్టారని అన్నారు. తెలుగుదేశం సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధియే లక్ష్యంగా వ ు ు ం ద ు క ు సాగుతున్నామని అన్నారు. 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ, వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ, విదేశాలల్లో మన తెలుగువాళు ్ళ, ఎన్టీఆర్ అభిమానులు ఉన్నచోట అంతా ఒక పండగ వాతావరణంలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు శ్రీనందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ, రాష్ట్ర ప్రజలు ఆకాంక్షలను నెరవేర్చే దిశగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు.




## నేడు యథావిధిగా పీజీఆర్ఎస్

- ఆర్డీవోలు, తహాశీల్దార్లు కలెక్టరేట్ రెవెన్యూ క్లినిక్‌కు హాజరు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీ కోసం' (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నేడు (ఆదివారం) యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్‌తో పాటు డివిజన్, మండల, మున్సిపాలిటీ స్థాయిలలో కూడా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో జరిగే రెవెన్యూ క్లినిక్‌కు ఆర్డీవోలు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తప్పని సరిగా హాజరవుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు.ప్రజలు తమ ఫిర్యాదులను meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అలాగే నమోదు స్థితి తెలుసుకోవడానికి మరియు ఇతర సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని ఆమె సూచించారు. ప్రజలకు సులభంగా సేవలు అందే విధంగా మండల, మున్సిపాలిటీ స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కోరారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, ప్రతి అర్జీపై సమయానుకూలంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. పౌర సేవలను మరింత సులభతరం చేయడానికి వాట్సాప్ నెంబర్ 95523 00009 ద్వారా కూడా సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## కాకినాడ నుండి మరో నాలుగు రెగ్యులర్ రైలు సర్వీస్ లకు లైన్ క్లియర్

- ఫలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషి
- త్వరలో ప్రారంభం కానున్న సర్వీసులు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కాకినాడ జిల్లా ప్రజలకు మెరుగైన రైల్వే రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేసిన నిర్విరామ కృషి ఎట్టకేలకు ఫలించింది.కాకినాడ నుండి నాలుగు ప్రధాన నగరాలకు ఇక నుండి ప్రత్యేక రైళ్ల స్థానంలో రెగ్యులర్ రైలు సర్వీసులు నడిపేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. కాకినాడ జిల్లా నుండి విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపార అవసరాల నిమిత్తం నిత్యం వేలాది మంది ప్రయాణికులు ప్రధానంగా హైదరాబాద్ తో పాటు మైసూర్, రాజస్థాన్ లో హిసార్ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు, అయితే ప్రస్తుతం నడుస్తున్న రైళ్లు రద్దీగా ఉండడంతో అదనపు సర్వీసుల కోసం దశాబ్దాలుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన
ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కొత్త రైలు సర్వీసుల కోసం పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు లేఖలు రాయడంతో పాటు ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడంతో గత ఏడాది కాకినాడ నుండి లింగంపల్లి కి వారానికి మూడు రోజులు చర్లపల్లి, మైసూరు, హిసార్ ల తోపాటు రాజమండ్రి కి మెము ఎక్స్‌ప్రెస్ వారానికి రెండు రోజులు ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. అయితే ప్రత్యేక రైలు సర్వీసులకు ప్రయాణికుల నుండి మంచి స్పందన రావడంతో పాటు, రైళ్లు రోజువారి నడపాలని డిమాండ్ అధికమవ్వడంతో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సమయంలో రైల్వే శాఖ మంత్రిని ప్రత్యేకంగా కలిసి ప్రత్యేక రైళ్లను రోజువారీ నడపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక రైళ్లు స్థానంలో కాకినాడ నుండి లింగంపల్లి, మైసూర్, హిసార్ తో పాటు రాజమండ్రి కి రెగ్యులర్ రైలు సర్వీసులు నడిపేందుకు ఆమోదం తెలిపి త్వరలోనే సర్వీస్ లు ప్రారంభిస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు శనివారం లేఖ ద్వారా సమాచారం అందించారు. రైల్వే ప్రయాణికుల దశాబ్ద కాల స్వప్నాన్ని సాకారం చేసి కాకినాడ నుండి ప్రధాన నగరాలకు రెగ్యులర్ రైళ్లు ఏర్పాటుచేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు రైల్వే ప్రయాణికులు, సామాజికవేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫేక్ ఆడియోలు... వీడియోలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు
- ఫేక్ ప్రచారంతో దళితులను మభ్యపెట్టే ప్రయత్నాలు ఆపాలి - టీడీపీ నాయకుల డిమాండు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** ఫేక్ ఆడియోలు... వీడియోలపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండు చేశారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వాయిస్ తో అన్నిటా వైరల్ అవుతున్న వాయిస్ ఫేక్ అని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కావాలని ఎడిట్ చేసి సోషల్ మీడియా, ఇతర ప్రచార మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, కుడుపూడి సత్తిబాబు, వర్రే శ్రీనివాసరావు, కాశీ నవీన్ కుమార్, మొకమాటి సత్యనారాయణ, బుడ్డిగ రవి, కోరుమిల్లి విజయ శేఖర్, తురకల నిర్మల, కప్పల వెలుగు కుమారి, చాపల చిన్న రాజు, బొర్రా చిన్ని, ఈతలపాటి రవి, బేసరి చిన్ని, సలాది ఆనంద్, రాజ్ కుమార్ తదితరులు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మజ్జి రాంబాబు మాట్లాడుతూ రాజమండ్రిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రజలందరికీ తెలిసిన విషయమేనని అన్నారు. యువజన రైతు శ్రామిక పార్టీ పేరుతో ఫేక్ వీడియోలు, ఫేక్ ఆడియోలు విడుదల చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల మధ్య విభేదాలు రేకెత్తించే విధంగా కార్యక్రమాలు వైసీపీ వారు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రాజమండ్రి ఎంపీగా చేసి, చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తులు చిల్లర రాజకీయాలు చేయడం శోచనీయం అన్నారు. ప్రజల్లో సానుభూతి పొందేందుకు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎస్సీ ప్రాంతాలు గత రెండు ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచాయని, ఆ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గతంలో భారీ మెజారిటీతో గెలిచిన పార్టీ ఇప్పుడు 11 సీట్లకు ఎలా పడిపోయిందో ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల తీర్పు ఎందుకు వచ్చిందో ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 164 సీట్లతో కూటమి ప్రభుత్వం బలంగా కొనసాగుతోందని, రాబోయే కాలంలో కూడా ఇదే విధంగా ప్రజా మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజమండ్రి నగరంలో అన్ని వర్గాలను ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ఓసీలు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గత 1820 నెలల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని, వాటిని చూసి ఓర్వలేక కొందరు ఇలాంటి రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా పనిచేయాలని, ప్రజలకు అండగా ఉండడం నేర్చుకోవాలని సూచించారు. అలా చేస్తేనే వారి పార్టీ అభివృద్ధి చెందుతుందన్నారు.
కప్పల వెలుగు కుమారి, తురకల నిర్మల, మొకమాటి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల విడుదలవుతున్న ఫేక్ ఆడియోలు, వీడియోలపై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరినట్టు తెలిపారు. ఇప్పటి వరకు విడుదలైన ఆడియోలన్నీ కూడా ఫేక్ అని ఇప్పటికే నిరూపితమయ్యాయని వారన్నారు. రాజకీయ లబ్ధి కోసం వైఎస్సార్ సీపీ నేతలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఫేక్ ఆడియోలు, వీడియోలు తయారు చేసి ప్రచారం చేస్తున్న వైసీపీ వారిపై కేసులు నమోదు చేసి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్టు తెలిపారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, కానీ తప్పుడు ప్రచారాలు చేసి వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను నిలిపివేయాలని వారు కోరారు. ఎస్సీల అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఎస్సీలు ఎక్కడా వెనుకబడిపోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల ప్రజలను సమానంగా అభివృద్ధి చేయాలని కృషి చేశారని తెలిపారు. ఎస్సీల ఆర్థికాభివృద్ధి కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వారికి ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కల్పించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. దళితులు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు నిజంగా అండగా నిలిచింది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కుటుంబం నుంచి ఎవరైనా పోటీ చేసినా ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని, పేదవాళ్లకు, ఎస్సీలకు ఏ కష్టం వచ్చినా ముందుగా ఆదిరెడ్డి కుటుంబమే అండగా నిలుస్తుందని తెలిపారు. రాజమండ్రి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నాయకత్వమే ప్రధాన కారణమని, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే భవాని, మాజీ మేయర్ వీర రఘువమ్మ, యువ నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ కలిసి నగర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల కొందరు ఫేక్ న్యూస్‌లు, ఫేక్ ఆడియోలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నిలిపివేయాలని, దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు.

# ప్రజల సంక్షేమం కోసం పుట్టిందే టీడీపీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** తెలుగు జాతి సంక్షేమం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లి బుజ్జి అన్నారు. హ్యాపీ స్ట్రీట్ లో ఉన్న ఎన్టీఆర్ పార్కులో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశానుసారం పార్టీ యువ నాయకుడు ముసిని బాబురావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొల్లి బుజ్జి హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రతి క్షణం ప్రజల కోసమే తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శశి కుమార్, కే తులసి దానేశ్వరరావు, ఏ కేశవన్, ఎస్ సాయికుమార్, ఎం రామరజన్, పీ లోకేష్, ఆర్ దినేష్ కుమార్, ఎం నవీన్ కుమార్, సత్యనారాయణ, ఎస్ గంగా గౌరి, కే నాగలక్ష్మి, కే పుష్ప, కే పార్వతీ, కే రాధిక, కే సత్య, బీ నాగమణి, ఐ పలనీయమ్మ, సీహెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్వీసు రహదారులు వేయడం కూడా చేతకాదా?

- రహదారి మరమ్మత్తులు చేసిన వైసీపీ శ్రేణులు
- బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో వినూత్నంగా నిరసన చేపట్టిన నాయకులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** ప్రజల ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా ఎంతో కృషిచేసి మోరంపూడి సెంటర్లో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఫ్లై ఓవర్ నిర్మిస్తే గత రెండు సంవత్సరాల కాలంలో సర్వీస్ రోడ్లు వేయడంలో కూటమి పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల రోడ్ల భద్రతపై ఈ పాలకులకు శ్రద్ధ లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న ఆధ్వర్యంలో మోరంపూడి సెంటర్లో గోతులమయంగా ఉన్న సర్వీస్ రోడ్లకు ఆదివారం మరమ్మత్తులు చేపట్టారు. చిన్నతో పాటు జిల్లా అధికార ప్రతినిధి రొక్కం త్రినాథ్, జిల్లా వైఎస్ఆర్ టియుసి అధ్యక్షులు సప్పా ఆదినారాయణ,
సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టగా 24 వార్డు ఇంచార్జి కటకం చిన్న, 6వ వార్డు ఇంచార్జి గుడివాడ అప్పారావులు పాల్గొని గోతులను పూడ్చారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ప్రజల చిరకాల వాంఛను మార్గాని భరత్ రామ్ నెరవేర్చారన్నారు. మోరంపూడి ఫ్లైవర్ నిర్మించక ముందు వందలాదిమంది రోడ్డు ప్రమాదంలో మరణించారని, ఎంతోమంది గాయాలపాలయ్యారని అన్నారు. ఎంతో మంది నాయకులు ఎన్నో ప్రగల్బాలు పలికి.. నిర్మిస్తామని మాయ వాగ్దానాలు చేసేవారని, ప్రజలను నమ్మబలికారని కానీ అధికారంలోకి వచ్చాక ఏమీ చేయలేదన్నారు. కానీ మార్గాని భరత్ రామ్ మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఫ్లైవర్ నిర్మించారని అన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం ముగిసిన తరువాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు అయినా సర్వీస్ రోడ్లు నిర్మించలేకపోయారని, ఇది వారి చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో సర్వీస్ రోడ్లులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయాన్ని తెలుసుకుని గోతులను పుడ్చడానికి తాము వచ్చామన్నారు. ఇకనైనా ఈ కూటమి ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి సర్వీస్ రోడ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాది గౌరీశంకర్, వంశీ, శంకు సత్య రాజు, నల్లా రామాంజనేయులు, బూర స్వామి, దువ్వాడ గౌరీశంకర్, పీ సోను, నాని, సత్యం, యు ఆర్ చిన్ని, మేడపాటి కృష్ణారెడ్డి, చీర్ల రాజకుమార్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తపస్వి మనోహరం అవార్డు అందుకున్న కార్టూనిస్ట్ శేఖర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** హైద్రాబాద్ లోని సాహిత్య సేవా సంస్థ 'తపస్వీ మనోహరం' ఐదవ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన పలువురికి ఉత్తమ సేవా పురస్కారాలను ఆదివారం సుందరయ్య కళా భవనంలో అందజేసింది. అందులో భాగంగా నగరానికి చెందిన ప్రముఖ కార్టూనిస్టు శేఖర్ ని తపస్వి ఉత్తమ కార్టూనిస్టు 2026 అవార్డ్, నగదు, ప్రశంసా పత్రం జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవ స్థాపకుడు నిమ్మగడ్డ కార్తిక్, అతిథులుగా ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత పీ చంద్రశేఖర అజాద్, సాధనాల వెంకటస్వామి నాయుడు, విపుల - చతుర పత్రికల పూర్వ సంపాదకుడు చంద్రపుతాప్ కంతేటి, తదితరులు పాల్గొని వ్యంగ్య చిత్ర కళా రంగంలో శేఖర్ చేస్తున్న కృషిని అభినందించారు.



## ఆదిరెడ్డి అప్పారావు ఆడియోలపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- నేషనల్ ఫోరెన్సిక్ లాబరేటరీ కి పంపించాలి
- రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్లో రగడ
- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పై ఫిర్యాదు చేయటానికి వెళ్ళిన వైఎస్ఆర్సీపీ నేతలు
- ఫిర్యాదు రశీదు ఇవ్వటానికి నిరాకరించారంటూ సీఐ బాజీలాల్ తీరుపై ఎంపీ భరత్ నిరసన

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** దళితుల గురించి దళిత సంఘాల గురించి ఆడియోలో ఆదిరెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడారని, నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగాలని డిమాండ్ చేశామని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్లో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుపై భరత్ ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఫిర్యాదు రశీదు ఇవ్వబోమని సీఐ వాదించటం దారుణం అన్నారు. ఆడియోలో అప్పారావు ఎస్సీ వర్గాల పట్ల మాట్లాడిన తీరు చూస్తే అత్యంత దారుణంగా ఉందని, ఆదిరెడ్డి అప్పారావు ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్ లాబరేటరీ పంపించాలన్నారు. ప్రత్యేకంగా ఈ వ్యవహారంపై ఎంక్వయిరీ వేసి నిజానిజాలు నిర్ధారించాలని, లేదంటే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని భరత్ హెచ్చరించారు. గంటసేపు వాగ్వాదం చేస్తే అకనాలెడ్జిమెంట్ కాఫీ ఇచ్చారని తెలిపారు.
భరత్ తో పాటు రాజమండ్రి ఎస్సీ విభాగం అధ్యక్షుడు తిరగాటి దుర్గారావు, రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, మార్తి నాగేశ్వరరావు, దాసీ వెంకటరావు, గారా చంటి, అల్లు జయరాజ్, సుందర్ సింగ్, శివ, విజయ్, పులి సాగర్, చిన్నా, కొవ్వడ కృష్ణ, దొమ్మేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి సర్వాంగాలు కార్యకర్తే!

-టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే బలం... కార్యకర్తే నాయకుడని..పార్టీకి సర్వాంగాలూ కార్యకర్తే అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయం వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవన్ కుమార్, సీనియర్ నాయకులు వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణేశ్వరరావు తదితరులతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు మనందరికీ చాలా గర్వకారణమైన రోజన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, తెలుగు ప్రజల స్వాభిమానాన్ని కాపాడేందుకు స్థాపించబడిన మహత్తరమైన రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ... 44 సంవత్సరాల ప్రయాణం అంటే ఇది సాధారణ విషయం కాదు... ఇది ఒక చరిత్ర, ఒక ఉద్యమం, ఒక భావజాలం, ఒక ప్రజా శక్తి అని ఉద్బోధించారు. సామాన్య ప్రజలకు, రైతులకు, పేదలకు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గ్రామీణ అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ కలిసి నడవాలనే సిద్ధాంతంతో ఈ పార్టీ ముందుకు వచ్చిందన్నారు. గత ఐదేళ్లు జగన్ పాలనలో ప్రజలు నరకయాతన పడ్డారని, ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం చేసిన సంస్కరణలు శూన్యమన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు ఊపిరి పీల్చుకుని నియంతపాల నుంచి బయటకు వచ్చినట్టు ఫీలవుతున్నారని అన్నారు. అలాగే గత 44 సంవత్సరాల టీడీపీ చరిత్రను చూస్తే ఎన్నో సంస్కరణలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నో సంక్షేమ పథకాలు ఈ పార్టీ ద్వారా ప్రజలకు అందాయయని, పేదవాడి ఇంట్లో దీపం వెలిగించాలని, రైతు పొలంలో నీరు రావాలని, యువకుడికి ఉద్యోగం రావాలని, మహిళకు గౌరవం రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఎప్పుడూ ఆలోచించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అభివృద్ధి కావాలి, ఉద్యోగాలు కావాలి, పరిశ్రమలు రావాలి, యువతకు భవిష్యత్తు ఉండాలి, రైతుకు గిట్టుబాటు ధర రావాలి, మహిళలు సురక్షితంగా ఉండాలి అని ప్రజలు కోరుకుంటున్నారని, ఈ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చగల శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అనేది ఒక పార్టీ మాత్రమే కాదు.. ఇది ఒక కుటుంబం. కార్యకర్తే బలం, కార్యకర్తే మా నాయకుడని, పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను గౌరవించడం, ఆదరించడం తెలుగుదేశం పార్టీ సంస్కృతన్నారు. పార్టీ బలోపేతానికి పని చేద్దాం... ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేద్దాం... రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ పుట్టింది ప్రజల కోసం, పెరిగింది కార్యకర్తల వల్ల, నడుస్తోంది ప్రజల ఆశీర్వాదంతో, ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందన్నారు. కాగా సోషల్ మీడియా, మై టీడీపీ యాప్ ఇతర తెలుగుదేశం పార్టీ యాప్‌ల్లో చురుగ్గా ఉంటూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వం సంక్షేమ పథకాలను పోస్టింగ్‌లు చేస్తున్న పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ

- తెలుగు జాతి ఉన్నంతవరకూ తెదేపా ప్రస్థానం కొనసాగుతుంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు,నారా లోకేష్ ల సారథ్యంలో ప్రజాసేవే పరమావధిగా ముందడుగు
- తెదేపా 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ
- 300 మంది నాయకులు కార్యకర్తలను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే నెహ్రూ





**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 29..** తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ప్రస్థానం కొనసాగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే, ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, భవిష్యత్తు రాజకీయాలకు దిక్సూచిగా యువ మంత్రి నారా లోకేష్ వ్యవహరిస్తున్నారని, వారిరువురి సారథ్యంలో తెలుగుదేశం పార్టీ నవోత్సాహంతో ముందడుగు వేస్తుందన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా జగ్గంపేట మండలం ఇర్రిపాకలో 44 టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొని అనంతరం జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేట కూడలిలో ఉన్న టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం నాయకులతో కలిసి టిడిపి జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. 44 సంవత్సరాలగా టిడిపిలో కొనసాగుతున్న ఎనిమిది మంది కార్యకర్తలను, నియోజవర్గంలో బెస్ట్ పర్ఫామెన్స్ ఇస్తున్న నాయకులను, నియోజవర్గంలోని 300 మంది టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. మంగళగిరి టిడిపి కార్యాలయం నుండి ప్రత్యక్ష ప్రసారంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం టిడిపి ప్రస్థానంపై ఏర్పాటు చేసిన ఆడియో, వీడియో ప్రదర్శన వీక్షించారు. అనంతరం జరిగిన సమావేశంలో జ్యోతుల నెహ్రూమాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం దశదిశలా వ్యాప్తి చేయడమే లక్ష్యంగా 1982లో ఇదే రోజున అన్న ఎన్టీఆర్ కూడు గుడ్డ నీడ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడమేనని అన్న ఎన్టీఆర్ చాటారని, దేశ రాజకీయాల్లో సంక్షేమ పాలన, సుపరిపాలనకి మార్గం వేసారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లేలా ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతే లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో తెలుగుదేశం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, చేస్తున్నారన్నారు. దళిత, బహుజన వర్గాల నాయకులకు ఉన్నత పదవులను ఇచ్చి రాజ్యాంగ స్ఫూర్తిని చాటారని, నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి పునాదులు వేసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు అహరహం శ్రమిస్తున్నారని, ఆధునిక సాంకేతికతను ఒడిసిపట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించే విధంగా పాలన అందిస్తున్నారని ప్రశంసిం చారు. యువ నాయకులు నారా లోకేష్ తెలుగుదేశం కార్యకర్తలకు సొంత అన్నలా చేదోడుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో అన్ని యుగాల్లో రాక్షసులు అందర్నీ కలిపితే జగన్మోహన్ రెడ్డి అనే రాక్షసుడు తయారయ్యాడని ప్రజా రాజధాని అమరావతిని మూడు రాజధానులుగా విచ్ఛిన్నం చేయాలని చూశారని కానీ చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరావతి రాజధానిగా చట్టబద్ధత తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకు లతో కలిసి టీడీపీ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కోసం అత్యుత్తమ పనితీరును కనబరిచిన 300 మంది నాయకులను, కార్యకర్తల ను సన్మానించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను కార్యకర్తలకు అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ కి ఇష్టమైన వంటకాలతో వారందరితో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా నాయకులకు, కార్యకర్తలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం లోని 4 మండలాల నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## క్రికెట్ బెట్టింగ్ పై అత్యాశకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**- జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**

**అమలాపురం( మనసులోమాట) మార్చి 29:** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన యువతను, తల్లిదండ్రులను ఉద్దేశించి పలు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా బెట్టింగ్ నిర్వాహకులపై, ఆన్‌లైన్ బుకీలపై ప్రత్యేక పోలీస్ బృందాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేశామన్నారు. బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా పాల్గొన్నా ఏపీ జూద చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తామని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో బెట్టింగ్ యాప్‌ల ఉచ్చులో పడకండని శ్రమించకుండా వచ్చే సొమ్ము శాశ్వతం కాదని అది మీ భవిష్యత్తును అంధకారం చేస్తోందన్నారు. తమ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా ఉంచాలి. స్మార్ట్ ఫోన్‌లలో వారు ఏ యాప్స్ వాడుతున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేది గమనిస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు. క్రికెట్ ఒక వినోదం మాత్రమేనని దానిని జూదంగా మార్చి మీ కుటుంబాలను వీధిన పడేవేయకండన్నారు. ఒక్క తప్పుడు అడుగు మీ బంగారు భవిష్యత్తును, తల్లిదండ్రుల కలలను చిన్నాభిన్నం చేస్తుందని ఎస్పీరాహుల్ మీనా హెచ్చరించారు.

## పదోన్నతిపై అల్లూరి సీతారామరాజు జిల్లాకు కలెక్టర్ గా టి. నిశాంతి



**అమలాపురం(మనసులో మాట) మార్చి 29:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పదోన్నతి పై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెల్లనున్నారు .ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు విజనన వెలువడ్డాయి. జిల్లాలో ఆమె జాయింట్ కలెక్టర్ గా చేసిన సేవలు పట్ల జిల్లా ప్రజలు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ క్రమంలో ఆమెకు జిల్లా కలెక్టర్ గా పదోన్నతి రావడం పట్ల కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

## ఆయుర్వేదంతో శరీర సమతుల్యతను పరిరక్షించుకోండి

**శ్రీ సీతారామ క్షేత్ర అన్నదాన భవనం వద్ద ప్రతి ఆదివారం ఉచిత హోమియో శిబిరం....**



**మండపేట (మనసులో మాట ) మార్చి 29..** ఆయుర్వేదంతో శరీర సమతుల్యతను పరిరక్షించుకోవాలని ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ ఏం సౌమ్యత పేర్కొన్నారు. మండపేట బూరుగుంట చెరువు శ్రీ సీతారామ క్షేత్ర అన్నదాన భవనం వద్ద ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కొనగళ్ళ సత్తి పండు, మల్లిపూడి గణేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సౌమ్యత మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఇక్కడ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత దోషాలు (వాత, పిత్త, కఫ) ఆధారంగా ప్రత్యేక చికిత్స అందజేస్తామని పేర్కొన్నారు.మూల కారణాన్ని అర్థం చేసుకుని చికిత్స అందిస్తామని పేర్కొన్నారు.జాయింట్ పెయిన్, నడుము నొప్పి, మెడ నొప్పి, సైయాటికా, ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక నొప్పులకు సహజమైన, శాస్త్రీయమైన ఆయుర్వేద చికిత్సలు అందజేస్తామని పేర్కొన్నారు.చర్మ వ్యాధులు, గ్యాస్ ట్రబుల్, అలర్జీ, స్త్రీ సంబంధిత వ్యాధులకు చికిత్స అందజేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని మండపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఆమె కోరారు.

## క్రీడా అభిమానులను థ్రిల్ చేసేందుకు ఫ్యాన్ పార్క్ లు

**- భీమవరంలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, (మనసులో మాట) మార్చి 29 :** ఐపీఎల్ ప్రారంభమవుతుందంటే క్రీడా అభిమానులకు పండగ వాతావరణమే మొదలవుతుందని, క్రీడా అభిమానులను థ్రిల్ అందించేందుకే ఫ్యాన్ పార్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ గాంధీ అన్నారు. భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ అంబెద్కర్ సెంటర్ రైల్వే ఆర్ యూబీ వద్ద భారీ ఎల్ఈ డి స్క్రీన్లు ను వారు ప్రారంభించారు. పట్టణ ప్రజలకు వినోదాన్ని అందించడంతోపాటు సామూహికంగా క్రీడా సంబరాలను ఆస్వాదించే అవకాశాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమ న్నారు. తెలిపారు. పట్టణ ప్రజలం తా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలన్నారు. భీమవరం పట్టణంలో ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి వినోదాత్మక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సామూహిక చైతన్యం పెంపొందుతుందనన్నారు. అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# రాజకీయ పెను సంచలనం.. ఎన్టీఆర్ ప్రస్తానం

## పేద ప్రజల ఆశా కిరణం.. టిడిపి ఆవిర్భావం

**సంక్షేమ రాజ్య స్థాపన కు నాంది - పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ....**




**మండపేట (మనసులో మాట ) మార్చి 29..** దేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఘనత కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో తొలుత పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ గా మండపేట కరాచీ సెంటర్ కు చేరుకొని అక్కడ ఎన్టీఆర్ విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండపేట రథం సెంటర్ లోని టిడిపి ప్రధాన కార్యాలయం లో నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ 44 ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు దివంగత మాజీ ముఖ్య మంత్రి, తెలుగు వారి గుండె చప్పుడు దివంగత నందమూరి తారక రామారావు టిడిపి నీ స్థాపించారని చెప్పారు. ఆనాడు రాజకీయలు అంటే కేవలం పెద్దవారికి మాత్రమే తెలుసన్నారు. అలాంటి సమయాల్లో సాధారణ పేద ప్రజలు టిడిపి నీ అక్కున చేర్చుకొని ఎన్టీఆర్ కు బ్రహ్మరథం పట్టారన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పేదల పక్షాన నిలిచి టిడిపి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. మహిళా లకు ఆస్తి లో సమాన వాటా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, బిసి, ఏసీ లకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది కేవలం టీడీపీ మాత్రమే అన్నారు. వేరే ఎన్ని పార్టీలు ఉన్నా ప్రజలు ఆదరణ టిడిపి కి దక్కుతుందని చెప్పారు. ఈ దేశంలో సంక్షేమ రాజ్యానికి తెర తీసింది ఎన్టీఆర్ మాత్రమే అన్నారు. ఆయన బాట లో ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్ లు పార్టీ కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. మండపేట నియోజక వర్గంలో తనను టిడిపి అభ్యర్థి గా నాలుగు సార్లు ప్రజలు ఆదరించారని పేర్కొన్నారు. మండపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు, అంగర రామనరసింహామూర్తి ,గుత్తుల రామకృష్ణ , చిర్ల వెంకటరెడ్డి , వల్లూరి నారాయణమూర్తి, దానేటి రమణ, ఉదయ భాస్కరరావు, కె.కృష్ణ రెడ్డి, మోరంపూడి రాజ్ కుమార్, సత్తి శ్రీనివాస రెడ్డి, చుండ్రు వీర్రాజు, యండమూరి రామకృష్ణ పరమహంస, మేడపాటి రవీంద్ర, దాయం శేఖర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కపిలేశ్వరపురం మండల టీడీపీ అధ్యక్షులు బలవరెడ్డి సత్యనారాయణ, మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతారావు, రాయవరం మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి మాధవరావు, మండపేట పట్టణ అధ్యక్షులు మత్సా నాగబాబు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, మండపేట మండల ఎంపిపి ఉండమట్ల వాసు, వాద ప్రసాదరావు, జొన్నపల్లి సూర్యారావు, షేక్ వల్లీ జానీ, షేక్ కరీం మూడు మండలాలు, టౌన్ లోని 30 వార్డులు నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా వేద సంకల్ప ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది

భీమవరం, (మనసులో మాట) మార్చి 29 : ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో మా నాగేంద్ర పురం గ్రామంతో సహా 73గ్రామాలకు పైగా రామాలయాల్లో సీతారామ కళ్యాణము మరియు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేందుకు సహాయం అందించారు.

2026 మార్చి 27న జరగనున్న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా చిన్న గ్రామాల రామాలయాలు నిధుల కొరతతో వేడుకలు నిర్వహించలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టింది ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క ఆలయానికి పదివేల రూపాయలు సహాయం అందించనుంది. కావాల్సిన మొత్తం సహాయనిధి 15 లక్షలకు పైగా అవసరం అవుతుంది. ఇది కేవలం విరాళం కాదు, ఇది రామకార్యం. ఏ రామాలయం కూడా నిధుల కొరతతో మౌనంగా ఉండకూడదు అని వేద సంకల్ప వారు తెలిపారు. భక్తులు దాతలు , ధర్మప్రియులు ఈ పవిత్ర సేవలో భాగస్వాములు కావాలని వేద సంకల్ప పిలుపునిచ్చింది.

## ఘనంగా మట్టల ఆదివారం క్రైస్తవ ప్రార్ధనలు



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 29..** గండేపల్లి మండలం లోని 18 గ్రామపంచాయతీలోను మట్టల ఆదివారం ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్రాగంపేట పెనుయేల్ చర్చిలో పాస్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో సండే స్కూల్ చిన్నారులు మట్టలను వివిధ రకాల పూలతో అలంకరించి గ్రామం అంత ఊరేగారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నీలాద్రిరావుపేట గ్రామంలో పాస్టర్ సమర్పణ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా గండేపల్లి గ్రామంలో గుడ్ షెఫర్డ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పాస్టర్ సిహెచ్ గాబ్రియన్, సుదర్శన్ సామ్యూల్ గ్రామస్తులకు, సంఘ కాపురస్తులకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 29..** గండేపల్లి మండల కేంద్రమైన గండేపల్లి లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో గండేపల్లి సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం నాయకులతో కలిసి టీడీపీ జెండా ఆవిష్కరించి, అనంతరం పోతుల మోహన్రావు మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు దేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శప్రాయుడని ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎనలేని వని వర్ణించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన తుమ్మలపల్లి



**గండేపల్లి (మనసులో మాట )మార్చి 29..** ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ప్రీమియర్ షోకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గండేపల్లి మండలం రామయ్యపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు కాపు శెట్టి షణ్ముఖ చంద్రశేఖర్ దుర్మరణం చెందారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ షణ్ముఖ చంద్రశేఖర్ లాంటి అంకితభావం కలిగిన జనసైనికుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు.వారి బాధలో భాగస్వాములమై,అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటాం అని తెలిపారు.అలాగే మృతుడి తల్లిదండ్రులకు ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు జనసేన పార్టీ తరఫున రూ ఒక లక్ష నగదును తుమ్మలపల్లి రమేష్ స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు,మేడిబోయిన శ్రీను,గోన శివ, గవర సుధాకర్,రామకుర్తి నరసింహ,రామకుర్తి బ్రహ్మాజీ,మాదారపు వీరబాబు,గొల్లవిల్లి శ్రీదేవి, జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని షణ్ముఖ చంద్రశేఖర్‌కు ఘన నివాళులు అర్పించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## రౌతులపూడి మండలంలో రెపరెపలాడిన టిడిపి జెండా

**- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**

**రౌతులపూడి, (మనసులో మాట) మార్చి 29 :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రౌతులపూడి మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడింది. ముందుగా ములగపూడి గ్రామంలో స్థానిక రామాలయం వద్ద తెలుగుదేశం పార్టీ రౌతులపుడు మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాని ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ఎంపీపీ స్కూల్ అదనపు తరగతి గది నీ ప్రారంభించారు ఈ సందర్భంగా రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ ఇంటిదగ్గర కార్యకర్తల సమావేశం నిర్వహించి పలువురు సీనియర్ నాయకులను సన్మానించారు. అనంతరం 98 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎస్ పైడిపాలలో ఈగల సత్తిబాబు, ఏ మల్లవరం గ్రామంలో లెక్కల రాము, ఎం చామవరం గ్రామంలో జట్ల రాజా తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి భాస్కర్ బాబు, రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పైల వేణుగోపాల్, రౌతులపూడి సొసైటీ డైరెక్టర్ టీ. అప్పారావు, బలరాంపురం ఎంపీటీసీ సోమరౌతు రవి, కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, ములగపూడి ఎంపీటీసీ యామల సురేష్, మరియు రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జె.డి.కె ఇంటర్నేషనల్ కంపెనీ నేతృత్వంతో తొలిసారిగా భీమవరం లో డ్రోన్ ఎక్స్పీరియన్స్ సెంటర్



**భీమవరం, (మనసులో మాట) మార్చి 29 :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న యాంత్రిక ప్రపంచాన్ని మరింత పరుగులు తీసే విధంగా భారతదేశ విద్యారంగంలోనూ మరియు వ్యవసాయ రంగం, యుద్ధ రంగాలలో విప్లవత్మక మార్పులను తెచ్చేందుకు జె.డి.కె ఇంటర్నేషనల్ కంపెనీ నేతృత్వంతో తొలిసారిగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నందు డ్రోన్ ఎక్స్పీరియన్స్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ ముదునూరి కిరణ్ తెలిపారు. ఆదివారం స్థానిక యూత్ క్లబ్ నూతన భవనం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతుల మేరకు కర్నూల్ నందు 25 ఎకరాలలో డ్రోన్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ఉండి రోడ్డు నందు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ మరియు మంత్రుల సమక్షంలో భీమవరంలో తొలిసారిగా డ్రోన్ ఎక్స్పీరియన్స్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలను ద్వారా పోలీస్ డిపార్ట్మెంట్, 30 లీటర్లు బరువు తట్టుకునే విధంగా ఆక్వా కల్చర్ మరియు అగ్రికల్చర్ రైతులకు అనువైన రోడ్లను మరియు పబ్లిక్ సేఫ్టీ డ్రోన్ లను అందుబాటులో ఉంచనున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతానికి ఒక్క సంవత్సరం వారికి తో తమ వద్దనే విడిభాగాలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. తద్వారా అనేకమంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. భీమవరం పరిసర ప్రాంతాల టెక్నికల్ విద్యార్థులకు మంచి అవకాశాలు రానున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే కొందరు ఎస్ ఆర్ కె ఆర్ వంటి కళాశాల నుండి విద్యార్థులను సేకరించి మంచి జీతభత్యాలతో వారికి అవకాశం కల్పించామని తెలిపారు.

# తెలుగోడి ఆత్మగౌరవం నుంచి టీడీపీ పుట్టింది

**- టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** తెలుగోడి ఆత్మగౌరవం నుండి తెలుగుదేశం పార్టీ పుట్టిందని దానికి కార్మిక, కర్షక, రైతు, మహిళలందరూ కలిసి సంచలన విజయానికి సహకరించారని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం కాకినాడలో జిల్లా టీడీపీ కార్యాలయంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షత వహించి ఘనంగా నిర్వహించారు.

ముందుగా కార్యాలయంలో ఉన్న పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖర్, పార్టీ నాయకులు గుణ్ణం చంద్రమౌళి, రామదేవు సీతయ్య దొర, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నాడు అన్న నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని యావత్ ప్రపంచంలో దశదిశల వ్యాప్తి చెందేలా చేసిన మహోన్నత వ్యక్తి రామారావు అని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ పెట్టిన పథకాలే ఇప్పటికీ అమలు చేయడం యావత్ దేశంలోనే ఒక రికార్డుగా నిలిచిందన్నారు.

పార్టీకి కార్యకర్తలే బలమని, తెలుగుదేశం మహిళా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గాడిలో పెట్టిన ఘనత ఎన్టీఆర్ ఘనతని బహుజనానంతర కాలంలో ఆంధ్రప్రదేశ్ కు శిల్పిగా మారి రాజధాని నిర్మాణంలో అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం చంద్రబాబని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో కెసిఆర్, రేవంత్ రెడ్డిలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం అవ్వడానికి తెలుగుదేశం క్రమశిక్షణ ఒక కారణమన్నారు. అంతకు ముందు జిల్లా పరిషత్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు దగ్గర పూలమాలలు వేసి నివాళులర్పించి టీడీపీ కార్యాలయానికి బయలుదేరి వచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, వి బద్రి, సుంకర పావని, విప్పై దాసు, సరిపెల్ల రాజేష్, బోళ్ల కృష్ణమోహన్, కోర్పు సాయి తేజ, జహీరుద్దీన్ జిలాని, నులుకుర్తి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం

- దేశంలోనే మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమానహక్కు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన
- ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉంటా..
- సమగ్ర ప్రణాళికతో ఆదర్శ నియోజకవర్గంగా రామచంద్రపురం
- ఎన్టీఆర్ హయాంలో మహిళాభ్యున్నతికి బాటలు
- వైభవంగా టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు





రామచంద్రపురం (మనసులోమాట) మార్చి 29.. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుదేశం స్థాపించి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ వేడుకలు రామచంద్రపురం నియోజవర్గంలో ఆదివారం కనుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ , రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకేా అన్నపూర్ణ, మసేను వెంకన్న(రేవు శీను) పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లు అర్పించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మంత్రి సుభాష్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పేదల అభ్యున్నతి కోసం స్వర్గీయ ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు రూ.2 కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన మహనీయుడని, మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిలో హక్కు, రిజర్వేషన్ లు కల్పించారన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడైన ఎన్టీఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఆదర్శ పాలన సాగిస్తున్నారన్నారు. డ్వాక్రా స్థాపించి మహిళల ఆర్థిక అభ్యున్నతికి బాటలు వేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2027 నాటికి బహుళ సార్థక పోలవరం ప్రాజెక్టు పూర్తవుతోందని అన్నారు.

**ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే.. మంత్రి లోకేష్ టీమ్ లోనే..**

ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనూ, మంత్రి నారా లోకేష్ టీమ్ లో కొనసాగుతానని మంత్రి సుభాష్ అన్నారు. 27 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం ప్రజల రుణం తీసుకుంటా నన్నారు. భవిష్యత్తులో కోటిపల్లి ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. అలాగే కోనసీమకు రైల్వే కూత వినిపించేలా ఎంపీ హరీష్ తో కలిసి కృషి చేస్తున్న అన్నారు.

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కు కృషి..**

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేనందున సుమారు రూ40 నుంచి రూ50 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గానికి రూ220 కోట్లు తో అభివృద్ధి చేశామని, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామన్నారు.

**కార్యకర్తలను సన్మానించిన మంత్రి సుభాష్**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండా మోస్తూ పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 12 మందిని మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రెశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపిక, దుశాలువాతో సత్కరించి వారి అనుభవాలు సభలో పంచుకున్నారు. అనంతరం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ మంత్రి సుభాష్ ప్రతిజ్ఞ చేయించారు.

**కార్యకర్తలతో మంత్రి సుభాష్ సహపంక్తి భోజనాలు..**

టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో మంత్రి సుభాష్ కార్యకర్తలకు విందు ఇచ్చారు. సభ అనంతరం కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్, పార్టీ నేతలు దంగేటి గౌరీశంకర్, రెడ్డి సురేష్, కంచుమర్తిబాబూరావు, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, నియోజవర్గం మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

**ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు, సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారకరామారావు ఆశయాలే నేటికీ తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు కొనియాడారు. ఆదివారం కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కరప, నడకుదురు, చీడిగ, స్వామి నగర్, ఇంద్రపాలెం తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పార్టీ జెండాలను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నడకుదురులోని జనావళి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. సినిమా రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగుతున్న సమయంలోనే, ఆ సంపదను, కీర్తిని పక్కన పెట్టి కేవలం తెలుగు జాతి అభ్యున్నతి కోసమే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని నాయకులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ రాజ్యానికి ఆయన పునాది వేశారని, అవినీతి రహిత సమాజం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఎన్టీఆర్ వేసిన బలమైన పునాది కారణంగానే పార్టీ నేటికీ చెక్కుచెదరకుండా ఉందని, ఆయన బాటలోనే నారా చంద్రబాబు నాయుడు పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవు వెంకన్న, గీసాల వెంకటేశ్వరరావు, పితాని అప్పన్న, కొండ వినాయక్, కే సీతామాలక్ష్మి, కోనా వెంకటలక్ష్మి, మేడిశెట్టి అప్పల స్వామి, అనిశెట్టి గంగాధర్, కొండేపూడి పాండవులు తదితరులు పాల్గొన్నారు.



## జగ్గంపేటలో ఘనంగా మట్టల ఆదివారం

**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 29..** కాకినాడ జిల్లా జగ్గంపేటలోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.లూథరన్ చర్చ్ సంఘకాపరి, పాస్టర్ రెవరెండ్ ఎస్ ఆర్ కె స్టీఫెన్ ఆధ్వర్యంలో సంఘ పెద్దలు, యూత్ సీనియర్ యూత్ సభ్యులు, సండే స్కూల్ టీచర్స్ సండే స్కూల్ చిన్నారులైన బాల బాలికలు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకుని మట్టలను పుష్పాలతో సుందరంగా అలంకరించి, జగ్గంపేటలోని పాత చర్చి వద్ద నుంచి అంబేద్కర్ నగర్, మెయిన్ రోడ్డు మీదుగా లూథరన్ చర్చ్ వరకు ర్యాలీ నిర్వహించారు.దావీదు తనయ హోస్సన్న యూదుల రాజా హోస్సన్న..అంటూ సండే స్కూల్ బాలబాలికలు ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం చర్చిలో పాస్టర్ ఎస్ ఆర్ కె స్టీఫెన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మట్టాలను సుందరంగా అలంకరించిన వారికి బహుమతులను అందజేశారు.

## పెంటపల్లి రామాలయానికి 10 లక్షలు టీటీడీ శ్రీవాణి ట్రస్టు నిధులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 29..** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామపంచాయతీ శివారు గ్రామమైన పెంటపల్లి లో రామాలయానికి జగ్గంపేట ఎమ్మెల్యే ,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధుల నుండి రామాలయం పునర్నిర్మాణానికి పది లక్షల రూపాయల నిధులు అందించినట్లు రామాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గారబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఈ పది లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా జగ్గంపేట లో జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అందుకున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు, పీలా మహేష్, గౌరవ అధ్యక్షుడు మిర్తిపాటి శ్రీనివాసు,ఆలయ కమిటీ సెక్రటరీ గారబోయిన శివకృష్ణ, కమిటీ సభ్యులు పల్లిబోయిన గంగ బాబు, శీలం రాంబాబు పాల్గొన్నారు.

## 41వ డివిజన్ కార్యకర్తల నడుమ పార్టీ జెండా ఆవిష్కరణ



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 29..** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ రైతు బజార్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ దినోత్సవాన్ని 41, డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జొన్నాడ వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన 41 డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా జొన్నాడ వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అయిన సందర్భంగా తమ అధినాయకులు ఆదేశానుసారం పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు అలాగే కుటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో దంగేటి పద్మావతి, పి ప్రసాద్, జీ, ఆంజనేయులు, సిహెచ్ సూరిబాబు, ఎల్ సురేంద్రబాబు, ఎం సాగర్, వి. శ్రీనివాసరావు, పి. రాధాకృష్ణ, సుబ్రహ్మణ్యం, కే. వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు తదికొండల భీమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు రోజులే గడువు

**అస్తి పన్నులు చెల్లించండి - సెలవు రోజు కూడా సిబ్బంది సేవలు**



**మండపేట (మనసులో మాట ) మార్చి 29..** మరో రెండు రోజులు మార్చి 31 వస్తుందని అదే రోజు వడ్డీ మాఫీ సౌకర్యం ముగుస్తుందని పుర పాలక సంఘం కమీషనర్ టీవీ రంగారావు తెలిపారు.ఆదివారం సెలవు రోజు కూడా మునిసిపల్ సిబ్బంది మొండి బకాయిదారుల ఇళ్ల కు వెళ్లి ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. ఆదివారం రోజు కూడా ఆస్తి పన్ను వసూళ్ల సిబ్బంది పట్టణ పరిధిలో మొండి బకాయి దారులు ఇళ్ల వద్దకు వెళ్ళారు. ఇంకా రెండు రోజులు గడువు మాత్రమే ఉందన్నారు. 50% వడ్డీ రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు . పన్నులు వెంటనే చెల్లించాలనీ కోరారు. పట్టణ పరిధిలో టీమ్ ల వారీగా సిబ్బంది క్షేత్రస్థాయిలో పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఓ మాచిరాజు రవి ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబు లు సిబ్బంది పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే బలం కార్యకర్తే నాయకుడు

**- సూర్య కళామందిరం నందు నిర్వహించిన టీడీపీ 44 వ...**

**- ఆవిర్భావ దినోత్సవ వేడుకలో శాసన సభ్యుడు వనమాడి కొండబాబు**



**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, తెలుగు ప్రజల స్వాభిమానాన్ని కాపాడేందుకు స్థాపించబడిన మహత్తరమైన రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తే నాయకుడని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సూర్య కళామందిరం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఎగురవేసి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి భారీ కేక్ కట్ చేశారు. సూర్య కళామందిరం నందు ఏర్పాటు చేసిన ఎల్ సి డి స్క్రీన్ లో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని తిలకించి అనంతరం కార్యకర్తల చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, తెలుగు ప్రజల స్వాభిమానాన్ని కాపాడేందుకు స్థాపించబడిన మహత్తరమైన రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ అని, 44 సంవత్సరాల ప్రయాణం అంటే ఇది సాధారణ విషయం కాదని, ఇది ఒక చరిత్ర, ఒక ఉద్యమం, ఒక భావజాలం, ఒక ప్రజా శక్తి అని ఉద్ఘాటించారు.

సామాన్య ప్రజలకు, రైతులకు, పేదలకు, బలహీన వర్గాలకు రాజకీయాల్లో స్థానం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, గ్రామీణ అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సంక్షేమం మరియు అభివృద్ధి రెండూ కలిసి నడవాలనే సిద్ధాంతంతో తెలుగుదేశం పార్టీ ముందుకు స్థాపించబడిందని, గత ఐదేళ్లు జగన్ పాలనలో ప్రజలు నరకయాతన పడ్డారని, ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన సంస్కరణలు శూన్యమన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు ఊపిరి పీల్చుకుని నియంతపాల నుంచి బయటకు వచ్చారని, అలాగే గత 44 సంవత్సరాల టీడీపీ చరిత్రను చూస్తే ఎన్నో సంస్కరణలు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నో సంక్షేమ పథకాలు టీడీపీ పార్టీ ద్వారా ప్రజలకు అందాయని, పేదవాడి ఇంట్లో దీపం వెలిగించాలని, రైతు పొలంలో నీరు రావాలని, యువకుడికి ఉద్యోగం రావాలని, మహిళకు గౌరవం రావాలని, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఎప్పుడూ ఆలోచించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చగల శక్తి తెలుగుదేశం పార్టీకే ఉందని, తెలుగుదేశం పార్టీ అనేది ఒక పార్టీ మాత్రమే కాదు,

ఇది ఒక కుటుంబం. కార్యకర్తే బలం, కార్యకర్తే మా నాయకుడని, పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను గౌరవించడం, ఆదరించడం తెలుగుదేశం పార్టీ సంస్కృతమని, తెలుగుదేశం పార్టీ పుట్టింది ప్రజల కోసం, పెరిగింది కార్యకర్తల వల్ల, నడుస్తోంది ప్రజల ఆశీర్వాదంతో, ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పార్టీకి సేవలు అందించిన కార్యకర్తలను మెమెంటో మరియు వస్త్రాల అందించి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, గ్రంధి నారాయణరావు, నృసింహదేవర విశ్వనాథం, వనమాడి మోహన్ వర్మ, తుమ్మల రమేష్, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, మల్లిపూడి నాగదీపిక, గుజ్జు దుర్గా లక్ష్మణరావు, బంగారు సూర్యావతి సత్యనారాయణ, పలివెల రవి అనంత కుమార్, ఎం ఏ తాజుద్దీన్, ఒమ్మి బాలాజీ, పంతాడి రాజు, ఏ వి డి మెంటారావు, ఎండీ ఖాన్, ఆమెన్ జైన్, ఎస్ క్ రహీమ్, బలసాడి రంగారావు, సికోటి అప్పలకొండ, అంబటి చిన్న, కోపనాతి నాగ కుమారి, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, వడిసెల దాలమ్మ, ఎండీ ఆన్సర్, అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పట్టణంలో తెలుదేశం పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 29..** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఏలేశ్వరం పట్టణ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, బొధిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు, జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసారు. 44సంవత్సరాల కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అన్యాయానికి ఎదురు నిలిచి అభివృద్ధి సంక్షేమ పాలనకు స్వర్గీయ నందమూరి తారక రామారావు అహర్నిశలు శ్రమించారని అభిప్రాయపడ్డారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు అడుగుజాడల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నడుస్తున్నారని రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, సామంతుల గోపి, ఏలేశ్వరం పట్టణంలో తెలుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఏలేశ్వరం పట్టణ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, పట్టణ పార్టీ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, బొధిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు, జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసారు. 44సంవత్సరాల కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. అన్యాయానికి ఎదురు నిలిచి అభివృద్ధి సంక్షేమ పాలనకు స్వర్గీయ నందమూరి తారక రామారావు అహర్నిశలు శ్రమించారని అభిప్రాయపడ్డారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు అడుగుజాడల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నడుస్తున్నారని రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని .ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, సామంతుల గోపి, రాయుడు చిన్న, ఎండగుడి నాగబాబు కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను మామిడి లలిత, నీలి త్రిమూర్తులు, భుగతా శ్రీను, కోరాడ కృష్ణ, పాతివాడ అఖిలేష్, సిడగం బాలు, కిలారి రామచంద్ర రావు, కరోతి గాంధీ, శాంకని బాబ్జ తదితర టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మందులు సరసమైన ధరలకు అందించాలి

**- కాకినాడ నగరంలో వివేకానంద పార్క్ వద్ద ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు ప్రచారం...**

**- పౌరసమాజం స్పందించాలని విజ్ఞప్తి**




**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** నాణ్యమైన మందులు సరసమైన ధరలకు అందించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు.) కాకినాడ నగర శాఖ ప్రచారం నిర్వహిస్తుంది. కాకినాడ రాజా ట్యాంక్ వివేకానంద పార్కు వద్ద కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏ.పీ.ఎం.ఎస్. ఆర్.యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణలో మందులు అత్యవసరమైనవిగా ఉన్నాయన్నారు. ప్రతి కుటుంబం నెలలో కొంత శాతం ఆదాయాన్ని మందుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో కొన్ని అంతర్జాతీయ కార్పొరేట్ మందుల కంపెనీలు అనైతిక పద్ధతులకు పాల్పడుతున్నాయన్నారు. అత్యవసర మందులు, వైద్య పరికరాలపై జీఎస్టి పూర్తిగా తొలగించాలని చాలాకాలంగా పోరాటాలు నిర్వహించడం వల్ల మందులపై ఇటీవల కొంతవరకు జీఎస్టీ తగ్గించారని తెలిపారు. మందులు, వైద్య పరికరాలపై జీఎస్టి పూర్తిగా ఎత్తివేయాలని ప్రజలు కూడా డిమాండ్ చేయాలన్నారు.

ఎ.పి.ఎం.ఎస్.ఆర్.యు కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఎ. స్వామి, దుర్గా ప్రసాద్ లు మాట్లాడుతూ నాసిరకం మందుల తయారీదారులను కఠినంగా శిక్షించాలన్నారు. మార్కెట్ ఆధారిత మందుల ధరలు విధానాన్ని రద్దుచేసి, ఉత్పత్తి తయారీ ఖర్చును ఆధారంగా చేసుకుని ధరలను నిర్ణయించాలన్నారు. ఫార్మాసూటికల్ రంగంలో అవినీతి మరియు అనైతిక మార్కెటింగ్ పద్ధతులను అరికట్టడానికి కఠినమైన చట్టం చేయాలన్నారు. ఆరోగ్యం పౌరుల యొక్క ప్రాథమిక హక్కని, అది వ్యాపార సాధనం కాకూడదన్నారు.

పౌరసమాజం స్పందించి ప్రభుత్వాలపై వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, వర్మ, వెంకటేష్, షంషుద్దీన్, అప్పారావు, చరణ్, కిశోర్, అయ్యప్ప, నరేష్, ఫ్రాంచెస్, శ్యామ్, శ్రీనివాస్, పాత్రుడు లతో పాటు సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యులు మేడి శెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి నియోజకవర్గంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



**అనపర్తి మార్చి 29:** నియోజకవర్గంలో వాడవాడలా పసుపుజెండా ఎగురవేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు యువనేత నల్లమిల్లి మనోజ్ నేతృత్వంలో రామవరం గ్రామంలో టిడిపి ఆవిర్భావ వేడుక ఘనంగా జరిగాయి. ముందుగా పసుపు జెండా ఎగురవేసిన మనోజ్ రెడ్డి అనంతరం అన్న ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన మనోజ్, టిడిపి కార్యకర్తలు, అనంతరం కర్రి జట్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సభలో, ఉత్తమ కార్యకర్తలను సన్మానించిన మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన వరుపుల సత్యప్రభ

**రౌతులపూడి,(మనసులో మాట)మార్చి 29:** మండలంలోని ములగపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారి నరసింహ నాయక్ మరియు హాస్పిటల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ కుటమి ప్రభుత్వంలో విద్యకి వైద్యానికి అధిక ప్రాధాన్యిస్తున్నారని ఇస్తున్నారని సత్య ప్రభ తెలిపారు. ఈ హాస్పిటల్ అందుబాటులో రావడం వల్ల చుట్టుపక్కల గ్రామాల వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. సౌందర్య, డా. సరోజ శంఖవరం పిహెచ్సి డాక్టర్ రాజీవ్ కుమార్, పెదమల్లాపురం పీహెచ్సీ డాక్టర్ సౌమ్య, డా. శ్రీకాంత్, మరియు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**- ముగ్గురు వ్యక్తుల అరెస్టు**

**- 6150/- రూపాయలు స్వాధీనం**



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 29..** కాకినాడ జిల్లా జగ్గంపేట శివారు రహస్యంగా ఆడుతున్న పేకాటరాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జగ్గంపేట శివారున రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు కి వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో తనిఖీలు చేపట్టారు.రహస్యంగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి 6 వేల 150 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,వీరిపై కేసు నమోదు చేసి రేపు కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.

## అడ్డతీగల మండలంలో ఇంటి పన్నులు నూటికి నూరు శాతం వసూలు చేసిన గ్రామ సచివాలయ సిబ్బంది



**రంపచోడవరం మనసులో మాట మార్చి 29..** పోలవరం జిల్లా అడ్డతీగల మండలం లో గల 22 గ్రామ పంచాయతీ ల యందు ఇంటి పన్ను నూటికి నూరు శాతం వసూలు చేయడము జరిగిందని ఇంటి పన్నులు ద్వారా వచ్చే సొమ్ముతో గ్రామాలలో మౌలిక వసతి సదుపాయాలు కల్పిస్తామని అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. ఇంటి పనులు నూటికి నూరు శాతం వసూలు కు కృషి చేసిన గ్రామాల సచివాలయ సిబ్బందికి అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ అభినందనలు తెలిపారు.




## చొల్లంగి గురుకులంలో మోడీ మనసులో మాట

**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మనసులో మాట"మన్ కి బాత్" కార్యక్రమాన్ని, ఆదివారం చొల్లంగి గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండలం, చొల్లంగి గ్రామంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ లాల్ సింగ్ ఆర్య ఆదేశాలతో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పణతల సురేష్ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థినులందరూ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సందేశాన్ని మనసులో మాటను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని, విజ్ఞానం లోను, వినోదంలోనూ ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు మండల భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి దూడల శంకరనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యనమంద్ర విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు మేడిశెట్టి పవన్ కుమార్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థినిలతో కలిసి "మన్ కి బాత్" కార్యక్రమాన్ని వీక్షించారు.

## జ్యోతిరావు పూలే ద్వి శత జయంతి అధికారికంగా జరపాలి

**- బీసీల డిమాండ్**



**మండపేట (మనసులో మాట ) మార్చి 29..** మహనీయ జ్యోతిరావు పూలే ద్వి శత జయంతి రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరపాలని జాతీయ బిసి సంఘాల నాయకులు విరమల్లు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంఘం మండపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కామాక్షి కళ్యాణ మండపం లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిసి నాయకులు మాట్లాడుతూ ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం వచ్చే నెల ఏప్రిల్ 11 తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి మహోత్సవం భారీ ఎత్తున జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆధునిక భారతదేశంలో పెత్తందారు వ్యవస్థ మీద తిరుగుబాటు చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అన్నారు. ద్వి శత జయంతి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమం జరపాలని కోరారు. సావిత్రిబాయి పూలే విగ్రహం బీసీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోన సత్యనారాయణ, పిల్లి శ్రీనివాసు, పెంకే గంగాధర్, మల్లువలస గణపతి రావు, విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్, కోటిపల్లి సాయిరాం ,కోటిపల్లి కృష్ణ, మట్టపర్తి గోవిందరాజు, ఇళ్ల నరసింహమూర్తి, చుక్కల అప్పారావు, ముల్లేటి సత్తిబాబు, గోడి సుబ్రమణ్యం, వీరి కిరణ్ కుమార్ గౌడ్, మారిశెట్టి సత్యనారాయణ, చెల్లూరి కుమార్ పాల్గొన్నారు.

## సామర్లకోటలో వైభవంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 29;** సామర్లకోటలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను నేతలు ఘనంగా నిర్వహించారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు కోలాహలంగా సాగాయి. మఠం సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి సామర్లకోట టౌన్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నిమ్మకాయలు చినరాజప్ప ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, పేద ప్రజల అభివృద్ధికి స్వర్గ ఎన్టీ రామారావు చేసిన సేవలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప వివరించారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేతగా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ద్వారా ఎనలేని పోరాటాలు చేసినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. క్షేత్రస్థాయి నుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసే ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత కల్పిస్తారని ఎమ్మెల్యే చిన్న రాజప్ప వివరించారు. పార్టీ సీనియర్ నాయకులందరినీ కూడా ఘనంగా సత్కరించారు. రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర, కాపవరపు కుమార్, జార్జ్ చక్రవర్తి, గోల్టి సత్యనారాయణ, పడాల వీరబాబు, అరుణ వంశీ నిడదవోలు వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ కోతపై రైతులకు అవగాహన



**పిఠాపురం /గొల్లప్రోలు (మనసులో మాట ) మార్చి 29 :** పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం చెబ్రోలులో ఆయిల్ పామ్ గెలల కోత, నాణ్యత ప్రమాణాలపై రైతులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పక్వానికి వచ్చిన గెలలను కోయడం ద్వారా నూనె రికవరీ శాతం పెరిగి రైతులకు అధిక లాభాలు వస్తాయని తెలిపారు. అపక్వ గెలల వల్ల నూనె దిగుబడి తగ్గుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల రైతులు, కంపెనీ అధికారులు చక్రధర్, సత్యనారాయణ, కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ హెల్పింగ్ హార్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 29..** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ మరియు హెల్పింగ్ హార్ట్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీనివాసన్ హాజరై, క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే విధానాలు, జాగ్రత్తలు మరియు నివారణ చర్యలపై విలువైన సూచనలు అందించారు. అలాగే, కాకినాడకు చెందిన రేడియేషన్ ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ కే.ప్రదీప్ క్యాన్సర్ లక్షణాలు, చికిత్స విధానాలు మరియు ప్రజల్లో అవగాహన అవసరంపై వివరించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అడ్వకేట్ బాలాజీ గునిపే, హెల్పింగ్ హార్ట్ ఆర్గనైజేషన్ చైర్మన్ పెదపాటి శ్రీనుబాబు, మామిడి చిన్నారి, గౌరవ గ్రామ పెద్దలు, నాయకులు మరియు పాస్టర్ సిహెచ్ రాజేష్, నీలపల్లి అప్పారావు, ట్రస్ట్ సభ్యులు బుచ్చిబాబు, మందపల్లి వీరరాఘవ, హరీష్, శేషగిరి గవరరాజు, రవి, నాని, పండు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా గ్రామ ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించబడింది.

## గోకవరం మాజీ మండల విద్యాశాఖ అధికారి చౌదరి కి ఉత్తమ ప్రెసిడెంట్ గా లయన్ కంటే ఉదయ భాస్కర్ చౌదరి



**గోకవరం (మనసులో మాట), మార్చి 29 :** గోకవరం మండల మాజీ మండల విద్యాశాఖ అధికారి లయన్ కంటే ఉదయ భాస్కర్ చౌదరి కి ఉత్తమ ప్రెసిడెంట్ గా ఎంపికైయ్యారు. 316బి లయన్స్ జిల్లాలోని రీజియన్ 2 కాన్ఫరెన్స్ రాజమండ్రి లో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రీజియన్ -2 లో భాగమైన జగ్గంపేట లయన్స్ క్లబ్ అనేక అవార్డులు సొంతం చేసుకుందని ఉదయ భాస్కర్ చౌదరి తెలిపారు. వాటిలో భాగంగా 3వ బెస్ట్ ప్రెసిడెంట్ గా లయన్ ఉదయ్ భాస్కర్ చౌదరి , 2వ బెస్ట్ సెక్రటరీ గా రామారావు , ద్వితీయ బెస్ట్ ట్రెజరర్ గా కృష్ణ చైతన్య, లయన్స్ స్కూల్ పెర్మనెంట్ ప్రాజెక్ట్ కి అవార్డు, బెస్ట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ గా లయన్ వి వి గంగాధరరావు, బెస్ట్ జోన్ ఛైర్పర్సన్ గా లయన్ డా బాలగంగాధర్ లు అవార్డులు సొంతం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కి సంబంధించిన పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## తంటికొండ శ్రీవారి అన్నదానానికి బీశెట్టి కుటుంబ రూ.1,01,116/-లు విరాళం



గోకవరం (మనసులో మాట), మార్చి 29 : గోకవరంమండలం తంటికొండ గ్రామంలో వెంకటగిరి కొండ పై కలియుగ దైవంగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి స్వయంభు పాద వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలమని, కోరిన కోరికలు తీర్చే ఆపద మ్రొక్కుల వాడని ,అందరిని రక్షించే కలియుగ దైవమని తంటికొండ గ్రామానికి చెందిన బీశెట్టి కుటుంబ సభ్యులు తెలిపారు. స్వామివారికి సేవ చేసుకోవడం ఎంతో పుణ్యఫలమన్నారు. ఇందులో భాగంగా తంటికొండ గ్రామంలో వేంచేసి యున్న శ్రీవెంకటేశ్వర స్వామివారి సన్నిధికి అన్నదాన కార్యక్రమం నిమిత్తం రూ. 1,01,116 లు విరాళం అందించమన్నారు. ఆదివారం శ్రీ స్వామివారి సన్నిధిలో దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర కు చెక్కును అందించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గౌరీ సంఘం మాజీ అధ్యక్షులు కీ,శే,బీశెట్టి సూరిబాబు జ్ఞాపకార్థం అచ్చియమ్మ , వారి కుమారులు వీర వెంకట సత్యనారాయణ, అప్పాజీ, దేవి వరప్రసాద్ వారి కుటుంబ సభ్యులు రూ .1,01,116 లు చెక్కును దేవస్థానంనకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ భీశెట్టి వెంకన్న , దర్మ కర్త చింతల నాగేశ్వరరావు, దేవస్థానం గుమస్తా చిన్ని , ఆలయ పండితులు ఫణి, దత్తాచార్యులు సిబ్బంది పాల్గొన్నారు

# వేంద్ర లో వైభవంగా వేణుగోపాల స్వామి రథోత్సవం



**పెదపూడి (మనసులో మాట) మార్చి 29;** పెదపూడి మండలం వేంద్ర గ్రామంలో ఆదివారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి మహా రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రామచంద్రరావు, ఈవో పాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్య కృష్ణమాచార్యులు, వేద పండితులు కండవల్లి శ్రీనివాసచార్యులు కండవల్లి హనుమాన్ ఆచార్యులు ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి మహా రథోత్సవం అత్యంత వైభవంగా సాగింది. అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్ నాగు, జనసేన పెదపూడి మండల శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వీరాస్వామి బిక్కవోలు జనసేన నాయకులు ఇందలి వీరబాబు, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ నేతలు నర్ల గోపీనాథ్, ఆచంట శ్రీనివాస్, జనసేన ఆచంట వీర శంకర్ కోసూరి వెంకటేశ్వరరావు నర్ల సాయి కృష్ణ వేణుగోపాలస్వామి నర్ల భాస్కరరావు, పుట్టకొండ సురేంద్ర తదితర నేతలు మహా రథోత్సవం లో పాల్గొన్నారు. వేణుగోపాల స్వామి ఆలయం వద్ద నుండి వేంద్ర సెంట్రల్ వరకు మహా రథయాత్ర సాగింది. వేలాదిమంది భక్తులు ప్రజలు రథయాత్రలో పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ

**- ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు**



**ముమ్మిడివరం (మనసులో మాట) మార్చి 29..** తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ప్రస్థానం కొనసాగుతుందని ప్రభుత్వ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అన్నారు.

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పాల్గొని మాట్లాడారు. ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ముమ్మిడివరం మండల పార్టీ అధ్యక్షులు అర్ధాన్ని శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ప్రస్థానం కొనసాగుతుందని ముమ్మిడివరం నియోజకవర్గం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్నికి ప్రతికగా అన్న ఎన్టీఆర్ నిలిస్తే ఆత్మవిశ్వాసానికే ప్రతిరూపముగా ముఖ్యమంత్రి చంద్రబాబు, భవిష్యత్తు దిక్సూచిగా యువ మంత్రి నారా లోకేష్ వ్యవహరిస్తున్నారని వారి ఇరువురి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ నవోత్సాహంతో ముందడుగు వేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందుగా ముమ్మిడివరం పోలమ్మ చెరువు గట్టున ఉన్న అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారీ సమావేశం ఏర్పాటు చేసి ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బుచ్చిబాబు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం దశ దిశలా వ్యాప్తి చెందడమే లక్ష్యంగా 1982లో ఇదే రోజున అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని బుచ్చిబాబు అన్నారు రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని ప్రజలకు సేవ చేయడమేనని అన్న ఎన్టీఆర్ చాటారని దేశ రాజకీయాల్లో సంక్షేమ పాలన సుపరిపాలానికి మార్గం వేశారని బడుగు బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లేలా ఇటు పార్టీలోనూ అటు పాలన లోను పదవులు ఇచ్చారని బుచ్చిబాబు పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని చేస్తున్నారని దళిత బహుజన వర్గ నాయకులకు ఉన్నత పదవులు ఇచ్చి రాజ్యాంగ స్ఫూర్తిని చాటారని, యువ నాయకులు నారా లోకేష్ తెలుగుదేశం కార్యకర్తలకు సొంత అన్నలా చేదోడుగా నిలుస్తున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల ఆదరిస్తున్నారని కొనియాడారు అనంతరం పార్టీ కార్యకర్తలు నాయకులతో కలసి టిడిపి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కోసం అత్యుత్తమ పనితీరు కనబరిచిన నాయకులను కార్యకర్తలను సన్మానించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, చెల్లి అశోక్ నాగిడి నాగేశ్వరరావు నడింపల్లి సుబ్బరాజు గొల్ల కోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, అర్ధాన్ని శ్రీనివాసరావు,సాగిరాజు సూరిబాబు రాజు, కట్ట సత్తిబాబు చెల్లి సురేష్ కాకర్ల పూడి రాజేష్ పొద్దోకు నారాయణరావు,సబ్బతి మహేశ్వర రావు, కాకర్లపూడి బుజ్జి, వాంద్రేవు వీరబాబు,చిక్కాల అంజిబాబు, యాళ్ల ఉదయ్, గొల్లపల్లి గోపి, ఉంగరాల వెంకటేశ్వరరావు, విల్ల వీరస్వామి నాయుడు, కడలి నాగు, బొక్క రుక్మిణి మెండి కమల, వాసంశెట్టి అమ్మాజీ, కుడిపూడి మల్లేశ్వరి, అత్తిలి ప్రసన్న, జాగు సత్తిబాబు నిమ్మకాయల విష్,గోదాస్ గణేష్, చింతలపూడి కొండబాబు కాశీ లాజర్,నీతి పూడి వంశీ,బొంతు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో

# 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏలూరు, మార్చి 29(మనసులో మాట)..** పేదవాడికి న్యాయం చేయాలన్న ఏకైక లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, అనేక సంక్షేమ పథకాలతో పాటు ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేసిన ఘనత టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. తొలుత స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నందు గల ఎన్టీ రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం, ఏలూరు అమీనాపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఆంధ్రప్రదేశ్ కు వరం వంటిదని ప్రస్తుతించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కిలో రెండు రూపాయల బియ్యం, పేదవానికి గూడు, చేనేత ధోవతిలు వంటి వాటిని ప్రవేశపెట్టి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. అసలు తెలుగు రాష్ట్రానికి అసలైన రాజకీయం నేర్పింది ఎన్టీఆర్ అని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఎన్నో సవాళ్లు అధిగమించిందంటే అందుకు కార్యకర్తల అండదండలే కారణమని ఆయన కొనియాడారు . తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీయని, పార్టీ కోసం అంకిత భావంతో కృషిచేసిన ప్రతిఒక్కరికీ తప్పకుండా న్యాయం జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన రాజకీయ చతురులు పార్టీ అధినేత చంద్రబాబు అని పేర్కొన్నారు.

జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేసిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన పార్టీని బ్రహ్మ ముహూర్తంలో ప్రకటించడం వల్ల నేటికీ పేదలకు సేవ చేసే విషయంలో పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయునిగా ఎన్టీ రామారావు వారి హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. మహిళలకు రాజకీయ అధికారం ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అనంతరం టిడిపి 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక ప్రతిజ్ఞను నగర పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం అందరితో చేయించారు. 44 వసంతాల ప్రత్యేక బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు కొల్లేపల్లి రాజు, పొలమరశెట్టి గోపాలకృష్ణ, డోలా పరశురామ్ లను ఘనంగా సన్మానించారు.

# సోమాలమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద సమర్పణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** శ్రీ శ్యామలాంబ ఆలయ ఉగాది జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం భక్తులకు, స్థానికులకు అన్న ప్రసాద సమర్పణ నిర్వహించారు. రాజమహేంద్రవరం సిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు హాజరై భక్తులకు అన్న ప్రసాద సమర్పణను ప్రారంభించారు. ఉగాది జాతర మహోత్సవాలను అత్యంత వైభవంగా, విజయవంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులను ఆయన అభినందించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఆనంద దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ కడియాల వీరభద్రరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి జే వెంకటేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు అల్లాడ వెంకట అప్పారావు, బోను ఈశ్వరి, మల్లపు రెడ్డి వరలక్ష్మి , కురగంటి త్రినాథ్, కెల్లా జయలక్ష్మి, తాడివలస వెంకటలక్ష్మి, అండలూరి చంద్రశేఖర్, తోర్లపాటి శాలిని, కారుమూరి సురేష్, ఎక్స్ అఫీషియో మెంబర్ మాదిరెడ్డి పద్మావతి ఉత్సవాల విజయవంతానికి కృషి చేశారు. మార్చి మూడవ తేదీ నుండి ఉగాది జాతర మహోత్సవాలు ప్రారంభమయ్యాయని, అప్పటినుండి ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తమకు సహకరించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులకు, జనసేన నాయకులకు, బిజెపి నాయకులకు, భక్తులకు ఆలయ కార్యనిర్వాహణాధికారికి ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కడియాల వీరభద్రరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ, కడియాల శ్రీనివాస్, కడియాల శ్యాం పాల్గొన్నారు.



### పట్టణాలు ధీటుగా గ్రామాలు అభివృద్ధికి

# కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- పోతిరెడ్డిపల్లి గ్రామంలో రూ 1.64 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలకు అహర్నిశలు కృషిచేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని దీవించండి.
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...

**ఏలూరు/నూజివీడు, మార్చి 29(మనసులో మాట)** నూజివీడు మండలంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రూ 1.64 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పట్టణాలు దీటుగా గ్రామాలు అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు అంతా దీవించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ,తదితర మౌళిక సదుపాయాలు కల్పన అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధరను అందించుటకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేశామని తెలిపారు. పండించిన పంటలకు రైతులు తమకు నచ్చిన రైసు మిల్లులకు తోలుకునే స్వేచ్ఛను కల్పించి, గిట్టుబాటు ధరను నిర్ణయించి 48 గంటల్లో రైతులు ఖాతాలో సొమ్మును జమ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన రూ 1650 కోట్ల రూపాయలను, ప్రజా ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు ఆధునిక యంత్రాలు ఒకటి కూడా అందించలేక పోయారని కనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేక పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని, ఐటి మంత్రి నారా లోకేష్ సారధ్యంలో అన్ని రంగాలల్లో రాష్ట్రం ముందుకు సాగుతుందని తెలిపారు.

# కుటుంబరావుకు తెలుగు స్వర్ణ నంది పురస్కారం



**తాళ్లరేవు (మనసులో మాట) మార్చి 29:** విశ్వజన కళా మండలి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది యడ్ల కుటుంబరావు తెలుగు స్వర్ణ నంది పురస్కారాన్ని అందుకున్నారు. సౌత్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి రాజా ఆధ్వర్యంలో రాజమండ్రి ప్రకాష్ నగర్ నందు గల ధర్మాంచర పంక్షన్ హాల్లో శ్రీ శ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ కుమార్ అధ్యక్షతన జరిగిన తెలుగు స్వర్ణ నంది పూరస్కార మహోత్సవంలో మాజీ పార్లమెంటు సభ్యులు మిడియం బాబురావు ప్రముఖుల చేతులమీదుగా తీసుకున్నారు. సామాజిక చైతన్యం, న్యాయవాదిగా విశిష్ట సేవలు, బౌద్ద దమ్మ ప్రచారం, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుతం న్యాయవాదిగా, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తరపున తరపున చేస్తున్న సేవలు గాను ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం న్యాయవాదులు డేవిడ్ శామ్యూల్, ప్రసన్న కుమార్, పృద్విరాజ్, రాజబాబు, ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అభిమానులు, స్నేహితులు కుటుంబరావును అభినందించారు.

# నూతన రహదారులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు





**ముమ్మిడివరం( మనసులో మాట) మార్చి 29..** గ్రామాల్లో మౌలిక వసతులు కనిపించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్, సుబ్బరాజు అన్నారు. ఆదివారం ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలో సుమారు రూ.26 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు రహదారులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందన్నారు. అనాతవరం లో రహదారి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, అందుకు ఏ వేగంగా నిర్మాణాలు పూర్తి చేసి ఉపయోగం లోకితీసుకువచ్చినట్టు శాసనసభ్యులు సుబ్బరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనాతవరం సర్పంచ్ మిమ్మితి చిరంజీవి, కూటమి నాయకులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## స్టాఫ్ నర్స్ జీతాలు మంజూరు చేయించిన వైద్య ఆరోగ్యశాఖ యూనియన్

**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 29..** అడ్డతీగల మండలం కేంద్రం లో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ పోలవరం జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో ఉద్యోగుల సంక్షేమర్థమై అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సీతపల్లి పీహెచ్ సి నందు కాంట్రాక్ట్ బేసిస్ లో స్టాఫ్ నర్స్ గా పని చేస్తున్నటువంటి. కే. పెంటాయమ్మ (ఎస్టి ) కొన్ని టెక్నికల్ సమస్యల వలన 12 నెలలుగా జీతాలు పెండింగ్లో ఉండగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ పోలవరం జిల్లా నాయకులు మరియు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ డి ఏ రత్నరాజు వారు చొరవచూపి ఆరు నెలలుగా వైద్య ఆరోగ్య రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధికారులతో చేసిన కఠోరమైన పోరాట కృషి వలన

ఈనెల 28వ తేది న సదరు స్టాఫ్ నర్స్ కి తన యొక్క వ్యక్తిగత ఖాతాలో 12 నెలల జీతం జమ చేయబడింది. ఈ సందర్భంగా అందరూ హర్షం వ్యక్తం చేశారు.

అలాగే లాగరాయి పీ హెచ్ సి లో కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్న ఇద్దరు ఫార్మసిస్టులకు కూడా 12 నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయి యూనియన్ వారి గురించి కూడా ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర మరియు జిల్లా ఉన్నతాధికారులను కలిసి ప్రజెంటేషన్ ఇచ్చిన ఫలితం రాలేదని చివరగా రంపచోడవరం ఐటీడీఏ కి ఎదురుగా టెంట్ వేసి రిలే నిరాహార దీక్ష కు పూనుకుంటామని పోలవరం జిల్లా డి ఎం హెచ్ ఓ గారికి ఒక రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగిందని వారు చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఏ బకాయిలు మరియు పిఆర్సి కమిషన్ నియామకం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని డిపార్ట్మెంట్స్ ఉద్యోగ సంఘాలతో కలిసి ఒక ఐక్య కార్యాచరణ ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల్లో సీనియర్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) మరియు సీనియర్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్ ) వారికి మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్స్ గా ప్రమోషన్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాము. ఈ సమావేశంలో పోలవరం జిల్లా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి సత్యవతి ఉపాధ్యక్షులు బి దుర్గారావు కార్యదర్శి కె రాఘవ ట్రెజరర్ పి.జయకుమారి, కార్యవర్గ సభ్యులు సూర్యప్రభ సరోజిని మరియు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి 44 వసంతాలు

**- అణగారినా వర్గాల కోసం ఏర్పడిన పార్టీ టీడీపీ**

**- సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఘన సన్మానం**



**ఎటపాక (మనసులో మాట) మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 44 వసంతాల వేడుక సందర్భంగా ఆదివారం పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవి పేట గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరిగింది. ముందుగా మండల అధ్యక్షులు పార్టీ జెండాను ఎగుర వేసి,స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్ ,వైస్ యం పి పి దొంతు మంగేశ్వరావు,సోసైటీ చైర్మన్ మంచినేని రాజేష్,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఎన్టీఆర్ అనేక అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి,పేదల జీవన విధానాన్ని మార్చారని కొనియాడారు. పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి,ప్రజలకు మేలు చేకూర్చారని,రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, పింఛన్ల వంటి పథకాలను ప్రారంభించిన అరుదైన నాయకుడని ఎన్ టీ ఆర్ అన్నారు.పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ ప్రభుత్వానిదేనని కూడు, గుడ్డ వంటి పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుకు ఎన్టీఆర్ ఆద్యుడు అని ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతామని వారు తెలిపారు.అనంతరం టీడీపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు దుశాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాచినేని శ్రీకాంత్,మండల కార్యదర్శి కనీతి మధు,టీడీపీ సీనియర్ నాయకులు పెనుబల్లి సాయి,నలజాల మధు,చంద్ర రఘు,నిడదవోలు సూర్యనారాయణ ,పాయం దేవి, కర్రి శ్రీను, సురేష్ గౌడ్,రూప లక్ష్మి,గార్లపాటి శ్రీను, మద్దినేని శేఖర్ రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'జనగణన' డేటా సేకరణ పకడ్బందీగా చేపట్టాలి

**-క్షేత్ర స్థాయిలో "క్షేత్ర శిక్షకులు" పాత్ర కీలకం - డీఆర్వో టీ సీతారామ మూర్తి**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** జిల్లాలో నిర్వహించనున్న 2027 గృహ జనగణన డేటా సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అనుసరించి గృహ, జనగణన డేటా సేకరణలో క్షేత్ర శిక్షకులు ప్రధాన పాత్ర పోషించాలని, అందుకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఆర్ఎంసీ సమావేశ మందిరంలో 2027 గృహ జనగణన డేటా సేకరణకు సంబంధించి నియమితులైన ఫీల్డ్ ట్రైనర్లకు రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్ఓ టీ సీతారామ మూర్తి మాట్లాడుతూ భారత దేశంలో తొలి సారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తి స్థాయి డిజిటల్ విధానంలో నిర్వహించడం ఒక కీలక మార్పు అని తెలిపారు. డిజిటల్ విధానంలో నిర్వహించబడు తున్న ఈ గణన ద్వారా ఖచ్చితమైన, విశ్వసనీయమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ నెల 23 నుంచి 25 వ తేదీ వరకు కొవ్వూరు డివిజన్ కి, మార్చి 26 నుంచి 28 వరకు రాజమహేంద్రవరం డివిజన్ల పరిధిలో వారికి మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఫీల్డ్ ట్రైనర్లకు పలు సూచనలు, సలహాలు అందించామన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, తమ పరిధిలోని మండలాలు, మున్సిపాలిటీల్లో పనిచేసే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు క్షేత్ర స్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. డేటా సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, నిర్దేశిత గడువులోగా విధులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించే సమాచారం ఆధారంగా ప్రభుత్వ ప్రణాళికలు రూపుదిద్దుకోవడం, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడం జరుగుతుందని తెలిపారు. అందు వల్ల ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన, నాణ్యమైన సమాచారాన్ని సేకరించడం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ గణాంకాల ఆధారంగా దేశ అభివృద్ధి స్థాయిని ప్రపంచ స్థాయిలో అంచనా వేయటానికి వీలవుతుందన్నారు.మాస్టర్ ట్రైనీలుగా హౌసింగ్ పీడీ నాతి బుజ్జి, డీఈఆర్ఎంసీ డీ రామకిషోర్ పాల్గొన్నారు. సెన్సస్ అధికారులుగా సెంట్రల్ సెన్సస్ అధికారి అశ్విన్ బిజాపై, సెన్సస్ అధికారి సీహెచ్ శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది, ఫీల్డ్ ట్రైనర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం



**గండేపల్లి (మనసులో మాట) మార్చి 29..** గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామం లో నిర్వహించిన బీసీ కులాల ఆత్మీయ సమావేశం బీసీల చైతన్యానికి వేదికగా నిలిచింది. 13 బీసీ కులాల ప్రతినిధులు, యువత,మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు బీసీల సామాజిక,రాజకీయ భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు.ప్రపంచంలో ఉన్న కుల,మత వివక్షలను పోగొట్టగలిగే ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని, పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.ఒక ఐఏఎస్, ఐపిఎస్ అధికారి అయితే ఎవరైనా సరే సెల్యూట్ కొట్టాల్సిందేనని, ఆ స్థాయికి మన బిడ్డలు ఎదగాలని ఆకాంక్షించారు.ఐక్యత లేకపోవడం బీసీలు సంఖ్యాపరంగా బలంగా ఉన్నప్పటికీ పార్టీలు,ప్రాంతాలు, కులాల వారీగా విడిపోవడం వల్ల రాజకీయంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇంట్లో ఉన్నప్పుడే కులం.. బయటకు వస్తే మనమందరం బీసీలం అనే నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. మనలో ఎవరైనా నాయకుడిగా ఎదుగుతుంటే, ఆర్థికంగా వెనుకబడిన వారికి తోటి బీసీలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, మహిళా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 1979లో మండల కమిషన్ సిఫార్సుల వల్లే నేడు బీసీలకు ఈమాత్రం రాజకీయ ప్రాధాన్యత దక్కుతోందని గుర్తు చేశారు. ఈ సమావేశం సందర్భంగా ప్రతి గ్రామంలో 13 కులాలతో కూడిన ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు బీసీలను చైతన్యపరచాలని నిర్ణయించారు. రాబోయే రెండు మూడు నెలల్లో భారీ ఎత్తున జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమశీలో వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అబ్జర్వర్ ఒమ్మి రఘు రామ్,పద్మశాలి సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు పంపన రామకృష్ణ,బీజేపీ,బీసీ జాతీయ ఉపాధ్యక్షులు కుండల సాయి, తెలుగు జనతా పార్టీ వ్యవస్థాపకులు, శెట్టి బలిజి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు,బీసీ సంక్షేమ సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు వియ్యపు అప్పలస్వామి, బొందులీల రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ శంకర్ సింగ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచికట్ల రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పురస్కారం అందుకున్న జర్నలిస్ట్ శ్రీనివాస రెడ్డి




**అనపర్తి (మనసులో మాట ) మార్చి 29:** అనపర్తి కి చెందిన జర్నలిస్ట్ కర్రి శ్రీనివాసరెడ్డి రాజమండ్రిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందుకున్నారు. రాజమండ్రి కి చెందిన ప్రజాపత్రిక 99 వ వార్షికోత్సవ సభ అక్కడ ఆదిత్య డిగ్రీకళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాపత్రిక వ్యవస్థాపకులు బి బి జి తిలక్ పేరున ఇచ్చే ఉత్తమ జర్నలిస్టు పురస్కారం శ్రీనివాసరెడ్డి అందుకున్నారు. ఆయన గత పాతికేళ్లుగా పాత్రికేయ రంగంలో కొనసాగుతూ ప్రజల పట్ల నిబద్ధతతో పత్రికా రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకత సంతరించుకున్నారని వక్తలు కొనియాడారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, బి. గురవయ్య, వనుములు తదితరులు అవార్డు గ్రహీత కు అభినందనలు తెలిపారు.

# కోటనందూరు మండలంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోటనందూరు (మనసులో మాట) మార్చి 29..** కోటనందూరు మండలంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తుని ఎమ్మెల్యే యనమల దివ్య, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆదేశాల మేరకు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గాడి రాజబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ప్రతి గ్రామంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కోటనందూరు, అల్లిపూడి గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి తరువాత పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే యనమల దివ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు తెలుగువారు ఆత్మ గౌరవం కోసం పేదవాడికి కూడు, గూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి పార్టీని తీసుకొచ్చిన ఘనత దివంగత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని రాష్ట్రంలో పెన్షన్ విధానాన్ని, కిలో రెండు రూపాయలు బియ్యం పథకం, గృహ నిర్మాణం, సంక్షేమ హాస్టల్, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలియజేశారు. దివంగత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవంతంగా నడిపిస్తున్నారని, చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఎంతో అభివృద్ధి పరిచారని విడిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పనులు శరవేగముగా నడిపిస్తున్నారని తెలియజేశారు. డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు వెలగా వెంకట గంగాధర రంగనాయకులు ఎల్ ఎస్ ఎన్ మూర్తి బోడపాటి సత్యనారాయణ అంకంరెడ్డి వెంకట సత్యనారాయణ పంపను దొంగబాబు కొరుప్రోలు రఘునాథ్ నందిక జాన్ విక్టర్ గంట అమ్మాయి పంపనబోయిన ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో మిన్నంటిన టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు



**అమలాపురం (మనసులోమాట) మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమలాపురం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పార్టీ క్యాడర్తో కలిసి పట్టణంలోని ప్రధాన కూడలి అయిన గడియార స్తంభం వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'జై ఎన్టీఆర్', 'జై చంద్రబాబు', 'జై తెలుగుదేశం' అనే నినాదాలతో గడియార స్తంభం సెంటర్ హోరెత్తింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహోన్నత శక్తి ఎన్టీఆర్ అని, ఆయన స్థాపించిన ఈ తెలుగుదేశంపార్టీ నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకుని ఒక మహా వృక్షంలా ఎదిగిందని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను పుణికిపుచ్చుకుని, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలే ఈ పార్టీకి అసలైన బలమని, వారి కష్టమే నేడు కూటమి విజయానికి పునాది అని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.



# కోదండ రాముని కల్యాణానికి పెళ్లి పెద్దలైన ఎస్పీ దంపతులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మార్చి 29:** శ్రీ కోదండ సీతారాముల వారి దివ్య కల్యాణ మహోత్సవంలో సతీ సమేతంగా తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో అత్యంత కన్నుల పండుగగా, కమనీయంగా శ్రీ కోదండ సీతారాముల వారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జిల్లా పోలీసులు నిర్వహించారు. స్థానిక జాంపేట రిజర్వు పోలీస్ లైన్ లో వేచి ఉన్న శ్రీ కోదండ సీతారాముల దివ్య కల్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, ఆయన సతీమణి లావణ్య వధూవరులుగా పీటల మీద కూర్చుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కల్యాణ క్రతువులను కనులారా వీక్షించడానికి తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ అధికారులు, రామాలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ముందుగా జిల్లా పోలీసు యంత్రాంగానికి, ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో కలిసి మెలిసి ఆనందంగా జీవించాలని మనసారా ఆకాంక్షించారు. శ్రీరాముడు సత్యం, ధర్మం, నీతికి చిహ్నం. రాముడు చూపించిన బాటలో నడవడం ద్వారా, మనం ఒక మంచి సమాజాన్ని నిర్మించగలమన్నారు. ఈ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎల్ చెంచి రెడ్డి, డీఎస్పీ (ఎస్ బీ) బీ రామకృష్ణ, జోనల్ డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ఘనంగా పండిత సదశ్యం



**పెదపూడి (మనసులో మాట) మార్చి 29;** అపర భద్రాద్రి క్షేత్రం గా ప్రసిద్ధి చెందిన పెదపూడి మండలం గొల్లలమామిడాడ కోదండ రామాలయంలో ఆదివారం పండిత సదస్సు అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త ద్వారంపూడి శ్రీ రామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి మీనా దంపతులు యజ్ఞకర్తలుగా అర్చకులు రేజేటి వెంకట కూర్మ రంగనాథచార్యులు రేజేటి వెంకట నరసింహాచార్యులు అధ్యక్షతన ఆరవెల్లి సుందర వీర రఘురామాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు పండిత సదస్యాన్ని నిర్వహించారు. కోదండ రామచంద్ర మూర్తి దివ్య కళ్యాణ వేడుకల్లో భాగంగా మహా పండిత సదస్సు, వరుణ్ దేవుడికి బూర్లు సమర్పణ తదితర వేడుకలను పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# బిసివై పార్టీ రౌతులపూడి మండల నూతన కార్యవర్గ ఎన్నిక

**- మండల అధ్యక్షుడుగా పంపన బోయిన శ్రీను**



**రౌతులపూడి, (మనసులో మాట)మార్చి 29:** బిసివై ప్రతిపాడు నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కమిటీ కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. రౌతులపూడి మండల బీసీవై పార్టీ అధ్యక్షుడిగా పంపన పోయిన శ్రీనునీ ఉపాధ్యక్షుడిగా పంపన పోయిన గోవిందు ను కార్యదర్శిగా పంపన పోయిన చల్లారావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతిపా నియోజకవర్గ బీసీవై పార్టీ కన్వీనర్ గొంప శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ఈ కమిటీలను ఏర్పాటు చేశామని, శివకుమార్ తెలిపారు. బీసీల అభివృద్ధికై పాటుపడుతున్న వ్యక్తి రామచంద్ర యాదవ్ అని గంప శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంపన బోయిన బాబురావు, పంపన బోయిన లోవరాజు, మరియు రౌతులపూడి మండల బిసివై పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనపర్తి నియోజకవర్గంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు



**అనపర్తి (మనసులో మాట) మార్చి 29:** నియోజకవర్గంలో వాడవాడలా పసుపుజెండా ఎగురవేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు యువనేత నల్లమిల్లి మనోజ్ నేతృత్వంలో రామవరం గ్రామంలో టిడిపి ఆవిర్భావ వేడుక ఘనంగా జరిగాయి. ముందుగా పసుపు జెండా ఎగురవేసిన మనోజ్ రెడ్డి అనంతరం అన్న ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన మనోజ్, టిడిపి కార్యకర్తలు, అనంతరం కర్రి జట్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ సభలో, ఉత్తమ కార్యకర్తలను సన్మానించిన మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# మార్చి 30 వ తేది న పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు...

## ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి... జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలి

**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** మార్చి 30వ తేదీన కాకినాడ జిల్లాలో పీజీఆర్ఎ, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాకినాడ కలెక్టరేట్ వివేకానంద కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు.

అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీఖఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చు.

# వాడవాడలా తెదేపా జెండా పండుగ భారీగా హాజరైన కార్యకర్తలు

- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యం
- 26 గ్రామాల్లో ఉత్సాహంగా జెండా పండుగ



**కాజులూరు (మనసులో మాట) మార్చి 29..** మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జెండా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. 26 గ్రామాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులు పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చావ్వాకుల నారాయణమూర్తి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. పార్టీ స్థాపన నుండి సామాన్య ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జెండా పండుగ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. గ్రామాల వారీగా నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

ఈ కార్యక్రమం ద్వారా పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని నాయకులు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామాలలో కేకు కట్ చేసి మిఠాయిలు శీతల పానీయాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి , సిరిపురం డి సీలు దాట్ల విజయ గోపాల రాజు, పేపకాయల బాబ్జి , కోలంక గ్రామ తెదేపా అధ్యక్షుడు దాట్ల బుచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ వనుశీ వీరబ్రహ్మం , మండల తెదేపా ఉపాధ్యక్షుడు మేడిశెట్టి పెద్ద , జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న
రెడ్డి శేషారావు, వల్లు అర్జునరావు, యూనిట్ ఇంచార్జ్ దంతులూరి వంశీ
నామ సూరిబాబు , బూరెల పెదకాపు నందికొల్ల రామం , గుబ్బల అర్జున్ వాసంశెట్టి రాంబాబు రాయుడు భాస్కరరావు భారీ ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రను చెరగనివ్వని టీడీపీ

- 45వ ఏట కొత్త దిశగా అడుగులు...
- నియోజకవర్గంలో ప్రతి గ్రామం, వార్డులో ఘనంగా ఆవిర్భావ వేడుకలు ...
- శతాబ్దం పాటు కొనసాగాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు...



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 29..** తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకుని 45వ ఏట అడుగుపెట్టడం చారిత్రాత్మక ఘట్టమని ఎన్నో రాజకీయ తుపాన్లను ఎదుర్కొని అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా క్యాడర్ బలం, నాయకత్వ దూరదృష్టితో పార్టీ నిలబడటం విశేషమని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి దంపతులు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ రూరల్ మండలంలోని వాకలపూడి, వలస పాకల, సర్పవరం ఎన్టీఆర్ కూడలి, ఎస్. అచ్యుతాపురం, 3వ డివిజన్, కొవ్వాడ, జిల్లా పరిషత్ సెంటర్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు,ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాకినాడ రూరల్, కరప మండలాల్లో ప్రతి గ్రామం, ప్రతి వార్డులో టీడీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. కార్యకర్తల ఉత్సాహం పార్టీ బలం మరింత పెంచిందన్నారు.ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై నాలుగున్నర దశాబ్దాల ప్రయాణం పూర్తి చేయడం సాధారణ విషయం కాదన్నారు. బలమైన జాతీయ పార్టీలే కాలానికి అనుగుణంగా మారలేక కనుమరుగవుతున్న సమయంలో టీడీపీ ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని నిలబడటం పార్టీ సిద్ధాంతాల బలం, కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా 2009 నుంచి 2014 వరకు, 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్షంలో ఉన్న కాలంలో ఎదురైన సవాళ్లు పార్టీని మరింత కట్టుదిట్టం చేశాయన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడును తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపించినా, కార్యకర్తలను వేధించినా టీడీపీ క్యాడర్ వెనక్కి తగ్గలేదని గుర్తు చేశారు. సమ్మెట దెబ్బలతో రాటుదేలినట్టుగా మరింత ఉత్సాహంతో పనిచేసి తిరిగి అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత కార్యకర్తలదేనన్నారు.పార్టీ స్థాపకుడు ఎన్టీఆర్ రాజకీయాల్లో కొత్త దారులు చూపారని కొనియాడారు. యువత, విద్యావంతులు, బీసీలు, దళితులకు ప్రాధాన్యమిస్తూ రాజకీయ సమీకరణాలను మార్చారని తెలిపారు. 1983లోనే విద్యావంతులకు పెద్దపీట వేసిన పార్టీ టీడీపీయేనని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన అనేక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. మహిళల సాధికారత, పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేసినట్లు గుర్తుచేశారు. రూ. 2కే బియ్యం, పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తి హక్కు, విద్యా-ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న పార్టీగా టీడీపీ నిలిచిందన్నారు. తెలుగుదేశం పార్టీ శతాబ్దం పూర్తయ్యే వరకు ఇలాంటి ఆవిర్భావ దినోత్సవాలను జరుపుకునే స్థాయికి చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డతీగల లో ఘనంగా 44 వ వసంతల వేడుక

- మండలాద్యాక్షుడు జర్త వెంకట రమణారెడ్డి



**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 29..** అడ్డతీగల మండలంలో తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జర్త వెంకటరమణారెడ్డి అధ్యక్షతన, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, మండల పార్టీ అధ్యక్షుడు జర్త వెంకటరమణారెడ్డి జండా ఆవిష్కరణ చేయగా, పార్టీ స్థాపించిన నాటి నుండి ఉన్న సీనియర్ కార్యకర్తలు , మలగపాటి ఆంజనేయులు రాజు, సత్తి సత్తిరెడ్డి, దొమ్మేటి అప్పారావు, లతో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల తో సత్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు, అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కోసం, పేదవాడికి కూడు, గుడ్డ, గూడు, కల్పించాలని మన తెలుగుజాతి అభ్యున్నతి కోసం, కృషి చేసిన మహా నాయకుడు అన్న నందమూరి తారక రామారావు అని, అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గాని, అభివృద్ధి సాధ్యం అయ్యిందంటే ఒక తెలుగుదేశం పార్టీ వలనేనని, తెలుగుదేశం పార్టీ, తెలుగు జాతి కోసం, తెలుగు వారి ఖ్యాతిని వ్యాప్తి చెందాల చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీ అని, తెలుగుదేశం పార్టీ, సిద్ధాంతాలు, క్రమశిక్షణకు కట్టుబడి ఉంటుందని, అంతా గొప్ప పార్టీలో సేవకులుగా ఉన్నందుకు మనమందరం గర్వపడాలని వక్తలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జర్త వెంకటరమణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వంక సతీష్ గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పుడిగి ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు, వడ్డీ రాంబాబు, శ్రీనివాస్ చౌదరి, మండల ఉపాధ్యక్షులు గొర్ల సాగర్, యూనిట్ ఇంచార్జ్ కామన కృష్ణమూర్తి, నాయకులు కేసనకుర్తి ఆనందరావు, జారగడ్డ మాణిక్యాలరావు,మేడిశెట్టి శ్రీను , చెక్క పండు వీరలక్ష్మి, చెక్క సత్యవతి, చెక్క వరలక్ష్మి,చింతోజీ బాపనమ్మ, బెస్రోజు మణిరాజు , బెస్రోజు వీరారెడ్డి, చదల రామకృష్ణ, నర్సి నాగమణి, నర్సి వీర్రాజు,
గ్రామ కమిటీ అధ్యక్షులు అన్నం అబ్బాయా రెడ్డి, చక్క వెంకటరమణ, గండేపల్లి రామకృష్ణ, బీరా బాలయోగి, సలమర్తి వీరపురెడ్డి, సింగోజి శ్రీను, బోన్ల ప్రభాకర్, బేలం సత్యనారాయణ,గ్రామ కమిటీ కార్యదర్శి సారపు రాజన్నా దొర, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వ్యాపార అభివృద్ధి తో పాటు సామాజిక సేవ లో లోకల్ బిజినెస్ నెట్వర్క్...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** లోకల్ బిజినెస్ నెట్ వర్క్ ఏర్పాటు చేసి సభ్యులు అంతా వారి వ్యాపార అభివృద్ధితోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.కాకినాడ మెయిన్ రోడ్ లో గల హోటల్ సరోవర్ పోర్టికో లో లోకల్ బిజినెస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో 4వ మెగా రక్తదాన శిభిరం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. సిరాజ్ అధ్యక్షత వహించగా కాకినాడ సిటి ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగాను, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ విశిష్ట అతిథిగాను, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి స్టేట్ చైర్మన్ వై.డీ. రామారావు గౌరవ అతిధిగా హాజరైయ్యారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే కొండబాబుకు ఎల్.బి.ఎన్. సభ్యులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రక్త దాన శిభిరాన్ని ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి ప్రారంబించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదాన శిభిరంలో పాల్గొన్న వారి నుండి రక్తం సేకరించారు. తొలుత డా.బాదం బాలకృష్ణ 91వ సారి రక్తదానం చేసి పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.ఈ కార్యక్ర మంలో బాగంగా సుమారు 108 మంది రక్తదానం చేయగా వారికి సిటి ఎమ్మెల్యే కొండబాబు సర్టిఫికెట్లు, జ్యూట్ బ్యాగ్ లను పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా అతిధులు ఎమ్మెల్యే కొండబాబు, వై.డి. రామారావు, డా.బాలకృష్ణ లు మాట్లాడుతూ లోకల్ బిజినెస్ నెట్ వర్క్ సభ్యులు అంతా వారి వారి వ్యాపారం అభివృద్ధి చేసుకుంటునే నగరంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం కార్యక్రమం లో పాల్గొన్న అతిధులను ఎల్.బి.ఎన్. సభ్యులు సాలువాలు కప్పి జ్ఞాపికలు బహుకరించి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ మార్కెటింగ్ కమిటి చైర్మన్ బచ్చు శేఖర్, టిడిపి నాయకులు అమన్ జైన్, దంగేటి సతీష్, ఎల్.బి.ఎన్. వైస్ ప్రెసిడెంట్ ఎ.వి.వి. సతీష్ కుమార్, సెక్రటరీ అంకిత్ జైన్, జాయింట్ సెక్రటరీ సామా సూర్య, ట్రెజరర్ సత్యం, డైరెక్టర్స్ అంకుర్ సురానా, వికీ జైన్.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా టీడీపీ...

- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



**కాకినాడ (మనసులో మాట ) మార్చి 29..** స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982లో తెలుగువారి ఆత్మగౌరవం లక్ష్యంగా స్థాపించిన తెలుగుదేశం పార్టీ భారత రాజకీయాలకు కొత్త దిశను చూపిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. రాజకీయం అంటే సేవ అనే భావజాలంతో సామాన్య ప్రజలకు దగ్గరైన టీడీపీ కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిందన్నారు. ఆదివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా పరిషత్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం వరకు నడుచుకుంటూ వెళ్లి, కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మరోసారి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు మాట్లాడుతూ, 44 ఏళ్ల ప్రస్థానంలో టీడీపీ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఎన్టీఆర్ సంక్షేమ కార్యక్రమాలు సామాజిక చైతన్యానికి నాంది పలికాయని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అవసరాన్ని ముందుగానే ప్రతిపాదించిన ఆయన దూరదృష్టిని కొనియాడారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు ఈ వారంలో ముందుకు వచ్చే అవకాశముందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తలతో కుటుంబ భావన బలపడు తోందన్నారు. భవిష్యత్తులో శాసనసభ స్థానాల పెంపుతో యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీలు పెరబత్తుల రాజశేఖర్, కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ టీడీపీ సామాన్య ప్రజల కోసం ఏర్పడిన పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ దూరదృష్టితో సాధారణ వ్యక్తులను ఎమ్మెల్యేలుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్, పెరికి కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి బద్రి, నాయకులు గుణం చంద్రమౌళి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, రామదేవ్ సీతయ్య దొర, సుంకర పావని, వి వై దాసు, సరిపల్లి రాజేష్, బోళ్ళ కృష్ణమోహన్, సాయి తేజ తదితరులు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బాలా త్రిపుర సుందరి అమ్మవారి ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 29..** కాకినాడ నగరంలో పేరుగాంచిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం మహోత్సవం ఆదివారం సాయంత్రం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంలు హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చైర్మన్గా గ్రంధి నారాయణరావు (బాబ్జి), సభ్యులుగా చిట్టిపెద్ది రాంకుమార్, చొల్లంగి ఉమా శ్రీదేవి, చింతా కామేశ్వరరావు(హాజరు కాలేదు), నల్లూరు తులసి, సుందరపల్లి సత్తిబాబు, తుమ్మల సునీత, తంగెళ్ల రామ్మోహన్రావు, సీకోటి అప్పలకొండ, బిరుదా వీర ప్రభావతి, చక్క సునీతలతో ఈవో ఉండవల్లి వీర్రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా కార్యక్రమాలకు అయ్యే ఖర్చులు, విశిష్ట పూజా పర్వదినాలు, ఆదాయ ఖర్చు వివరాలను వెల్లడించారు. ఈ పాలకమండలి రెండేళ్ల పాటు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు ఇబ్బందులు లేకుండా తన బాధ్యతను నిర్వహిస్తానని చైర్మన్ బాబ్జి చెప్పారు. వనమాడి, పేరాబత్తులలు మాట్లాడుతూ ఆలయ ఆస్తులను కాపాడి పాలక మండలి సభ్యులు బాధ్యతతా నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చు శేఖర్, తలాటం సత్య, మల్లిపూడి వీరు, ఆట్ల సత్యనారాయణ, వై మాలకొండయ్య, పైడా కృష్ణ మోహన్, ఎక్స్ అసిఫియో చెరుకూరి సుబ్రమణ్య శర్మ, గట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెడపర్తి కాలుష్య మిల్లులపై మాజీ ఎమ్మెల్యేకు వినతిపత్రం

## ప్రజల పక్షాన నిలుస్తా పెడపర్తి గ్రామ కాలుష్య సమస్యపై సత్తి సూర్యనారాయణ రెడ్డి హామీ



**వనపర్తి (మనసులో మాట) మార్చి 29:** అనపర్తి మండలం పెడపర్తి గ్రామస్తులు తమ గ్రామంలో విస్తరిస్తున్న రైస్ మిల్లుల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ఇప్పటికే ఉన్న రెండు రైస్ మిల్లుల నుండి వెలువడే వ్యర్థ జలాలు, రసాయనాల వల్ల సాగు భూములు పాడవుతున్నాయని, భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు క్యాన్సర్, అస్తమా వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, శబ్ద కాలుష్యం వల్ల పశువులు కూడా రోగాల బారిన పడుతున్నాయని పేర్కొన్నారు. పాత మిల్లుల ఇబ్బందులకు తోడు, నిబంధనలకు విరుద్ధంగా మూడవ మిల్లు నిర్మాణానికి ప్రయత్నాలు జరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కొత్త మిల్లుకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవాలని కోరారు.

ఈ విషయం పై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి స్పందిస్తూ పెడపర్తి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, సాగు భూముల విధ్వంసం అత్యంత ఆందోళనకరమని ఇప్పటికే ఉన్న మిల్లుల కాలుష్యంతో గ్రామం అల్లాడిపోతుంటే, కొత్తగా మరో మిల్లుకు అనుమతులు ఇవ్వడం అంటే ప్రజలను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడమేనని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో గ్రామస్థులకు అండగా ఉంటానని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా, పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కి సాగించే ఇటువంటి నిర్మాణాలను ఏమాత్రం సహించబోమని సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లమిల్లి కాంతమ్మ అమ్మిరెడ్డి, తమలంపూడి సత్యనారాయణ రెడ్డి, మేడపాటి బుల్లబ్బాయి రెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి, సత్తి వెంకట రెడ్డి, పులగం సూర్రెడ్డి, సత్తి సత్తి రెడ్డి, సత్తి శివ రెడ్డి, పడాల మాసర్రెడ్డి, మండా వెంకట రెడ్డి, కర్రి వెంకట రెడ్డి, సత్తి తాతా రెడ్డి, మండా సూర్రెడ్డి, కర్రి వెంకట రెడ్డి, కర్రి లక్ష్మీనారాయణ రెడ్డి, మేడపాటి తాతా రెడ్డి, సత్తి వీర్రెడ్డి, సత్తి శ్రీనివాస రెడ్డి, పులగం సూర్రెడ్డి, పులగం ప్రసాద రెడ్డి పాల్గొన్నారు.

# సిబియం చర్చిలో ఘనంగా మట్ల ఆదివారం వేడుకలు



**కోటనందూరు( మనసులో మాట) మార్చి 29..** కోటనందూరు సిబియం చర్చిలో మట్ల ఆదివారం వేడుకలు సంఘ ప్రెసిడెంట్ అడ్డాల నాని బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ పిల్లలు ఈత మట్టలను పూలతో అలంకరించి వీధులలో దావీదు కుమారునకు జయం జయం అంటూ నినాదాలతో గ్రామ వీధులలో తిరిగారు. అనంతరము జరిగిన ఆరాధనలో సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం మరిడియ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎరుషలేము లోనికి రాజుగా విజయోత్సవంతో ప్రవేశించిన రోజు అని, ప్రజలు ఖర్జూరం మట్టలతో హోసన్నా అని పాడుతూ ఆయనకు స్వాగతం పనికిరోజని, ఇది వినయం, విజయం, మరియు విమోచనకు చిహ్నమని, మన హృదయాలలో యేసు విమోచనకు చిహ్నమని మన హృదయాలలో యేసును రాజుగా ఆహ్వానించిన రోజని, శ్రమల వారానికి సిద్ధపడే పవిత్ర దినముగా చేసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి బి సి ఎన్ సి గోదావరి అసోసియేషన్ సలహా కమిటీ సభ్యుడు నందిక జాన్ విక్టర్, సంఘ సెక్రటరీ తొమ్మండ్ర సత్తిబాబు, ట్రెజరర్ నందిక చిన్న సత్యనారాయణ, గరిసింగు రమేష్, పూతే నాని, కొరుప్రోలు కన్నబాబు, యిజ్జిం రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

- వవ్వేరు బ్యాంకు సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి శంకుస్థాపన
- టిడిపి ఆవిర్భావం నుంచి కష్ట పడ్డ సీనియర్ కార్యకర్తలకు సన్మానం.
- పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తలకు మెమెంటోల ప్రధానం
- కార్యకర్తలసమష్టి  కృషి ఫలితమే 54 వేల ఓట్ల మెజారిటి
- కష్ట కాలంలో పార్టీ జెండా మోసిన ఏ కార్యకర్తకు అన్యాయం జరగదు
- కార్యకర్తలకు ఏ సమస్య వున్నా నా దృష్టికి తీసుకురండి
- నాడు ఎన్టీఆర్ పునాది వేస్తే తెలుగుదేశం పార్టీకి వ్యవస్థాగత రూపం యిచ్చింది మాత్రం చంద్రబాబు నాయుడు
- వారసత్వం అంటే ఆస్తులు పంచుకోవడం కాదు తాత, తండ్రుల ఆశయాలు సాధించడం అని నిరూపించారు యువనేత లోకేష్ - టీడీపీ 44 వ ఆవిర్భావ వేడుకలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 29):** తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రస్థానానికి 44 ఏళ్లు పూర్తయ్యాయన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని వవ్వేరు సహకార బ్యాంకు సమీపంలో ఆమె తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కెవిఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆమె టిడిపి ఆవిర్భావం నుంచి కష్ట పడ్డ సీనియర్ కార్యకర్తలకు సన్మానం చేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తలకు మెమెంటోల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మార్చి 29 1982 తెలుగు జాతి చరిత్రను మలుపు తిప్పిన రోజుగా అభివర్ణించారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో ఎన్టీఆర్ గారు సృష్టించిన ఆరు అక్షరాల ప్రభంజనం నేటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందనన్నారు.

పేదల కోసం 2 కిలో బియ్యం, పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారిదేనన్నారు. నాడు ఎన్టీఆర్ పునాది వేస్తే టిడిపికి వ్యవస్థాగత రూపం ఇచ్చి 30 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఐటి నిపుణులుగా తెలుగు వారు వున్నారంటే చంద్రబాబు నాయుడు విజన్ వల్లే సాధ్యమైందన్నారు. పార్టీని నెక్స్ట్ జనరేషన్‌కు అనుసంధానం చేయడంలో యువనేత నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రశంసించారు. వారసత్వం అంటే ఆస్తులు పంచుకోవడం మాత్రమే కాదని ప్రజలకు మేలు చేయాలన్న తాత, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అని లోకేష్ గారు నిరూపించారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా యువనేత లోకేష్ గారు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారని ప్రశంసించారు. అధికారంలో ఉన్నా లేకున్నా పసుపు జెండాను గుండెలకు హత్తుకున్న ప్రతి కార్యకర్త సేవలను పార్టీ గుర్తిస్తుందని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేరుగా తననుసంప్రదించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరినీ అండగా ఉండి ఆదుకుంటానాని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు కార్యకర్తలకు భరోసా యిచ్చారు. టిడిపి స్థానికంగా ఎన్ని గ్రూపులున్నా పార్టీ సత్తా చాటి చెప్పే సమయం ఆసన్నమైతే తామంతా ఒకే కుటుంబం అన్న ఐకమత్యం తెలుగుదేశం కార్యకర్తలలో గత ఎన్నికల సందర్భంగా చూశానన్నారు. కార్యకర్తల సమిష్టి కృషి ఫలితంగానే తానూ 54 వేల మెజారిటీతో విజయం సాధించగలిగానన్నారు. తెలుగుదేశం పార్టీకి పుట్టినిల్లు లాంటి కోవూరు నియోజకవర్గంలో టిడిపి వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ విగ్రహం లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు పట్టణాలలో త్వరలోనే విగ్రహ నిర్మాణాలు పూర్తి చేసి టిడిపి అధినేతలు చంద్రబాబు నాయుడు, లోకేష్ గార్లతో ప్రారంభోత్సవం చేయిస్తామన్నారు. నాయకులు కార్యకర్తలు పార్టీ పట్ల నిబద్ధతకు సంబంధించి నాయకులు మరియు కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.



## కడప నగరంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు..

**- పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

**కడప (మనసులో మాట )మార్చి 29:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప నగరంలోని ఎన్టీఆర్ కూడలిలో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి గారు పాల్గొన్నారు. ముందుగా టీడీపీ పార్టీ పసుపు జెండాను ఆవిష్కరించి, అనంతరం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పార్టీ వ్యవస్థాపకులు శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉత్తమ కార్యకర్తలను ఈ వేదికపై శ్రీనివాసరెడ్డి గారు, మాధవి గారు ఘనంగా సన్మానించి అభినందించారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ, భవిష్యత్తులో మరింత బలోపేతం కావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.





## టీడీపీ స్థాపనతోనే తెలుగుజాతికి గుర్తింపు

సర్వేపల్లి మనసులో మాట ( మార్చి 29) తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే తెలుగుజాతికి గుర్తింపు వచ్చిందని వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షుడు కట్టమరెడ్డి రాధాకృష్ణారెడ్డి తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం లోని తోటపల్లి గూడూరు ముత్తుకూరు పొదలకూరు మనుబోలు మండలాలలో ఆదివారం టిడిపి44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆయా గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జెండా ఆవిష్కరించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి పంచారు.

ఈ సందర్భంగా వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం, అణగారిన వర్గాలకు అండగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించి 44 సంవత్సరాలైందన్నారు.

ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించి రాష్ట్ర రాజకీయాలనే కాకుండా జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ

నాడు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశానికి దిక్సూచిగా మారాయి. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెపితే, చంద్రబాబు నాయుడు తెలుగువారి మేధస్సును ప్రపంచానికి పరిచయం చేశారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీని మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రియతమ నేత నారా చంద్రబాబు నాయుడు గారు ముందుకు తీసుకెళుతున్నారు

యువగళం పాదయాత్ర చేపట్టిన మన యువనేత నారా లోకేష్ గారు ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని ఎన్టీఆర్ స్ఫూర్తితో నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు అందిస్తున్నారు

కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రావూరు పద్మనాభ నాయుడు, ఈపూరు సుబ్బారెడ్డి, బుడుగుంట రామకృష్ణ రెడ్డి, మందల మోహన్ రావు, ఖాయ్యుమ్ ఖాన్, ఈపూరు శరత్ నాయుడు, బాబుల్ రెడ్డి. లగుంపాని వెంకయ్య నాయుడు, మందల మణి, ఈదర శ్రీనివాసులు, ఆస్తోటి నాగరాజు, దొడ్ల అశోక్, యనమల రాజేంద్ర, ఎల్లసిరి జగదీశ్ రెడ్డి, సండి రమణయ్య, గంటా బాబు, చినబాబు, మీసాల సురేంద్ర, చల్లా రమణయ్య, సమాధి వంశీ, దొడ్డక మురళి, రఫీ మొదలైన వారు ఉన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, సామాన్య ప్రజల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ

- పలమనేరులో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 44 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- జెండాను ఆవిష్కరణ ఎన్టీఆర్ విగ్రహనికి పూజలు, కేక్ కటింగ్, అన్నదానం, నాయకుల సన్మానం, జూమ్ మీటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పలమనేరు మార్చి 29( మనసులో మాట) :** తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం, సామాన్య ప్రజల హక్కుల, వారి అభివృద్ధి కోసం ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం అని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మార్కెట్ యార్డ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం వారి కేకును కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ....... 1982లో ఒక కొత్త రాజకీయ ఉద్యమానికి ఎన్టీఆర్ నాంది పలికారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని రక్షించడానికి ఒక శక్తివంతమైన పార్టీని ఆయన స్థాపించారని ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తెలుగు నాట ఒక సామాజిక విప్లవానికి దారి తీసిందని తెలిపారు. రాజకీయాలు కేవలం అధికారం కోసం కాదు, ప్రజల సేవ కోసం అని నిరూపించేలా 44 ఏళ్లుగా ఎన్నో సంక్షోభాలను అవకాశాలుగా మల్చుకొని టిడిపి రాణిస్తోందని వివరించారు. సంక్షేమ పథకాలను మొట్టమొదటి పరిచయం చేసి పేదలు, రైతులు, మహిళలు, యువత అందరి సంక్షేమాన్ని చూరగొన్న పార్టీ టీడీపీ అన్నారు. నాడు ఎన్టీఆర్ ఆశయ సాధనకు అనుగుణంగా నేడు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ లు పార్టీ అభివృద్ధి, సాంకేతికత, ఔద్యోగిక వికాసం, రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో తెలుగు రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నో సవాళు ,, ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా, తమ పార్టీ తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి అవిరామంగా కృషి చేస్తోందని

ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే తెలుగుదేశం అంటే కేవలం ఒక పార్టీ కాదని ఇది తెలుగు జాతి ఆత్మగౌరవం, సంక్షేమం అభివృద్ధి యొక్క ప్రతీక అని కార్యకర్తలు గుర్తించుకోవాలన్నారు. అందరూ కలిసి, ఎన్టీఆర్, ఆదర్శాలను, చంద్రబాబు నాయుడు దూరదృష్టిని ముందుకు తీసుకెళ్లాలని తెలుగు రాష్ట్రాలను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టెందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీకి సేవలందించిన పలు సీనియర్ నాయకులు తో పాటు యువ నాయకులను ఆయన సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ, మండల, గంగవరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్లకూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గూడూరు (మనసులో మాట )మార్చి 29:** గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మరియు మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ గారి సూచనల మేరకు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. చిల్లకూరు మండలం కేంద్రంలోని దర్గా సెంటర్ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ 44.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, చిల్లకూరు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొండా రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ పంది ధనుంజయ గౌడ్, బీసీ నాయకులు  దాసరి రాంప్రసాద్ యాదవ్, బెల్లంకొండ రాజేంద్ర, సోమశేఖర్ (శివ ) శేషు రెడ్డి, వినోద్, నవీన్, గంగాధర్, వెంపులూరు శ్రీనివాసులు, శ్రీహరి, బలరామయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ప్రాణహాని గుంతపై అధికారుల నిర్లక్ష్యం - ప్రజల ఆగ్రహం



**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 29):** నెల్లూరు జిల్లా గూడూరు రెండో పట్నం గాంధీనగర్ 2వ వార్డు పరిధిలోని నాయి బ్రాహ్మణ కాలనీలో ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలంలో గతంలో తవ్వబడిన ఒక గుంత ప్రస్తుతం ప్రాణహానికరంగా మారి స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. సుమారు 15 సంవత్సరాల క్రితం కావలి హరిబాబు తండ్రి ఆదిశేషయ్య అనే వ్యక్తి లెట్రిన్ నిర్మాణం కోసం ఈ గుంతను తవ్వించినట్లు కాలనీవాసులు తెలిపారు. అయితే ఆ స్థలానికి సంబంధించి ఇంటి పట్టాలు లేకపోవడంతో నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఫలితంగా గుంత అలాగే ప్రమాదకరంగా మిగిలిపోయింది. కాలక్రమేణా ఈ గుంతలో చెత్త, మురుగు నీరు చేరి మరింత ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే ఈ గుంతలో వీధి కుక్కలు, పందులు పడిపోయి మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఆడుకునే ప్రాంతం కావడంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వారు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ గుంత కనిపించకపోవడం వల్ల ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు కావలి హరిబాబు తండ్రి ఆదిశేషయ్యను గుంతను పూడ్చివేయాలని కోరినప్పటికీ, ఆయన స్పందించకపోవడంతో పాటు ప్రశ్నించిన వారిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం ఆవు ఈ గుంటలో పడి ప్రమాది స్థితిలో ఉన్నది అంతేకాకుండా అధికారులకు ఫిర్యాదు చేసిన వారిపైనా దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇది ప్రభుత్వ భూమి కావడంతో, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని, గుంతను తక్షణం పూడ్చివేసి ప్రజలకు రక్షణ కల్పించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోయిన తరువాత స్పందించడం కంటే ముందస్తు చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ గుంత గూడూరు పట్టణంలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.



## పేదల పక్షాన నిలబడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ

**- జిల్లా కార్యదర్శి అరిగెల సాయి**



**నెల్లూరు బ్యూరో, మనసులో మాట (మార్చి 29) :** గడపగడపకు సిపిఐ కార్యక్రమంలో భాగంగా శనివారం నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుంచి ఏసీ విగ్రహం వరకు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న పార్టీ ఏదైనా ఉందంటే అది కమ్యూనిస్టు పార్టీని అటువంటి కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ). కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ముఖ్యంగా కేంద్రంలోని బిజెపి కూటమి కార్మిక వ్యతిరేక విధానాల ద్వారా కార్మికుల హక్కులను కొనవస్తుందని రైతులకు అన్యాయం చేస్తుందని రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం కూడా జిల్లాలో రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఈరోజు రైతుల ధాన్యాన్ని అమ్ముకోలేక దళారులకు అమ్ముకొని సమయానికి డబ్బులు అందగా నానాయాతన పడుతుంటే ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు ఉందని ఆయన విమర్శించారు అదేవిధంగా జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అది ఒక డూప్ క్యాలండర్ గా ఉన్నదని అరిగెల సాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు జిల్లా కార్యవర్గ సభ్యురాలు కే వినోదమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ మహిళా సంఘం నగర కార్యదర్శి సోఫియా, నగర మహిళాసంఘం నాయకురాళ్లు సాయి లత, నగర సిపిఐ నాయకులు రేవంత్, ఖాదర్బాషా , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి తల్లు సీనయ్య, లతోపాటు మహిళా సంఘం సిపిఐ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



# అమరావతిపై కూటమినేతలు చేస్తున్న అసత్య ప్రచారాలు

## - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం మార్చి 29 (మనసులో మాట)..** రాష్ట్రంలోని అమరావతిపై కూటమినేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధానికి వైయస్సార్ పార్టీ ఎప్పుడు కూడా వ్యతిరేకము కాదు అని, టిడిపి వారు రాజధాని పేరుతో చేస్తున్న భూ దందాకు మాత్రమే వైయస్సార్ పార్టీ వ్యతిరేకమని వారు స్పష్టం చేశారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై నిరంతరము వైయస్సార్ పార్టీ పోరాటం చేసి తీరుతుందని వారు సవాల్ విసిరారు. చంద్రబాబు అండ్ కో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రాజధాని అమరావతి వేదిక అయిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకేమో మంచి ప్లాట్లు చూపిస్తారని, అదే వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులకు మాత్రం కంప్యూటర్లో తప్ప చూపించుకున్న మోసం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుని ప్రశ్నించారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం అమరావతిని శాసన రాజధానిగా ఏర్పాటు చేసి అభివృద్ధిని వికేంద్రీకరించే విధంగా చర్యలు చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పదేళ్ల క్రితం రాజధాని రైతుల నుండి ల్యాండ్ పోలింగ్ ద్వారా 33 వేల ఎకరాల కు పైగా భూసేకరణ చెరిపి ఒక్కటంటే ఒక్కటి కూడా శాశ్వత నిర్మాణాలు చేయకుండా తాత్కాలిక నిర్మాణాలతో కేంద్ర ప్రభుత్వ నిధులను దొడ్డిదారి పట్టించారని మండిపడ్డారు. తనకు అనుకూలమైన కాంట్రాక్టర్ల కంపెనీలకు దోచిపెట్టడం నిజము కాదా అని వారు మరోసారి ప్రశ్నించారు. అంతేకాకుండా 20 వేల ఎకరాల భూ సేకరణకు సిద్ధమవడం చూస్తే చంద్రబాబు ధన దాహం తప్ప అభివృద్ధి బాట ఏది కనబడటం లేదని వారు స్పష్టం చేశారు. సాధారణంగా రింగ్ రోడ్డు కిలోమీటర్ కు 22 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తారని, అదే రాజధాని లో మాత్రం రింగురోడ్డు కిలోమీటర్ కి 175 కోట్లతో నిర్మించడం ద్వారా ఎంత అవినీతి జరుగుతోందో ప్రజలకు తెలుస్తోందని తెలిపారు. చంద్రబాబు పాలనను రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని, వచ్చే 2029 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీకు పట్టం కడతారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలించిన హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇది రాష్ట్ర ప్రజలు కూడా గుర్తించడం జరిగిందని, ఇప్పుడున్న ఎన్డీఏ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన తూతూ మంత్రంగా అభివృద్ధి చేస్తూనే తప్ప శాశ్వతంగా చేయడం లేదని వారు తెలిపారు. ప్రజల సమస్యలపైనే వైయస్సార్సీపి పార్టీ పోరాటం చేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# మహిళా పారిశ్రామికవేత్తల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి




**పలమనేరు మార్చి 29 (మనసులో మాట):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న మహిళా పారిశ్రామికవేత్తల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపంజాణి మండలం శివాడి గ్రామానికి చెందిన గ్రామ సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు రామ్మూర్తి, ధనంజయ,ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం నిధులతో హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో (ఎం ఎస్ ఎం ఇ ) మినిస్ట్రీ ఆఫ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వారి ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో మహిళలను పారిశ్రామిక రంగంలోకి రాణించడానికి అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లోని రాయలసీమ జిల్లాల్లో 1.500 మంది మహిళలకు పారిశ్రామిక రంగంపై శిక్షణ తరగతుల నిర్వహించి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్యతరగతి, ముఖ్యంగా ఎస్సీ ,ఎస్టీ కులాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఇలాంటి శిక్షణ తరగతుల ద్వారా చైతన్యం తీసుకురావాలని అనుమతులు ఇచ్చిందన్నారు. శిక్షణ పొంది సర్టిఫికెట్లు తీసుకున్న మహిళలకు ఎం ఎస్ ఎం ఇ సంస్థ వారు అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకులు ద్వారా పరిశ్రమకు సంబంధించిన రుణ సదుపాయం కోసం ప్రయత్నిస్తారన్నారు. గ్రామ సేవా సమితి కూడా అదే సంకల్పముతో గ్రామీణ, పట్టణ మహిళలకు శిక్షణ ఇప్పించి పారిశ్రామిక రంగంలో నడిపించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ సౌజన్యంతో పలమనేరు టౌన్, రూరల్ మండలం, పంజాని, గంగవరం, యాదమరి, నగిరి, కార్వేటి నగరం, బైరెడ్డిపల్లి, చిత్తూరు ప్రాంతాల్లో ఎక్కువ శాతం శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో గ్రామ సేవా సమితి ద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇటువంటి ఉచిత శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకొని పరిశ్రమలు ద్వారా ఆర్థికవేత్తలుగాఎదగాలని పిలుపునిచ్చారు.

# శిల్పకళా రంగంలో జక్కన్న సేవలు అపూర్వమైనవి

## - కళా రత్న హంస పురస్కార గ్రహీత జక్కన్న అభినందన సత్కారం



**పలమనేరు మార్చి 29 ( మనసులో మాట):** కవి,శిల్పి శ్రీ తొండవాని పురుషోత్తమయ్య (జక్కన్న) ఉగాదిసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారిచే కళా రత్న హంస పురస్కారం అందుకొన్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం పలమనేరు రచయితల సంఘం, తెలుగు సాహిత్య సంస్కృతిక సమితి, చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా రచయితల సమాఖ్య సమన్వయకర్త పలమనేరు బాలాజి మాట్లాడుతూ.... శిల్పకళా రంగంలో 6 దశాబ్దాలకు పైగా ఆయన నిర్విరామమైన కృషిని కొనసాగించడం అపూర్వమైన విషయం అని కొనియాడారు. తెలుగు సాహిత్య సంస్కృతి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు మాట్లాడుతూ.... జక్కన్న సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన కళా రత్న హంస పురస్కారాన్ని ఇవ్వడం చిత్తూరు జిల్లాకే గర్వకారణం అని తెలిపారు.పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్.మాధవ్, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యదర్శి పుష్ప,రచయితలు డి. కుమారస్వామి రెడ్డి, బి చంద్రశేఖరయ్య, శ్రీపురం సీతారామయ్య, జొన్నవిత్తుల శ్రీ రామచంద్రమూర్తి, నరేంద్రబాబు, డాక్టర్ గన్నవరం శ్రీదేవి, మేదరమెట్ల చక్రధర్ నాయుడు,ఆర్టీసీ జి.శ్రీనివాస, తొండవాని సురేంద్రనాథ్, తొండవాని గోపీనాథ్, శ్రీనివాస,రాంబాబు, టీఎస్ కోమల, యశ్వంత్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఇంటి పన్ను వసూలులో మున్సిపల్ అధికారుల ద్వంద వైఖరికి నిరసనగా రేపు ఉదయం 10 గంటలకు కడప ప్రెస్ క్లబ్ లో జరుగు

# రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

## - గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి




**కడప (మనసులో మాట )మార్చి 29:** కడప జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు జమ్మలమడుగు పులివెందుల ఎర్రగుంట్ల మైదుకూరు కమలాపురం బద్వేలు మున్సిపాలిటీలలో పన్నుల బకాయిలు వందల కోట్లకు చేరుకున్నాయని, వసూలు చేయడంలో మున్సిపల్ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని అదే సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలు 2వేలు పన్ను చెల్లించడానికి వారం ఆలస్యమైనా మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటి వద్ద కొచ్చి ఫైనాన్స్ కంపెనీల కంటే అద్వానంగా యజమానికి నోటీసు ఇచ్చినట్లు ఫోటో తీసి నానా రభస చేస్తూ సంపన్న వర్గాలకు ఒక న్యాయం, సామాన్యులకు మరో విధమైన న్యాయం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కడప

684 మంది, బద్వేల్ 148, పులివెందుల 106, జమ్మలమడుగు 71, ప్రొద్దుటూరు వందల 568, కమలాపురం 8, ఎర్రగుంట్ల 13, మైదుకూరు 53 మంది 50,000 పైబడి 85 లక్షల వరకు పన్ను బకాయిలు ఉన్నవారి అసెస్మెంట్ నెంబర్లు, బకాయిల వివరాలు ఇచ్చారన్నారు. ఇందులో రాజకీయ నాయకులు ముఖ్యంగా అధికార ప్రతిపక్ష నాయకులు వారి సంస్థలు వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు వైద్య సంస్థలు పారిశ్రామిక సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థలు లక్షలలో బకాయిలు ఉన్నాయని బకాయిలు కూడా ఒక సంవత్సరము రెండు సంవత్సరాలు చెల్లించని వారు కాదని, 2015 నుండి 2025 వరకు 10 సంవత్సరాల పాటు చెల్లించని వారిని మొండి బకాయిలు అనుకోవాలా లేక ఎగవేత దారుల జాబితాలో ఉన్నారో అధికారులే చెప్పాలన్నారు. కడపలో శేషయ్యగారి పల్లె వద్ద మౌలానా మైనారిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ 72,35,540, మదీనా ఇంజనీరింగ్ కాలేజీ 85, 95,096, ఊటుకూరు వద్ద బి రాజేశ్వర్ రెడ్డి 3992652, మోచంపేటలో శ్రీ రామకృష్ణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 5440998, చెముమియా పేటలో పి గంగిరెడ్డి 47,01278 లక్షలు, పులివెందులలో గోవిందరాజ టెక్స్టైల్స్ 69 లక్షలు, జేఎన్టీయూ 60 లక్షలు, జమ్మలమడుగులో ఏరియా ఆసుపత్రి 28 లక్షలు, ఆర్ డి ఓ ఆఫీస్ 10 లక్షలు, ప్రొద్దుటూరు విజయలక్ష్మి అండ్ సత్యనారాయణ మైదుకూరు రోడ్డు 7567086 వి సుబ్బారెడ్డి 17 లక్షలు, ముల్లా చిన్న అలీ బేగం 14 లక్షలు, కమలాపురం మైదుకూరు ఎర్రగుంట్ల బద్వేలు లో వందల సంఖ్యలో రెండంకెల లకారాలలో బకాయిలు ఉన్నాయని దాదాపు జిల్లావ్యాప్తంగా వందల కోట్లు బకాయిలు ఉన్నట్లు వారు వెల్లడించారు. వీళ్ల నుండి వసూలు చేయడానికి ఏ శక్తులు అడ్డం వస్తున్నాయి ఏ చట్టం వీరిని అడ్డుకుంటుంది సామాన్యులకు వర్తించిన చట్టాలు వీరికి చుట్టాలుగా మారిపోతున్నాయా అని వారు నిలదీశారు. స్థానిక సంస్థల ఏర్పాటు ఉద్దేశం స్వయం పరిపాలన దిశగా అడుగులు వేసేందుకు స్థానిక ప్రజలు స్థానిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఉద్దేశించిన మున్సిపాలిటీలు ప్రజల నుండి వసూలు చేసే పన్నులను తిరిగి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు రోడ్లు కాలువలు వీధిలైట్లు తాగునీటి వసతికి ఖర్చు చేసేందుకు పాలకవర్గానికి ప్రజలకు జవాబు దారితనంతో పనిచేయాల్సిన అధికార యంత్రాంగం ఏమి చేస్తున్నారని వారు ప్రశ్నించారు. సంపన్న వర్గాల నుండి రావలసిన లక్షల పన్నుల బకాయిలు వసూలు చేయడానికి చేతగాని ప్రభుత్వ యంత్రాంగం సామాన్యులపై ప్రతాపం చూపి వసూలు చేయడానికి ఏమి హక్కు ఉన్నదని వారు నిలదీశారు. లక్షల బకాయిలను వసూలు చేయకుండా సామాన్య పేద మధ్యతరగతి వర్గాలపై ఒత్తిడి చేసి వసూలు చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని వారు హెచ్చరించారు. పన్నుల బకాయిలపై ప్రజాక్షేత్రంలో పాలకవర్గం ప్రభుత్వ యంత్రాంగం యొక్క వైఖరిని ఎండగట్టేందుకు వీధి పోరాటాలు చేస్తామని మరోవైపు మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా మురికివాడల అభివృద్ధికి ప్రజల యొక్క జీవన ప్రమాణాలను పెంచేందుకు ఉపాధి శిక్షణా నైపుణ్యం వంటి వాటిపై దృష్టి సారించకుండా అభివృద్ధి నిరోధక శక్తులుగా మారిన మున్సిపాలిటీలపై న్యాయపోరాటానికి సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అనుమతి లేని నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతుంటే అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపించారు.



# అన్ని దానాల్లో.. రక్తదానం గొప్పది

## ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ లో మెగా రక్తదాన శిబిరం

**కోట, మనసులో మాట (మార్చి 29):** అన్ని దాన్లో కెల్లా రక్తదానం గొప్పదని మెడిపల్స్ రక్త నిధి కేంద్రం మేనేజర్ ఎం. సురేష్ అన్నారు. ఆదివారం కోట మండలం చండోడు గ్రామంలోని ఎం వి రావు ఫౌండేషన్ కార్యాలయంలో ఎం.వి రావు ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరాన్ని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నేరం సురేందర్ రెడ్డి మేనేజర్ ఎం సురేష్ ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ ప్రారంభించారు. ఒకరు రక్తదానం చేసిన ఎడల మరొకరికి ప్రాణదానం అవుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకొని రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని రక్షించాలని వారు కోరారు. ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతివారం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎందరో ప్రాణాలు కాపాడుతున్నారని వారు కొనియాడారు. అనంతరం గూడూరు మెడికల్ రక్తనిధి కేంద్రం ద్వారా రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి గూడూరు మెడిపల్స్ రక్షణ కేంద్రం మేనేజర్ ఎం సురేష్, శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నీలం సురేందర్ రెడ్డి, రక్త దాతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం



**గూడూరు, మనసులో మాట (మార్చి 29):** సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో అన్నా నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం గూడూరు టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పార్టీ జెండాను ఎగురవేశారు నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు సీనియర్ పార్టీ నాయకులను సన్మానించారు నాయకులతో కలిసి ఎమ్మెల్యే సహబంతి భోజనం చేశారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తయిందని నందమూరి తారకరామారావు పార్టీని స్థాపించి అనేకమంది విద్యావంతులకు రాజకీయాల్లో అవకాసం కల్పించారని గుర్తు చేశారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు రెండు రూపాయలకే కిలో బియ్యం మహిళా యూనివర్సిటీ ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు ఈ సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి ,బిల్లు చెంచురామయ్య ,శ్రీనివాసులు ,వెంకటేశ్వరరాజు ,రహీం ,హరికుమార్, రాజశేఖర్ ,భాస్కర్ రెడ్డి ,వినోద్ రెడ్డి, వైయస్సార్ ,పెంచలయ్య ,సురేంద్ర ,అనుబంధ సంఘ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# చిల్లకూరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం....



**గూడూరు, మనసులో మాట (మార్చి 29):** గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు, మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డు చైర్మన్ తానంకి నానాజీ సూచనల మేరకు చిల్లకూరు మండలం కేంద్రంలోని దర్గా సెంటర్ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ 44.వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామిరెడ్డి, చిల్లకూరు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కొండా రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ పంది ధనుంజయ గౌడ్, బీసీ నాయకులు దాసరి రాంప్రసాద్ యాదవ్, బెల్లంకొండ రాజేంద్ర, సోమశేఖర్ (శివ ) శేషు రెడ్డి, వినోద్,నవీన్,గంగాధర్, వెంపులూరు శ్రీనివాసులు,శ్రీహరి, బలరామయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# యెరూషలేముకి ప్రవేశ జ్ఞాపకార్థం మంటల ఆదివారం



**బాలాయపల్లి (మనసులో మాట ):** యేసుక్రీస్తు యెరూషలేములోకి రాజుగా విజయోత్సాహంతో ప్రవేశించిన రోజున ప్రజలు ఖర్జూర మట్టలతో "హోసన్నా" అని పాడుతూ ఆయనకు స్వాగతం పలికారని ఉపదేసి పామల రత్నయ్య పేర్కొన్నారు. ఆదివారం నిండలి గ్రామ లూథరన్ చర్చిలో మట్టలతో గ్రామ పూర వీధుల్లో ఎవంజలీస్టు దానం డేవిడ్ ఆధ్వర్యంలో ర్యాలీ అంగరంగ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన విజయం,విమోచనకు చిహ్నం. మన హృదయా లలో యేసును రాజుగా ఆహ్వానిస్తూ, శ్రమల వారానికి సిద్ధపడే పవిత్ర దినంగా గుర్తించాలన్నారు.యేసు గంభీర మైన గుర్రంపై కాకుండా, వినయానికి చిహ్నమైన గాడిదపై యెరూషలేము ప్రవేశించారని తెలిపారు. ప్రజలు తాటి మట్టలను పరిచి ఎలా స్వాగతం పలికారో గుర్తు చేశారు. ఇది ఈస్టర్ (పునరుత్థాన ఆదివారం)కి ఒక వారం ముందు, పరిశుద్ధ వారానికి ప్రారంభంగా వస్తుంది. ప్రజలు ఈ రోజున తాటి మట్టలను చేతబూని, జయజయ ధ్వానాలతో చర్చిల్లో ప్రార్థనలు చేస్తారని తెలిపారు.యేసు తన శ్రమ,మరణం కోసం యెరూషలేముకు రాజులాగా వినయంగా (గాడిదపై) ప్రవేశించిన దినమని చెప్పారు. ఇది యేసుపై ప్రజల విశ్వాసానికి చిహ్నమన్నారు.మట్టల ఆదివారం నుండి వచ్చే శనివారం వరకు ఉన్న కాలం క్రైస్తవులకు అత్యంత పవిత్రమైనది.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# సర్వేపల్లిలో వేడుకగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

- తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన కొత్తపాళెంలో సౌత్ ఆములూరు, విలుకానిపల్లిలోనూ పార్టీ పతాకాల ఆవిష్కరణ
- కొత్తపాళెంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళిలిసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి
- సీనియర్ కార్యకర్తలు, నేతలతో కలసి సహపంక్తి భోజనం చేయడంతో పాటు అందరితో ప్రతిజ్ఞ చేయించిన సోమిరెడ్డి
- టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతున్న వారికి వస్త్రాలు సమర్పించి సత్కారం



**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 29 )** సర్వేపల్లి నియోజకవర్గం లోని తోటపల్లి గూడూరు మండలం లో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలా సంతోషబరిత వాతావరణంలో జరుపుకుంటున్నా మన్నారు. 44 ఏళ్లుగా ఒకే పార్టీలో కొనసాగడాన్ని గర్వంగా భావిస్తున్నాను..గెలిచినా, ఓడినా, రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులకు గురైనా పార్టీ విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు నందమూరి తారక రామారావు సృష్టించిన పార్టీ తెలుగుదేశం సంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆరే...తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో పార్టీ పెట్టిన ఆయన ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు సామాజిక పింఛన్, రేషన్ కార్డు, పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మండలాల వ్యవస్థ ఏర్పాటు, సింగిల్ విండ్(పీఏసీఎస్) సిస్టమ్ లను అమలులోకి తేవడంతో పాటు పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేసిన మహానుభావుడు

పేద ప్రజల సంక్షేమం కొసం తొలిసారి ఆలోచన చేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్...అంతకుముందు ఎవరూ ఆ ఆలోచన చేయలేకపోయారు



రైతులకు వడ్డీ రాయితీలు ప్రకటించడంతో పాటు హార్స్ పవర్ కరెంట్ కు ఏడాదికి కేవలం రూ. 50 మాత్రమే వసూలు చేసే విధానం తెచ్చి అన్నదాతకు అండగా నిలిచారు

తిరుమలలో భక్తులకు ని త్యా న్న దా న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది కూడా టీడీపీ హయాంలోనే

నెల్లూరు జిల్లాకు వరమైన 146 టీఎంసీల సామర్థ్యం కలిగిన సోమశిల, కండలేరు జలాశయాలు కూడా ఎన్టీఆర్ పుణ్యమే ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో యువనేత నారా లోకేష్ బాబు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు

నాలుగు దశాబ్దాల తెలుగుదేశం పార్టీలో మూడు తరాల నేతలతో కలిసి పనిచేసే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నాను

మూడు సార్లు మంత్రిగా నాకు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించింది.రాష్ట్రంలో రైతులు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటాం

అధికారంలో ఉంటే అభివృద్ధి కోసం ఆరాటపడతాం.. ప్రతిపక్షంలో ఉంటే పోరాడతాం

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి గ్రామంలో అభివృద్ధి జా తా ం లా సాగుతోంది.ప్రభుత్వ భూములను దోచుకోవడం, అక్రమ టోల్ గేట్లు తెరవడం, పంచభూతాలను మాయం చేయడం మాకు అలవాటు లేదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



# తిక్కవరపాడు చెరువులో పడి బాలిక మృతి



సర్వేపల్లి మనసులో మాట (మార్చి 28) వెంకటాచల మండలంలోని తిక్కవారిపాడు పంచాయతీ పరిధిలోని మంగళంపాడు చెందిన గిరిజన బాలిక(8) సమీపంలో చెరువులో రామాచాత్ పడే మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు తిక్కవరపాడు పంచాయతీ పరిధిలోని మంగళంపాడు గిరిజన కాలానికి చెందిన సాత్విక ( 8) ఆదివారం సెలవు కావడంతో తల్లిదండ్రులు పనులకు వెళ్లిన సమయంలో సమీపంలో ఉన్న చెరువులో సరదాగా ఆడుకుంటూ వెళ్లి చెరువులో దిగింది. ఎంతకీ బయట రాకపోవడంతో కొంత సమయం తర్వాత తోటి పిల్లలు ఇంటికి చేరుకొని విషయం ఇంటి వద్ద తెలిపారు. దాంతో పెద్దలు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించగా బయటికి తీశారు. అనంతరం 108 కి ఫోన్ చేయగా 108 వాహనం సిబ్బంది వారికి మృతి చెందినట్లు గెలవడంతో తల్లిదండ్రులు కన్నీరు మునిరయ్యారు.



## తెలుగు రాష్ట్రానికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా

# నిలబడింది, నిలబడేది.. టిడిపినే..

**- ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.**



**ధర్మవరం మార్చి 29 (మనసులో మాట)..** తెలుగు రాష్ట్రానికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నిలబడింది, నిలబడేది తెలుగుదేశం పార్టీ నే అని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలను గాంధీనగర్ కార్యాలయం వద్ద గల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు ఘనంగా సత్కరించారు. అంతేకాకుండా టిడిపి పార్టీ శ్రేణుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన అంశం అందరినీ ఆకట్టుకుంది. రాష్ట్రము ఎప్పుడూ కూడా అభివృద్ధి జరిగినా అది టిడిపి హయాంలోనే జరుగుతుందని వారు తెలిపారు.ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత జెండా ఆవిష్కరణ చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి కీలకంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులకు, ఇటీవల కాలంలో పార్టీలో యాక్టివ్ గా పని చేస్తున్న నాయకులను శ్రీరామ్ ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో విలువలు కలిగిన రాజకీయాలతో ముందుకు వెళ్తామంటూ పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్చి 29న హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఒక విప్లవం పురుడు పోసుకుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో మార్పు కోసం, తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించి ఒక సరికొత్త విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతోమంది వెనుకబడిన తరగతుల వారిని, వర్గాలను చట్ట సభలకు తీసుకెళ్తూ, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపే విధంగా టిడిపి ప్రస్థానం ప్రారంభమైందన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు పార్టీలో లక్షలాదిమంది కార్యకర్తలు ఉడుకు రక్తంతో సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ప్రజలకు కష్టం వచ్చినా, ఏ ఇబ్బంది కలిగిన ముందుగా స్పందించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. చాలామంది నాయకులు పార్టీని మారచ్చు కానీ.. జెండా పట్టుకున్న కార్యకర్త మాత్రం ఇప్పటివరకు కిందకు దించలేదని, మార్చలేదని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పటికంటే లేనప్పుడే ఎక్కువగా కష్టపడి పని చేసే సైనికులు ఒక తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నారన్నారు. ముఖ్యంగా ధర్మవరంలో నెలకొన్న పరిస్థితి గురించి శ్రీరామ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆరోజు ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో తాను ఇక్కడికి వచ్చినప్పుడు భయం వేసిందని.. కానీ ఇక్కడున్న నాయకులు, కార్యకర్తలే నన్ను ముందుండి నడిపించారన్నారు. ఎంత కష్టమొచ్చినా ఏం వచ్చినా మేమున్నామంటూ ముందుకు నడిచారన్నారు. ఇంత కష్టపడిన తర్వాత బిజెపికి టికెట్ వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను మీరకుండా కూటమి గెలుపు కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలు ఇక్కడ ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు అభివృద్ధి జరిగిందన్నా.. సంక్షేమ ఫలాలు అందాయన్నా అది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమేనని శ్రీరామ్ అన్నారు. జిల్లా విషయానికి వస్తే హంద్రీనీవా, కియా వంటివి తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడే వచ్చాయన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీగా ఈ 44 ఏళ్లు మాత్రమే కాకుండా.. మరో 200 ఏళ్లైనా సరే టిడిపి బలంగా నిలబడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని హక్కుగా పరిగణించాలి

- మూడు రోజుల పాటు జరిగే పాదయాత్రను జయప్రదం చేయండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్
- పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

**ధర్మవరం మార్చి 29 (మనసులో మాట)..** శ్రీసత్యసాయి జిల్లా సిపిఐ విస్తృస్థాయి కార్యవర్గ సమావేశం అనంతపురంలో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాటమయ్య అధ్యక్ష వహించగా, ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీరం చేస్తుంది. గతంలో ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం 10 శాతము నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలతో పనులు కల్పించేవారు కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇటీవల వి బి జి రాంజీ పథకం పేరుతో పథకం చేసి 40 శాతము నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలి అని, కేంద్రం ప్రభుత్వం 60 శాతము ఇస్తుందని తెలుపుతూ ఈపథకాన్ని ఇచ్చినా కూడా, ఆ పథకాన్ని నీరుగారుస్తూ కూలీలకు పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారు అని మండిపడ్డారు. అందువల్ల వి బి జి రాంజీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కొనసాగించాలని ఏప్రిల్ 10, 11 ,12 తేదీల యందు వెయ్యి మందితో పాదయాత్ర చేసి 12వ తేదీన బండ్లపల్లి గ్రామంలో బహిరంగ సభ జరపాలని జిల్లా కార్యవర్గం నిర్ణయించబడింది అని తెలిపారు. ఈ బహిరంగ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా , జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ,జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారు అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముసుకు మధు, ఆంజనేయులు, జింక చలపతి, దాదాపీర్, హిందూపూర్ వినోద్ , మహదేవ్, కదిరెప్ప, ఆనంద్ బాబు, పుట్టపర్తి వినోద్, చలపతి, వెంకటేష్, సకలరాజా, కాటమయ్య, వెంకటేశు రామకృష్ణ ,రవికుమార్, రమణ, రమీజా, తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి 3ఓ ను జయప్రదం చేయండి

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సెట్టిపి జయచంద్రారెడ్డి పిలుపు**



**ధర్మవరం మార్చి 29 (మనసులో మాట)..** యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కేంద్రం నందు ఏప్రిల్ 1న పుట్టపర్తిలో నిర్వహించే రణభేరి 3.0 ను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సేట్టిపి జయచంద్ర రెడ్డి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ధర్మవరం పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం నందు పిలుపునిచ్చారు. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి అని,29 శాతముఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి అని,పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలి అని తెలిపారు.ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి అని,సిపిఎస్ రద్దు చేయాలి అని, మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి అని, హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని, కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయతీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలి అని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ధర్మవరం డివిజన్ యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, వెంకట కిషోర్, సకల చంద్ర శేఖర్ ,కృష్ణ తేజ, పెద్దకోట్ల సురేష్, ప్రదీప్, పాల్గొన్నారు.

# పోటుపాలెం లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడూరు, మనసులో మాట (మార్చి 29):** గూడూరు మండల పరిధిలోని పోటు పాలెం గ్రామంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీడీపీ సీనియర్ నాయకులు వాటం భేటీ హరికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోటు పాలెం సెంటర్ లో టీడీపీ జెండా ఆవిష్కరించారు.అనంతరం భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ సీఎంఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల హృదయాల్లో నిలిచి పోయాయన్నారు.అదేవిధంగా సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల్లో చెరగని ముద్ర వేశారు అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నరేష్, సుధాకర్ రెడ్డి, నాగరాజు, సుధాకర్, శ్రీనివాసులు రెడ్డి , రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ సిటీ టు లేఔట్ ను పరిశీలించిన సిపిఐ నాయకులు



**నెల్లూరు /పొదలకూరు (మనసులో మాట )మార్చి 29:** పొదలకూరు మండలం మరపురు గ్రామ సమీపంలో ఉన్న ఇస్కాన్ సిటీ టు లేఅవుట్ ను సిపిఐ నాయకులు ఈరోజు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలామోహన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు వై ఆదినారాయణ మాట్లాడుతూ ఇస్కాన్ సిటీ టు లేఅవుట్ కి ఆనుకొని ఉన్న మరుపూరు గ్రామానికి సంబంధించిన రెండు సర్వే నెంబర్లలో గుంట పోరంబోకు మేత పోరంబోకు సంబంధించిన ఎనిమిది ఎకరాల 40 సెంట్లు లేఔట్ యాజమాన్యం ఆక్రమించుకుందని పొదలకూరు ఎమ్మార్వో గారే నిర్ధారించినప్పటికీ లేఅవుట్ యాజమాన్యం ఏమాత్రం జంకు బొంకు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని విడిపించకుండా తాను లేఔట్ లో కలిపేసుకోవడం ఆశ్చర్యకరంగా ఉందని దీనిపైన గ్రామస్తులు అనేక మార్లు ఆ యాజమాన్యాన్ని కలిసిన సమాధానం లేదని అన్నారు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గారిని కలవగా ఆయన పొదలకూరు తాసిల్దార్ గారిని పంపించడం జరిగింది తాసిల్దారు గారు 8 ఎకరాల 40 సెంట్లు ప్రభుత్వ స్థలమని దీన్ని మీ లేఔట్ నుంచి విడుదల చేయాలని విజ్ఞప్తి చేసిన యాజమాన్యం పెడచెవిన పెట్టిందని ఇది మరుపూరు గ్రామంలో ఉన్న మూగజీవాలు మేతమేయడానికి నీరు తాగడానికి ఉపయోగించుకుంటున్న స్థలం అని దాదాపు 60 కోట్ల విలువ చేసే స్థలాన్ని లేఔట్ యాజమాన్యం అక్రమంగా ఆక్రమించడం దాన్ని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు మిన్న కొండ పోవడం చూస్తుంటే దీని వెనక ఎంత పెద్ద స్థాయిలో లాబీయింగ్ జరిగిందో అర్థమవుతుందని ఆ ప్రభుత్వ స్థలాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు రెవెన్యూ అధికారులను పంపించి ఎంక్వయిరీ చేయించి ఆ స్థలాన్ని యాజమాన్యం నుంచి విడిపించి మరుపూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ గా విజ్ఞప్తి చేస్తున్నామని లేఅవుట్ యాజమాన్యం ఇప్పటికైనా మంచి మనసుతో ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పి ఆ గ్రామానికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు పై కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చల్లా నరసయ్య చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దండు శేషయ్య కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాజగోపాల్ లక్ష్మయ్య

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మత్స్యకారులకు అన్యాయం జరిగితే సహించం - కాకాణి




**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 29)..** మత్స్యకారులకు అన్యాయం జరిగితే సహించేది లేదని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ జువ్వలదిన్నె మత్స్యకారుల ఆస్తి, హక్కు అన్నారు. మత్స్యకారులు ప్రాణాలకు తెగించి పట్టుకున్న నాలుగు బోట్లను అధికారులు,నాయకులు కుమ్మక్కై వదిలేసారన్నారు
ప్రభుత్వ వైఫల్యం వల్లే బోట్లు తరలివెళ్లాయని టీడీపీ నేతలు ఒప్పుకుంటున్నారా..?

మత్స్యకారుల అభివృద్ధి కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

మాటలు కట్టిపెట్టి దొడ్డిదారిన పంపిన నాలుగు బోట్లు తిరిగి వెనుకకు తెప్పించి, కూటమి నాయకులు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు .

మత్స్యకారుల బోట్ల మాయం విషయంలో బి ఎం ఆర్ పేరు మేము చెప్పలేదు.. ఇస్కపల్లి కాపు తోటయ్యే వాంగ్మూలంలో చెప్పారు.

నాకు బి ఎంఆర్ ఫోన్ చేశాడు, 10 లక్షలు రూపాయలు లెక్కన డబ్బులు ఇస్తానన్నాడు, బోట్లు వదిలేయమన్నాడు, రెండు నెలల నుంచి ఇది జరుగుతుందని తోటయ్య స్వయంగా చెప్పాడన్నారు బోట్ల విషయంలో బి ఎం ఆర్(దీవీ=) ప్రమేయం లేకపోతే తోటయ్య ఆయన ఒక్కడి పేరు ఎందుకు చెప్పాడు, మిగిలిన నాయకుల పేర్లు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. టిడిపి నాయకులు మీడియా సమావేశాలు నిర్వహించి రకరకాలైన మాటలు మాట్లాడుతూ ఛాలెంజ్ లు విసిరి ,తొడలు కొడుతున్నారు

కూటమి నాయకులకు మత్స్యకారుల మీద నిజంగా శ్రద్ధ ఉంటే, తొడలు కొట్టి, చాలెంజ్ లు విసరకుండా, మీరు పంపిన బోట్లు వెనకకు తీసుకొచ్చి మత్స్యకారులకు అప్పగిస్తే చాల న్నారు. బోట్ల తరలింపు విషయంలో టిడిపి నాయకుల మీద వచ్చిన నిందలకు మీరే విచారణ చేయించుకుంటే, ఏ విధంగా ఉంటుందంటే మొన్న సాయి లాడ్జిలో రైడ్ జరిగి టీడీపీ నాయకుడు దొరికితే, ఆ లాడ్జి పేరే ఎఫ్ ఐ ఆర్(ఫీ×=) లో లేకుండా పోలీసులు చేసినట్లు ఉంటుందన్నారు. బోట్ల తరలింపు విషయంలో తోటయ్య చెప్పిన మాటలలో వాస్తవం నిరూపించుకోవాల్సిన బాధ్యత బీఎమ్ఆర్ మీద ఉంది, తప్పించుకోలేరన్నారు . రవిచంద్ర మాట్లాడుతూ కరైకల్ కి, తమిళనాడు బోట్లకు సంబంధం ఏమిటి అని మాట్లాడారు. కరైకల్ ద్వారా తమిళనాడు బోట్లు నడపవచ్చా, లేదా అనే విషయాన్ని నెట్ లో కొడితే తెలిసిపోతుందన్నారు .పాండిచ్చేరి లో కరైకల్ ఫిషింగ్ హార్బర్ ద్వారా తమిళనాడు బోట్లు కూడా ఆపరేట్ అవుతూ ఉంటాయి..కూటమి నాయకులు వాస్తవాలను దాచిపెట్టి, వక్రీకరించే విధంగా చేస్తున్నారని నిన్న మీ ప్రెస్ మీట్ లో అర్థమైందన్నారు.

మత్స్యకారుల గురించి మాట్లాడే హక్కు జగన్మోహన్ రెడ్డి కి, వైఎస్సార్ సీపీ నాయకులులకు మాత్రమే ఉంది, కూటమి నాయకులకు లేదని అన్నారు. చంద్రబాబు శంకుస్థాపన చేస్తాడు, ఇతరులు ఆ పనులను పూర్తి చేస్తే , మళ్లీ చంద్రబాబు రిబ్బన్ కట్ చేసి ఈ పనులన్నీ నేనే చేశాను అని తన అకౌంట్లో వేసుకుంటాడు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఎవరు నిర్మించారో జిల్లా ప్రజలకు, మత్స్యకార కుటుంబాలకు తెలుసున న్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మించింది జగన్మోహన్ రెడ్డి గారే

తట్టెడు మట్టి, ఒక్క రాయి పెట్టి కట్టకుండానే టిడిపి నాయకులు మేమే హార్బర్ ను నిర్మించామని హాస్యాస్పదంగా మాట్లాడుతున్నారని తెలిపారు. టిడిపి నాయకులు మాటల్లో అద్భుతాలు చేస్తారే తప్ప , ప్రారంభించి, పనులు పూర్తి చేయలేరు

మత్స్యకారుల సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి మత్స్యకార యోజన కింద బోట్లు, నెట్ లు ,ఇంజన్ లు అందజేశారు. వేట నిషేధిత సమయంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు టిడిపి హయాంలో మత్స్యకారులకు నాలుగు వేల రూపాయలు ఇచ్చేవారు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పదివేల రూపాయలు ఇచ్చారని తెలిపారు. టిడిపి హయంలో డీజిల్ సబ్సిడీ లీటర్ కు ఆరు రూపాయలు ఇస్తే , జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రూపాయలు పెంచి తొమ్మిది రూపాయలు ఇచ్చాడు వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో ఆయిల్ సబ్సిడీ కింద డీజల్ గుర్తింపు కార్డులు ఇచ్చి, నేరుగా సంబంధిత బంకుల్లోకి వెళ్లి తొమ్మిది రూపాయలు తగ్గించుకుని డీజిల్ పట్టుకునేవారు. జగన్మోహన్ రెడ్డి చేసిన విధంగా కూటమి నాయకులు ఎందుకు చేయలేకపోయారో చెప్పగలరా అన్నారు. దురదృష్టవశాత్తు మత్స్యకారులు వేటకు వెళ్లి గల్లంతు అయితే, మీ హయాంలో 5 లక్షల రూపాయలు ఇస్తే,జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో మరో ఐదు లక్షల పెంచి, 10 లక్షల రూపాయలు ఇచ్చారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేసిన పనులు, అందజేసిన అభివృద్ధి సంక్షేమ, పథకాలు కూటమి నాయకులు కనిపించడం లేదా అన్నారు.

రామాయపట్నం నుండి జువ్వలదిన్నెకు ప్రత్యేక రోడ్డు వేసింది జగన్మోహన్ రెడ్డి ,రామాయపట్నం పోర్టు తీసుకొచ్చింది జగన్మోహన్ రెడ్డి ,టిడిపి నాయకులు ఏదైనా పరిశ్రమలు , పోర్టు లు తేవాలంటే కేవలం ప్రయత్నాలు మాత్రమే చేస్తుంటారు , అవి సఫలీకృతం కావు టిడిపి నాయకులు అభివృద్ధి చేయలేక , చేసిన వారి మీద బురద చల్లుతుంటారు,నేలటూరులో జగన్మోహన్ రెడ్డి ఫిషింగ్ జెట్టి నిర్మాణం ప్రారంభించారు, దాని నిర్మాణానికి ఎంత అవసరమైనా ఆదాని కృష్ణపట్నం పోర్టు భరించి, పూర్తి చేయాలని చెప్పారు. కూటమిపాలనలో సోమిరెడ్డి కి ఫిషింగ్ జెట్టి పనుల్లో కమీషన్ రాకపోయేసరికి ఆ పనులు అర్థాంతరంగా ఆపి వేయించాడు

ఇటీవల ఒక టీవీ ఛానల్ లో నేలటూరు ఫిషింగ్ జెట్టి కి సంబంధించిన డబ్బులు ఏమయ్యాయి? పనులు ఎందుకు ఆగిపోయాయి దీనికి కారణం ఎవరు అని ప్రసారం చేశాడు నేలటూరు ఫిషింగ్ జెట్టి పనులు ఆదాని కృష్ణపట్నం పోర్టు వారే చేపట్టి పనులు చేస్తున్నారు, ఎవరూ సబ్ కాంట్రాక్ట్ కింద పనులు చేయలేదు,ఎవరికైనా, ఏదైనా సందేహం ఉంటే ఆదానికృష్ణ పట్నం పోర్ట్ వారిని అడగవచ్చు

సోమిరెడ్డి ప్రతి పనికి కమిషన్ తీసుకుంటూ అవినీతి సొమ్మును జేబులో వేసుకుంటున్నాడు అన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు వారు నేలటూరు ఫిషింగ్ జెట్టి పనులకు 25 కోట్ల రూపాయలు అవుతాయని ఎస్టిమేషన్ వేసి పనులు ప్రారంభించారు .ఫిషింగ్ జెట్టి నిర్మాణానికి ఎంత ఖర్చయినా ఆదాని కృష్ణపట్నం వాళ్లే భరిస్తారు, ఆ పనులలో కమిషన్ రావడంలేదని సోమిరెడ్డి ఆపి వేయించాడన్నారు.

మత్స్యకారులకు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో, ప్రజల ముందుకు వచ్చి చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి ,సంక్షేమానికి పాటుపడిన నేత జగన్మోహన్ రెడ్డి బోట్లు విడుదల చెయ్యాలని మంత్రి కొల్లు రవీంద్ర , నెల్లూరు కు వచ్చి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా..?రిటైర్డ్ అధికారిని తీసుకొచ్చి బోట్లు ఏ విధంగా తరలించాలో ప్రణాళికలు వేసిన మాట వాస్తవమా కాదా..? అధికారులు నాయకులు కుమ్మక్కై బోట్లను విడిచి పెట్టేశారు. బోట్లు విడిచిపెట్టిన దానిలో సిఐని ఒక్కరినే సస్పెండ్ చేసి మిగిలిన వారిని వదిలిపెట్టేశారు. పోలీసుల వైఫల్యం వల్లే అర్ధరాత్రి బోట్లు తరలి వెళ్లాయి

అధికారులను పావులుగా వాడుకొని, మత్స్యకార పెద్దలను బలి చేసి, మేము నీతిమంతులమని శ్రీరాముడు మీద ప్రమాణం చేస్తామని కూటమి నాయకులు చెప్పుకుంటున్నారు. మీరు శ్రీ రాముడి మీద, శ్రీకృష్ణుని మీద ప్రమాణాలు చేయనవసరం లేదు, ఈ తప్పు ఎక్కడ జరిగింది, ఎవరు చేశారో నిరూపించుకోండి చాలు అన్నారు.

ఇక్కడనుండి బోట్లు తరలించి పాండిచ్చేరి ప్రభుత్వం ఆధీనంలో పెట్టవలసిన అవసరం ఏముంది

మీకు చిత్తశుద్ధి ఉంటే పాండిచ్చేరి లో ఉన్న బోట్లు తీసుకొచ్చి, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో పెట్టాలని తెలిపారు. మత్స్యకారులకు అన్యాయం చేస్తే ప్రతిపక్ష పార్టీగా మేము చూస్తూ ఊరుకోం, ప్రశ్నిస్తాం,

కలెక్టర్ ఇటీవల మాట్లాడుతూ గస్తీ బోటు వస్తుంది, ఇతర రాష్ట్రాలకు చెందిన వారెవరినీ లోనికి రానీయమని, వస్తే వాళ్ల అంతు తేలుస్తామని తెలిపారు, కానీ ఈనెల 27వ తారీకు వాకాడు దగ్గర శ్రీనివాసపురం సముద్ర తీరానికి వేరే రాష్ట్రం నుండి బోట్ వచ్చి 100 మీటర్ల దూరంలో వేటాడి, మన మత్స్య సంపదను దోచుకుపోయారు

వీటికి జిల్లా మంత్రులు, అధికారులు, శాసనసభ్యులు, సమాధానం చెప్పాలి, ఇది మీ ప్రభుత్వ వైఫల్యం కాదా ఒక్కసారి గమనించాలన్నారు.

మన మత్స్యకారులకు అన్యాయం తలపెట్టి, తమిళనాడులో ఉన్న మత్స్యకారులకు కూటమి నాయకులు అధికారులు అండగా ఉండడం దురదృష్టకరం, కూటమి నాయకులు సమస్యలను పక్కదారి పట్టించి, మత్స్యకారులకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. సాగర్ డిఫెన్స్ కు మత్స్యకారులకు సంబంధించిన స్థలాలు ఇవ్వడం , హార్బర్ లో కొంత భాగాన్ని కేటాయించడం పెద్ద తప్పు,

మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు మీరు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకం కూటమి నాయకులకు మత్స్యకారుల మీద శ్రద్ధ ఉంటే వేరే చోట సాగర్ డిఫెన్స్ వారికి స్థలం కేటాయించి, అక్కడ అభివృద్ధి చేసి, వారి కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు .

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులకు ఇచ్చిన స్థలమే సరిపోకపోతే, దానిని ఇంకా విస్తరించాల్సిన అవసరం ఉంటే, దానిలో కొంత భాగాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం దుర్మార్గం అన్నారు. జువ్వల దిన్నె కు జగన్మోహన్ రెడ్డి రాకకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయడానికి వరుసగా పండుగలు రావడంతో అంతరాయం ఏర్పడింది. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పరిశీలనకు జగన్మోహన్ రెడ్డి గారు ఏప్రిల్ రెండో వారంలో కానీ , ఆపైన కానీ తప్పనిసరిగా వచ్చి, మత్స్యకారుల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలుస్తారన్నారు. కూటమి నాయకులకు మత్స్యకారుల గురించి మాట్లాడే హక్కు లేదు జువ్వల దిన్నె ఫిషింగ్ హార్బర్ జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తే దానిని కూటమి నాయకులు అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా మత్స్యకారులకు అండగా ఉంటా మనీ స్పష్టం చేశారు.



# సేవలకు సలాం..

- మాజీ కౌన్సిలర్లకు ఘన సన్మానం
- వెంకటగిరిని వీడే ప్రసక్తే లేదు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడి



**నెల్లూరు /వేంకటగిరి(మనసులో మాట )మార్చి 29:** వెంకటగిరి మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్ గా సేవలు అందించి పదవి కాలం పూర్తి చేసుకున్న కౌన్సిలర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి లోని ఎన్ జే ఆర్ భవనంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్లను ఒక్కొరి ని పేరుపేరుతో పలకరిస్తూ శాలువా కప్పి జ్ఞాపికనుబహుకరించారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గం కు తమ కుటుంబం కు ఎంతో అభినవ సంబంధం సంబంధం ఉందని తెలియజేశారు. తన తల్లిదండ్రులు హయాంలో వెంకటగిరి ఎంతో అభివృద్ధి చేశారని ఇదే స్ఫూర్తితో వెంకటగిరి ని మరింత అభివృద్ధి చేసేందుకు సాయిశక్తులు కృషి చేయనున్నట్లు తెలియజేశారు. రాజకీయాల్లో ఎంతమంది ఆశ బావులు ఉన్న వెంకటగిరిని వీడే ప్రసక్తే లేదని వెంకటగిరి ప్రజల కు అండగా ఉంటూ ప్రజా సమస్యల గొంతునై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, కార్యకర్తలు నాయకులు ఏకతాటి మీద ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టించేందుకు చైతన్యవంతులు కావాలని కోరారు. వెంకటగిరి నియోజకవర్గం లో అభివృద్ధి పెడదామును పట్టించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అవినీతికి కొమ్ము కాస్తున్న అధికారులు తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధం విభాగాల్లో ఏర్పాటు చేసిన కమిటీలో సవరణలు ఉంటే ఆన్లైన్లోనే సరి చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించినట్లు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పరోస కల్పిస్తున్నారని ఇ మేరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్సి సభ్యులు బులిగర్ల మస్తాన్ యాదవ్, నియోజకవర్గ పరిశీలకురాలు కోడూరు కల్పనత, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**బాలాయపల్లి (మనస్సులో మాట):** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికి 44 సంవత్సరాలు పూర్తవుతుందని మండలాధ్యక్షుడు రాయి సత్యం నాయుడు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో వైభవంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు పార్టీ సంస్థాగత నిర్మాణానికి కార్యకర్తలు పార్టీకి చేసిన సేవ ఎంతో గుర్తించదగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు,నాయకులు కూను శ్రీహరి,సీసీ నాయుడు,సివికేఎన్ ,చంద్రశేఖర్ నాయుడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**బాలాయపల్లి (మనస్సులో మాట ):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం తిరుపతి జిల్లాకు విచ్చేస్తున్న నేపథ్యంలో మండల , డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఉదయం నాయు డుపేట, సాయంత్రం మహిళ యూనివర్సిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ముఖ్యమంత్రి కార్యక్రమాలు ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సీఎం పర్యటనలో ఉంటారు. కాబట్టి ఈనెల 30న సోమవారం పిజిఆర్ఎస్ ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదేశాలు జారిచేశారని తెలిపారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించా లన్నారని కోరారు.

## సోమిరెడ్డికి బ్రహ్మారథం పట్టిన

# కొత్తపాలెం ప్రజానీకం



**సర్వేపల్లి మనసులో మాట (మార్చి 29)** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తోటపల్లి గూడూరు మండలం కొత్తపాలెం గ్రామం ప్రజానేకం ఆదివారం బ్రహ్మ రథం పట్టారు. కొత్తపాలెం గ్రామం లో గ్రామ దేవత పొంగల్ కు ఆయన సతీసమేతంగా హాజరయ్యారు. కొత్తపాలెం గ్రామ సర్పంచ్ చేవూరు పద్మావతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామదేవత శ్రీ గోగాలమ్మ తల్లికి పొంగళ్లు నిర్వహించారు. గ్రామ దేవతకు 200 టెంకాయలు కొట్టడంతో పాటు పొంగళ్లు పెట్టి 2024 ఎన్నికల మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సోమిరెడ్డి చంద్రమోహన్



రెడ్డి, జ్యోతమ్మలి శ్రీ గోగాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయం, రూ.14 లక్షలతో కట్టిన అంగన్ వాడీ భవనం, రూ.25 లక్షలతో వేసిన సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం కొత్తపాళెం పంచాయతీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సర్పంచ్ చేవూరు పద్మావతి శ్రీనివాసులుకు ఆయనప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
సోమవారం 30 మార్చ్ 2026


# మణికొండ గేటెడ్ కమ్యూనిటీలో అగ్నిప్రమాదం



**హైదరాబాద్:** మణికొండలో ఆదివారం సాయంత్రం ఒక గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో నివాసితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అపార్ట్‌మెంట్‌లోని ఒక ఫ్లోర్‌లో మంటలు చెలరేగి, కాసేపటికే ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. పొగలు కమ్ముకోవడంతో నివాసితులు బయటకు పరుగులు తీశారు. కొంతమంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రెస్క్యూ చర్యల్లో భాగంగా నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. స్థానిక పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నష్టాన్ని అంచనా వేయడానికి చర్యలు ప్రారంభించామని వివరించారు. ఈ ఘటనతో మణికొండ ప్రాంతంలో కలకలం రేగింది. ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చినా, ఆస్తులకు గణనీయ-ంమైన నష్టం జరిగినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అపార్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



# అవినీతి ఆరోపణలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా

### సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్

**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. అవినీతి ఆరోపణలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా అని ప్రశ్నించారు. తన బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారని, అదే సమయంలో సీఎం తమ్ముడు, బావమరిదిపై కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. తన బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు తాను సిద్ధమని ప్రకటించారు. హౌస్ కమిటీ, సీబీసీఐడీ విచారణలు కాకుండా నేరుగా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిద్దామని హరీశ్‌రావు సూచించారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని, సీఎం సిద్ధమా అని సూటిగా ప్రశ్నించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాపాడేందుకు సీఎం వంద అబద్ధాలు చెప్పి దొరికిపోయారని ఆరోపించారు. ఏ పని కోసం తానెప్పుడూ పొంగులేటికి ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు. తప్పు జరిగిందని సీఎం, మైనింగ్ శాఖ మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారని తెలిపారు.

### ప్రశ్నించినందుకే కక్షగట్టారులి

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి పగబట్టి వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే కక్షగట్టారని విమర్శించారు. ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాల్సి వస్తే ముందుగా రేవంత్‌రెడ్డినే రిఫర్ చేయాలని అన్నారు. మంత్రి అవినీతిపై సీఐడీ విచారణ నిష్పక్షపాతంగా జరగగలదా అని సందేహం వ్యక్తం చేశారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉన్నాయని, భూముల విషయంలో వాటాలు పంచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. సభాసంఘం ఏర్పాటు చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని భయపడుతున్నారని విమర్శించారు. నిషేధిత జాబితాలో భూములు చేర్చి, బేరం కుదిరితే తొలగిస్తున్నారని ఆరోపించారు.

### రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై చర్యలు ఎక్కడ?లి

రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై చర్యలు తీసుకోవాలని మైనింగ్ శాఖ నుంచి కాలుష్య నియంత్రణ మండలికి లేఖ రాసినా ఎనిమిది నెలలుగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నిష్పక్షపాత విచారణ జరగాలంటే మంత్రి పొంగులేటిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి మీద చర్యలు తీసుకోలేక కాలుష్య నియంత్రణ మండలి మౌనం వహిస్తోందని విమర్శించారు. ఒక్క తప్పును కప్పిపుచ్చేందుకు వంద అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు.

అవినీతి ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని, అదే విధంగా సీఎం కూడా సిద్ధమా అని మరోసారి సవాల్ విసిరారు. గతంలో కేటీఆర్, హరీశ్‌రావు కలిసి 19 కుంభకోణాలపై విచారణ జరిపించాలని సీఎంకు లేఖ రాసినట్లు తెలిపారు.



# కోలాటం ఆడతాం

**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** అసెంబ్లీలో ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ రెచ్చిపోయారు. అసెంబ్లీలో ఉన్నామన్నా విషయం మరిచిపోయి కత్తుల కోలాటం ఆడుతామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ ఊగిపోయారు. ఎమ్మెల్యే మందుల సామేల్ మీరు గౌరవ కడియం శ్రీహరి మీద వ్యవహరించిన తీరు.. అంటూ కత్తు కోలాటం ఆడుతం బిడ్డా.. ఏమనుకుంటున్నవ్.. మా పొడికత్తులు లేచాయనుకో.. మీ గడికి యేలాడ కదుతమంటూ

# తల్లిదండ్రుల సంరక్షణకు చట్టబద్ధత

### ఉద్యోగుల బాధ్యత బిల్లుకు శాసనసభ ఆమోదం

- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగులపై చర్యలకు బిల్లు రూపకల్పన
- వేతనం నుంచి 15 శాతం లేదా గరిష్ఠంగా రూ.10,000 వరకు తల్లిదండ్రులకు జమ
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా వర్తింపు
- కుటుంబ వ్యవస్థల్లో మార్పుల నేపథ్యంలో వృద్ధుల రక్షణకు ప్రత్యేక చర్య
- శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుకు సభ్యుల ఆమోదం



**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** రాష్ట్రంలోని వృద్ధ తల్లిదండ్రుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ వ్యవస్థల్లో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, వారి రక్షణకు ప్రభుత్వం లి'తల్లిదండ్రుల సంరక్షణ – ఉద్యోగుల బాధ్యత బిల్లు'లిను రూపొందించింది. ఈ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ దానికి ఆమోదం తెలిపింది. ఈ బిల్లు అమల్లోకి వచ్చిన తరువాత, ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించడంలో నిర్లక్ష్యం చూపినట్లు తేలితే వారి వేతనం నుంచి ఒక నిర్దిష్ట భాగాన్ని నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానం అమల్లోకి రానుంది.

### వృద్ధుల సంక్షేమానికి చట్టం అవసరం

పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తి సామర్థ్యాలను వినియోగిస్తారని, అయితే కొందరు పిల్లలు పెద్దయ్యాక తల్లిదండ్రులను పట్టించుకోని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. దేశంలో బాలలు, వృద్ధులు, వికలాంగుల సంక్షేమం కోసం ఇప్పటికే అనేక చట్టాలు అమల్లో ఉన్నాయని, జువైనల్ చట్టం, విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం వంటి చట్టాలు అమలులో ఉన్నాయని గుర్తుచేశారు. వృద్ధుల కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిందని, ఆ చట్టం ప్రకారం తల్లిదండ్రులకు గరిష్ఠంగా రూ. 10,000 వరకు మాత్రమే ఇవ్వగలిగే పరిమితి ఉందని వివరించారు.

### అందరూ మద్దతు ఇవ్వాలి: సీఎం

సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావాల్సి రావడం బాధాకరమని అన్నారు. అత్తింటికి వెళ్లిన ఆడపిల్లలు తల్లిదండ్రుల బాగోగులు చూసే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చట్టం కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వారిని సామాజికంగా బహిష్కరించాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులను చూసుకోలేని వ్యక్తి సమాజంలో బాధ్యతాయుతంగా జీవించలేడని అభిప్రాయపడ్డారు. సామాజిక బాధ్యతగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు.

### వేతనం నుంచి 15 శాతం కట్ విధానం

ఈ బిల్లు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల సిబ్బంది, అలాగే ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసినట్లు నిర్ధారణ అయిన ఉద్యోగుల వేతనంలో నెలకు 15 శాతం లేదా గరిష్ఠంగా రూ. 10,000 వరకు – ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ నేరుగా అమలు చేయబడుతుంది. ఇది కేవలం శిక్షాత్మక చర్య కాకుండా, కుటుంబ బాధ్యతలను గుర్తు చేసే సామాజిక చర్యగా ప్రభుత్వం భావిస్తోంది.

# బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** తెలంగాణలో మైనింగ్ అక్రమాలపై హౌసింగ్ కమిటీ ఏర్పాటు చేయాలంటూ శాసనసభలో ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదనను సభ ఆమోదించింది. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు రెండు రోజులపాటు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు.



### సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు

సస్పెన్షన్‌కు గురైన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల కమలాకర్, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, పద్మారావు, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, కె.పి. వివేకానంద్, అనిల్‌జాదవ్, కోవ లక్ష్మి ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు.

### కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై నైతిక కమిటీకి సిఫారసు

సీనియర్ శాసనసభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బెదిరించే ధోరణిలో అసభ్యంగా సైగలు చేశారనే ఆరోపణలతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కూడా చర్యలకు సభ తీర్మానించింది. ఆయన వ్యవహారాన్ని విచారణ చేయాలని నైతిక కమిటీకి సిఫారసు చేశారు.

### కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను సమర్థిస్తారా?

ప్రజాజీవితంలో నుంచి వచ్చిన కడియం శ్రీహరి నిజాయితీ, నిబద్ధత కలిగిన ప్రజాప్రతినిధి అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన పట్ల కౌశిక్‌రెడ్డి ప్రవర్తనను కేటీఆర్, హరీశ్‌రావు సమర్థిస్తారా అని ప్రశ్నించారు. ఈ తరహా ప్రవర్తనను సభలో నిలువరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటువంటి చర్యలను క్షమిస్తే భవిష్యత్‌లో సభలో అనుచిత సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో దొరలకే పాలన పగ్గాలు అప్పగించారని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళిత వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై నినాదాలు చేయడంపై కూడా అసహనం వ్యక్తం చేశారు.

### ఆధారాలుంటే సీబీసీఐడీకి ఇవ్వాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లేదా తన కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారనే ఆధారాలు ఉంటే సీబీసీఐడీకి అందజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గతంలో ఇతర పార్టీల నుంచి గెలిచిన వారిని బీఆర్ఎస్ మంత్రులుగా చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీ ఫిరాయింపులపై విమర్శలు చేస్తున్న వారే గతంలో అలాంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు.

### డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పొంగులేటి అంశంపై సభాసంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తే సీఎం కులాల ప్రస్తావన తీసుకువచ్చారని విమర్శించారు. కడియం, దానం ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలని మాత్రమే కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారని తెలిపారు. అసెంబ్లీలో అవసరమైన కమిటీలు సక్రమంగా లేవని పేర్కొన్నారు.



# నల్లగొండ అభివృద్ధికి 281.46 కోట్ల బడ్జెట్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి వెల్లడి!

**నల్లగొండ, మార్చి 29 (మనసులో మాట):** నల్లగొండ పట్టణాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 281.46 కోట్ల భారీ బడ్జెట్‌ను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించారు. నగర మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, తాగునీరు మరియు పచ్చదనం పెంపుదలకు పెద్దపీట వేస్తూ ఈ బడ్జెట్‌ను రూపొందించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ. 203.01 కోట్ల మేర భారీ గ్రాంట్లు రాబట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయడం మేయర్ దూరదృష్టికి నిదర్శనంగా నిలిచింది. బలహీన వర్గాల సంక్షేమం మరియు మురికివాడల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 6.49 కోట్లు కేటాయించి సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. నగరాన్ని ఆధునికంగా మార్చే క్రమంలో పార్కులు, మార్కెట్లు, డంప్‌యార్డులు మరియు పార్కింగ్ స్థలాల కోసం రూ. 2.35 కోట్లు, వార్డుల అభివృద్ధి మరియు మూలధన వ్యయం కోసం రూ. 18.45 కోట్లు కేటాయించారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపుదల చేసే హరితహారం కార్యక్రమానికి రూ. 6.97 కోట్లు కేటాయించడం విశేషం. మేయర్ నాయకత్వంలో నల్లగొండ నగరం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఈ బడ్జెట్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

### బడ్జెట్ ముఖ్యాంశాలు (రూ. కోట్లలో):

ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 281.46 కోట్ల ఆదాయాన్ని అంచనా వేయగా, అందులో అత్యధికంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్ల రూపంలో రూ. 203.01 కోట్లు రానున్నాయి. పన్నుల ద్వారా రూ. 30.25 కోట్లు, పన్నేతర రాబడి కింద రూ. 27.37 కోట్లు, అసైన్డ్ ఆదాయం ద్వారా రూ. 12.00 కోట్లు మరియు గత ఏడాది మిగులు రూ. 9.32 కోట్లుగా లెక్కతేల్చారు. ఖర్చుల విషయానికి వస్తే, ఉద్యోగుల జీతభత్యాలు మరియు విద్యుత్ బిల్లుల వంటి తప్పనిసరి నిర్వహణ కోసం రూ. 40.01 కోట్లు కేటాయించారు. పట్టణ పారిశుద్ధ్యానికి రూ. 5.76 కోట్లు, హరితహారం కోసం రూ. 6.97 కోట్లు, ఇతర నిర్వహణ పనులకు రూ. 9.86 కోట్లు వెచ్చించనున్నారు. అభివృద్ధి పనుల కింద వార్డుల అభివృద్ధికి రూ. 18.45 కోట్లు, మురికివాడల సుందరీకరణకు రూ. 6.49 కోట్లు, పార్కులు మరియు మార్కెట్ల అభివృద్ధికి రూ. 2.35 కోట్లు కేటాయిస్తూ మేయర్ బడ్జెట్ ప్రసంగంలో వివరించారు.

# తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన నేత నందమూరి తారక రామారావు

## సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి



**ఎల్బీనగర్, మార్చి 29 ( మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని లెక్చరర్స్ కాలనీ , హయత్ నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ లలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ సంబరాలలో తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక డివిజన్ల లో అధ్యక్షులు, నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు మార్చి 29 1982 వ సంవత్సరంలో హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారాన్ని నెలకొల్పి తెలుగు ప్రజల ఆత్మగౌరవాణి చాటిచెప్పి అనగారిన కులాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించి చదువుకున్నటువంటి యువత సమాజ సేవలో పాల్గొనాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు కానీ ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు రెండు రూపాయలకు కిలో బియ్యం తెలంగాణ ప్రాంతంలో ప్రజలను పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ కూకటి వేళ్ళతో పెకిలించి ప్రభుత్వ సేవలు ప్రజలకు దగ్గర చేసే విధంగా మండల వ్యవస్థను తీసుకురావడం ఇంకా ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాల తో పాటు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నటువంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు హైటెక్ సిటీ, ఔటర్ రింగ్, ఎయిర్పోర్ట్, ఎన్నో మౌలిక వసతులు కల్పించి తెలంగాణ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు మరాఠి బిక్షపతి, మనసురాబాద్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ యాదవ్, ఎల్బీనగర్ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కాటిపాక ప్రవీణ్ కుమార్, జనగ మహేశీదర్ నందమూరి శ్రీనివాస్ చౌదరి, జై భరత్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, అశోక్ కరణ్ చౌదరి, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, మోహన్ గౌడ్, జనార్ధన్ గుప్తా, విజయ్ గౌడ్, శివ నాయక్, అర్జున్, సాహిత్, రంజిత్, శివా నాయక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కుంభకోణాలపై విచారణ చేయాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ లేఖ



**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** రాష్ట్రంలో చోటుచేసుకున్న అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ శాసనసభాపక్షం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన పలు అవినీతి వ్యవహారాలపై సభాసంఘం లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. మొత్తం 19 అంశాలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. విచారణ పారదర్శకంగా సాగాలంటే ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులు, సంబంధిత ప్రజాప్రతినిధులు పదవులకు రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. అవినీతి ఆరోపణలపై లేఖ రాస్తే విచారణ జరిపిస్తామని శాసనసభలో సీఎం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ పాలనలో చోటుచేసుకున్న కుంభకోణాల వివరాలను అందిస్తున్నామని తెలిపారు. మాటకు కట్టుబడి వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని రికవరీ చేయాలని కోరారు.

### విచారణ కోరిన 19 అంశాలు

సివిల్ సప్లై స్కామ్, అమృత్ టెండర్ల వ్యవహారం, కేఎల్ఎస్ఆర్ స్కామ్, నైనీ కోల్ బ్లాక్--సింగరేణి వ్యవహారం, సింగరేణి ఓబీ పనులు, సోలార్ పవర్ ప్రాజెక్టులు, ఎన్టీపీసీ థర్మల్ పవర్ ప్రాజెక్టు, హెచ్‌సీయూ భూముల వ్యవహారం, లగచర్ల భూముల వ్యవహారం, కోటి ఎకరాల నిషేధిత జాబితా అంశం, ఎక్సైజ్ మైక్రో బ్రూవరీ అనుమతులు, హామ్ రోడ్స్ ప్రాజెక్టు, టీడీఆర్ వ్యవహారం, యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు, ఫోర్త్ సిటీ ప్రాజెక్టు, హిల్ టీపీ అంశం, అక్రమ మైనింగ్, డెక్కన్ సిమెంట్స్ వ్యవహారం, మంచి రేవుల దేవాదాయ భూముల అంశాలపై విచారణ జరపాలని బీఆర్ఎస్ కోరింది.

### రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంపై ఆందోళన

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభాసంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద నిరసన చేపట్టారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. శాసనసభకు వెళ్తూ కూడా ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై ఆధారాలతో సహా వివరాలు బయటపెట్టామని, ఈ అంశంపై హౌస్ కమిటీ ఏర్పాటు చేయాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌కు పాల్పడిన ఇతర సంస్థలపై తీసుకున్న చర్యలు రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించకపోతే గవర్నర్‌ను కలిసి చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. మంత్రి కుటుంబాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపిస్తూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మమ్మల్ని తొక్కుతామన్నాడు..

- సీఎం వ్యాఖ్యలను కూడా ఎథిక్స్ కమిటీకి పంపండి
- తలసాని డిమాండ్



**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** అసెంబ్లీని కాంగ్రెస్ ఇష్టానుసారంగా నడిపిస్తుందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. అక్రమ మైనింగ్‌పై హరీశ్‌రావు సభ దృష్టికి తీసుకొచ్చారని.. దానిపై హౌస్ కమిటీ వేయాలని కోరామని తెలిపారు. మేం హౌస్ కమిటీకి డిమాండ్ చేస్తే సీబీ సీఐడీ విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారని తెలిపారు. మా డిమాండ్‌ను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం యత్నించిందని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. పొంగులేటి అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. సభాసంఘం అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకొచ్చారని పేర్కొన్నారు. కడియం, దానం ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. మీరు ఏ పార్టీ వారో చెప్పాలని కౌశిక్ రెడ్డి అడిగారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీలో ఏ కమిటీలు లేవని తలసాని తెలిపారు. స్పీకర్‌ను దళితుడుఅని మేం ఎప్పుడూ భావించలేదని అన్నారు. ఉన్నతమైన వ్యక్తిగానే స్పీకర్‌ను గౌరవించామని పేర్కొన్నారు. మా డిమాండ్‌పై నిరసన తెలియజేస్తుంటే, అటెన్షన్ డైవర్ట్‌లో భాగంగా కులాలకు అంటగట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశాడని తెలిపారు. నా వెంట్రుక పీకలేరని కడియం శ్రీహరి వ్యవహారశైలి ఉందన్నారు. సబ్ ఆర్డర్ లేనప్పుడు అనేక అంశాలు జరుగుతుంటాయని చెప్పారు. భట్టి విక్రమార్క అంటే బీఆర్ఎస్‌కు గౌరవమని తెలిపారు. ఆనాడు భట్టి విక్రమార్క పాదయాత్ర చేశాడని ముఖ్యమంత్రి గుర్తుచేశాడని.. భట్టి విక్రమార్కను ముఖ్యమంత్రి చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. సభలో అధికార పార్టీ సభ్యుల చేత బీఆర్ఎస్‌ను తిట్టించారని తెలిపారు. వెనుకబడి తరగతుల పద్దుల విషయంలో చర్చపై వాస్తవాలు బయటకొస్తాయనే డైవర్షన్ పాలిటిక్స్ ఏస్తున్నారని మండిపడ్డారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి వేల కోట్లు పెడుతున్నామని చెప్పి, వంద రూపాయల ఖర్చు చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మల్ని పండబెట్టి తొక్కుతామని అన్నాడని.. ఆ వ్యాఖ్యలను కూడా ఎథిక్స్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశారు. ఒక మంత్రి ఏమో హౌస్ కమిటీకి అంగీకారం చెబుతాడు.. ముఖ్యమంత్రి ఏమో సీబీ సీఐడీ విచారణ చేయిస్తానని అంటున్నాడు తెలిపారు. మంత్రులకు, ముఖ్యమంత్రికి మధ్యనే సఖ్యత లేదని అన్నారు. సభలో మాట్లాడటానికి బీఆర్ఎస్ సభ్యులకు మైక్ ఇవ్వడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ప్రశ్నిస్తున్నామనే భయంతోనే బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని తెలిపారు. కాంగ్రెస్ దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతున్నారని.. మరి ఆయనకు తెలంగాణలో అరాచకాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూరియా కోసం రైతులు క్యూలైన్లు కడుతున్నదని కనబడటం లేదా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఇచ్చిన హామీలు కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలే కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెడతారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ సర్కార్‌కు తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. అంబేద్కర్ అభయహస్తం ఏమైందని ప్రశ్నించారు. గిరిజనులకు సబ్‌ప్లాన్ ఏమైందని అడిగారు. కేసీఆర్ హయాంలో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. రైతుబంధు, రైతుబీమాతో రైతులకు భరోసా కల్పించారని గుర్తుచేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆత్మగౌరవ భవనాలు నిర్మించారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో పంజాబ్‌ను తలదన్నేలా తెలంగాణలో పంట దిగుబడి జరిగిందని చెప్పారు.

# 22 వేల కోట్ల ఆస్తిని కొట్టేయడానికి మెట్రో టేకోవర్..

- సీఎం రేవంత్ పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** మెట్రో టేకోవర్‌పై అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా తప్పుడు లెక్కలు చెబుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. ఎల్అండ్‌టీ అనే ప్రైవేటు కంపెనీకి ఉన్న రూ.15 వేల కోట్ల అప్పును తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం బలవంతంగా రుద్దుతోందని అన్నారు. మంత్రి అక్రమ మైనింగ్ కంపెనీపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమ క్రషర్స్‌పై చర్యలు తీసుకోవాలంటూ గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిరసన తెలిపారు. ఈ నిరసనలో కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 280 ఎకరాల ప్రభుత్వ భూమిని గత వైఎస్ఆర్ ప్రభుత్వం మెట్రోకు కేవలం లీజుకు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. ఎల్అండ్‌టీ వద్ద ఉన్న భూములు కొన్నామని రేవంత్ చెబుతున్నారని పేర్కొన్నారు. అవి ఎల్అండ్‌టీకి లీజుకు ఇచ్చిన భూములే.. తప్ప వారికి అమ్మలేదని తెలిపారు. ఆ భూములు ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. లీజుకు ఇచ్చిన భూములు కొనేశామని రేవంత్ గప్పాలు చెబుతున్నారని మండిపడ్డారు. 280 ఎకరాలు కాజేయాలని దండుపాళ్యం బ్యాచ్ చూస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. మెట్రో ఎల్అండ్‌టీ వద్ద ఉంటే కేంద్రం ఎందుకు అభ్యంతరం చెబుతుందని ప్రశ్నించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం ఫండింగ్ ఎందుకు ఇచ్చిందని అడిగారు. దీనిపై ముఖ్యమంత్రి కాకమ్మ కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. మెట్రో ప్రాజెక్టుపై ప్రకటన కాంగ్రెస్ సర్కార్ తప్పుడు నిర్ణయమని కేటీఆర్ అన్నారు. వేల కోట్ల సంపదను దోచుకోవడానికి, ఎల్అండ్‌టీ కంపెనీ సీఎఫ్‌వోను జైలులో వేస్తామని బెదిరించారని కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో తాను చెప్పిన మాట వినడం లేదని కాంగ్రెస్ గూండాలు బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారని విమర్శించారు. ఎల్అండ్‌టీ కంపెనీకి లీజుకిచ్చిన రూ.22 వేల కోట్ల విలువైన 280 ఎకరాల భూమిని కొట్టేయడానికి కాంగ్రెస్ దండుపాళ్యం బ్యాచ్ కుట్రకు తెరలేపిందని అన్నారు. ఈ భూ దందాకు, దండుపాళ్యం ముఠాకు సీఎం రేవంత్ రెడ్డి నాయకుడు అని ఆరోపించారు. మెట్రో టేకోవర్‌లో హైదరాబాద్ ప్రయోజనాలు, మెట్రో ప్రయోజనాలు లేవని తెలిపారు. కేవలం 22 వేల కోట్ల ఆస్తిని కొట్టేయాలనే కుట్ర మాత్రమే ఉందన్నారు. అది ఏనాటికైనా హైదరాబాద్, తెలంగాణ ప్రజల ఆస్తి అని ఆయన స్పష్టం చేశారు. దాన్ని తిరిగి మనమే కొనుక్కోవడం.. ఉల్టా మన భూమికి మనమే పైసల్ ఇచ్చి కొనుక్కోవడమని అని అన్నారు. మెట్రో టేకవర్‌లో చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో వెంటనే విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వం వినకపోతే గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.



# భక్తిశ్రద్ధలతో 'మట్టల ఆదివారం'

- 3,500 మందితో భారీ విజయోత్సవ ర్యాలీ!
- జెరూషలేము శాలలో యేసుక్రీస్తు రాజుగా ప్రవేశించిన రోజుకు సాదృశ్యం: బ్రదర్ శాంసన్ ఎఫ్రా
- వైఎస్సార్ నగర్ నుండి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ వరకు హోసన్నా జయధ్వానాలు






**పాములపాడు, మార్చి 29 (మనసులో మాట):** పాములపాడు మండల కేంద్రంలో జెరూసలేం శాల మినిస్ట్రీ ఆధ్వర్యంలో 'మట్టల ఆదివారం' వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. యేసుక్రీస్తు జెరూషలేము పట్టణంలోకి రాజుగా ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని సంఘ వ్యవస్థాపకులు బ్రదర్ శాంసన్ ఎఫ్రా మరియు పాస్టర్ అమ్మ మణిమాల గారి నేతృత్వంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ నగర్ నుంచి మిట్టకందాల రోడ్డు మీదుగా పాములపాడు ఏఎన్‌ఆర్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ వరకు సాగిన ఈ ఊరేగింపులో సుమారు 3,500 మంది క్రైస్తవ విశ్వాసులు చేతుల్లో మట్టలు పట్టుకుని 'హోసన్నా.. హోసన్నా' అంటూ జయధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా బ్రదర్ శాంసన్ ఎఫ్రా దైవ సందేశం ఇస్తూ.. మట్టల ఆదివారం యొక్క విశిష్టతను వివరించారు. సుమారు 2000 సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి రోగులను, కుష్టు వ్యాధిగ్రస్తులను స్వస్థపరిచి, మరణ పడకపై ఉన్నవారికి జీవాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. తన మరణానికి వారం ముందు జెరూషలేము పట్టణంలోకి యేసు ప్రవేశించినప్పుడు, ప్రజలు తమ వస్త్రాలను, ఖర్జూర మట్టలను దారిలో పరచి ఘనస్వాగతం పలికారని తెలిపారు. ఖర్జూర మట్టలు నీతిమంతులకు సాదృశ్యమని, ఈ రోజు నుంచే పవిత్ర వారం లేదా శ్రమల వారం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ హృదయాలను దేవునికి సమర్పించుకోవాలని, చెడు ఆలోచనలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కుటుంబాల్లో వెలుగులు నిండాలంటే దేవుడిని మన జీవితాల్లోకి ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, ఇంచార్జీలు, దైవ సేవకులు మరియు భారీ సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు. ర్యాలీ ప్రశాంతంగా సాగేందుకు సహకరించిన పోలీసు సిబ్బందికి బ్రదర్ శాంసన్ ఎఫ్రా కృతజ్ఞతలు తెలియజేశారు.

# వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

**డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహణ**

**హాజరైన 12వేలకు పైగా మంది మహిళలు**

**సిరిసిల్ల, మార్చి 29 (మనసులో మాట):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామపంచాయతిల్లో అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు. బోధన పూర్తి కాగా, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు. వయోజన మహిళలు బోధన సద్వినియోగం చేసుకొని.. పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**మిట్టకందాల, మార్చి 29 (మనసులో మాట):** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాములపాడు మండలంలోని మిట్టకందాల గ్రామంలో ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య, సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డిల ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మరియు మాజీ సర్పంచ్ జి. హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ యాదవ్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ లింగాల నాగరాజు, అడ్వకేట్ బ్రతుకులయ్య తదితరులు మాట్లాడుతూ.. 1982 మార్చి 29న ఎన్టీఆర్ గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అణగారిన వర్గాల గొంతుకగా మారిందని కొనియాడారు. పేదవాడికి 'కూడు, గూడు, నీడ' కల్పించాలనే సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్ల పథకాలను ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని స్మరించుకున్నారు. నాడు మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఆయనదేనని, ఆ స్ఫూర్తితోనే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశమేనని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు, ఎల్. శివరాముడు, ఎల్. సురేష్, వి. వెంకటేశ్వర్లు, కోడుమూరు వెంకటేశ్వర్లు, వడ్డే శివరాముడు, వడ్డే వెంకట సుబ్బయ్య మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జెండా పండుగను జయప్రదం చేశారు.

# చలివేంద్రం ప్రారంభం

**ఆసిఫాబాద్, మార్చి 29 (మనసులో మాట):** కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ప్రయాణికుల ప్రాంగణంలో భాలభారతి ఉన్నత పాఠశాల 1996-97 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించబడింది. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సైన్స్ అధికారి (ఉపాధ్యాయులు) శ్రీ కటుకం మధుకర్, కాగజ్‌నగర్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దస్తగిరి, RTC కంట్రోలర్ దుర్గం లక్ష్మణ్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బూర కుమార్, పొన్న రమేష్, డి.రాజేశ్వర్, సంజయ్ కుమార్, ధౌటం శ్యాసుందర్ (గ్రా=ఖ జిల్లా అధ్యక్షులు), కంబంపాటి సంతోష్, పి. తిరుపతి, ఎన్. శ్రీనివాస్, నక్క శంకర్, ఎం.డి. షషి, రఫీక్ (మున్సిపాలిటీ ఉద్యోగి), ఎం.డి. ఇలియాజ్, ఎం.డి. రిజ్వాన్ (చైతన్య -- అటవీ శాఖ), ఎన్. శివ ప్రసాద్ (హెల్త్ డిపార్ట్మెంట్), ఎన్. రాము, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక ప్రయాణికులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయి పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు.







# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నారాయణపేట, మార్చి 29 (మనసులో మాట):** నారాయణపేట జిల్లా, మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామంలో ఎంపీ డీకే అరణమ్మ నిధుల నుంచి రూ,5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శుభారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ అశ్విని నరేష్ గౌడు, ఉప సర్పంచ్ వడ్డే లక్ష్మి, బీజేపీజిల్లా నాయకులు నర్సన్ గౌడ్, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, మరియు పార్టీ కార్యకర్తలు, వార్డు సభ్యులతో కలిసి పూజ చేసి ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల నాయకులు రాజేష్ యాదవ్, వడ్డే శ్రీరామ్, రమేష్, లింగిరెడ్డి, మోహన్ రెడ్డి, ఎలిగండ్ల వార్డ్ మెంబెర్స్ బర్ల సుజాత, మోహన్, గ్రామ ప్రజలు వెంకటప్ప, ఎల్లా గౌడ్, రామ్ లింగప్ప, గురు, మహేష్, సతీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన విలేకరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**సీపీఐ జిల్లా నేత వెంకటేష్ డిమాండ్**



**నారాయణపేట, మార్చి 29 (మనసులో మాట):** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలో 'సూర్య' దినపత్రిక రిపోర్టర్‌గా పనిచేసిన లంకల గోవర్ధన్ గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం పట్ల సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం నారాయణపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోవర్ధన్ మరణం జర్నలిజం రంగానికి, ముఖ్యంగా స్థానిక విలేకరులకు తీరని లోటని పేర్కొన్నారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన గోవర్ధన్ కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన గోవర్ధన్ మృతితో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని, పిల్లల చదువులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# బాలికపై అఘాయిత్యం

**ప్రభుత్వ ఉపాధ్యాయుడితో సహా ఏడుగురు నిందితుల రిమాండ్!**

**అధికారాన్ని అడ్డుపెట్టుకుని లైంగిక దాడి.. సీసీ కెమెరాల్లో రికార్డు**

**సాక్ష్యాలు దాచిపెట్టి, రాజీకి ప్రయత్నించిన వారిపై కూడా కఠిన చర్యలు: ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట, మార్చి 29 (మనసులో మాట):** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మోమినపూర్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో చోటుచేసుకున్న మైనర్ బాలిక వేధింపుల ఉదంతం జిల్లావ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈ అమానుష ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడితో సహా మొత్తం ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదివారం వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ఈ కేసులో ప్రధాన నిందితుడు (ఏ1) చండేపల్లి స్వామి, పెదిరపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఇతడు తన అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ పాఠశాల బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ అకృత్యం పాఠశాలలోని సీసీ కెమెరాల్లో రికార్డు కాగా, ఆ కెమెరాలను ఉపాధ్యాయుడు (ఏ2) గుర్నాథ్ రెడ్డి ఏర్పాటు చేశారు. అయితే, ఆ వీడియో ఆధారాలను (ఏ3) కర్ణి చెన్నకేశవులు దాచిపెట్టగా, మిగిలిన నిందితులు (ఏ4) గుల్ల రవికుమార్, (ఏ5) బి. ఆనంద్, (ఏ6) విజయ్ కుమార్, (ఏ7) మేకల రవి సాక్ష్యాలను తారుమారు చేయడం, వీడియోను అనధికారికంగా పంచుకోవడం మరియు బాధితురాలి కుటుంబంతో డబ్బుల కోసం రాజీ ప్రయత్నాలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన విచారణలో నిందితులపై పోక్సో, ఐటీ చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేశారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, సీసీ కెమెరా రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నేరాలను దాచిపెట్టడం లేదా రాజీ ప్రయత్నాలు చేయడం కూడా తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని, అటువంటి వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఎక్కడైనా వేధింపులు లేదా అసాంఘిక ఘటనలు గమనిస్తే వెంటనే డయల్ 100, 112 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబర్లకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కావేరి యూనివర్సిటీకి 'ఉత్తమ విశ్వవిద్యాలయం' అవార్డు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ప్రదానం

**గజ్వేల్, మార్చి 29 (మనసులో మాట):** సిద్దిపేట జిల్లా గౌరారం శివారులోని కావేరి యూనివర్సిటీకి ఉత్తమ విశ్వవిద్యాలయం అవార్డు లభించింది. హైదరాబాద్‌లో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ హర్ష పోల్సానీ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల పట్ల సంస్థ చూపుతున్న అంకితభావం, నిబద్ధత, నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, నూతన ఆవిష్కరణల ద్వారా సాధించిన విజయాలను గుర్తించి ఈ అవార్డు దక్కిందని తెలిపారు. వ్యవసాయం, సాంకేతికత ఆధారిత పరిష్కారాల్లో నూతన పరిశోధనలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలతో ఉన్నత విద్యను అందించడంలో యూనివర్సిటీ చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలిచిందని వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారని యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు.

## ఏడో తరగతి విద్యార్థిని ఆత్మహత్య!

### ప్రిన్సిపాల్, సిబ్బంది వేధింపులే కారణమని తల్లిదండ్రుల ఆరోపణ

### గడ్డి మందు తాగి ప్రాణాలు వదిలిన శ్రీవింధ్య..

### మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

### చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో విషాదం



**మంచిర్యాల, మార్చి 29 (మనసులో మాట):** మంచిర్యాల జిల్లా చెన్నూరులోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఏడవ తరగతి చదువుతున్న రాళ్లబండి శ్రీవింధ్య (13) అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపుతోంది. గంగారం గ్రామానికి చెందిన రాళ్లబండి రమేష్, చంద్రకళ దంపతుల కుమార్తె అయిన శ్రీవింధ్య, నాలుగో తరగతి నుంచి ఇదే పాఠశాలలో చదువుతోంది. ఆమె చెల్లెలు శ్రీజ కూడా అదే పాఠశాలలో ఆరో తరగతి చదువుతుండటం గమనార్హం. గత బుధవారం సాయంత్రం శ్రీవింధ్య అకస్మాత్తుగా వాంతులు చేసుకోవడంతో పాఠశాల సిబ్బంది గమనించి చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో మరుసటి రోజు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు ఆసుపత్రికి చేరుకోగానే పాఠశాల సిబ్బంది అక్కడి నుంచి వెళ్ళిపోయారు. పరిస్థితి మరింత క్షీణించడంతో శనివారం మంచిర్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె గడ్డి మందు (పాయిజన్) తాగినట్లు గుర్తించారు. విద్యార్థినిని విచారించగా తాను విషం తీసుకున్నట్లు అంగీకరించింది. ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో చికిత్స పొందుతూ శ్రీవింధ్య కన్నుమూసింది.

### యాజమాన్యంపై బాధితుల ఆగ్రహం

శ్రీవింధ్య మృతికి పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది వేధింపులే కారణమని బాలిక తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో ఒత్తిడి లేదా సిబ్బంది ప్రవర్తన వల్లే తమ కుమార్తె ఇంతటి కఠిన నిర్ణయం తీసుకుందని వారు వాపోతున్నారు. తమ బిడ్డ మరణానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల భద్రత, పర్యవేక్షణపై ఈ ఘటన అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## సాయిబాబా మందిరానికి చేరుకున్న హనుమాన్ శోభాయాత్ర



**ఆసిఫాబాద్, మార్చి 29 (మనసులో మాట):** పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తుల నడుమ ఘనంగా కొనసాగి సాయిబాబా మందిరానికి విజయవంతంగా చేరుకుంది. శోభాయాత్రలో భక్తులు భారీగా పాల్గొని భక్తి గీతాలు, భజనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగి ఆలయానికి చేరుకోగా, అక్కడ ప్రత్యేక పూజలు, హారతులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.



## నిత్యం సూర్య నమస్కారం.. సంపూర్ణ ఆరోగ్యం

- గజ్వేల్ సూర్య నమస్కారాల బృందం 9వ వార్షికోత్సవం ఘనం

**గజ్వేల్, మార్చి 29 (మనసులో మాట):** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గజ్వేల్ సూర్య నమస్కారాల బృందం అధ్యక్షుడు సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో సూర్య నమస్కారాల బృందం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం ముట్రాజ్ పల్లి మహిళా భవనం జిమ్ ఆవరణలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఉదయం నడకతో పాటు సూర్య నమస్కారాలు చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పుష్కలంగా ఉంటుందని వైద్యశాస్త్రం కూడా చెబుతోందన్నారు. ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో 50 మందికి పైగా సభ్యులు నిత్యం ఉదయం 6 గంటలకే వాకింగ్ చేస్తూ సూర్య నమస్కారాల కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నిత్యం ఒత్తిడితో సతమతమయ్యే వ్యక్తులు ఇలా ఒకచోట కలుసుకోవడం వల్ల పరస్పరం సమస్యలను చర్చించుకునే అవకాశం ఉంటుందని, కేవలం ఆరోగ్యంపైనే కాకుండా సమాజంలో ఎదురయ్యే సమస్యలపై చర్చిస్తూ సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్య అతిథిగా హాజరైన గజ్వేల్ రూరల్ సీఐ ముత్యం రాజు మాట్లాడుతూ.. మంచి అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు కుటుంబాన్ని క్రమశిక్షణతో నడిపించాలని సూచించారు. సూర్య నమస్కారాల బృందం చేస్తున్న కృషిని అభినందించిన ఆయన, భవిష్యత్తులో మరిన్ని అవగాహన సదస్సులు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు నర్సింలు మరియు బృంద సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వృత్తిపై నిబద్ధత

### నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐ 'గోవర్ధన్' సొంత ఖర్చుతో హంగులు






**నల్లబెల్లి, మార్చి 29 (మనసులో మాట):** సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలు అంటే వెలవెలబోయే గోడలు, అస్తవ్యస్తంగా పడి ఉండే ఫైళ్లు, వర్షాకాలం వస్తే బురదమయమయ్యే ప్రాంగణాలు గుర్తుకు వస్తాయి. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ అంటే అనాసక్తి సామాన్యుడికి ఒక రకమైన భయం ఉంటుంది. కానీ, నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను చూస్తే ఆ అభిప్రాయం మారుతుంది. ఒక అధికారి తలచుకుంటే వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురావచ్చో నల్లబెల్లి ఎస్ఐ వి. గోవర్ధన్ నిరూపిస్తున్నారని మండలంలోని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిధుల కోసం ఎదురుచూడకుండా 'నిజాయితీ'తో ముందడుగుతో సాగుతున్నారు. చాలామంది అధికారులు ప్రభుత్వ నిధులు మంజూరైతేనే పనులు చేస్తామని కాలయాపన చేస్తారనేది ఒక వాదన ఉంటుంది. అయితే, బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఎస్ఐ గోవర్ధన్ భిన్నమైన పంథాను అనుసరిస్తూ వస్తున్నారు. "మనం పని చేసే చోటు మనకు దేవాలయం వంటిది" అనే సిద్ధాంతాన్ని నమ్మి, ఆయన కేవలం ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, తన శక్తిమేరకు తన పరిధిలో తన స్వంతంగా తన స్టేషన్ అభివృద్ధికి పూనుకోవడం విశేషం. ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు, వృత్తి పట్ల ఆయనకున్న అపారమైన మమకారానికి నిదర్శనం. సిఐ సాయి రమణ పర్యవేక్షణలో ఎస్ఐ గోవర్ధన్ చేసిన మార్పులు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి. గతంలో వర్షం వస్తే మోకాళ్ల లోతు బురదతో నీట మునిగే పరిస్థితిలో స్టేషన్‌కు రావాలంటేనే ఇబ్బందిగా ఉండే పరిస్థితి ఉండేది. ఇప్పుడు స్టేషన్ చుట్టూ నాణ్యమైన సీసీ రోడ్లు నిర్మించి, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా చేశారు. స్టేషన్ లోపల, బయట ఖాళీ స్థలంలో రకరకాల మొక్కలు నాటించి, వాటిని క్రమ పద్ధతిలో పెంచుతున్నారు. దీనివల్ల స్టేషన్ ఒక పార్కును తలపిస్తూ బాధితులకు మానసిక ప్రశాంతతను ఇస్తోంది. పాత భవనానికి కొత్త రంగులు అద్ది, పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. స్టేషన్ లోపలికి వెళ్లగానే ఒక సానుకూల వాతావరణం కనిపించేలా తీర్చిదిద్దారు. పోలీస్ స్టేషన్ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటే, అక్కడికి వచ్చే బాధితులకు భయం పోయి భరోసా కలుగుతుంది. ఎస్ఐ గోవర్ధన్ చేపట్టిన ఈ పనులు కేవలం భౌతిక మార్పులే కావు, ప్రజలకు, పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించే సామాజిక మార్పులుగా కూడా చూడాలి. నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఇప్పుడు జిల్లాలోనే ఒక మోడల్ స్టేషన్‌గా నిలుస్తోంది. విధి నిర్వహణలో కఠినంగా ఉంటూనే, సామాజిక బాధ్యతలో మెత్తని మనసు చాటుకుంటున్న ఎస్ఐ గోవర్ధన్ తీరును చూసి ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధుల కొరతను సాకుగా చూపకుండా, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన ఎస్ఐ గోవర్ధన్ చొరవ ఆదర్శనీయం.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్



**ఆసిఫాబాద్, మార్చి 29 (మనసులో మాట):** జైనూర్, న్యూస్: జైనూర్ మండలం పార గ్రామ పంచాయతీ సర్పంచ్ మెస్రం జంగు బాయి జ్ఞానేశ్వర్ గారు ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామాల్లో నెలకొన్న ప్రజా అవసరాల పరిష్కారానికి సంబంధించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం సర్పంచ్ మెస్రం జంగు బాయి జ్ఞానేశ్వర్ గారు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారు మాట్లాడుతూ, సర్పంచ్ విన్నపం మేరకు గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించడం, గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం, సిమెంట్ రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టడం, అలాగే సుకుడుపల్లి గ్రామంలో బోరు బావి మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా బోరుబావి మంజూరు ద్వారా తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణ!

### ఇసుక, గ్రానైట్ మాఫియాపై ఎంక్వైరీకి సిద్ధం

### సంతోష్ రావు, గంగుల, వద్దిరాజు కంపెనీల అక్రమాలపై నిఘా

### రాఘవ కన్ స్ట్రక్షన్స్ పైనా విచారణకు ఆదేశం

### విచారణలో నిజాలు నిగ్గు తేలుస్తామన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 29 (మనసులో మాట):** రాష్ట్రంలో జరిగిన అక్రమ మైనింగ్ పై సీబీసీఐడీ విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా ఆదేశించారు. ఇసుక, గ్రానైట్ మాఫియా ఆగడాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల ఇసుక మాఫియాపై సంతోష్ రావు, అతని తండ్రి రవీందర్ రావుపై విచారణకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అదేవిధంగా గంగుల కమలాకర్ కు సంబంధించిన ఇల్లీగల్ గ్రానైట్ మైనింగ్ పైనా విచారణ జరుపుతామని వెల్లడించారు.

### అక్రమ దందాలపై ఉక్కుపాదం

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్ తో పాటు రాఘవ కన్ స్ట్రక్షన్స్ పై కూడా సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీస్తామని చెప్పారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ లో జరిగిన దోపిడీని అరికట్టి రాష్ట్ర ఖజానాకు రావలసిన ప్రతి పైసాను కాపాడుతామని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# 'మట్టల ఆదివారం' వేడుకలు!

- భక్తిశ్రద్ధలతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిన క్రైస్తవ సోదరులు
- ఈత మట్టలతో 'హోసన్నా' జయధ్వానాలు.. నేటి నుంచే పవిత్ర వారోత్సవాలు ప్రారంభం





**తిరుమలాయపాలెం, మార్చి 29 (మనసులో మాట):** తిరుమలాయపాలెం మండలవ్యాప్తంగా 'మట్టల ఆదివారం' (పామ్ సండే) వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన ఈ రోజును పురస్కరించుకుని మండలంలోని పిండిప్రోలు, మాదిరిపురం, సుబ్లేడు, మేడిదపల్లి, బీరోలు, కాకరవాయి, తెట్టెలపాడు, గోపాలపురం తదితర గ్రామాల్లో సిఎస్ఐ (జూ×) సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఈత మట్టలను పూలతో అలంకరించి, చేతుల్లో పట్టుకుని గ్రామ వీధుల్లో క్రీస్తు విశిష్టతను చాటుతూ కీర్తనలతో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు.

### పామ్ పండుగ విశిష్టత:

సుమారు రెండు వేల ఏళ్ల క్రితం యేసుక్రీస్తు గాడిద పిల్లపై స్వారీ చేస్తూ జెరూసలేం నగరంలోకి ప్రవేశించినప్పుడు, అక్కడి ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఈత మట్టలు ఊపుతూ, తమ వస్త్రాలను దారిలో పరిచి ఘనస్వాగతం పలికారు. ఆ చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏటా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ మట్టల ఆదివారంతోనే ఈస్టర్ పండుగకు ముందు వచ్చే అత్యంత పవిత్రమైన 'హోలీ వీక్' (శ్రమల వారం) ప్రారంభమవుతుందని పాస్టర్లు భక్తులకు వివరించారు. ఈ పండుగ వినయం, ప్రేమ మరియు శాంతి సందేశాలను చాటిచెబుతుందని వారు పేర్కొన్నారు. మండలంలోని ఆయా చర్చిల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాస్టర్లు వేముల ప్రకాశం, లత, మాదిరిపురం చర్చి పాస్టర్ రెవరెండ్ జి. రాజేష్, సుబ్లేడు పాస్టర్ పరిమళరావు, బీరోలు పాస్టర్ బెజ్జం శామ్యూల్, తిరుమలాయపాలెం పాస్టర్ జార్జ్ తదితరులు పాల్గొని దైవ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సంఘ పెద్దలు పప్పుల దానియేలు, మాణిక్యరావు, గోపూజి చిరంజీవి, వెన్నెమల్ల లుదియ, జెసివి కళ్యాణ్, దార వెంకటరత్నం, పప్పుల మల్లేశం, సుధారాణి, లింగమళ్ళ ఇస్సాకు, తుమాటి హోజరయ్య, పూజ వెంకటరత్నం మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.



# గిరిజనులపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

## మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు

**ములుగు, మార్చి 29 (మనసులో మాట):** మంగపేట మండలంలోని ఆదివారం మన్యసీమ భవనంలో మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు కాకుండా అడ్డుపడి ఆదివాసి గిరిజనులను మోసం చేసి భూములు పట్టాలు చేసుకున్న దొంగ మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఖబర్దార్ మంగపేట మండలం షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీ ప్రాంతం గిరిజన ప్రాంతం దశాబ్దాలుగా గిరిజనులను మోసం చేయడం గిరిజన గిరిజనేతరులు అన్నదమ్ములు ఎలా అవుతారు మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలలో గిరిజనులు లేరు అంటూ 1973 నుండి గిరిజనులపై హైకోర్టులో సుప్రీంకోర్టులో కేసు నమోదు చేయడం గిరిజనులకు చందవలసిన భూములు నీవు పట్టా చేసుకోవడం అన్నదమ్ములుగా ఎలా అవుతారు ఉపాధ్యాయుడు అయి ఉండి భారత రాజ్యాంగం ప్రభుత్వ గిరిజన చట్టాలు అమలు చేయాలని పనిచేస్తున్నాను చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నీకు ఇక్కడ రైతు హక్కు లేకున్నా భూములు పట్టా ఎలాగా చేసుకున్నావు మీ కాంగ్రెస్ పార్టీ తప్పులు గొప్ప వీరయ్య భయట పెట్టినందున నా పై తప్పుగా మాట్లాడతావా కానీ ఏ రోజున నేను మాట్లాడింది అబద్ధం అని నిరూపించలేదు గొప్ప వీరయ్య అనే వ్యక్తి తప్పు చేయలేదు తప్పు చేయడు కూడా నాకు ఆలోచన లేదు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య ఆక తిరుమలరావు,తోలేం సుధాకర్ గొప్ప చంద్రకాంత్ పున్నెం రాములు, అన్నె బోయిన సమ్మయ్య చాద హరిబాబు, దళిత సంఘం నాయకులు పరిక శ్రీనివాస్ గుగ్గిళ్ళ సురేష్ ఈసంపెల్లి సురేందర్ మహిళా నాయకులు ఇరుప అరుణ తొలేం సౌమ్య, పులుసు సావిత్రి, కుమారి, లావణ్య, సంధ్య, జ్యోతి, రజిని, కొమరం రవి, జబ్బ నరేష్, చీమల నాగభూషణం పాల్గొన్నారు.

# రిసార్ట్‌ను ప్రారంభించిన డీసీసీ మాజీ అధ్యక్షురాలు



**మంచిర్యాల, మార్చి 29 (మనసులో మాట):** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'మంచిర్యాల మ్యాంగో గార్డెన్ & రిసార్ట్'ను మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) మాజీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రిసార్ట్‌ను సందర్శించి, యాజమాన్యానికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. మంచిర్యాల వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన సేవలు అందించేలా ఈ రిసార్ట్ రూపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం రిసార్ట్ వ్యవస్థాపకులు నలివేల శంకర్, షేక్ వదుద్, పున్నం చందులు శ్రీమతి సురేఖమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి-వెంకట స్వామి గౌడ్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ



**ములుగు, మార్చి 29 (మనసులో మాట):** మండలంలో గంపోనీగూడెం చౌరస్తా వద్దా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది పేదల పెన్నిధి తెలుగు ప్రజలకు రాజకీయ ఓనమాలు నేర్పిన మహనీయుడు పేద ప్రజలు కడుపు నిండా భోజనం చెయ్యాలని రెండు రూపాయలకు కేజీ బియ్యాన్ని అందించిన యుగపురుషుడు తాలూకాలు తీసివేసి మండలాలు పెట్టి గడ్డి గుడిసెలు తొలగించి ఎర్ర పెంకు ఇల్లు ఇచ్చిన మహానేత ఎన్ టి ఆర్ ఆ మహా నీయున్ని విగ్రహ రూపంలో స్మరించుకుంటూ చూసుకోవాలని కమ్మ సేవ సంఘం ఎన్ టి ఆర్ అభిమాన సంఘం తెలుగుదేశం పార్టీ హయాంలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న రాజకీయ నాయకులు మండలంలో గంపోనీగూడెం వద్దా ఎన్ టి ఆర్ స్మారక గార్డెన్ లో ఎన్ టి ఆర్ విగ్రహం ఏర్పాటు చేసి మార్చి 29 ఆదివారం తెలుగుదేశం ఆవిర్భావం రోజున ఎన్ టి ఆర్ విగ్రహం అంగరంగ వైభవంగా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ టిడిపి సిపిఎం ఎస్సి ఎస్టీ దళిత ఆదివాసీ సంఘాలు ఎన్ టి ఆర్ అభిమాన సంఘం యువజన సంఘాల పలు రాజకీయ నాయకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్టీఆర్ ఆశయం!

**సింగపూర్ నుండి తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు**

**పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ**

**వేంపెంటలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు:**

**ములుగు, మార్చి 29 (మనసులో మాట):** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత, సింగపూర్ డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు మరియు సింగపూర్ తెలుగు సమాజానికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా మాజీ సర్పంచ్ రామసుబ్బమ్మ పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ.. పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా 44 ఏళ్ల క్రితం నందమూరి తారకరామారావు గారు ఈ పార్టీని స్థాపించారని కొనియాడారు. నాటి నుండి నేటి వరకు టీడీపీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని, ఎన్టీఆర్ వేసిన పునాదిపై నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పనిచేస్తోందని, కార్యకర్తలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి త్యాగాల వల్లే నేడు పార్టీ ఈ స్థాయిలో ఉందని రామసుబ్బమ్మ తెలిపారు. సీనియర్ల అనుభవం, యువత ఉత్సాహం కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ ఆల్ఫ్రెడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ వినయ్ కుమార్, వేమా రెడ్డి, రమేష్ రెడ్డి, రత్నాకర్, బాలకృష్ణ ఆచారి, చిన్నస్వామి ఆచారి, యువరాజు, బోనాల భాస్కర్, టేకూరి భాస్కర్, నాగేశ్వర నాయక్, లక్ష్మన్న, జీవన్న, ప్రసన్న కుమార్, జనసేన శేషు, శీలం శ్రీనివాసులు, చిరంజీవి గౌడ్, కిరణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ములుగు, మార్చి 29 (మనసులో మాట):** మంగపేట ఏటూరు నాగారం తాడ్వాయి గోవిందరావు పేటలలో ఘనం గా తెలుగు దేశం పార్టీ 44 వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించినట్లు తెలుగు దేశం పార్టీ ములుగు జిల్లా నాయకులు దారావత్ దేవా నాయక్ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లు విఫలమైనందున ములుగు జిల్లా ప్రజలు ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు తెలుగు దేశం పార్టీ క్రమ శిక్షణ పార్టీ ప్రజలు మరల తెలుగు దేశం పార్టీ వైపు ఎదురుచూస్తున్నారు ప్రజల ఆలోచనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ములుగు జిల్లాల్లో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు శ్రమించి పార్టీ నిర్మాణం చేసి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలని అప్పుడే అవినీతి లేని ఆదర్శవంతమైన పాలన అందిస్తామని పేదలకు బడుగు బలహీనవర్గాలకు సముచిత న్యాయ జరుగు తుంది అని ములుగు జిల్లా తెలుగదేశం పార్టీ నాయకులు దేవా నాయక్ తెలిపారు పేదల పెన్నిధి పేదల కోసం పోరాటం చేసిన వారని నిరుపేదలను గెలిపిస్తే పోరాట పంథాను మార్చి ఇప్పుడు లాండ్ సాండ్ మణి మాఫియా గా మారి దోచుకోవడం లో వెనుకాడడం లేదని దేవా నాయక్ గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి ఎల్ వి జి నాయుడు కారుపోతుల ఏకాంబరం జాగర్లమూడి నాగేశ్వరావు దాసుల సత్యనారాయణ హరి ప్రసాద్ కృష్ణా రావు రమేష్ అన్వర్ పాల్గొన్నారు.

# ప్రజలను ఎక్కువగా భయపెడుతోన్న వ్యాధులు ఇవే..



2025 సంవత్సరం మరికొన్ని రోజుల్లో మనకు వీడ్కోలు చెప్పబోతోంది. కానీ ఆరోగ్య విషయానికి వస్తే, ఈ సంవత్సరం మనందరికీ ఎన్నో భయానక అనుభవాలను మిగిల్చింది. టెక్నాలజీ, ఏఐ వంటి అభివృద్ధులు మన జీవితాలను సులభం చేసినప్పటికీ, మన ఆరోగ్యం మాత్రం అనేక సమస్యలను ఎదుర్కొంది. పిల్లలు, యువకులు, వృద్ధులు అన్న తేడా లేకుండా చాలా మంది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని కోల్పోయి రోడ్డున పడ్డాయి.

భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా 2025లో అనేక వ్యాధులు తీవ్ర ప్రభావం చూపాయి. గుండె జబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా పెద్ద సమస్యగా నిలిచాయి. అలాగే.. వైరల్ జ్వరాలు, శ్వాసకోశ సమస్యలు, వాతావరణ మార్పుల వల్ల వచ్చే అనారోగ్యాలు ఈ ఏడాది ఎక్కువగా కనిపించాయి.



### గుండె జబ్బులు

ఈ సంవత్సరం ఆరోగ్య పరంగా ఎక్కువగా భయపెట్టిన సమస్యలలో గుండె జబ్బులు మొదటి స్థానంలో ఉన్నాయి. ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారికే వచ్చే వ్యాధిగా భావించిన గుండెపోటు, ఇప్పుడు చిన్న వయసు వారినీ కూడా ప్రభావితం చేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా గుండెపోటుతో మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్‌లో వ్యాయామం చేస్తూ, ఆటలు ఆడుతూ లేదా సాధారణ పనులు చేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయిన వారి వీడియోలు సోషల్ మీడియాలో తరచుగా కనిపిస్తున్నాయి.

2025లో ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఆరోగ్యంగా కనిపించే యువకుల్లో గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (%చీజ=దీ%) నివేదిక ప్రకారం, భారతదేశంలో జరిగే మొత్తం మరణాలలో దాదాపు మూడో వంతు గుండెపోటుల వల్లనే జరుగుతున్నాయి. దీని వల్ల గుండె జబ్బులు దేశంలో మరణాలకు ప్రధాన కారణంగా మారాయని స్పష్టమవుతోంది.

### గుండె జబ్బులను ఎలా నివారించాలి?

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే జీవనశైలి చాలా ముఖ్యమైనది.
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి
రోజూ వ్యాయామం చేయాలి
బరువును నియంత్రణలో ఉంచాలి
పొగ తాగడం మానేయాలి
ఒత్తిడిని తగ్గించుకోవాలి
తగినంత నిద్రపోవాలి

### క్యాన్సర్

క్యాన్సర్ ప్రస్తుతం భారతదేశంలో ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), భారతీయ వైద్య పరిశోధనా మండలి (ICMR) గణాంకాల ప్రకారం, ప్రతి సంవత్సరం దేశంలో లక్షల సంఖ్యలో కొత్త క్యాన్సర్ కేసులు గుర్తించబడుతున్నాయి. 2026 నాటికి ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2025 నాటికి భారతదేశంలో సుమారు 2.5 మిలియన్లకు పైగా ప్రజలు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు.

ప్రతి సంవత్సరం 7 లక్షలకుపైగా కొత్త కేసులు నమోదు అవుతున్నాయి. పొగాకు వినియోగం, ధూమపానం, మద్యం సేవించడం, అనారోగ్యకరమైన జీవనశైలి ఇవన్నీ క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. మహిళల్లో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కనిపిస్తాయి. పురుషుల్లో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువ. రోజుకు సగటున సుమారు 2,500 మంది క్యాన్సర్ వల్ల మరణిస్తున్నారు. అందువల్ల క్యాన్సర్ భారతదేశంలో ఒక పెద్ద ప్రజారోగ్య సమస్యగా ఉంది.

### క్యాన్సర్ ఎలా నివారించాలి?

జీవనశైలి మార్పులు చాలా ముఖ్యమైనవి
పొగాకు, ధూమపానాన్ని పూర్తిగా మానేయండి.
మద్యపానాన్ని నియంత్రించండి
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి
క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.

### శ్వాసకోశ వ్యాధి

భారతదేశంలో COPD (Chronic Obstructive Pulmonary Disease) చాలా వేగంగా పెరుగుతోంది. ఇది ఆస్తమా, క్షయ, న్యుమోనియా వంటి ఇతర శ్వాసకోశ వ్యాధులకంటే పెద్ద ఆరోగ్య సమస్యగా మారింది. COPD తరచుగా అల్ప లక్షణాలతో ప్రారంభమవుతుంది. దీన్ని పూర్తిగా కోలుకోవడం సాధ్యం కాదు. కేవలం లక్షణాలను నియంత్రించవచ్చు.

ప్రస్తుతం భారతదేశంలో 50–55 మిలియన్ల మంది COPDతో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 1.5 మిలియన్ల మంది దీని వల్ల మరణిస్తున్నారు. ఇది కేవలం గణాంకాలు మాత్రమే కాదు, నెమ్మదిగా పెరుగుతున్న జాతీయ ఆరోగ్య సమస్య. COPD% మరణాల రేటు ఉబ్బసం, క్షయ, న్యుమోనియాకు కంటే వేగంగా పెరుగుతోంది.

### ఫ్యాటీ లివర్, డయాబెటిస్

భారతదేశంలో ఫ్యాటీ లివర్ వ్యాధి (Fatty Liver Disease), టైప్ 2 డయాబెటిస్ (Type 2 Diabetes)తో బాధపడే వ్యక్తుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ రెండు వ్యాధులు ఒకదానికి సంబంధించి ఉంటాయి అని నిపుణులు గుర్తించారు. డయాబెటిస్ ఉన్నప్పుడు ఫ్యాటీ లివర్ మరింత తీవ్రమవుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నప్పుడు డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. ఈ రెండు వ్యాధులు ఊబకాయం (Obesity), ఇన్సులిన్ నిరోధకత (Insulin Resistance) వల్ల ఏర్పడతాయి.

### నివారణ

ఫ్యాటీ లివర్, డయాబెటిస్‌ని నియంత్రించడానికి జీవనశైలి మార్పులు చాలా ముఖ్యం
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం
వర్క్-అవుట్ / వ్యాయామం
బరువు సరిగా ఉంచుకోవడం
తగినంత నిద్ర
రెగ్యులర్‌గా రక్త చక్కెర, కాలేయ ఫంక్షన్ పరీక్షలు చేయించుకోవడం

ఈ వ్యాధులు పట్టించుకోకపోతే కాలేయ క్యాన్సర్, ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. కాబట్టి ముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం.

### ఊబకాయం

భారతదేశంలో ఊబకాయం ఒక అంటువ్యాధిగా మారింది. శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోవడం వల్ల ఇది సంభవిస్తుంది. నేడు చిన్నపిల్లలు, పెద్దలు ఇద్దరూ అధిక %దీవీ×%, అధిక శరీర కొవ్వు వంటి శారీరక సమస్యలతో పోరాడుతున్నారు. ఆరుబయట ఆడుకునే సమయం తక్కువగా ఉండటం, అధిక కొవ్వు ఉన్న జంక్ ఫుడ్ తినడం, రోజులో ఎక్కువ సమయం %ూజ% గదులలో సౌకర్యవంతంగా గడపడం వల్ల, 30 శాతం కంటే ఎక్కువ మంది భారతీయ పిల్లలు ఊబకాయంతో బాధపడుతున్నారు.

### మానసిక ఆరోగ్య సంక్షోభం

WHO ప్రకారం, మానసిక ఆరోగ్య సంక్షోభం అనేది ఒక తీవ్రమైన పరిస్థితి, దీనిలో ఒత్తిడి తట్టుకునే సామర్థ్యాలను అధిగమిస్తుంది. ఇది తీవ్రమైన భావోద్వేగాలు, గందరగోళం లేదా ఆత్మహత్య ఆలోచనలు, తీవ్రమైన ఆందోళన లేదా సైకోసిస్ వంటి తనకు లేదా ఇతరులకు హాని కలిగించే ప్రవర్తనలకు దారితీస్తుంది. 2025లో ముఖ్యంగా యువత నిరంతర ఒత్తిడి, డిజిటల్ అలసట, ఆర్థిక ఒత్తిడి, సామాజిక ఒంటరితనం వంటి సమస్యలతో పోరాడుతున్నారు. ఇది మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. పెరుగుతున్న అంటు వ్యాధుల వ్యాప్తి కూడా ప్రజలను చాలా ఇబ్బంది పెట్టింది. పెరుగుతున్న అంటు వ్యాధుల వ్యాప్తి ప్రపంచ ఆరోగ్యానికి తీవ్రమైన సవాలుగా మిగిలిపోయింది.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..



ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు. జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మామిడి, నేరేడు..

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

### ఉసిరి, మారేడు..

ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

### పనస, వాక్కాయలు..

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.



# శీతాకాలంలో కీళ్ల నొప్పి.. ఎందుకు వస్తుందో తెలుసా?

శీతాకాలంలో కీళ్ల నొప్పులు, వాపు లేదా నడవడానికి ఇబ్బందిగా అనిపిస్తే జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగే లక్షణం కావచ్చు. ఇప్పటికే ఈ పరిస్థితి ఉన్నవారు శీతాకాలంలో ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటారు. వేసవిలో కంటే శీతాకాలంలో ప్రజలు తక్కువ నీరు తాగుతారు. ఈ సీజన్‌లో ఆహారపు విధానాలు కూడా మారుతాయి, ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడానికి ప్రధాన కారణంగా పరిగణిస్తారు.

శీతాకాలంలో ప్రజలు మాంసం, గుడ్లు ఎక్కువగా తింటారు. వీటిలో ప్యూరిన్లు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిలను పెంచుతాయి . ఈ సీజన్‌లో శారీరక శ్రమ వేసవిలో కంటే తక్కువగా ఉంటుంది. ఇది జీవక్రియను నెమ్మదిస్తుంది. యూరిక్ యాసిడ్ పేరుకుపోవడానికి కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో, కీళ్లలో యూరిక్ యాసిడ్ స్ఫటికాలు పేరుకుపోతాయి. దీనివల్ల కీళ్ల నొప్పులు, నడవడానికి ఇబ్బంది కలుగుతుంది. ఇప్పటికే ఈ పరిస్థితులు ఉన్నవారికి, సమస్య మరింత తీవ్రమవుతుంది.

### యూరిక్ యాసిడ్ పెరుగుదల లక్షణాలు ఏమిటి?

- కాలి బొటనవేలులో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి
- మోకాళ్లలో అకస్మాత్తుగా తీవ్రమైన నొప్పి
- వాపు కీళ్ళు
- ఉదయం నిద్ర లేచినప్పుడు నడవడానికి ఇబ్బంది పడటం
- గౌట్ వచ్చే ప్రమాదం
- యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువ కాలం పాటు ఉంటే, అది గౌట్‌కు దారితీస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. ఈ పరిస్థితి తీవ్రమైన కీళ్ల నొప్పికి కారణమవుతుంది. చికిత్సకు సరైన ఆహారం, మందులు తీసుకోవడం అవసరం.

### యూరిక్ యాసిడ్‌ను ఎలా నియంత్రించాలి?

- శీతాకాలంలో కూడా శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోండి.
- ఎర్ర మాంసం, కిడ్నీ బీన్స్ కు దూరంగా ఉండండి
- అధిక ప్యూరిన్ ఆహారాలను పరిమితం చేయండి
- మద్యానికి దూరంగా ఉండండి



# సన్‌రైజర్స్ ఓటమికి బాధ్యులు ఎవరో చెప్పిన ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్!

**బెంగళూరు:** ఐపీఎల్ 2026 తొలి పోరు శనివారం రాత్రి జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఈ ఓటమిపై ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డానియల్ వెట్టోరి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా బౌలర్ల క్రమశిక్షణ లేని ప్రదర్శనే జట్టు పరాజయానికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు.

### నియంత్రణ కోల్పోయిన బౌలర్లు..

మ్యాచ్ అనంతరం వెట్టోరి మాట్లాడుతూ.. "మా బౌలింగ్ విభాగం ఆశించిన స్థాయిలో రాణించలేదు. సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయడంలో విఫలమయ్యాం. దీనివల్ల ఆర్‌సీబీ బ్యాటర్లు సులువుగా పరుగులు సాధించారు" అని పేర్కొన్నారు. ఆరంభంలోనే ఫిలిప్ సాల్ట్ వికెట్ తీసి ఒత్తిడి పెంచినా, ఆ తర్వాత బౌలర్లు ఆ పట్టును నిలబెట్టుకోలేకపోయారని ఆయన విమర్శించారు. విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో విజయాన్ని తమ నుంచి దూరం చేశారని వెట్టోరి ఒప్పుకున్నారు. రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బౌలింగ్ సేవలను ఎస్ఆర్‌హెచ్ ఈ మ్యాచ్‌లో బాగా మిస్ అయిందని కోచ్ అన్నారు. డేవిడ్ పైన్ 3 ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. అయితే, తర్వాత రెండు వికెట్లు తీసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాడన్నారు. యువ స్పిన్నర్ హర్ష్ దూబే ప్రదర్శనను వెట్టోరి మెచ్చుకున్నారు. చిన్నాస్వామి వంటి కష్టమైన పిచ్‌పై కూడా అతను నియంత్రణతో బౌలింగ్ చేసి కీలక వికెట్ తీశాడని ప్రశంసించారు. ఈ మ్యాచ్‌లో బౌలర్లు విఫలమైనా, బ్యాటర్ల పోరాట పటిమను ఆయన కొనియాడారు. 38 బంతుల్లోనే 80 పరుగులతో విధ్వంసం సృష్టించిన ఇషాన్ కిషన్‌ను కోచ్ మెచ్చుకున్నారు. 7వ నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి అనికేత్ వర్మ కేవలం 18 బంతుల్లోనే 43 పరుగులు చేయడం అద్భుతమని వెట్టోరి కొనియాడారు.

# ముంబై మస్త్ కొట్టింది!

## కొల్‌కతా భారీ స్కోరు బోర్లా..







శివాలెత్తిన రోహిత్ శర్మ, రికెల్టన్

221 పరుగుల టార్గెట్‌ను ఊదేసిన బ్యాటర్లు

కేకేఆర్‌పై 6 వికెట్ల తేడాతో ఎంఐ ఘన విజయం

**ముంబై, మార్చి 29 :** ఐపీఎల్‌లో పరుగుల వరద పారింది. బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. బౌలర్లను ఊచకోత కోస్తూ మైదానాన్ని హోరెత్తించారు. ఆదివారం కేకేఆర్, ఎంఐ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో ముంబై అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. కొల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 221 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 19.1 ఓవర్లలోనే ఛేదించి సత్తా చాటింది. కేవలం 4 వికెట్లు కోల్పోయి ఘన విజయం సాధించింది.

### కొల్‌కతా బ్యాటర్ల జోరు..

ముందుగా టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. ఓపెనర్ అజింక్య రహానే 40 బంతుల్లో 67 పరుగులతో అదరగొట్టాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ 29 బంతుల్లో 51 పరుగులతో మెరుపులు మెరిపించాడు. చివర్లో ఫిన్ అలెన్ 17 బంతుల్లోనే 37 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముంబై బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 3 వికెట్లు పడగొట్టగా.. హార్దిక్ పాండ్యా 1 వికెట్ తీశాడు.

### చెలరేగిన ముంబై ఓపెనర్లు..

భారీ లక్ష్య ఛేదనలో ముంబై ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. రయాన్ రికెల్టన్, రోహిత్ శర్మ క్రీజులో పాతుకుపోయి కేకేఆర్ బౌలర్లకు చుక్కలు చూపించారు. రికెల్టన్ కేవలం 43 బంతుల్లోనే 81 పరుగులు చేసి జట్టుకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. రోహిత్ శర్మ 38 బంతుల్లో 78 పరుగులతో వింటేజ్ ఇన్నింగ్స్ ఆడాడు. భారీ షాట్లతో విరుచుకుపడి జట్టును విజయ తీరాలకు చేర్చారు. వీళ్లిద్దరూ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ 14 బంతుల్లో 20 పరుగులు చేసి లాంఛనాన్ని పూర్తి చేశాడు. కొల్‌కతా బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. సునీల్ నరైన్, కార్తీక్ త్యాగి, వైభవ్ అరోరా తలా 1 వికెట్ తీసుకున్నా ప్రయోజనం లేకపోయింది. చివరికి 5 బంతులు మిగిలి ఉండగానే ముంబై లక్ష్యాన్ని చేరుకుని సంబరాల్లో మునిగిపోయింది.

### స్కోర్ బోర్డు క్లుప్తంగా..

**టాస్:** ఎంఐ (బౌలింగ్)
**కేకేఆర్:** 220/4 (20 ఓవర్లలో) (అజింక్య రహానే 67, అంగ్ క్రిష్ రఘువంశీ 51.. శార్దూల్ ఠాకూర్ 3/39)
**ఎంఐ:** 224/4 (19.1 ఓవర్లలో) (రయాన్ రికెల్టన్ 81, రోహిత్ శర్మ 78.. సునీల్ నరైన్ 1/30)
**ఫలితం:** కొల్‌కతాపై 6 వికెట్ల తేడాతో ముంబై గెలుపు












# టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ముంబై ఇండియన్స్..

## తుది జట్లు ఇవే..



**ముంబై :** ఐపీఎల్ 2026 సీజన్ రెండవ మ్యాచ్‌లో భాగంగా ముంబైలోని ఐకానిక్ వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ హై-వోల్టేజ్ పోరులో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ గెలిచిన అనంతరం హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. "మేము ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాము. వాంఖడే పిచ్ ఎప్పుడూ లేనంత పచ్చగా కనిపిస్తోంది. ఇది మా కోట.. ఇక్కడి ప్రేక్షకుల మద్దతు మాకు కొండంత బలం. జట్టులో రోహిత్, సూర్య, శాంట్నర్ వంటి అనుభవజ్ఞులైన కెప్టెన్లు ఉన్నారు, యువత, అనుభవం కలగలిసిన మా జట్టు సత్తా చాటడానికి సిద్ధంగా ఉంది. మేము 6 గురు బ్యాటర్లు, 5 గురు బౌలర్లతో బరిలోకి దిగుతున్నాం' అని ధీమా వ్యక్తం చేశాడు.

### కేకేఆర్ వ్యూహం.. అజింక్యా రహానే మాటల్లో..

మరోవైపు కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెన్ అజింక్యా రహానే మాట్లాడుతూ.. 'మేము కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. వాంఖడేలో ఇంత పచ్చికను ఎప్పుడూ చూడలేదు. ముంబై ఛాంపియన్ టీమ్ అని తెలుసు, వారితో తలపడటానికి ఆసక్తిగా ఉన్నాం. గత రికార్డుల గురించి ఆలోచించకుండా ప్రస్తుత మ్యాచ్‌పైనే దృష్టి పెడుతున్నాం. జట్టులో కొన్ని గాయాల సమస్యలు ఉన్నాయి, అందుకే 6 గురు బ్యాటర్లు, 5 గురు బౌలర్లతో వెళ్తున్నాం' అని తెలిపాడు. ముంబై ఇండియన్స్ జట్టు రోహిత్ శర్మ, బుమ్రా, హార్దిక్ పాండ్యా వంటి స్టార్ ఆటగాళ్లతో చాలా బలంగా కనిపిస్తోంది. ముఖ్యంగా సూర్యకుమార్ యాదవ్ ఐపీఎల్‌లో చెలరేగే ఫామ్‌లో ఉండటం వారికి కలిసొచ్చే అంశం. ఇక కేకేఆర్ జట్టులో ఫిన్ అలెన్, కామెరాన్ గ్రీన్ వంటి విదేశీ ఆటగాళ్లపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే హర్షిత్ రాణా గాయం, పతిరన దూరం కావడం కేకేఆర్ బౌలింగ్ విభాగాన్ని కాస్త బలహీనపరిచింది.

### తుది జట్లు:

**ముంబై ఇండియన్స్:** రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్ (కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, నమన్ ధీర్, శార్దూల్ ఠాకూర్, మయాంక్ మార్కండే, ఏఎం గజన్ ఫర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా.

**కోల్‌కతా నైట్‌రైడర్స్:** ఫిన్ అలెన్, అజింక్యా రహానే (కెప్టెన్), కామెరాన్ గ్రీన్, అంగ్‌క్రిష్ రఘువంశీ, రింకూ సింగ్, రమణ్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, బ్లెస్సింగ్ ముజరబానీ.

# మళ్లీ రింగ్‌లోకి మణిపూర్ మణిపూస

### ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు సై..!

**ఢిల్లీ:** భారత బాక్సింగ్ దిగ్గజం మేరీ కోమ్ మళ్లీ రింగ్‌లో అడుగుపెట్టనుంది. వీడ్కోలు పలికిన మణిపూర్ మణిపూస ఇకపై ప్రొఫెషనల్ బాక్సింగ్ లో చెలరేగాలని భావిస్తోంది. వయోపరిమితి కారణంగా అమెచ్చూర్ బాక్సింగ్‌లో పోటీ పడేందుకు అవకాశం లేనందున ప్రొషెషన్ బాక్సింగ్ మీద కన్నేసినట్టు ఆమె తెలిపింది. ఆదివారం ఫిట్ ఇండియా 67వ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆమె ఈ విషయాన్ని ధ్రువీకరించింది. మహిళా బాక్సింగ్‌లో లెజెండ్‌గా పేరొందిన మేరీ కోమ్ కొత్త ఇన్నింగ్స్ ఆరంభించనుంది. కొన్నాళ్లుగా బాక్సింగ్‌కు దూరమైన ఆమె త్వరలోనే ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మెరవాలని భావిస్తోంది ఒలింపిక్ కాంస్య పతక విజేత. 'ఆరుసార్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ గెలుపొందడం చాలా గొప్ప విషయం. వయోపరిమితి కారణంగా దేశం తరఫున అమెచ్యూర్ బాక్సింగ్ ఆడే అవకాశం లేని పరిస్థితి. ఈ సమయంలో నాముందున్న ఆప్షన్ ప్రొఫెషనల్ బాక్సింగ్. ప్రస్తుతం ఈ ఆట గురించి ఆలోచిస్తున్నా. ఈ వయసులోనూ నాలో చేవ తగ్గలేదని ప్రపంచానికి చాటాలనుకుంటున్నా. వయసుతో సంబంధం లేకుండా సాధ్యమైనన్ని రోజులు ఫిట్‌గా ఉండాలని అనకుంటున్నా అని 43 ఏళ్ల మేరీకోమ్ వెల్లడించింది.

### మహిళా బాక్సింగ్‌లో మహారాణి

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌కు చెందిన మేరీ కోమ్ భారత మహిళా బాక్సింగ్‌లో మహారాణిగా వెలుగొందింది. తన పవర్ పంచ్‌లతో ప్రత్యర్థులను పడగొట్టిన ఈ ఉక్కు మహిళ ఏకంగా ఆరుసార్లు (2002, 2005, 2006, 2008, 2010, 2018) ప్రపంచ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించి మేరీ కోమ్.. ఆసియా గేమ్స్‌లో పసిడి, కాంస్య పతకాలతో మెరిసింది. 2018 కామన్‌వెల్త్ క్రీడల్లోనూ పసిడి పతకం కొల్లగొట్టి తనకు తిరుగులేదని నిరూపించుకుంది. అయితే.. నిఖత్ జరీన్ రూపంలో మేరీ కోమ్‌కు గట్టి పోటీ ఎదురైంది. దాంతో.. అమెచ్యూర్ బాక్సింగ్‌కు దూరమైన ఈ స్టార్ బాక్సర్ సొంతంగా అకాడమీ నడుపుతూ యువ బాక్సర్లను తీర్చిదిద్దుతోంది.





# బుట్టబొమ్మ రిటర్న్స్..

## ‘జార్జ్ క్రిష్’ కోసం పూజా హెగ్డే గ్రీన్ సిగ్నల్!

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లకు పోటీ అనేది సర్వసాధారణం. అయితే ఆ పోటీని తట్టుకుని నిలబడటం, కెరీర్‌ను గాడిలో పెట్టుకోవడం అంత సులభం కాదు. ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోలందరి సరసన నటిస్తూ ‘గోల్డెన్ లెగ్’ అనిపించుకున్న బుట్టబొమ్మ పూజా హెగ్డే, ప్రస్తుతం కెరీర్ పరంగా కొంత ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. వరుస ఫ్లాపులు, ఆశించిన స్థాయిలో హిట్లు లేకపోవడంతో ఈ భామ రేసులో వెనుకబడిపోయింది. ఇతర భాషల్లో స్పెషల్ సాంగ్స్, చిన్న చిన్న పాత్రలు చేస్తున్నప్పటికీ, తెలుగులో మాత్రం ఆమె నటించి చాలా కాలమైంది. ఈ నేపథ్యంలో, తన ఉనికిని చాటుకోవడానికి పూజా హెగ్డే ఇప్పుడు గట్టి ప్రయత్నాలే చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం, యంగ్ హీరో శర్వానంద్, వినోదాత్మక చిత్రాల దర్శకుడు శ్రీను వైట్ల కాంబినేషన్లో రాబోతున్న ‘జార్జ్ క్రిష్’ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా ఖరారైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న పూజా, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌తో మళ్ళీ టాలీవుడ్‌లోకి గ్రాండ్ రీ-ఎంట్రీ ఇవ్వాలని ప్లాన్ చేస్తోంది. శర్వానంద్ కూడా ఈ సినిమా కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకుంటున్నారని, జూన్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. మొదటి షెడ్యూల్‌లోనే శర్వానంద్‌పై ఒక భారీ ఎంట్రీ సీన్‌ను చిత్రీకరించేందుకు దర్శకుడు శ్రీను వైట్ల ప్లాన్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ వంటి పెద్ద నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తుండటంతో, పూజా హెగ్డేకు ఇది ఒక గోల్డెన్ ఛాన్స్ అని చెప్పాలి. శ్రీను వైట్ల సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు కూడా చాలా ఫన్నీగా, బబ్లీగా ఉంటాయి. కాబట్టి, ఈ సినిమా హిట్టయితే పూజా హెగ్డే మళ్ళీ టాలీవుడ్‌లో బిజీ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరి ఈ ‘జార్జ్ క్రిష్’ పూజా హెగ్డే కెరీర్‌కు ఏ మేరకు ప్లస్ అవుతుందో చూడాలి.



# చిన్న సినిమా.. పెద్ద ఎమోషన్!

## ఆకట్టుకుంటున్న ‘విచిత్ర’ మూవీ

ప్రపంచంలో అమ్మ ప్రేమకు మించినది ఏదీ లేదని చాటిచెప్పేలా, హారర్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన విభిన్న చిత్రం ‘విచిత్ర’. జ్యోతి పూర్వాజ్ ప్రధాన పాత్రలో నటించగా.. రవి, శ్రేయ తివారి హీరో హీరోయిన్లుగా పరిచయమవుతున్నారు. సిస్ ఫిలిమ్స్ బ్యానర్‌పై సైఫుద్దీన్ మాలిక్ స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించిన ఈ చిత్రం, అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని మే 22, 2026న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ప్రతి ఆడతల్లి గుండెను హత్తుకునేలా, సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాను కుటుంబ సభ్యులతో కలిసి ఎంజాయ్ చేయవచ్చని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత సైఫుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ.. ‘ప్రపంచం మొత్తం దూరమైనా మనకు తోడుగా ఉండేది అమ్మ ప్రేమే. అదే పాయింట్‌తో ఈ ‘విచిత్ర’ను రూపొందించాం. చిత్ర పాడిన తల్లి సెంటిమెంట్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది. మ్యూజిక్ పరంగా ప్రతి పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సెన్సార్ పనులు కూడా పూర్తయ్యాయి, చిన్న సినిమా అని చూడకుండా మీడియా సోదరులు సపోర్ట్ చేసి మా చిత్రాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను’ అని తెలిపారు. రవి ప్రకాష్, సూర్య, ఛత్రపతి శేఖర్ వంటి అనుభవం ఉన్న నటులతో పాటు జబర్దస్త్ టీమ్ కూడా ఈ సినిమాలో నటించడం విశేషం.

# చాలా హాట్‌గా, బోల్డ్‌గా..

## కాక్‌టెయిల్ 2పై కృతిసనన్ కామెంట్స్ వైరల్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కృతి సనన్. మహేశ్ బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతి సనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట. తాజా టాక్ ప్రకారం ఈ ఇద్దరు ఫీ మేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్టే. హోమి అడంజనియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్ 2 థీమ్, ప్రజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో వస్తున్న రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.




# గ్లోబల్ స్టేజ్‌పై మెరిసిన ప్రియాంక చోప్రా

## హాలీవుడ్ పాప్ స్టార్ పట్టించుకోలేదంటూ ట్రోలింగ్

ప్రపంచ వేదికలపై భారతీయులు సత్తా చాటుతుంటే గర్వపడాల్సిన సమయంలో, వారినే తక్కువ చేయాలనే ధోరణి ఎంతవరకు సమంజసం అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ నుంచి గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా. ఇటీవల మిలన్లో జరిగిన ప్రతిష్టాత్మక బల్గారీ జ్యువెలరీ ఈవెంట్‌లో ప్రియాంక తన స్టైల్, గ్రేస్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఆ వేడుకలో తీసిన ఒక వీడియోను ఆధారంగా చేసుకుని, హాలీవుడ్ పాప్ స్టార్ దువా లిపా ఆమెను పట్టించుకోలేదంటూ కొందరు నెటిజన్లు ట్రోలింగ్ మొదలుపెట్టారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి. ఈ ట్రోలింగ్‌పై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ విశ్వాస్ వర్మ తీవ్రంగా స్పందించారు. “ఒక భారతీయుడు విదేశాల్లో విజయాన్ని సాధిస్తే మనం ప్రోత్సహించాలి. కానీ మనవాళ్లే ప్రియాంక స్థాయిని ప్రశ్నిస్తూ విమర్శించడం బాధాకరం” అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రియాంక ఫొటోలు, వీడియోలను వాడుకుని మిలియన్ల వ్యూస్ సంపాదించే పాపరాజీ పేజీలు కూడా ఆమెను అవమానించే విధంగా పోస్టులు చేయడం “విషపూరితమైన మనస్తత్వం”కి నిదర్శనమని ఆయన విమర్శించారు. విశ్వాస్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలకు మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఈ వీడియోను ప్రియాంక చోప్రా స్వయంగా లైక్ చేయడం గమనార్హం. అలాగే ప్రముఖ నటి రవీనా టాండన్, హర్లీన్ సేథి కూడా ఈ వీడియోకు మద్దతు తెలపడం ద్వారా ట్రోలింగ్‌కు వ్యతిరేకంగా నిలిచారు. ప్రియాంక చోప్రా ప్రస్తుతం బల్గారీ బ్రాండ్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా ఉన్నారు. అంటే ఆమె కేవలం ఈవెంట్‌కు హాజరైన అతిథి మాత్రమే కాదు, ఆ బ్రాండ్‌కు ముఖచిత్రం. అదే వేదికపై అన్నా హతావే, జేక్ గిలెన్‌హాల్ వంటి హాలీవుడ్ అగ్ర తారల సరసన సమాన హోదాలో నిలిచారు. ఇలాంటి స్థాయిలో ఉన్న వ్యక్తిని గుర్తింపు లేని వ్యక్తి గా చూపించే ప్రయత్నాలు ఆమె సాధించిన విజయాలను అవమానించడమేనని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. 2015లో క్వాంటికోతో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ప్రియాంక, తర్వాత ‘బేవాచ్’, ‘మ్యాట్రిక్స్’ సిరీస్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇటీవల ది బ్లఫ్ చిత్రంలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం తన భర్త నిక్ జోనాస్, కుమార్తె మాల్తీ మేరీతో కలిసి అమెరికాలో నివసిస్తున్న ప్రియాంక, ప్రపంచ వేదికలపై భారతీయుల ప్రతిష్టను పెంచుతున్నారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861